ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha


Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 94 పేజీలు: 16 వెల: 6.50


రాయ్‌బరేలిలో రాహుల్ నామినేషన్

రేవణ్ణ, ప్రజ్వల్‌పై అత్యాచారం కేసులు

5లో

50 ఏళ్ళు పైబడిన వారికి నెలకు రూ.4,000 పింఛన్ కోసం

బాబును మళ్ళీ రప్పిద్దాం

Issued by Telugu Desam Party


# మీ ఇంటికే పెన్షన్

జగన్‌కు ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గోవిందా..


వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి పొదిలికి నీరందిస్తా

పొదిలి 'ప్రజాగళం' సభలో చంద్రబాబు

**పొదిలి, మె 3, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే ప్రజల ఆస్థిపాస్తులు గోవిందా అవుతాయి తస్మాత్ జాగ్రత్తని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ప్రజలను హెచ్చరించరు. వైకాపా ప్రభుత్వం అమలు చేసన భూరక్షణ చట్టం వల్ల లాభం లేదని, భవిష్యత్తులో ఈ చట్టం రైతుల మెడకు ఉరితాళ్ళు అవుతాయని హెచ్చరించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేస్తానని హామీనిచ్చారు. శుక్రవారం స్థానిక చిన్నబస్టాండ్ సెంటర్‌లో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ సర్కార్ ఐదేళ్ళలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గంజాయి, మారకద్రవ్యాల విక్రయాల్లో ఏపి నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. జె బ్రాండ్లతో జగన్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. 2014లోతండ్రిలేని బిడ్డనని, 2019లో

>>2





శుక్రవారం పొదిలిలో జరిగిన 'ప్రజాగళం'సభలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు, హాజరైన ప్రజలు





శుక్రవారం పాములూరులో జరిగిన సిద్ధం సభకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

# ఇంటింటికి కొత్త పథకాలు

బాబు వస్తే మీ పెన్షన్లు కట్

కాపునేస్తం ఇబిసి నేస్తం వంటి మంచి పథకాలు కావాలా, వద్దా?

పామూరు బహిరంగ సభలో సిఎం జగన్

**కనిగిరి, మే 3, ప్రభాతవార్త :** లంచం లేని వివక్ష పాలన జరగాలని, వ్యవసాయం మెరుగు పడాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పామూరు బస్టాండ్ సెంటర్‌లో సిద్ధం సభకు 30వేల జనాభాతో అనూహ్యమైన స్పందన లభించింది. ఈ సభలో భాగంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ అభివృద్ధి జరగాలంటే ఇంటింటికి పథకాలు, ఇంటి వద్దకే పింఛన్ చెల్లింపు, అక్కచెల్లెమ్మల ఖాతాకు బటన్ నొక్కాలంటే వైఎస్సార్ ప్రభుత్వం అధికారం ద్వారా తాను ముఖ్యమంత్రి కావడానికి ప్రజల యొక్క చల్లని దీవెనలు కావాలని అన్నారు. చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేస్తే పథకాలన్ని మూతపడటం ఖాయమని అన్నారు. 66లక్షల మందికి తాను పింఛన్ ఇస్తే గతంలో చంద్రబాబు 39లక్షల మందికి పింఛన్ ఇస్తానని మాయ మాటలు చెప్పి జన్మభూమి కమిటీలకు లంచం ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబు తన బాణాన్ని అవ్వాతాతలపై గురి పెట్టి పింఛన్ విషయంలో రాజకీయాలు చేసి అన్యాయం

>>2

# రాష్ట్ర భవిష్యత్తుకే కూటమి

దొంగల ముఠా నుంచి ప్రజలను కాపాడడానికే వచ్చా: కైకలూరు సభలో పవన్

**ఏలూరు,కైకలూరు,మే 3 ప్రభాతవార్త:** ఆంద్ర రాష్ట్ర భవిష్యత్తు కోసమే టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కలసి కూటమిగా ఏర్పడ్డాయ్యని జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ తెలిపారు. శుక్రవారం ఏలూరు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు తాలూకా సెంటర్‌లో ఎన్డీయే కూటమి కైకలూరు అసెంబ్లీ అభ్యర్ధి కామినేని శ్రీనివాస్ అహ్వానం మేరకు వారాహి విజయభేరి సభలో పవన్ పాల్గొని ప్రసంగించారు. ప్రధమంగా హెలిపాడ్ ప్రాంఘణం వద్ద కైకలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్ధి డాక్టర్ కామినేని శ్రీనివాస్, ఏలూరు పార్లమెంట్ అభ్యర్ధి మహేష్ యాదవ్‌లు పవన్ కళ్యాణ్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం సభలో పవన్ మాట్లాడుతూ కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు దూలెక్కి కొట్టుకుంటున్నారని జరగనున్న ఎన్నికలలో దూల తీర్చేద్దామన్నారు. దూలెక్కి కొట్టుకుంటున్న దూలం కావాలా మంచి మనిషి కామినేని శ్రీనివాస్ కావాలా ప్రజలే అలోచన చేయాలన్నారు. అంద్ర రాష్టంలోని వైసిపి ఎమ్మెల్యేలకి, వారి కొడుకులకి మనం భయపడవలసిన అవసరం లేదన్నారు. దశబ్ద కాలం నుంచి మీకోసం రాజీకీయాలలో అనేక అవమానాలు భరించానని, ఇప్పుడు కూడా మీ అందరి భవిష్యత్తు కోసం రాష్టంలో చంద్రబాబు, కేంద్రంలో నరేంద్ర మోదీతో కలసి కూటమి ఏర్పాటు చేశానన్నారు. ఈ దొంగల



శుక్రవారం కైకలూరు సభలో మాట్లాడుతున్న పవన్

ముఠా నుంచి ప్రజలను కాపాడుకో వాలన్నదే తన ధ్యేయమన్నారు. కైకలూరు నియో జకవర్గంలో ఈ ఎమ్మెల్యే కొడుకు చేసిన అవినీతి, అక్రమాలు ఎన్డీయే ప్రభుత్వం రాగానే బయటకు తీసి వారికి బుద్ధి చెప్తామన్నారు. ముఖ్యంగా కొల్లేరు సమస్య పరిష్కారం చేయాలంటే ఒక్క రాష్ట్ర అనుమతి చాలదు అందుకే ఇక్కడ కేంద్ర ప్రభుత్వం తరుపున డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ని ఎన్నికలలో నిలబెట్టానని, ఆయన చాలామంచి వ్యక్తి ఆరోగ్య శాఖ మంత్రిగా ఉద్యానం సమస్య చెప్పగానే ఆ సమస్య పైన అధ్యాయనం చేసి పరిష్కారమార్గం చూపించారని చెప్పారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులు కోసం మన ఎన్డీయే కూటమి రాగానే ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ నియోజకవర్గంలో కొల్లేరు సమస్య పరిష్కారం చేస్తానని, కలిదిండి మండలంలో ఒక అగ్నిమాపక కేంద్రం, రైతుబజార్, ముదినేపల్లి మండలం రైతులు దాన్యం నిల్వ కేంద్రాలు, డిగ్రీ కాలేజి, ఈఎస్ఐ హాస్పటల్, గరిసిపూడి అండర్ టెన్నల్ పైన రెగ్యూలేటర్ నిర్మాణం, ముఖ్యంగా కొల్లేరు గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతో స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తామని హామీలు ఇచ్చారు. ఇప్పుడు కొత్తగా ల్యాండ్ టైటలింగ్ యాక్టు ద్వారా మీ భూములు కూడా లాగేసుకుంటున్నాడని పేర్కొన్నారు. కైకలూరు నుంచి చెబుతున్నా జగన్ నీ అవినీతి కోటలు బద్దలకొడతామని సవాల్ విసిరారు. భవిష్యత్తులో మీ జీవితాలు బాగుండాలంటే కైకలూరు నియోజకవర్గంలో అసెంబ్లీ బిజెపి అభ్యర్ధిగా డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ని, ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్ధిగా పుట్టా మహేష్ యాదవ్‌ని అత్యంత మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున జనసేన నాయకులు, వీరమహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరవు మండలాల్లో ట్యాంకులతో నీరు

రూ.39 కోట్ల వ్యయానికి ఇసి అనుమతి: సిఎస్ జవహార్ రెడ్డి

**విజయవాడ.మే3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కరవు ప్రభావిత మండలాల్లోని 3,075 ఆవాసాలకు జూన్ వరకు మంచి నీటిని ట్యాంకులు ద్వారా అందిస్తామని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం రూ.39కోట్లు వ్యయం చేసేందుకు ఎన్నికల సంఘం అనుమతినిచ్చిందని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు సంబందించిన పనులకు ఈ నెల 13వ తేదిన ఎన్నికలు అయ్యాక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆమోదంతో పనులు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీరు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ పథకం పనులపై శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ నెలాఖరు వరకు ఎక్కడా మంచినీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి అనే సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. కాల్వల ద్వారా నీటి విడుదల చేసి, అన్ని సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నీటితో నింపామన్నారు. ప్రకాశం బ్యారేజీ, నాగార్జున సాగర్ కుడి కాల్వనుంచి 1 తేదీ వరకు మంచినీటి

>>2

# 14 అసెంబ్లీ సెగ్మెంట్లు సమస్యాత్మకం

ప్రత్యేకంగా మైక్రోఅబ్జర్వర్లు: రాష్ట్ర సిఇఒ ఎం.కె.మీనా

**విజయవాడ.మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగే దిశలో చర్యలు చేపట్టినట్లు ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా పునరుద్ఘాటించారు. శుక్రవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎక్కడెక్కడ హింసాత్మక పరిస్థితులు న్నాయి. సున్నిత,.అతిసున్నిత పరిస్థితులపై రాష్ట్రానికి వచ్చిన ఎన్నికల పరిశీలకుల గుర్తించారన్నారు. పరిశీలకుల నివేదికలు. వారి సిఫార్సులను అనుసరించి 14 నియోజకవర్గాల్లో సమస్యాత్మకంశాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నియోజకవర్గాల్లో 100శాతం వెబ్ కాస్టింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా ల్లో మాచర్ల, గురజాల, వినుకొండ, పెదకూర పాడు. ప్రకాశంజిల్లా ఒంగోలు, నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ, తిరుపతి జిల్లాలో తిరుపతి, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లా సెంట్రల్. చిత్తూరు జిల్లా పుంగనూరు. పలమనేరు. అన్నమయ్య జిల్లా పీలేరు. రాయచోటి. తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో వెబ్‌కాస్టింగ్ అమలు చేస్తామని ముఖేష్ కుమార్‌మీనా తెలిపారు. ఎన్నికల పరిశీలకుల సిఫార్సులను అనుసరించి సమస్యాత్మక



నియోజకవర్గాల్లో కేంద్రబలగాలను మోహరింపచేస్తామని తెలిపారు. ఈ నియోజక వర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలతో పాటు రాష్ట్రంలో 14,141 సమస్యాత్మక కేంద్రాలున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రానికి చెందిన 1,14,950 మంది సివిల్ పోలీసులు, 52 కంపెనీల రాష్ట్ర సాయిధ బలగాలతో పాటు అదనంగా 491 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను వినియోగించనున్నామన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులతో చర్చించిన మీదట ఇవాళ ఆదేశాలు జారీ చేసామన్నారు.

>>2

# బాబు, పవన్‌ను నమ్మితే నట్టేట ముంచేస్తారు

తప్పుడు హామీలిస్తున్న కూటమి నేతలు: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 3, ప్రభాతవార్త :** జిమ్ముక్కుల చంద్రబాబు మ్యానిఫెస్టో ఎన్నికలు అయ్యేంత వరకు ప్రజలకు చూపిస్తారని ఆ తర్వాత దాన్ని మాయం చేస్తారని మాజీ మంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం అన్నారు. పిఠాపురంలో మాజీమంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతా, ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ముద్రగడ తనయుడు గిరిబాబు, వైసిపి నాయకులతో కలిసి ముద్రగడ వంగా గీత కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముద్రగడ మాట్లాడుతూ అధికారం కోసం అబద్ధాలు చెప్పడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. ప్రజలను మోసం చేసే మ్యానిఫెస్టోను సినీ నటుడు పవన్ కళ్యాణ్ ఊకదంపుడు ప్రసంగాలు చేసి ప్రజలను మోసం చేయడానికి ప్రచారం చేయడడంపై ముద్రగడ మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ గడిచిన ఐదేళ్లలో ఎన్ని కష్టాలు ఎదురైనా ఐదేళ్ల కూడా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. పిఠాపురంలో పవన్‌కళ్యాణ్‌ను ఓడించాలని వంగా గీతాను గెలిపించాలని ముద్రగడ ప్రజలను కోరారని, నియోజకవర్గంలో సినీనటులు ప్రచారం

>>2

# ప్రభుత్వ తీరు బాధాకరం

కాంగ్రెస్ వచ్చాక పాత ఒపిఎస్ విధానం అమలు చేస్తాం

ఉద్యోగుల హక్కులు కాలరాస్తున్న జగన్: పిసిసి చీఫ్ షర్మిల

**కడప, మే 3, ప్రభాతవార్త బ్యూరో :** దివంగత వైఎస్ ఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో మేలు చేశారని, వైఎస్ జగన్ మాత్రం ద్రోహం చేశాడని, కాంగ్రెస్ వచ్చాక మళ్లీ పాత ఓపీఎస్ విధానాన్ని అమలు చేస్తామని ఏపీ కాంగ్రెస్ పార్టీ చీఫ్, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిళారెడ్డి అన్నారు. కడప జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ తీరు చాలా బాధాకరంగా ఉందని, గౌరవంగా బ్రతకాల్సిన ఉద్యోగులను అవమానిస్తున్నారని, ఉద్యోగుల గొంతునొక్కి ఉద్యోగుల హక్కులు కాలరాస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగ సంఘాలకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా సీఎం ఇవ్వలేదని, నవరత్నాలు అని గొప్పగా చెబుతున్నారని, ఉద్యోగుల విషయంలో మేము



అడిగే నవ సందేహాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చాక వారం రోజుల్లో సీపీఎస్ విధానం రద్దు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఓపీఎస్ విధానం అమలు చేస్తామన్నారు. ప్రతినెలా 1వ తేదీన జీతాలు అందుకోవాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు ప్రతినెలా 15 నుండి 25మధ్యలో జీతాలు అందుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 11వ పీఆర్సీ కమిషన్‌లో మీరు ప్రకటన చేసిన 27శాతం అని చెప్పి 23 శాతం తక్కువ ఇచ్చిన ఘనత మీది కాదా అని ఆయన ప్రశ్నించారు. పీఆర్సీలో కమీషన్లు వేసి కాలయాపన చేస్తున్నారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన 22వేలకోట్ల పాత బకాయిల సంగతి ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఉద్యోగులు సరెండర్ చేసిన లీవులు బకాయిలు రూ.2500కోట్లు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలన్నారు. ఉద్యోగులకు మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు రూ.118కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటి సంగతి ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఉద్యోగులం

>>2

# సునీత, వైఎస్ షర్మిల పిటిషన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది వివేకా హత్య కేసులో వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆ పార్టీ నేతలపై ఎన్నికల ప్రచారంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి మాట్లాడొద్దంటూ కడపజిల్లా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 16న జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని

>>2

04-5pg2exHMNWJQE.qxd:04-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1





శుక్రవారం అహ్మదాబాద్‌లో ఎన్నికలప్రచారంలో పాల్గొన్న బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా

# ఇంటింటికి కొత్త పథకాలు

>> చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు పాపిష్టి కళ్లతో వాలంటీర్లు ఇంటికి పోవాలని నిమ్మగడ్డ రమేష్ ద్వారా కేంద్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తాను అధికారంలోకి వస్తే ఇళ్ల స్థలం, సున్నా వడ్డీ ఉంటుందన్నారు. కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, వాహన మిత్ర, పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువు ఉంటుందన్నారు. ఇన్‌ఫుట్ సబ్సిడీ వ్యవధిలో మెరుగైన సేవలు ఉంటాయన్నారు. నాడు– నేడు ద్వారా వైద్య శాల అభివృద్ధి, గ్రామాల్లో ఆరోగ్య సురక్షతో పాటు వాలంటీర్ వ్యవస్థను అభివృద్ధిలోకి తీసుకొని రావడం జరుగుతుందన్నారు. చంద్రబాబునాయుడు 14 ఏళ్ల ముఖ్యమంత్రి పాలనలో పేదవాడికి ఉపయోగపడే ఏ స్కీమ్ చేయలేదని సభాముఖంగా జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో అవ్వాతాతల పెన్షన్ లేదన్నారు. 2014లో విడుదల చేసిన కరపత్రంలో ఏ ఒక్కటి కూడా చంద్రబాబు అమలు చేయలేదని అన్నారు. 87612 కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తానని రైతులకు అన్యాయం చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. 14205 కోట్లు పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానని మహిళలను మోసం చేశారనిఅన్నారు. ఆడ బిడ్డ పుడితే మహాలక్ష్మీ పథకం ద్వారా బ్యాంకు డిపాజిట్ చేస్తానని మాట తప్పారని అన్నారు. ఇంటింటికి ఉద్యోగం ఇస్తానని, ఉద్యోగం లేని వారికి రూ. 2వేలు నిరుద్యోగ బృతి అని మాట తప్పిన ఘనత చంద్రబాబుకే దక్కిందని అన్నారు. ఇంటింటికి కేజీ బంగారం ఇస్తానని అంటున్నారు ప్రజలు నమ్ముతారా, అబద్దాలకు రెక్కల కట్టి ప్రజల మనోభావాలతో చంద్రబాబు ఆటలాడుతున్నారని అన్నారు. పది రోజుల్లో జరిగే కురుక్షేత్ర సంగ్రామంలో పథకాల భవిష్యత్తుకు సంబంధించిన జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయని అన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే పథకాలు ముగింపుతో పాటు 2014లో చేసిన పరిపాలన మరలా యధావిధిగా జరుగుతుందన్నారు. తాను ఐదు సంవత్సరాల పాలనలో అర్హులైన వారందరికి మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు పక్కా ఇళ్లు నిర్మాణం జరపడం జరిగిందన్నారు. చంద్రబాబు ఏనాడైనా ఇంటి స్థలం ఇచ్చాడా, సింగపూర్ బ్రిడ్జి అభివృద్ధి జరిగిందా అని సభాముఖంగా జగన్‌మోహన్‌రెడ్డి తెలిపాడు. అప్పట్లో హైటెక్ సిటి అభివృద్ధి చంద్రబాబు ద్వారా జరిగిందా, అప్పుడు చేయని అభివృద్ధి చంద్రబాబు రేపు సూపర్‌సిక్స్ సిక్స్, సెవెన్ పథకాలతో ప్రజలు నమ్మి ఎలా ఓటు వేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, జిల్లా కోఆపరేటీవ్ బ్యాంకు చైర్మన్ బల్లి ప్రసాద్‌రెడ్డి, కదిరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ తీరు బాధాకరం

>> దరికి అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే అని వైఎస్ఆర్ చూసుకున్నట్లు ఉద్యోగులను భద్రంగా చూసుకుంటామన్నారు. కొంత మంది ఐఏఎస్ అధికారులు పెన్షన్ పంపిణీ పేరు తో వైఎస్ఆర్‌సీపీకి మేలు చేయాలని వృద్ధులను చంపుతున్నారన్నారు. వైఎస్ జగన్ మళ్లీ అధి కారంలోకి రాకపోతే పెన్షన్లు ఆగుతాయనే భయా న్ని సృష్టిస్తున్నారన్నారు. కావున ఉద్యోగులంతా కాంగ్రెస్‌వైపు నిలవాలని ఆమె కోరారు.

# మీ ఇంటికే పెన్షన్

>> బాబాయిని చంపి అమాయకుడిలా, ఇప్పుడు ఎన్నికలలో కనిపించని గులక రాయితో జగన్ డ్రామాలాడుతున్నారు. సిఎం జగన్ ఒక అహంకారి, ఒక సైకోనని విమర్శించారు. ఉద్యోగులపై 1500 కేసులు పెట్టిన సైకో సిఎం జగన్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలను జగన్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు టిడిపి అండగా ఉంటుందన్నారు. బిసిలకు ఏటా 30 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పారు. ముస్లింలకు రంజాన్ తోఫా, దుకాన్– మకాన్, దుల్హన్ వంటి పథకాలు అమలు చేసిన ఘనత టిడిపిదేనన్నారు. ముస్లింలకు 50 ఏళ్ళకే పించన్, ఇమాంలకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. మీ కుటుంబానికి పద్ద కొడుకుగా ఉండి ప్రతి నెల 1వ తేదీన అవ్వా తాతలకు నెలకు 4 వేల పెన్షన్ నేరుగా వారి ఇంటి వద్దకు పంపే బాధ్యత తను తీసుకుంటానన్నారు. రైతు సంక్షేమానికి టిడిపి పెద్ద పీఠ వేస్తుందన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఏడాదికి 3 ఉచిత సిలెండర్లు, మహిళళకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు రూ.1500, యువతకు 20 లక్షల ఉపాది అవకాశాలు, నెలకు 3 వేల నిరుద్యోగ భృతి, స్కూల్‌కు వెళ ప్రతి విద్యార్ధికి ఏడాదికి రూ.15వేలు ఇచ్చే బాధ్యత టిడిపి తీసుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుక అదిస్తామని హామీనిచ్చారు. నీళ్ళు లేక ఉపాది అవకాశాలు లేక ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం నియోజకర్గాన్ని అన్ని విదాలా అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. మార్కాపురంను జిల్లా చేస్తామన్నారు. వెలుగొండ ప్రాజక్టును పూర్తి చేసి, పొదిలి మండలాన్ని వెలుగొండ ఆయకట్టులో చేరుస్తామన్నారు. సర్వజనుల సంక్షేమమే టిడిపి, జనసేన, బిజేపి కూటమి ధ్యేయమని చంద్రబాబు పేర్కొన్నారు. గత 35 ఏళ్ళుగా మాగుంట కుటుంబం జిలా అభ్రివృద్ధికి పాటుపడుతుంటే సైకో ముఖ్యమంత్రి జగన్ యర్రచందనం స్మగ్లర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని తీసుకొచ్చారన్నారు. మీకు సేవ చేసే నాయకుడు కావాలో స్మగ్లర్ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ టిడిపి, జనసేన, బిజేపి కూటమి అభ్యర్థిమాగుంట శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, కందుల విగ్నేష్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదద్శి వరికుంట్ల అనిల్, మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, పట్టణ అధ్య క్షులు ముల్లా ఖుద్దూస్, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కాటూరి చిన్నబాబు, డాక్టర్ స్వర్ణ గీత, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, టిఎన్ఎస్ ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వర రావు, మాజీ ఎంపిటిసి డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్, గాలిముట్టి నరసింహారావు, మండ ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీనివాసులు, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి, ఎస్ఎం బాషా, టిడిపి జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్, ఒంగోలు పార్లమెంట్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య, కొనకనమిట్ల మండల కన్వినర్ మోరబోయిన బాబురావు, రైతు సంఘం నాయకలు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ జిలనీబాష, పట్టణ మైనార్టీ నాయకులు షేక్ మంగాపురం ఖాశిం, ఖలీనాయక్, షేక్ మౌలాలీ, సురేష్, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, రోళ్ళ శ్రీను, మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం, షేక్ మెహిరున్నీసాబేగ ం,, ఓబయ్య, ఆవులూరి కోటేశ్వరరావు, ఆవులూరి కోటప్ప నాయుడు, పంచాయతీ జిలానీ, షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చంద్రబాబు, పవన్ 'ప్రజాగళం', రోడ్‌షో

**అమరావతి, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు 'ప్రజాగళం' పర్యటనల్లో భాగంగా శనివారం దర్శి, నూజివీడు నియోజకవర్గాల్లో ఎన్నికల సభల్లో పాల్గొనున్నారు. సాయంత్రం కాకినాడ రూరల్, కాకినాడ సిటీ నియోజకవర్గాల్లో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌తో కలిసి రోడ్‌షో, ప్రజాగళం సభల్లో చంద్రబాబు ప్రజల నుద్దేశించి ప్రసగించనున్నారని పార్టీ అధిష్ఠానం శుక్రవారం రాత్రి తెలియజేసింది.



మంచినీరు, ఉపాధి హామీపనుల తదితరంశాలపై నిర్వహించిన సమీక్షలో సీఎస్ జవహర్‌రెడ్డి

# కరవు మండలాల్లో ట్యాంకులతో నీరు

>> అవసరాలకు నీటి విడుదల చేసామన్నారు. జవహర్‌రెడ్డి భూగర్భ జలమట్టాలు స్థాయి ఏ విధంగా ఉంది అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నీటిని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నింపామన్నారు. నిబంధనలను అసురించి మహాత్మాగాంధీ జాతీ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పని కల్పిస్తున్నారు. ఉదయం 7.30గంటల నుంచి 10.30గంటల వరకు ఉపాధి పనులు జరుగుతున్నాయన్నారు. గురువారం ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా 28.56 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ కీలకాధికారి శశిభూషణ్ పలు అంశాలు తెలిపారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, జలవనరుల శాఖ ఇఎన్సీ నారాయణరెడ్డిలు వర్చువల్‌గా మాట్లాడిన ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్సీ కృష్ణారెడ్డి, ప్రజారోగ్య సాంకేతిక విభాగం ఈఎన్సీ ఆనందరావు, ఎస్ఆర్జీఎస్ డైరెక్టర్ చిన తాతయ్య. జెడీ ఎంఏయుడి ఎస్ రవీంద్ర, భూగర్భ జలవనరుల శాఖ డైరెక్టర్ జాన్ సత్యరాజ్, ఎడీ విశ్వేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# 14 అసెంబ్లీ సెగ్మెంట్లు సమస్యాత్మకం

>> జనసేన పార్టీ చేసే 21 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏ లోక్‌సభ స్థానాల పరిధిలోకి వస్తాయో,.ఆ స్థానాల్లో గాజు గ్లాసు గుర్తును ఇతరులకు కేటాయించబోమని ఈసీ ఏపీ హైకోర్టు స్పష్టం చేసామన్నారు. ఏపీ హైకోర్టు ఇందుకు అంగీకరిం చిందని వెల్లడించారు. ఈ విషయంలో మరింక వివాదం కొనసాగదన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్‌ను నియమించాలని నిర్ణయించామన్నారు. ఆపోలింగ్ కేంద్రాల పరిధిలో రాష్ట్ర పోలీసు, కేంద్రసాయుధ బలగాలు క్రమం తప్పకుండా తరచు కవాతు నిర్వహిస్తాయన్నారు. ఆ పరిధిలో పెండింగ్ నాన్‌బెయిలబుల్ వారంట్లను త్వరిగతిన జారీ చేయాలని ఇప్పటికే ఆదేశించామన్నారు. గత ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన వారిని, ఎస్సీ. ఎస్టీలపై దాడులకు పాల్పడిన నేరచరిత్ర ఉన్న వారి కదలికలపై నిఘా పటిష్ట పరిచామన్నారు. జైళ్ళలోను నిఘా పటిష్టం చేసామన్నారు. జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల్లోని జైళ్ళను తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది, జైళ్ళ మాన్యువల్ సక్రమంగా అమలు అయ్యే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఇక గతంలో ఎన్నికల అక్రమాలకు పాల్పడి ప్రస్తుతం జైళ్ళలో ఉన్న ఖైదీ ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. వీరితో ములాఖత్‌లు రద్దు చేసామన్నారు. ఖైదీలను జైలు నుంచి తరలించకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

# బాబు, పవన్‌ను నమ్మితే నట్టేట ముంచేస్తారు

>> చేసిన ప్రజల తీర్పు ఇచ్చేది వైసిపి పార్టీకే అని ముద్రగడ అన్నారు. వంగా గీతా, ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాట్లాడుతూ పిఠాపురంలో వైసిపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముద్రగడ నీతి నిజాయితీ గల నాయకుడని ప్యాకేజీల కోసం పదువల కోసం వైసిపి పార్టీలోకి రాలేదన్నారు. ముద్రగడ పద్మనాభం పిఠాపురం నియోజకవర్గంలో గత రెండు నెలలు కాలం నుండి పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి, వైసిపి విజయానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. వైసిపి విజయానికి ప్రతీ ఒక్కరూ కష్టపడాలని వంగా గీతా, పెండెం దొరబాబు వైసిపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:03/05/24

DAY - SINGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 677539
2nd Prize Rs.7000/- 10408
3rd Prize Rs.3500/-
03548 19773 27014 50267 51687
70965 77152 85233 86241 87032
4th Prize Rs.200/-
3392 4878 5651 6108 6422 7724 8351
8827 9463 9725
5th Prize Rs.100/-
0264 0597 0656 2990 3780 4413 4902
5665 9277 9884
6th Prize Rs.50/-
0015 1307 2107 3263 5241 7104 8435
0032 1321 2151 3279 5245 7283 8753
0073 1331 2173 3319 5394 7331 8867
0089 1410 2225 3565 5422 7496 9289
0215 1435 2329 3596 5449 7508 9347
0341 1528 2627 3621 5510 7513 9405
0665 1536 2635 3792 5749 7526 9449
0669 1623 2733 3815 5764 7543 9479
0771 1665 2800 4144 5808 7640 9819
0849 1701 2827 4435 5814 7676 9882
0900 1745 2986 4500 6022 7807
0921 1845 3033 4597 6053 7815
0983 1924 3066 4611 6096 7854
1202 2025 3149 4653 6489 8084
1281 2070 3176 4809 6545 8421

DAY - KUIL SERIES Dr No:237
1st Prize Rs.100000/- 197947
2nd Prize Rs.7000/- 49172
3rd Prize Rs.3500/-
03118 11766 21054 30490 31597
35903 44083 52619 61119 82151
4th Prize Rs.200/-
0034 0565 1034 1265 5535 6319 6920
7379 7898 8335
5th Prize Rs.100/-
0512 1717 1925 3319 3524 4026 6463
7300 8930 9698
6th Prize Rs.50/-
0394 1454 2792 4174 5979 7595 9121
0471 1594 2848 4559 6064 7826 9143
0477 1607 2899 4719 6090 8008 9646
0733 1739 2912 4725 6123 8076 9647
0820 1750 2976 4873 6131 8098 9781
0830 1776 2977 4960 6213 8152 9789
0887 1907 3022 4999 6310 8199 9825
0975 1920 3191 5045 7025 8254 9874
1019 2086 3234 5171 7044 8398 9895
1091 2091 3279 5230 7197 8911 9985
1273 2366 3371 5264 7242 8960
1298 2390 3381 5442 7385 8963
1300 2474 3462 5725 7399 8985
1442 2518 3599 5728 7429 8990
1452 2616 3773 5807 7581 9043

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:03/05/24

DAY - ROSA SERIES Dr No:237
1st Prize Rs.100000/- 521683
2nd Prize Rs.7000/- 14787
3rd Prize Rs.3500/-
03889 20874 24964 38971 39233
50764 69572 71822 73287 92945
4th Prize Rs.200/-
1317 2828 3992 4231 5156 5193 5424
6859 8832 9056
5th Prize Rs.100/-
0079 3103 4435 5194 7022 7407 7603
7629 8756 9555
6th Prize Rs.50/-
0242 2318 3199 5013 5817 7287 8578
0392 2358 3269 5075 5823 7402 8724
0588 2500 3340 5107 5877 7416 8766
0690 2510 3351 5197 5909 7483 8901
0808 2599 3359 5203 6054 7495 8903
1019 2629 3461 5221 6117 7592 9033
1232 2697 3475 5291 6262 7618 9497
1383 2768 3586 5362 6420 7691 9527
1457 2865 3731 5411 6421 7712 9615
1509 2908 3759 5511 6501 7964 9808
1643 2976 4063 5567 6514 8021
1698 3061 4086 5616 6635 8151
1819 3066 4186 5633 6675 8326
1830 3158 4812 5693 6711 8332
2088 3173 4982 5795 6825 8544

DAY - DEAR SERIES Dr No:237
1st Prize Rs.100000/- 782618
2nd Prize Rs.7000/- 63257
3rd Prize Rs.3500/-
11725 37057 37201 41692 50290
50642 67481 75888 79115 95564
4th Prize Rs.200/-
0008 1365 3950 5779 5891 6272 6918
7026 9519 9795
5th Prize Rs.100/-
1554 1866 1888 2733 3771 7871 7876
7909 8129 9474
6th Prize Rs.50/-
0023 1647 2882 4308 5684 7600 8906
0103 1674 2890 4442 5746 7737 8912
0192 1740 3000 4557 5757 7758 8919
0263 1830 3089 4724 5769 7764 8979
0413 1863 3093 4754 5827 7822 9001
0508 1874 3371 4814 5887 7961 9074
0518 1879 3537 4870 5948 8029 9171
0627 1989 3719 4944 6019 8056 9564
1008 2033 3787 4953 6189 8137 9623
1016 2332 3897 5006 6346 8234 9764
1065 2349 4071 5126 6436 8395
1229 2396 4126 5269 6521 8526
1345 2628 4144 5514 6611 8543
1530 2746 4192 5562 6863 8806
1595 2819 4267 5563 7578 8830

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:03/05/24

DAY - THANGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 464845
2nd Prize Rs.7000/- 79565
3rd Prize Rs.3500/-
01241 01918 10770 16888 21412
66582 72423 73845 88151 90833
4th Prize Rs.200/-
0051 1437 2014 3084 6695 7137 7451
8933 9346 9878
5th Prize Rs.100/-
1364 1875 1977 2786 3418 4568 5714
6062 6248 6404
6th Prize Rs.50/-
0042 1076 3183 4805 6011 7653 8979
0199 1295 4009 4967 6281 7680 9013
0202 1895 4147 4969 6495 7879 9337
0236 1948 4150 5124 6547 7897 9358
0268 1958 4195 5241 6628 7924 9468
0376 2026 4208 5250 6634 8048 9727
0422 2053 4370 5369 6717 8069 9728
0446 2138 4475 5449 6830 8143 9870
0492 2427 4485 5639 6901 8377 9881
0538 2558 4597 5650 7013 8453 9888
0542 2763 4622 5769 7099 8454
0724 2868 4641 5778 7178 8505
0771 2876 4647 5866 7350 8574
0821 2984 4753 5872 7518 8874
0844 3168 4765 5910 7574 8941

DAY - VAIRAM SERIES Dr No:96
1st Prize Rs.50000/- 574946
2nd Prize Rs.7000/- 56933
3rd Prize Rs.3500/-
28254 39919 63419 65777 68941
70106 76966 88804 91640 92937
4th Prize Rs.200/-
0209 2155 5470 5733 6951 7512 8691
8790 9152 9563
5th Prize Rs.100/-
0133 0872 2566 3097 4915 6172 6449
7284 9716 9899
6th Prize Rs.50/-
0607 2292 3407 5718 7176 8558 9183
0611 2311 3701 5775 7498 8564 9306
0645 2330 3813 5798 7511 8606 9347
0691 2394 3822 5857 7571 8611 9456
0797 2433 3868 5884 7826 8700 9496
0859 2459 4365 5915 7860 8740 9598
0922 2534 4508 6038 8073 8749 9684
0943 2655 4693 6053 8149 8791 9729
1004 2730 4719 6074 8229 8793 9765
1405 2957 4993 6223 8234 8808 9788
1594 3058 5271 6302 8298 8854
1757 3126 5300 6652 8329 8890
2075 3155 5310 6723 8368 9049
2083 3343 5689 6910 8443 9090
2144 3379 5709 7150 8464 9106

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:03/05/24

DAY - NALLANERAM SERIES Dr No:237
1st Prize Rs.50000/- 299929
2nd Prize Rs.7000/- 67822
3rd Prize Rs.3500/-
04396 09882 25537 50418 63439
66207 72047 76842 90330 91956
4th Prize Rs.200/-
3002 3834 4268 4422 5090 5330 5675
5849 6487 7017
5th Prize Rs.100/-
0299 0644 0996 2728 3207 4903 4946
6311 7200 7643
6th Prize Rs.50/-
0081 1432 3053 4439 6089 7993 9493
0116 1588 3057 4465 6378 8045 9528
0176 1640 3073 4554 6745 8215 9626
0387 1696 3085 4616 6876 8521 9627
0685 1808 3219 4696 6880 8821 9802
0823 1812 3256 4730 7034 8929 9823
0849 1969 3328 4792 7158 8933 9838
0904 2071 3375 4848 7169 9059 9890
0925 2099 3751 5494 7243 9108 9916
1105 2115 3757 5497 7450 9171 9968
1141 2147 3857 5628 7544 9221
1233 2151 3915 5774 7551 9275
1264 2154 4099 5848 7721 9339
1332 2327 4170 6006 7752 9370
1425 2680 4319 6081 7753 9374

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 952871
2nd Prize Rs.7000/- 71602
3rd Prize Rs.3500/-
01926 07123 31351 48804 65612
69458 71913 72304 90964 94149
4th Prize Rs.200/-
1028 1174 2661 3804 3880 4922 5037
5365 6981 8670
5th Prize Rs.100/-
1716 2618 3205 4221 5634 6047 6324
7504 7921 8306
6th Prize Rs.50/-
0305 1592 3333 4798 5891 7380 8946
0307 1609 3392 4903 5939 7462 9095
0474 1723 3520 4950 5961 7489 9170
0529 1798 3654 5136 6153 7514 9201
0541 2293 3712 5148 6316 7647 9330
0573 2392 3783 5152 6382 7797 9349
0687 2399 3802 5194 6409 7881 9384
0728 2462 4060 5338 6425 8017 9679
0748 2510 4141 5555 6562 8203 9700
0840 2840 4195 5709 6787 8323 9917
0873 2858 4451 5742 6815 8347
0943 2879 4472 5783 6823 8385
0966 3042 4636 5796 6972 8391
1195 3182 4640 5797 7047 8645
1274 3318 4740 5887 7240 8914

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:03/05/24

DAY - KUMARAN SERIES Dr No:237
1st Prize Rs.50000/- 334442
2nd Prize Rs.7000/- 54805
3rd Prize Rs.3500/-
01974 02630 23793 26297 32557
44604 57186 57942 65150 68611
4th Prize Rs.200/-
1031 1588 1962 5263 5622 5800 6268
7975 8560 9485
5th Prize Rs.100/-
0714 0801 2246 2357 2534 7289 7374
7668 8764 9644
6th Prize Rs.50/-
0023 2006 3310 3959 5656 7279 8797
0163 2055 3372 4115 5947 7382 8862
0231 2104 3382 4196 6026 7518 9043
0469 2360 3385 4316 6158 7521 9166
0483 2374 3474 4352 6307 7528 9368
0756 2408 3476 4482 6351 7752 9455
0767 2465 3532 4509 6546 7817 9657
0805 2517 3570 4685 6559 7941 9810
0935 2673 3601 5058 6580 7955 9824
1183 2869 3602 5265 6612 7984 9882
1185 2905 3634 5347 6812 8028
1205 2939 3680 5483 7015 8067
1315 2941 3887 5533 7076 8401
1717 2954 3941 5550 7079 8431
1881 3242 3953 5654 7131 8646

DAY - VISHNU SERIES Dr No:237
1st Prize Rs.50000/- 863684
2nd Prize Rs.7000/- 91354
3rd Prize Rs.3500/-
13382 15023 18182 29736 32790
35071 48211 50231 56964 62865
4th Prize Rs.200/-
0758 1574 3739 3892 4362 5368 5663
5966 7149 7164
5th Prize Rs.100/-
0183 1461 2061 2227 2768 5106 5393
6101 8053 8888
6th Prize Rs.50/-
0224 1501 4042 5523 6970 7873 9099
0311 1568 4141 5624 6974 7874 9139
0325 1655 4206 5765 7023 7886 9143
0379 1691 4387 5981 7062 7965 9250
0433 1822 4585 6085 7074 8067 9264
0475 2034 4587 6205 7162 8099 9463
0604 2556 4654 6250 7195 8150 9564
0651 2642 4685 6387 7210 8156 9613
0921 3102 5107 6435 7378 8636 9963
0986 3103 5141 6681 7487 8727 9972
1006 3121 5162 6775 7565 8839
1028 3313 5193 6787 7570 8840
1260 3467 5312 6832 7600 8935
1393 3475 5475 6940 7749 8979
1483 3634 5484 6952 7775 8999

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:03/05/24

SWARNALAXMI SERIES Dr No:237
1st Prize Rs.50000/- 697128
2nd Prize Rs.7000/- 24480
3rd Prize Rs.3500/-
17657 25641 36479 45652 48790
55723 67349 79146 81704 93475
4th Prize Rs.200/-
0134 0597 1088 1825 1950 3164 4171
4207 5048 8817
5th Prize Rs.100/-
0094 0402 2395 4034 5273 6198 6837
6936 8044 9766
6th Prize Rs.50/-
0110 1539 2618 3820 5266 7373 8516
0158 1596 2741 3890 5620 7475 8698
0200 1795 2751 3907 5674 7496 8859
0398 1807 2790 3909 5780 7535 9021
0548 1892 2905 4087 5897 7579 9105
0596 1991 2995 4107 5967 7663 9139
0775 2050 3082 4108 6057 7667 9525
0785 2051 3200 4366 6093 8093 9790
0945 2132 3212 4399 6247 8256 9944
1049 2134 3392 4645 6940 8257 9970
1165 2204 3525 4857 7178 8275
1169 2206 3627 4997 7179 8297
1228 2302 3748 5144 7246 8444
1364 2354 3757 5168 7252 8445
1502 2390 3798 5234 7354 8491

DAY - LION SERIES Dr No:96
1st Prize Rs.50000/- 952437
2nd Prize Rs.7000/- 99776
3rd Prize Rs.3500/-
16491 27457 31242 46390 48863
52476 63763 75903 84117 96366
4th Prize Rs.200/-
2901 3040 3290 3539 3726 3935 3992
8722 9243 9455
5th Prize Rs.100/-
1405 1800 2164 2555 2837 5506 5585
7128 7311 9093
6th Prize Rs.50/-
0078 1662 3354 4371 5904 7568 9052
0195 1802 3363 4537 5952 7672 9196
0296 1849 3438 4748 6040 7703 9278
0459 2075 3448 4763 6098 7726 9351
0530 2087 3479 4768 6218 7753 9374
0609 2158 3535 4795 6429 7878 9562
0645 2369 3746 4997 6501 7887 9673
0826 2522 3754 5026 6675 7902 9685
0874 2612 3805 5464 6728 8006 9863
0880 2673 4000 5597 6831 8159 9990
0892 2676 4009 5644 6869 8231
0961 2942 4013 5716 6878 8673
1251 2972 4229 5748 7097 8688
1268 2979 4304 5786 7099 8879
1344 3289 4368 5811 7426 8963

# సునీత, వైఎస్ షర్మిల పిటిషన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు

>> కోరుతూ వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, పులివెందుల తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి హైకోర్టులో వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు. పిటిషనర్ల తరపున మురళీధర్‌రావు, గూడపాటి వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలపై జిల్లా కోర్టులో కూడా సునీత తదితరులు అప్పీలు పిటిషన్లు దాఖలు చేశారు. సాధ్యమైనంత త్వరగా ఆ వ్యాజ్యాలపై విచారణ జరిపి, ఈనెల 8వ తేదీలోపు తగు నిర్ణయం తీసుకోవాలని జిల్లా కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

హైకోర్టులో వేసిన వ్యాజ్యాలపై విచారణను ముగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# గాంధీ కుటుంబ విధేయునికి పట్టం కట్టిన కాంగ్రెస్!

**అమేథి, మే 3:** గాంధీ కుటుంబానికి సుదీర్ఘకాలంగా విధేయునిగా కొనసాగిన కిశోరీలాల్‌శర్మ ఈసారి అమేథి నియోజకవర్గంనుంచి కేంద్ర మంత్రి స్మృతి ఇరానిపై పోటీకి దిగారు. శుక్రవారం ఉదయం నిర్ణయాన్ని సిఇసి ప్రకటించింది. ఈసారి రాహుల్‌గాంధీ సోనియా నియోజకవర్గం రాయ్‌బరేలినుంచి పోటీచేస్తున్నారు. తనకు టికెట్ ఇవ్వడంపట్ల కిశోరీలాల్‌శర్మ ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంకలకు కృతజ్ఞతలు తెలిపారు. తనలాంటి ఒక చిన్నపాటి కార్యకర్తకు ఎంపిగా పోటీచేసే అవకాశం కల్పించారని, దశాబ్దాలుగా వారి కుటుంబం అధీనంలోనే ఉన్న నియోజకవర్గంనుంచి తనను ఎంపికచేయడం తన అదృష్టం అన్నారు. ఎంతైనా కష్టపడతానని, ఈ నియోజకవర్గంలో 40 ఏళ్లుగా పనిచేస్తున్నానని అందువల్ల గెలుపు పట్లతనకు ధీమా ఉందని అన్నారు. ఓటమి భయం వల్లనే గాంధీ కుటుంబం పరారయిందన్న బిజెపి విమర్శలపై స్పందిస్తూ రాహుల్ గాంధీ దేశం మొత్తంకోసం పోరాటంచేస్తున్నారని ఎక్కడినుంచి అయినా పోటీచేయవచ్చున్నారు. పంజాబ్‌లోని లూథియానాకు చెందిన కిశోరీలాల్‌శర్మను అందరూ కెఎల్‌శర్మ అని పిలుస్తారు. 1987లో అమేథికి వచ్చిన ఆయన పార్టీకోసం నియోజకవర్గంలో అప్పటినుంచి కొనసాగుతున్నారు. కెఎల్‌శర్మ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి అత్యంత సన్నిహితునిగా ఉన్నారు. గాంధీ కుటుంబంతో ఆయనబంధం రాజీవ్‌గాంధీ హత్యతర్వాత మరింతగా పెనవేసుకుపోయింది. 1999లో అమేథినుంచి సోనియా గెలుపు వెనుక కెఎల్‌శర్మ పాత్ర ఎంతో ఉందన్నారు. శర్మ అమేథి, రాయ్‌బరేలిల్లో పార్టీ వ్యవహారాలను అప్పటినుంచి చూస్తూ వస్తున్నారు.

# నిజాంషుగర్ ఫ్యాక్టరీలు త్వరలోనే ఓపెన్

## వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద రూ.43 కోట్లు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే3:** రాష్ట్రంలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలు త్వరలోనే తెరుచుకోనున్నాయి. అధికారం చేపట్టినప్పటి నుంచి నాలుగు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు కొలిక్కి వచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు గురువారం సిఎం కార్యాలయం నుంచి విడుదలైన వివరాల మేరకు చక్కెర ఫ్యాక్టరీలకు సంబంధించిన పాత బకాయిలను వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపింది. అందుకు బ్యాంకర్లు సమ్మతించటంతో ఫ్యాక్టరీల బబాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద రూ.43 కోట్లు విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూతపడ్డ చక్కెర పరిశ్రమలను తెరిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మూతపడ్డ చక్కెర పరిశ్రమల పునరుద్ధరణకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సారథ్యంలో జనవరిలోనే మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. బోధన్, ముత్యంపేటలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి పాత బకాయిలు, ఆర్థిక ఇబ్బందులపై ఈ కమిటీ పలు దఫాలుగా చర్చలు జరిపింది. బకాయిలు చెల్లింపులకు వన్ టైమ్ సెటిల్మెంట్ అవకాశం ఇవ్వాలని బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపింది. సెప్టెంబర్ 17 లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.43 కోట్లను విడుదల చేయటంతో త్వరలోనే మూతపడ్డ చక్కెర ఫ్యాక్టరీలు తెరిచేందుకు మార్గం సుగమమైంది.

## రాయ్‌బరేలీలో రాహుల్ నామినేషన్‌కు హాజరైన తెలంగాణ సిఎం రేవంత్

**హైదరాబాద్, మే3,ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలి లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు రాహుల్‌గాంధీ శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరైనారు. బేగంపేట విమానశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ,రేవంత్‌రెడ్డి ఇద్దరు కలిసి వెళ్ళారు. మల్లికార్జునఖర్గే ప్రత్యేక విమానంలో రాయబరేలికి వెళ్ళుతూ హైదరాబాద్ బేగంపేట విమానశ్రయంలో ఆగినారు. ఏఐసిసి అధ్యక్షుడికి ప్రభుత్వసలహాదారు హార్కర వేణుగోపాల్ ఎంపి అనిల్ యాదవ్ స్వాగతం పలికారు.

## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం: 20 మంది దుర్మరణం

**పెషావర్, మే 3:** పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. కారకోమ్ జాతీయ రహదారిపై బస్సు అదుపుతప్పి లోయలో పడిన ఘటనలో 20 మంది దుర్మరణం చెందినట్లు పోలీసులు వెల్లడించారు. రావల్పిండి నుంచి గిల్గిత్‌కు వెళ్తున్న బస్సు.. గిల్గిత్–బాల్టిస్థాన్‌లోని డయామర్ జిల్లాలో శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో పర్వత ప్రాంతంలో ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతోనే ఈ బస్సు అదుపు తప్పిందన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. సైనిక హెలికాప్టర్లతో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు.. క్షతగాత్రులను చిలాస్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతులసంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-05-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
ఏకాదశి రా. 8.39, పూర్వాభాద్ర రా. 10.06,
వర్జ్యం ఉ. 6.50-8.18
దు. ఉ. 5.49-7.28
శుభసమయం ఉ. 8.29-9.18, సా. 4.15-5.00
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వాహనయోగం పొందుతారు.

**వృషభం :** ముఖ్యమైన పనులలో నిదానం అవసరం. దైవ చింతన కలిగి ఉంటారు.

**మిథునం:** వినోదాలలో పాల్గొంటారు. క్రీడల యందు ఆసక్తి కలిగి వుంటారు. వస్తులాభాలు పొందుతారు.

**కర్కాటకం :** శుభకార్య చర్చలలో పాల్గొంటారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**సింహం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. వాహన యోగ సూచన.

**కన్య :** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**తుల :** నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుతాయి.

**ధనుస్సు:** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుతాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

**మకరం :** వాహనాలు, స్థిరాస్తులు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. శుభవార్తలు వింటారు.

**కుంభం :** భూలాభం పొందుతారు. సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మీనం :** విందు, వినోదాలలో, చురుకుగా పాల్గొంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రైల్వే ఐఆర్‌టిఎస్ అధికారుల బదిలీలు

**గుంతకల్లు రైల్వే, మే 03 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వేలో ఐఆర్‌టిఎస్ క్యాడర్‌లో పని చేస్తున్న పలువురు ఉన్నతాధికారులను బదిలీ చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిసిఎంగా పని చేస్తున్న ఎం. బసవరాజ్‌ను ఆపరేటింగ్ విభాగం జోనల్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా బదిలీ చేశారు.

ఆయన స్థానంలో ప్రస్తుతం హైదరాబాద్ డివిజన్‌లోని సీనియర్ డిసిఎంగా పని చేస్తున్న వై.బాలాజీ కిరణ్‌ను సికింద్రాబాద్ సీనియర్ డిసిఎంగా నియమించారు.

సికింద్రాబాద్ స్టేషన్‌డైరెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ జెడ్ అనిరుద్ అమర్‌ను హైదరాబాద్ సీనియర్ డిసిఎంగా సర్దుబాటు చేశారు.

# తిరుమల సమాచారం

## ఈదురుగాలులతో జోరు వర్షం - కూలిన వృక్షం




**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలగిరులపై శుక్రవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన బలమైన వర్షం కురిసింది. సుమారు 20నిమిషాలపైగా వర్షం పడటంతో వేడివాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు వీచాయి. ఈదురుగాలులతో వర్షం మొదలవ్వడంతో ఆలయం పరిసరాల్లో ఉన్న చిన్నపాటి షెడ్లు పైన రూఫ్‌లు లేచాయి. వడగళ్ళతో కూడా వర్షం పడింది. బలమైన వర్షం కురవడంతో ఎండ వేడినుంచి భక్తులు ఉపశమనం పొందారు. రెండవరోజు శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో భక్తులు ఆలయంలోపలకు, వెలుపలకు తడుస్తూ సేదదీరారు. రెండురోజులు వరుసగా కురుస్తున్న వానలకు తిరుమలకొండ చల్లబడుతోంది. కౌస్తుభం వద్ద ఓ భారీ వృక్షం నేలకొరిగింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం లేదు. సాయంత్రానికి వాతావరణం చల్లటిగాలులు వీచాయి.

## శ్రీవారి సేవలో ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్ నరసమ్మ



**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:**హైదరాబాద్ ఆదాయపుపన్ను శాఖ ప్రధాన కమిషనర్ ఎస్.నరసమ్మ శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'భాష్యం' పేరుతో వ్యాఖ్యానం - శాస్త్రోక్తంగా భాష్యకారుల ఉత్సవం ఆరంభం



**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** భగవద్ రామానుజులు విశిష్టాద్వైత సిద్ధాంపరంగా మీమాంస గ్రంధానికి "శ్రీభాష్యం"పేరుతో వ్యాఖ్యానం చేయడంతో భాష్యకారుల ఉత్స వాలు ఆరంభమవుతాయి. 19 రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాల్లో 12వతేదీ భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. శుక్రవారం ఉదయం తిరుమల ఆలయంలో భాష్యకార్ల ఉత్స వాలు ప్రారంభమయ్యాయి. రామానుజులు జన్మించిన ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది ఆలయంలో ఈ సాత్తుమొర నిర్వహిస్తారు. తొలిరోజు శుక్రవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మొదటి గంట తరువాత రామానుజులవారిని బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జీయంగార్లు దివ్యప్రబంధ గోష్టి చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

## జూన్ 1నుండి 5వరకు తిరుమలలో హనుమత్ జయంతి ఉత్సవాలు

### - వేసవిసెలవుల రద్దీకి తగ్గట్లు భక్తులకు ఏర్పాట్లు - టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలోని మరోఆధ్యాత్మిక క్షేత్రం ఆకాశగంగ వద్ద బాలాంజనేయస్వామి ఆల యంలో జూన్ 1వతేదీ నుండి 5వరకు ఐదు రోజులపాటు హనుమత్ జయంతి ఉత్సవాలు అత్యంత వేడుకగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 1వతేదీ శనివారం వెంకన్న ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామికి విశేషంగా తిరుమం జనం, 7వమైలు వద్ద ఉన్న ప్రసన్న ఆంజనే యస్వామికి పూజా కార్యక్రమాలు జరుగు తాయి. హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్దఉన్న బాలాంజనేయస్వామికి విశేష అభిషేకం,పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. హనుమంతుని జన్మవిశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలో అంజనాద్రి,ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి ముందు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో కలసి వేసవిసెలవుల రద్దీ ఏర్పాట్లు, హనుమత్‌జయంతి ఉత్సవాలు నిర్వహణ, తిరుపతి పరిసరాల్లోని ఆలయాల్లో ఉత్సవాలు వాటిపై వివరించారు. తిరుమల లోని ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో జూన్ 2వతేదీ ఉదయం సూర్యోదయంతో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం ప్రారంభ మవుతుంది. సుందరకాండలోని మొత్తం 2,872 శ్లోకాలను వేదపండితులు పారాయణం చేస్తారు. వేసవిసెలవుల్లో వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమల కు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. వైకుంఠమ్ క్యూలైన్లు, కంపార్టుమెంట్లలో భక్తులకు నిరంతరాయంగా పాలు,మజ్జిగ, తాగునీరు. అల్పాహారం, అన్నప్రసాదాలు, వైద్య సౌకర్యాలను అంది స్తున్నామన్నారు. ఆలయ మాఢవీధుల్లో,భక్తుల సంచారం ఉండే అన్ని ప్రాంతాల్లోనూ ఎండ వేడినుండి ఉపశమనం కల్పించేందుకు చలువ పందిళ్ళు, చలువసున్నం, కార్పెట్లు ఏర్పాటు చేశామన్నారు. ఎప్పటి కప్పుడు నీటిని పిచికారి చేస్తున్నామన్నారు. నారాయణగిరి ఉద్యా నవనాలు, ఆలయం పరిసరాల్లో తాత్కాలిక షెడ్లు ఏర్పాటుచేసి సేద దీరేందుకు చూస్తు న్నాం. టిటిడి విద్యాసంస్థల్లో మెరుగైన ఫలి తాలు వచ్చాయన్నారు. తిరుపతిలోని బర్డ్, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రుల్లో వైద్యసేవలకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ అభినందించారన్నారు. ఈనెల 17వతేదీ నుండి 21వరకు పద్మావతి పరిణ యోత్సవాలు, మే 21నుండి 23వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాలు వైభవంగా నిర్వహిస్తా మన్నారు. 23న తిరుపతి కపిలేశ్వర ఆలయంలో పత్రపుష్పయాగం నిర్వహిస్తా మన్నారు. అన్నమయ్య జయంతి వేడుకలు వైభవంగా జరుపుతామన్నారు. ఏప్రిల్‌నెలలో 20.17లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 101.63కోట్లు రూపాయలు కానుకల రూపంలో హుండీ ఆదాయం లభించింది. 94.22లక్షల లడ్డూలు విక్రయిం చారు. తిరుమలలో భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని, అందుకు తగ్గట్లు పూర్తి స్థాయిలో సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వం రావు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, డిఇఒ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, ఎస్ఇ2 జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మాటలకు చేతలకు పొంతన ఉండదు: పేర్నినాని

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబుపై తీవ్రంగా మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. చంద్రబాబు చెప్పేవన్నీ మాయ మాటలేనన్నారు.కూటమి మేనిఫెస్టోలో మోడీ ఫోటో మాయమైందన్నారు.ఇప్పుడు ఇంకొకరిది కన్పించడంలేదన్నారు., మీడియాతో శుక్రవారం పేర్నినాని మాట్లాడుతూ సీఎం జగన్ జనం గుండెల్లో గూడు కట్టుకున్నారని పేర్నినాని అన్నారు. జగన్ సర్కారును కూలదోయడానికి కూటమి ఏర్పడిందని..మాయమాటలతో ప్రజలకు మోసం చేసేందుకు పక్కా ప్రణాళికతో వస్తు న్నారని, ఆయన ఎద్దేవా చేశారు. చంద్ర బాబు ముగ్గురు ఫోటోలతో కూటమి అని బయల్దేరాదని..మేనిఫెస్టో నాటికి మూడు ఫోటోలు కాస్తా రెండు ఫోటోలయ్యా యన్నారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ఫోటో కుడా లేదన్నారు. అప్పుడే వెన్నుపోటు స్టార్ట్ అయిందన్నారు. సూపర్ 6 అంటూ ఇంటింటికీ పాంప్లెట్లు పంచారని..ఇప్పుడేమో మేనిఫెస్టోకు బీజేపీ ఆర్థిక అనుమతులు లేవంటున్నాడన్నారు.

చంద్రబాబు ఇచ్చిన ప్రకటనల్లో ఇప్పుడు పవన్ ఫోటో మాయం చేశాడని ఆయన అన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోలో ఫోటోలతో పాటు హామీలు కూడా ఒక్కొక్కటి మాయమవు తాన్నాయని ఎద్దేవా చేశారు. నాలుగు వేల పెన్షన్ అంటూ ఇంటింటికీ తిరిగి ఇచ్చిన ప్రకటనలో అసలు పెన్షనే లేకుండా ఎత్తేశారని పేర్ని నాని ఎద్దేవా చేశారు.

# చంద్రబాబుకి ఓటు వేస్తే మళ్లీ చీకటి రోజులు వచ్చినట్లే: సజ్జలరామకృష్ణారెడ్డి



**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్ర బాబుకి ఓటు వేస్తే మళ్ళీ చీకటి రోజులు వచ్చి నట్టేనని ఇప్పుడే ప్రజలకి నరకం చూపిస్తారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. 2019 లో అధికారం ఇవ్వలేదని రాష్ట్ర ప్రజల మీద చంద్ర బాబు కక్ష పెంచుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ చట్టంపై బీజేపీని చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. చేతనైతే ముస్లింలకు 4 శాత రిజర్వేషన్ల రద్దుపై చంద్రబాబు తన విధానాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే అలవాటు చంద్రబాబుకు లేదని సజ్జల ఆరోపించారు. ఇటీవల కూటమి నాయకులు విడుదల చేసిన మ్యానిఫెస్టోలో బీజేపీ సహకారం లేదన్నారు. రాష్ట్రంలో పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు చంద్రబాబే కారకుడని మండి పడ్డారు. శుక్రవారం వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యా లయంలో సజ్జల మీడియాతో మాట్లా డుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై తీవ్ర స్థాయిలో విరుచుకుని పడ్డారు. మరోసారి అబద్దాల మ్యానిఫెస్టోతో ఊదరగొడుతున్నారని మండి పడ్డారు. గతంలో చేసిన నాటకం కంటే గొప్ప నాటకం చంద్రబాబు మొదలు పెట్టారని విమ ర్శించారు. మా మ్యానిఫెస్టోలో అమలు చేయ గలిగే వాటిని మాత్రమే హామీ ఇచ్చామని తెలి పారు. "చంద్రబాబు సొల్లు హామీలని ప్రజలకి తెలుసు. సూపర్ 6 అని 6 నెలల ముందు నుండే ప్రజలని నమ్మించే ప్రయత్నం చంద్రబాబు చేశారు. కోవిడ్ సమయంలో కూడా అభివృద్ధి, సంక్షేమ ఆగలేదు. జగన్ పథకాలు చూసి రాష్ట్రం శ్రీలంక అవుతుందన్న టీడీపీ దానికి మించి లక్ష కోట్ల పైగా అబద్దాల హామీలు చంద్రబాబు ఇస్తున్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉందనే చంద్రబాబే అంత సంపద ఎలా తెస్తారో చెప్పలేదు. గతంలో రుణమాఫీ, డ్వాక్రా రుణాల రద్దు, సున్నా వడ్డీపై అనేక హామీలు ఇచ్చి చివరికి షరతులు పెట్టి కోత కోశారు. 26 వేల కోట్ల డ్వాక్రా హామీలు చంద్ర బాబు అమలు చేయకపోతే మేము అధికారంలోకి వచ్చాక అమలు చేశాము. చంద్రబాబు హామీలు నమ్మితే కొంపకొల్లేరు అవ్వడమే. పథకాలకి అర్హత ఏంటో ముందే చెప్పే దమ్ము చంద్రబాబుకి లేదు. 2014లో నిరుద్యోగ భృతి అని యువతని మోసం చేశారు. వడపోసి కోటి మంది ఉన్న నిరుద్యోగులకి లక్ష 60వేల మందికి ఇచ్చారు.

# రాష్ట్రంలో విప్లవాత్మక సంస్కరణలు

## - మంత్రి బొత్స సత్యనారాయణ



**విశాఖపట్నం,మే 3:** చంద్రబాబుకొచ్చేవన్నీ దిక్కుమాలిన ఆలోచనలేనని మంత్రి బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు. ప్రస్తుతం జరుగుతున్న పింఛన్ల రాద్ధాంతమే ఇందుకు నిదర్శమని ఆయన వ్యాఖ్యానించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలో విప్లవాత్మక మార్పులతో, సంస్కరణలతో పాలన జరిగిందని స్పష్టం చేశారు. ఇవన్నీ యథాతథంగా కొనసాగాలంటే జగన్‌ని మళ్ళీ సీఎం చెయ్యాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పింఛన్లు సకాలంలో అందకుండా చేసిన వారికీ, చేయించిన వారికీ పింఛన్ల కోసం ఎండల్లో పడిగాపులు కాసి ప్రాణాలు కోల్పోయిన వారి ఉసురు తగులుతుందని బొత్స శాపం పెట్టారు. సినిమాలు చేసుకునే వాళ్ళకి వాస్తవ పరిస్థితులు, పేదల కష్టాలు ఏం తెలుసని, ఎలా తెలుస్తాయని మంత్రి బొత్స వ్యాఖ్యానించారు. తండ్రి పేరు చెప్పి బతికిన వాడు, ఇంకా చెప్పుకుని బతుకుతున్న వాడు బాలకృష్ణకి అసలు ఏం తెలుసని తమ మీద విమర్శలు, ఆరోపణలు చేస్తున్నాడని ప్రశ్నించారు. తమ మీద ఆరోపణలు చేసే ముందు తన పక్కనే ఉన్న అశోక్ గజపతి రాజు కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా ఏం వెలగబెట్టారో అడిగి తమ గురించి మాట్లాడి ఉంటే బావుండేదని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రా జిల్లాల్లో ఏదైనా అభివృద్ధి జరిగిందీ అంటే అది తమ హయాంలోనే అని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రా జిల్లా అభివృద్ధి, సంక్షేమంలో తమ ముద్ర అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ చిరస్థాయిగానే ఉంటుందని విస్పష్టంగా పేర్కొన్నారు.

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 06.05.2024 వ సమయం 10 గంటలకు Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

MANDATPETA : MAND-08473, MAND-16983. NARASANNAPETA VIZAG: NARA-11757. RAJAHMUNDRY DOOR STEP : RAJA-54412, RAJA-65201. SRIKAKULAM VIZAG : SRIK-93435. VIZAG: VIZA-67031, VIZA-99949.

For More Details, Please Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**pnb Housing Finance Limited** Ghar Ki Baat

అనుబంధం-IV-A- ఇ-వేలం- స్థిరాస్తి/IES యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా చదువదగు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం-స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com.

బ్రాంచి కార్యాలయం : సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక టెంపుల్ రోడ్, అలెన్ సోల్లీ షోరూమ్, విశాఖపట్నం-530003

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A యందు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు నోటీసు జారీ చేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.D యందు తెలుపబడిన స్థిరాస్తు(ల)ను, (కాలమ్ నెం.C యందు పేర్కొనబడిన) వానిని M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసికొని యున్నారు మరియు దిగువ తెలుపబడిన వివరముల ప్రకారం "ఏది ఎక్కడ" ఉందో అక్కడే, ఏది ఎలాగుందో అలాగే, మరియు ఏదైతే ఉందో దానినే" ప్రాతిపదికన అధీకృత అధికారిచే వేలం ద్వారా విక్రయించబడును. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇట్టి తేదీ నాటికి సవరింపబడిన విధంగా గల రూల్ 8(6) మరియు 9 ప్రకారంగా కాలమ్ నెం.A యందు తెలిపిన విధంగా కేసును బట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెందినట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కోసం (వేలానికి సంబంధించిన) M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్ ఇవ్వబడిన లింకును, వెబ్‌సైట్‌ను అనగా www.pnbhousing.com చూడవచ్చును.

| రుణం నెం. /రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత /హామీదారు(లు) /చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ చేయబడుచున్న మొత్తం & తేదీ (B) | స్వాధీనత తరహా (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు వెల (RP) (E) | EMD (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేదీ మరియు సమయం (I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/ కోర్టుకేసులు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VSKP/1217/465956 ప్రదీప్ కుమార్ శర్మ/పూనం శర్మ B.O.: విశాఖపట్నం | రూ. 6,83,873.08 11.10.2022 తేదీ నాటికి | (భౌతికంగా) | ఇండియా-530035, ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, పద్మనాభం మండలం, విశాఖపట్నం బుడ్డి వలస గ్రామం వద్ద ఉన్న LP నం.98/2017, సర్వే నం.57P, 58P, 59P, 60P, 63P, పేరమ్స్ ఆదిత్యలహరి బ్లాక్-సి, పేరమ్స్ ఆదిత్యలహరి బ్లాక్-సి, ఓపెన్ ప్లాట్ 10. | రూ. 8,36,000/- | రూ. 83,600/- | 27.05.2024 ఉ.11.00గం.ల నుండి సా.5.00 గం.ల మధ్య | రూ. 10,000/- | 16.05.2024 ఉ.11.00గం.ల నుండి సా.5.00 గం.ల మధ్య | 28.05.2024 మ.01.00గం.ల నుండి మ.2.00 గం.ల మధ్య | *లేవు/ తెలియవు |

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A వర్తించే తగు వ్యయములు, ఖర్చులు మొ॥నవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం. K యందు తెలుపబడినవి తప్పించి మరేటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నచో, అట్టి వానిని సఫలీకృతులైన కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి యుంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/ బిడ్డర్లు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో వాటిని తామే స్వయంగా తెలుసుకోవలసి యుంటుంది.
1. పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఎటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజంక్షన్ గానీ లేదు. 2. కాలమ్ నెం.Kలో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా ఏవేని అభ్యర్థనలు వగైరాలు ఉన్నచో, వానిని పర్యవేక్షించుకొనగలరు. కాని టైటిల్‌యొక్క డాక్యుమెంట్ల పరిమితిలో కాదు ఇందుకు సంబంధించిన టైటిల్ PNBHFL కార్యాలయం యందు బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు టెండరు/బిడ్ దరఖాస్తునకు ముందు లేదా తప్పక ఇచ్చే మునుపు అన్ని విధాలుగా పరిశీలించి సంతృప్తి చెందేందుకుగాను లభ్యంగా గలదు. బిడ్డరు బిడ్ ఫారముతోపాటుగా ఈ వేలానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలపై సంతకం చేయవలసి ఉంటుంది. 3. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9 (3) నిబంధనలను అనుసరించి, బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం (బయానా ధరావతును ఒకవేళ డిపాజిట్ చేసినట్లయితే దానితో సహా) అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని చట్టబద్ధంగా జమ చేయవలసి ఉంటుంది. అట్టి దానిని అదే రోజున లేదా తదుపరి పని దినాన జమ చేయవలెను. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధన 9(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా నిర్ణయించిన విధంగా అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని జమచేసిన మీదట మాత్రమే సేల్ నిర్ధారించబడుతుంది. మిగతా 75% మొత్తం కొనుగోలుదారుడు సేల్ కన్‌ఫామ్ చేసిన లేఖ మరియు అక్నాలెడ్జ్‌మెంట్ తేదీ నుండి 15 రోజులలోగా జమ చేయవలసి ఉంటుంది. విఫలమయితే ఆస్తి/సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి సర్ఫాసి చట్టం యొక్క ఏర్పాటు ప్రకారం పునర్ విక్రయించబడుతుంది. 4. ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారికి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్: www.bankeauctions.com ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఎటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదేని ఇతర సందేహ నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన Mr. వల్లూర్ ఉదయ్ భాస్కర్/విజయ్ సుంద్రియాల్ మొబైల్ నం.9703801419/7428193765, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com ను సంప్రదించగలరు.

ప్రదేశము: విశాఖపట్నం, తేదీ: 03.05.2024 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 14th May 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 01-05-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VISAKHAPATNAM | A RAVI KUMAR | 2798016 | 3 | 207763.76 | 44.1 |
| 2 | VISAKHAPATNAM | ADARI SIVA | 7651644 | 2 | 332352.45 | 67.2 |
| 3 | VISAKHAPATNAM | ADARI POLI MALI SATYANARAYANA | 4085502 | 1 | 138550.3 | 36 |
| 4 | VISAKHAPATNAM | ALLA HARINI | 7357429 | 1 | 56958.13 | 11.6 |
| 5 | VISAKHAPATNAM | ARJALA ASHHA | 7720294 | 2 | 1613344.73 | 328.6 |
| 6 | VISAKHAPATNAM | ARJI KASI NARAYANAMMA | 7577682 | 1 | 886798.67 | 178.7 |
| 7 | VISAKHAPATNAM | BAGH KARTHIK VINAY KUMAR | 3836142 | 3 | 364630.34 | 80.2 |
| 8 | VISAKHAPATNAM | BALAGA NARESH | 7644661 | 2 | 168400.53 | 34.59 |
| 9 | VISAKHAPATNAM | BAMMIDI KUSUMA ADILAKSHMI | 7788394 | 1 | 776829.16 | 167.6 |
| 10 | VISAKHAPATNAM | BAMMIDI YELLAJI RAO YADAV | 7533822 | 2 | 1018120.55 | 219.4 |
| 11 | VISAKHAPATNAM | BANDI DASU | 2792367 | 1 | 94844.37 | 19 |
| 12 | VISAKHAPATNAM | BARA ESWARARAO | 7029639 | 2 | 352445.1 | 81.2 |
| 13 | VISAKHAPATNAM | BHIMARASETTI UPENDRA | 7320517 | 1 | 104524.84 | 23.2 |
| 14 | VISAKHAPATNAM | BHOGAVARAPU VENKATA KURMA GURU PRASAD | 7528349 | 2 | 718292.43 | 145.4 |
| 15 | VISAKHAPATNAM | BODDU PREM KUMAR REDDY | 4079629 | 1 | 97464.12 | 21 |
| 16 | VISAKHAPATNAM | BOMMIDI VENKATA RATNAM | 4186822 | 1 | 25726.92 | 5.2 |
| 17 | VISAKHAPATNAM | BOTTA MANI MURTHY | 7791828 | 4 | 1430865.74 | 293.6 |
| 18 | VISAKHAPATNAM | BUDABANDI VENKATA KAVITA | 7418406 | 1 | 770957.35 | 155.8 |
| 19 | VISAKHAPATNAM | BURLA SABARI NADH Sabari | 4061285 | 4 | 760077.23 | 154.4 |
| 20 | VISAKHAPATNAM | BUSSA CH KALPANA | 7233622 | 1 | 116956.27 | 23.9 |
| 21 | VISAKHAPATNAM | Chenagala Dhana Lakshmi | 4481354 | 1 | 46388.9 | 10.1 |
| 22 | VISAKHAPATNAM | CHINNI RAGHUNADH | 7318514 | 1 | 92175.05 | 18.9 |
| 23 | VISAKHAPATNAM | CHINTADA SIRISHA | 7685558 | 3 | 1148946 | 232 |
| 24 | VISAKHAPATNAM | CHUKKALA SWAMY | 7597633 | 1 | 64245.57 | 13 |
| 25 | VISAKHAPATNAM | DANTLA RAGHUBABU | 7451275 | 6 | 228058.59 | 56.3 |
| 26 | VISAKHAPATNAM | DEBARIKA KRISHNA | 7628757 | 2 | 194393.19 | 40.1 |
| 27 | VISAKHAPATNAM | DODDI RAJIV | 4185727 | 5 | 2395752.72 | 486.2 |
| 28 | VISAKHAPATNAM | DODDI SEKHAR | 7727630 | 1 | 46998.11 | 9.5 |
| 29 | VISAKHAPATNAM | DODDI LAKSHMI ANUSHA | 4134785 | 5 | 1902845.42 | 388.3 |
| 30 | VISAKHAPATNAM | DOMPAKA SAI ARAVIND KUMAR | 7435770 | 1 | 213870.47 | 43 |
| 31 | VISAKHAPATNAM | DUNGALA MAHALAKSHMI NAIDU | 7599400 | 5 | 1423995.67 | 291.7 |
| 32 | VISAKHAPATNAM | DUNGI VARA LAKSHMI | 7786224 | 1 | 250791.19 | 54.5 |
| 33 | VISAKHAPATNAM | GADILI PRASAD | 7635724 | 2 | 463137.52 | 94.3 |
| 34 | VISAKHAPATNAM | GALI TIRUMULA | 4727143 | 1 | 48206.51 | 23 |
| 35 | VISAKHAPATNAM | GANTYADA ANAND KUMAR | 7779574 | 1 | 657208.6 | 132.1 |
| 36 | VISAKHAPATNAM | GINNI MAHESH KUMAR | 4584958 | 2 | 105760.31 | 22 |
| 37 | VISAKHAPATNAM | GOTTIMUKKALA VENU | 7697809 | 3 | 1298550.99 | 264.9 |
| 38 | VISAKHAPATNAM | Gujji Satyavathi | 4563423 | 3 | 135478.42 | 32.2 |
| 39 | VISAKHAPATNAM | GUNTU DASU | 7625708 | 2 | 527315.05 | 107.2 |
| 40 | VISAKHAPATNAM | GURRALA ARUNA | 4080328 | 2 | 671799.85 | 134.8 |
| 41 | VISAKHAPATNAM | JALANTRI KIRAN KUMAR RAJU | 4514284 | 1 | 132449.42 | 28 |
| 42 | VISAKHAPATNAM | JARAPALA TONY PATNAIK | 4143665 | 1 | 57591.32 | 12 |
| 43 | VISAKHAPATNAM | JOGA RAM PRASAD | 7628254 | 3 | 259924.68 | 52.9 |
| 44 | VISAKHAPATNAM | JONNAPALLI KALI | 4194031 | 3 | 278030.23 | 65 |
| 45 | VISAKHAPATNAM | KADAVALA VENKATESH | 7514752 | 5 | 776345.68 | 172.74 |
| 46 | VISAKHAPATNAM | KADIMI KONDA BABU | 4236599 | 1 | 172850.06 | 35 |
| 47 | VISAKHAPATNAM | KANDI SWATHI | 7801338 | 2 | 1096947.89 | 223.6 |
| 48 | VISAKHAPATNAM | KAPUR DILIP KUMAR | 7627527 | 3 | 501487.96 | 103.1 |
| 49 | VISAKHAPATNAM | Kasimkota Bhavani | 4579062 | 1 | 171635.74 | 34.8 |
| 50 | VISAKHAPATNAM | KATTA NARASINGA RAO | 7810565 | 2 | 3465829.62 | 752.5 |
| 51 | VISAKHAPATNAM | KELLA KRISHNA | 7384191 | 6 | 931224.74 | 197.4 |
| 52 | VISAKHAPATNAM | KELLA VIJAYA | 7216369 | 18 | 2358475.32 | 525.5 |
| 53 | VISAKHAPATNAM | KILLI VEERA VENKATA SATYA NARAYANA | 7797373 | 1 | 156844.43 | 31.9 |
| 54 | VISAKHAPATNAM | KINJI RAAPU SARITA | 7359707 | 4 | 392163.47 | 79.1 |
| 55 | VISAKHAPATNAM | KOLA HARIBABU | 7807259 | 1 | 451230.32 | 92 |
| 56 | VISAKHAPATNAM | KOLA AMALA RANI | 7785589 | 2 | 1016800.62 | 204.6 |
| 57 | VISAKHAPATNAM | KOLA SANTOSH KUMARI | 7807296 | 1 | 494816.46 | 101 |
| 58 | VISAKHAPATNAM | KOLA UMA | 4229827 | 1 | 269934.55 | 55 |
| 59 | VISAKHAPATNAM | KOMARA RAVI KUMAR | 2921157 | 3 | 3441270.09 | 807.7 |
| 60 | VISAKHAPATNAM | KONDA GEETANJALI | 7616727 | 3 | 997710.19 | 204.8 |
| 61 | VISAKHAPATNAM | KOSURU ANURADHA | 7811934 | 1 | 355104.4 | 100 |
| 62 | VISAKHAPATNAM | KOVVURI RAJASEKHARA REDDY | 7385304 | 2 | 281645.36 | 59 |
| 63 | VISAKHAPATNAM | KUNISETTI SRINIVASA RAO | 7484208 | 1 | 147245.88 | 30 |
| 64 | VISAKHAPATNAM | KURAMANA DEEPARANI | 7493721 | 1 | 2022871.22 | 414 |
| 65 | VISAKHAPATNAM | KURMANA VENKATA KARUNA | 7542285 | 1 | 36850.44 | 7.5 |
| 66 | VISAKHAPATNAM | KUTIKUPPALA DHANA LAKSHMI | 7674897 | 2 | 2455736.68 | 494.7 |
| 67 | VISAKHAPATNAM | LEELAKRISHNA GEDELA | 2699033 | 1 | 171258.29 | 35 |
| 68 | VISAKHAPATNAM | MADAGALA KANAKARAJU | 7685536 | 1 | 1000297.19 | 204.6 |
| 69 | VISAKHAPATNAM | MADETI KUMAR KANNA | 4234816 | 3 | 1774035.49 | 361.3 |
| 70 | VISAKHAPATNAM | MANDALA RAMALAKSHMI | 7635975 | 1 | 111385.39 | 22.5 |
| 71 | VISAKHAPATNAM | MANTHA DIVAKAR SHARMA | 7430709 | 1 | 450204.97 | 91 |
| 72 | VISAKHAPATNAM | MARGANAPADMA SANTHOSH KUMARI | 7795772 | 1 | 280164.86 | 56.7 |
| 73 | VISAKHAPATNAM | MAROJU VENKATA RAMANA | 7548886 | 4 | 366625.19 | 74.3 |
| 74 | VISAKHAPATNAM | MOKARA PADMA SEKHAR | 7657129 | 4 | 789743.28 | 158.8 |
| 75 | VISAKHAPATNAM | NACHU JAYALAKSHMI | 4131426 | 1 | 2720630.92 | 555.4 |
| 76 | VISAKHAPATNAM | NADIMPALLI SOUJANYA | 7785295 | 1 | 194925.98 | 39.2 |
| 77 | VISAKHAPATNAM | NAKKA LAXMANA RAO | 7455087 | 1 | 310756.65 | 63.2 |
| 78 | VISAKHAPATNAM | NAMA MANOHARA SREE RAMACHANDRA PRASAD DORA | 7289791 | 1 | 1261377.81 | 254.5 |
| 79 | VISAKHAPATNAM | NILA MADHAV PADHY | 4217883 | 1 | 673804.49 | 155.8 |
| 80 | VISAKHAPATNAM | NOONELA RATNA KIRAN | 7357454 | 1 | 547057.98 | 109.6 |
| 81 | VISAKHAPATNAM | OMMI HARIKA | 7586941 | 3 | 1926983.37 | 407.7 |
| 82 | VISAKHAPATNAM | PAISAGI SIVA KUMAR | 4585902 | 3 | 247537.1 | 50.1 |
| 83 | VISAKHAPATNAM | PALLA VISALI | 7611237 | 5 | 2128422.01 | 435.1 |
| 84 | VISAKHAPATNAM | PALLI SRINIVASA RAO | 7552896 | 1 | 59562.9 | 12.2 |
| 85 | VISAKHAPATNAM | PAMPANA VENKATA LAKSHMI | 4209440 | 1 | 110577.46 | 23 |
| 86 | VISAKHAPATNAM | PARIMI KARUNA | 7692756 | 4 | 1084512.88 | 220 |
| 87 | VISAKHAPATNAM | PASUPULETI SRINIVASA RAO P | 4031264 | 3 | 848706.82 | 171.8 |
| 88 | VISAKHAPATNAM | PATNALA VENKATA LAKSHMI | 3994386 | 5 | 1988918.71 | 405.7 |
| 89 | VISAKHAPATNAM | PATNANA APPARAO | 4054006 | 2 | 227591.68 | 46 |
| 90 | VISAKHAPATNAM | PENUMATSA SATYA VATHI | 7485483 | 2 | 441070.21 | 89.5 |
| 91 | VISAKHAPATNAM | PEPAKAYALA ANNAVARAM | 7480489 | 1 | 17254.21 | 3.6 |
| 92 | VISAKHAPATNAM | PILLI NARESH | 7779167 | 1 | 318677.37 | 64 |
| 93 | VISAKHAPATNAM | PINNINTI RAMBABU | 3419313 | 2 | 299557.72 | 61.1 |
| 94 | VISAKHAPATNAM | POLAVARAPU YELLAJI UDAY KUMAR | 4723062 | 3 | 153160.82 | 32.3 |
| 95 | VISAKHAPATNAM | PORAPU MAHESH | 4151922 | 2 | 267340 | 56.96 |
| 96 | VISAKHAPATNAM | PRATAP KUMAR DANDEM | 7426063 | 2 | 1657413.8 | 340.2 |
| 97 | VISAKHAPATNAM | PULAMARASETTI SAIKUMAR | 7790656 | 1 | 2132628.25 | 433.6 |
| 98 | VISAKHAPATNAM | PUTTEPU GANAPATHI | 7776848 | 1 | 258727.26 | 51.9 |
| 99 | VISAKHAPATNAM | RADHA RANI PARUVADA | 7580286 | 4 | 2047732.94 | 424.2 |
| 100 | VISAKHAPATNAM | RAGATHA SRINIVASARAO | 7630181 | 3 | 470773.73 | 95.1 |
| 101 | VISAKHAPATNAM | RAPARTHI SRINIVASA RAO | 7260691 | 2 | 79558.32 | 16.6 |
| 102 | VISAKHAPATNAM | RAVICHANDRAN KILARI | 7416209 | 1 | 133812.67 | 27 |
| 103 | VISAKHAPATNAM | RONGALI DEVI | 7602703 | 1 | 54778.81 | 11.1 |
| 104 | VISAKHAPATNAM | S S S RAVI KUMAR | 4716514 | 1 | 111889.41 | 22.6 |
| 105 | VISAKHAPATNAM | SABBAVARAPU SURYAKALA | 7655732 | 7 | 1490883.7 | 313.3 |
| 106 | VISAKHAPATNAM | SAHINI RAJA KUMAR | 4144379 | 5 | 1139568.72 | 231.1 |
| 107 | VISAKHAPATNAM | Salagala Aruna Kumari | 4471854 | 1 | 177431.23 | 36 |
| 108 | VISAKHAPATNAM | SANAKAYALA JASWANTH KUMAR | 7577402 | 1 | 1889132.56 | 386.7 |
| 109 | VISAKHAPATNAM | SARIPILLI SHIVAKUMAR | 4046455 | 1 | 53794.14 | 10.8 |
| 110 | VISAKHAPATNAM | SEERAPU NOOKARATNAM | 7127195 | 3 | 583045.09 | 126.8 |
| 111 | VISAKHAPATNAM | SHINAGAM RANI | 7374682 | 3 | 746322.57 | 151.1 |
| 112 | VISAKHAPATNAM | SK MUNVAR | 7638960 | 7 | 1407650.31 | 294.2 |
| 113 | VISAKHAPATNAM | SRIPATHI KATYAYANIESWARI | 7697356 | 7 | 1183885.96 | 251.5 |
| 114 | VISAKHAPATNAM | TADI SATYANARAYANA REDDY | 2912608 | 1 | 701935.14 | 176 |
| 115 | VISAKHAPATNAM | TETALA TRIVENI | 7651868 | 1 | 488077.85 | 100 |
| 116 | VISAKHAPATNAM | TETALA CHANDRAMOULI REDDY | 7621867 | 1 | 238754.66 | 48.3 |
| 117 | VISAKHAPATNAM | THANNIRU VENKATA RAMANAMMA | 4133287 | 1 | 51037.48 | 10.3 |
| 118 | VISAKHAPATNAM | THOTA SATYA BHARANI KUMAR | 7803691 | 1 | 54752.32 | 11.2 |
| 119 | VISAKHAPATNAM | TRIPURANA PADMASRI | 7542721 | 1 | 180357.43 | 37 |
| 120 | VISAKHAPATNAM | UDUKULA ASHA JYOTHI | 7487072 | 1 | 37729.44 | 7.8 |
| 121 | VISAKHAPATNAM | UMMIDI MAHESH | 7460798 | 1 | 568613.99 | 114.8 |
| 122 | VISAKHAPATNAM | VAGHULA KAMESWARI | 7662507 | 3 | 2229207.73 | 456 |
| 123 | VISAKHAPATNAM | VAGHULA RAMAKRISHNA | 7661727 | 4 | 2009934.27 | 403.8 |
| 124 | VISAKHAPATNAM | VAJHALA SAI PRIYA | 7780717 | 2 | 1743822.83 | 350 |
| 125 | VISAKHAPATNAM | VANKA GURUVAJI | 7793044 | 2 | 498419.35 | 109.9 |
| 126 | VISAKHAPATNAM | VASUPILLI CHITTI | 4726967 | 3 | 156240.82 | 31.9 |
| 127 | VISAKHAPATNAM | VELUGULA ANIL | 7767450 | 1 | 518999.51 | 104.3 |
| 128 | VISAKHAPATNAM | VELUGULA VIJAY KUMAR | 4711545 | 2 | 367529.4 | 74.7 |
| 129 | VISAKHAPATNAM | VENKATA LAKSHMI VENNELA | 7777165 | 1 | 312165.42 | 62.3 |
| 130 | VISAKHAPATNAM | VUDA NARAYANA RAO | 7636502 | 5 | 431388.92 | 89.81 |
| 131 | VISAKHAPATNAM | YAGATI VANITHA PRIYA | 7363442 | 1 | 60017.17 | 12.1 |
| 132 | VISAKHAPATNAM | YANDRAPU SRIDEVI | 4190875 | 1 | 109758.53 | 22.5 |
| 133 | VISAKHAPATNAM | YELLURI NAGA VARA PRASAD | 4121142 | 3 | 470493.33 | 96 |
| 134 | NARSIPATNAM | ALLU RAJU | 7365085 | 1 | 47819.03 | 10.5 |
| 135 | NARSIPATNAM | ANGARA VENKATA LAKSHMI | 7778348 | 1 | 251149.65 | 55.7 |
| 136 | NARSIPATNAM | ANKAMREDDI KUMARI | 7387367 | 1 | 161382.73 | 32.4 |
| 137 | NARSIPATNAM | BANGARU NANAJI | 7355127 | 1 | 176764.89 | 43 |
| 138 | NARSIPATNAM | BOGGARAPU RAJESH | 7545788 | 2 | 322326.27 | 74 |
| 139 | NARSIPATNAM | BONTHU PADMA | 7342700 | 4 | 813316.75 | 166.2 |
| 140 | NARSIPATNAM | BYPUREDDI SRINUVASA RAO | 7490902 | 1 | 123995.31 | 25.8 |
| 141 | NARSIPATNAM | CHAPPA SIVA | 7639880 | 2 | 133324.13 | 31.3 |
| 142 | NARSIPATNAM | Cheedipalli Ayyappa | 4569794 | 4 | 437699.28 | 89.3 |
| 143 | NARSIPATNAM | CHINTAKAYALA RAMA LAKSHMI | 7333756 | 1 | 218654.32 | 44.2 |
| 144 | NARSIPATNAM | CHITIKELA SIVASATYAVATHI | 7353733 | 2 | 311588.98 | 62.6 |
| 145 | NARSIPATNAM | DADI CHAITANYA KUMAR | 7525563 | 1 | 155650.5 | 40 |
| 146 | NARSIPATNAM | DEKKA RAMANAMMA | 7780945 | 1 | 465800.51 | 93.2 |
| 147 | NARSIPATNAM | DOGGA VARAHALABABU | 7788660 | 2 | 590971.53 | 118.9 |
| 148 | NARSIPATNAM | DUVVADA GOVINDA | 7635871 | 3 | 209386.99 | 43.4 |
| 149 | NARSIPATNAM | GABBADA RAJUBABU | 4468649 | 3 | 1061433.53 | 215.3 |
| 150 | NARSIPATNAM | GOLAGANA LAKSHMANARAO | 7438791 | 1 | 18235.24 | 4.5 |
| 151 | NARSIPATNAM | GUDAPARTHI SATYA SRINUVASA RAO | 7556753 | 1 | 358709.19 | 72.9 |
| 152 | NARSIPATNAM | GUDIVADA NANI BABU | 4598231 | 1 | 88737.02 | 18.9 |
| 153 | NARSIPATNAM | GUDIVADA SAI LAKSHMI | 7694639 | 1 | 222033.92 | 57.9 |
| 154 | NARSIPATNAM | Jalluri Ashok Rajeev | 4567998 | 1 | 38965.08 | 10 |
| 155 | NARSIPATNAM | KANURI DURGA RAMAKRISHNA | 7620340 | 4 | 325346.35 | 66.5 |
| 156 | NARSIPATNAM | KARENDLA VEERABABU | 4721141 | 1 | 53820.89 | 11 |
| 157 | NARSIPATNAM | KARRI MAHESWARI | 7379436 | 1 | 398382.6 | 79.8 |
| 158 | NARSIPATNAM | KASAVARAJU MALLESWARA RAO | 7598012 | 2 | 281005.22 | 56.9 |
| 159 | NARSIPATNAM | KEDARISETTY RAJESH | 4737497 | 1 | 158968.36 | 42.5 |
| 160 | NARSIPATNAM | Kirlampalli Govardhan Shantikumar | 4626220 | 1 | 205575.69 | 41.6 |
| 161 | NARSIPATNAM | KOYILPILLAI SELVARAJ | 7385226 | 2 | 309136.5 | 62.3 |
| 162 | NARSIPATNAM | KUBBIREDDY NAGASURYAVATHI | 7658956 | 1 | 757461.82 | 154.7 |
| 163 | NARSIPATNAM | KUNDRAPU RAVI | 7467511 | 2 | 422111.86 | 98.5 |
| 164 | NARSIPATNAM | KUNDRAPU K KANNALU NAIDU | 7345575 | 4 | 954160.2 | 195.2 |
| 165 | NARSIPATNAM | KURACHA LAXMINARAYANA KONDALARAO NAIDU | 7546650 | 2 | 274246.45 | 59.5 |
| 166 | NARSIPATNAM | LAGUDU RAJUBABU | 4627792 | 1 | 76526.16 | 20 |
| 167 | NARSIPATNAM | LALAM KASIVISWANATH | 7656577 | 1 | 93881.89 | 18.9 |
| 168 | NARSIPATNAM | LALAM RAJESWARI | 7572578 | 3 | 421781.21 | 86.5 |
| 169 | NARSIPATNAM | LALAM KASI VISHALAKSHMI | 7572933 | 2 | 1046505.11 | 224.1 |
| 170 | NARSIPATNAM | LANKA GANI KUMAR | 7375293 | 1 | 275537.57 | 55.5 |
| 171 | NARSIPATNAM | Legula Murali | 4613928 | 1 | 61416.05 | 13.4 |
| 172 | NARSIPATNAM | MAKADA RAMALAXMI | 7421648 | 3 | 166442.1 | 33.8 |
| 173 | NARSIPATNAM | MALLUVALASA SURESH BABU | 7811414 | 4 | 362391.3 | 75.9 |
| 174 | NARSIPATNAM | MATLA SANDHYA | 7809420 | 1 | 1033119.94 | 211.5 |
| 175 | NARSIPATNAM | NAKKA LOVARAJU | 7635906 | 1 | 126952.61 | 31 |
| 176 | NARSIPATNAM | NANDAMURI RAMESH | 7644263 | 1 | 26386.24 | 5.8 |
| 177 | NARSIPATNAM | NEETIPALLI SRINIVASU | 4468786 | 1 | 102155.75 | 25 |
| 178 | NARSIPATNAM | NEKKALA RAJU NAIDU | 7546636 | 1 | 107665.78 | 29.8 |
| 179 | NARSIPATNAM | NELLURI CHINABABU | 7608425 | 3 | 432098.39 | 87.5 |
| 180 | NARSIPATNAM | OGIRALA SRINU | 4569616 | 1 | 61025.02 | 12.5 |
| 181 | NARSIPATNAM | PAPPALA SATYANARAYANA | 7830845 | 1 | 231150.64 | 58 |
| 182 | NARSIPATNAM | Parupalli Ramachandra Rao | 4606102 | 1 | 78396.39 | 20 |
| 183 | NARSIPATNAM | PEDAPATI GANGADHARASAI | 7491205 | 2 | 856554.79 | 176.6 |
| 184 | NARSIPATNAM | PEDAPATI VENKATACHARI | 7362821 | 3 | 2441285.59 | 479.8 |
| 185 | NARSIPATNAM | PITLA VEERABABU | 7409688 | 1 | 21480.94 | 5.4 |
| 186 | NARSIPATNAM | POLAVARAPU VARAHALA BABU | 7602469 | 2 | 90606.29 | 18.9 |
| 187 | NARSIPATNAM | Polireddy Rama Venkata Narayana | 4625146 | 2 | 142023.8 | 30.7 |
| 188 | NARSIPATNAM | Ramoju Naresh | 4382173 | 1 | 166028.02 | 33.4 |
| 189 | NARSIPATNAM | RAVADA SRINIVASARAO | 7417657 | 3 | 362925.42 | 73.5 |
| 190 | NARSIPATNAM | REDDI LOVA RAJU | 7383817 | 2 | 582175.66 | 117.3 |
| 191 | NARSIPATNAM | REDDI PYDIYYA NAIDU | 7653679 | 4 | 1333978.5 | 270.4 |
| 192 | NARSIPATNAM | RONGALA GOVINDU | 4597575 | 5 | 769316.31 | 160.1 |
| 193 | NARSIPATNAM | RUTHALA PADMAVATHI | 7561718 | 1 | 66393.56 | 13.4 |
| 194 | NARSIPATNAM | SABBAVARAPU TATARAO | 7529748 | 2 | 100088.17 | 21.4 |
| 195 | NARSIPATNAM | SAYYAD GOUSE MOHIDDIN | 7393785 | 1 | 193449.04 | 42.7 |
| 196 | NARSIPATNAM | SHEIK ABDUL | 7352480 | 1 | 112612.66 | 23 |
| 197 | NARSIPATNAM | SINGAMPALLI LAKSHMI | 7406065 | 1 | 109969.42 | 28 |
| 198 | NARSIPATNAM | TALLAPUREDDI SRI PHANI KUMAR | 7407764 | 4 | 1837854.4 | 373.4 |
| 199 | NARSIPATNAM | TAMANARA RAMA GANESH | 7659010 | 1 | 1517007.46 | 311.5 |
| 200 | NARSIPATNAM | TAMARANA VARAHALU NAIDU | 7797827 | 1 | 535369.67 | 108.6 |
| 201 | NARSIPATNAM | TARUTHURI RAMESH | 7603967 | 5 | 681476.2 | 139.6 |
| 202 | NARSIPATNAM | THAMANARA DEMUDU | 4600370 | 2 | 293361.35 | 59.4 |
| 203 | NARSIPATNAM | ULABALA NANABABU | 7668442 | 2 | 427652.89 | 86.6 |
| 204 | NARSIPATNAM | VANGA SATYANARYANA | 7425086 | 1 | 190368.16 | 47.1 |
| 205 | NARSIPATNAM | VANIMINI RAMAKRISHNA | 4576672 | 5 | 688498.47 | 144 |
| 206 | NARSIPATNAM | VANTAKULA SANTHI | 7774650 | 3 | 411029.22 | 86.9 |
| 207 | NARSIPATNAM | VANTHALA SURI | 7359566 | 1 | 59811.5 | 12 |
| 208 | NARSIPATNAM | VARRE CHARAN KUMAR | 7618472 | 3 | 463183.42 | 93.9 |
| 209 | NARSIPATNAM | VEMAGIRI ARUNA KUMARI | 7385007 | 1 | 453434.43 | 110.5 |
| 210 | NARSIPATNAM | VENNALA NARAYANARAO | 7604523 | 4 | 495606.52 | 100.9 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

VISHAKHAPATNAM | 04 MAY 2024

వార్త


నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.

-ఎమర్సన్

# అవినీతిరహిత సమాజం సాధ్యమేనా?

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలు చేస్తున్నారు. మరెన్నో చర్యలు తీసుకుంటున్నారు. కానీ ఏదో రూపంలో అవినీతి పెరుగుతుందే తప్ప తగ్గడంలేదు. పాలకులు ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే కొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగువేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. దేశవ్యాప్తంగా కానీ తెలుగు రాష్ట్రాల్లో కానీ అవినీతిని అదుపు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పదేపదే పాలకులు ప్రకటిస్తున్నారు. అవినీతిని కూకటివేళ్లతో పెకిలించివేసేందుకు నడుం బిగించినట్లు చెప్పుకుంటున్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో అవినీతి పెరిగిపోతున్నది. కింది స్థాయిలో చిరు ఉద్యోగుల్లో ఉన్న అవినీతిని అదుపు చేసేందుకు దాడులు చేసి, వల పన్ని పట్టుకొని కొన్ని చర్యలు తీసుకుంటున్నా ఉన్నతస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. అవినీతి రెండు,మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరుల తాహతును బట్టి ఎవరికి వారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకానీ అది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్షులతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యే పనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతి అరికట్టడానికి పాలకులు కొంత కష్టపడాల్సివస్తుంది. మరొకరకం అవినీతి బాహాటంగా ప్రజల ముందు వికృత రూపం ధరించి నాట్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అదే ప్రభుత్వాలను అప్రతిష్ట పాలు చేస్తుంది. గతంలో పాలించిన నేతలు కొందరు అలా అప్రతిష్ట పాలైన విషయం అందరికి తెలిసిందే.ఏయే విభాగంలో బహిరంగ అవినీతి జరుగుతుందో పాలకులకు తెలియంది కాదు. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖల్లో అవినీతి పెరగడం ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చి పెడుతుంది. కష్టపడకుండా వీలైనంత తొందరగా లక్షీపతులు కావాలని దురాశే ఉన్నతస్థాయిలో పెరిగిపోవడం కొందరి అధికారుల్లో ఆశ మితిమీరడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలో పడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. రాజకీయ అండదండలుంటే తమను ఏమీ చేయలేరనే ధైర్యం కొందరిలో పెరిగిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఇందులో పరువు, ప్రతిష్ట గురించి ఆలోచించడం లేదు.దానికి తగ్గట్టుగా ఈ విషయంలో పాలకులు మాటలు చెప్తున్నారే తప్ప చేతల్లో నిక్కచ్చిగా వ్యవహరించకపోవడం వల్ల అవినీతిపరులకు అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. దిగజారిపోతున్న ఈ మానవతా విలువల పట్ల నిజాయితీపరులు అధికారుల వేదన మౌనరోదనగానే మిగిలిపోతున్నది. పోలీసు, రెవెన్యూశాఖలతోపాటు ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి కూడా భిన్నంగా లేదు.ధర్మాస్పత్రుల్లో ఉచిత చికిత్స కరవైపోతున్నది. ఇక ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కరవు వచ్చినా, వరదలు వచ్చినా చివరకు సంక్షేమ కార్యక్రమాల్లో కూడా అవినీతిపరులకు కల్పతరువుగా మారిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులున్నా ఊదురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాల్లో ఉన్న లొసుగులు, దర్యాప్తుల్లో జరుగుతున్న జాప్యం అవినీతిపరులకు కల్పతరువులుగా మారుతున్నాయి. అవినీతి శాఖ అధికారులు కూడా చిన్నచిన్న ఉద్యోగులనే వలవేసి పట్టుకుంటున్నారే తప్ప పెద్దపెద్ద చేపల జోలికి వెళ్లే సాహసం చేయడం లేదు. అందుకు చట్టపరంగా వారికి ఉన్న ఇబ్బందులు వారికి ఉన్నాయి. ఈ అవినీతిని కొంతవరకైనా నియంత్రించాలన్న చిత్తశుద్ధి పాలకులకు ఉంటే ఉన్నతస్థాయి నుంచే ఈ శుద్ధి ప్రారంభించాలి. పెద్దపెద్ద పదవుల్లో కీలకస్థానాల్లో ఉన్న అవినీతిపరులపై చర్యలు తీసుకోగలిగితే కిందిస్థాయిలో కొంత భయం భక్తులు ఏర్పడతాయి. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజకీయ అవినీతి అరికట్టేందుకు ప్రయత్నం జరిగింది. ఆ ప్రభావం కొంతకాలం కన్పించింది. ముఖ్యమంత్రికి తెలుస్తుందేమోనన్నభయం ఆనాటి నాయకుల్లో ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల ఆర్థికపరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. వేలాది రూపాయలు వడ్డీ రూపేణ చెల్లిస్తున్నారు. ఇందులో ప్రతిపైసా ప్రజలే చెల్లిస్తున్నారనే వాస్తవాన్ని పాలకులు విస్మరించరాదు. ఇలా అప్పులు తెచ్చుకుంటున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.అవినీతి అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా, పన్నుల రూపేణా ప్రజల ముక్కుపిండి ఎన్ని వేలకోట్ల రూపాయలు వసూలుచేసి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

మిక్కిలి ధనంగానీ, గొప్ప విద్యగానీ, గొప్ప అధికారంగానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.



ప్లినీ

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీ రమణ మహర్షి

# ఎన్నికల కమిషన్ ప్రతిష్టను దిగజార్చొద్దు!

**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పాక్షికతలపై నీలినీడలు కమ్ముకోవడం అత్యంత ప్రమాదకరం. ఎన్నికల నిర్వాహణలో యధేచ్ఛగా జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్టవేసే ప్రయత్నాలకు ఎక్కడో ఒక దగ్గర శ్రీకారం చుట్టాలి. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్ లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుందేమో.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ధనబలం, అంగబలం ఉన్నవారే కాదు నేరచరితులు ప్రవేశిస్తుండడంతో ఎన్నికల ప్రక్రియ ప్రహసనంగా మారిపోతున్నది. ప్రజాస్వామ్యవాదులకు ఆందోళన కలిగిస్తున్నది. బడితే గలవారిదే బర్రె అన్నట్లు ఎన్ని అడ్డదారులు తొక్కి అయినా అధికారం దక్కించుకోవాలని ఆరాటపడేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా అధికారం, పదవులు, డబ్బు ఉన్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నది. దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపు లేకుండాపోతున్నది. డబ్బులు వెదజల్లో మద్యం ఏరులా పారించో అవీఇవి కాకపోతే భయపెట్టి, బతిమాలో, ప్రలోభపెట్టో ఏదోరకంగా ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు సకల విన్యాసాలు చేస్తున్నారు. ఆ పార్టీ, ఈపార్టీ అనికాదు. అవకాశం ఉన్న చోట దాదాపు అన్ని రాజకీయ పార్టీలు అదేపంథాలో నడుస్తున్నాయి. అంతేకాదు అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమతమ ఆస్తులను కాపాడుకునేందుకు కొందరు విస్తరించేందుకు ఇంకొందరు, సంఘంలో గౌరవ ప్రతిష్టలు ఉంటాయనే భావంతో మరికొందరు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారే తప్ప త్రికరణశుద్ధిగా ప్రజాసేవ తపనతో అడుగు పెట్టేవారు కనుమరుగైపోతున్నారు. పదవుల కొనుగోళ్లకు కోట్లాది రూపాయలు వెచ్చించడానికి వెనుకాడడం లేదు. అలాంటి వారికే కొన్నిసందర్భాల్లో పార్టీకి కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నారు. ఆర్థిక, అంగబలం లేనివారు ఆ ఛాయలకు వెళ్లే పరిస్థితి కన్పించడం లేదు. ఒకపక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలిచ్చే పార్టీ నేతలే టికెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయా ప్రాంతాల్లో వారికున్న కులబలమెంత? ఆర్థిక స్తోమత ఏమిటి? తదితర వివరాలు సమగ్రంగా సేకరించి వాటి ఆధారంగానే టిక్కెట్లు ఇస్తున్నారు. ఇక కప్పదాట్లకు అడ్డూ అదుపు లేకుండాపోతున్నది. ఎప్పుడు ఎవరు ఏ పార్టీ నుంచి ఎటు దూకుతారో? ఎవరు ఎవరితో లోపాయికారీ ఒప్పందాలు చేసుకుంటారో రాజకీయ పండితుల ఊహలకు కూడా అందడం లేదు.ఎంతో రాజకీయ అనుభవం ఉందని సీనియర్లుగా చెప్పుకుంటున్న నేతలుకూడా చొక్కాలు మార్చినంత సులభంగా పార్టీలు మార్చివేస్తుండడంతో ప్రజాస్వామ్యవాదులే విస్తుపోతున్నారు. ఫలితంగా రాజకీయ రూపురేఖలే మారిపోతున్నాయి. పార్టీ టిక్కెట్టుతో నామినేషన్ దాఖల్ చేసి స్క్రూటిని, అంతా ముగిసిన తరువాత నామినేషన్ ఉపసంహరించుకొని ప్రత్యర్థి పార్టీతో చేతులు కలిపి ఏకగ్రీవ ఎన్నికకు చేయూతనిచ్చే కొత్తరకం నేతలను ఏమనాలి? ఇలాంటి నేతలుంటే ప్రజాస్వామ్యం ఎలా బతికి బట్టకడుతుంది? పెట్టుబడి, రాబడి, తిరిగి పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారిపోయింది. ఈ ఆరాటపోరాటాల్లో నేతలు చేయని అక్రమాలంటూ ఉండవు. తొక్కని అడ్డదారులు లేవు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఎక్కడ, ఎప్పుడు ఎన్నికలు జరిగినా, ఎంతపెద్దన ఎత్తున డబ్బులు వెదజల్లుతున్నారో మద్యం పారిస్తున్నారో అందరికి తెలిసిందే. వాస్తవంగా ఆర్థికస్తోమతతో సంబంధం లేకుండా అభ్యర్థులందరికి సమాన అవకాశాలు కల్పించేలా చూడడానికి వారి ఎన్నికల ప్రచార ఖర్చుపై ఎన్నికల కమిషన్ నియంత్రణ పెట్టింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 77 (1) ప్రకారం అభ్యర్థులు తమ ప్రచార ఖర్చులకు సంబంధించిన లెక్కలు పక్కాగా నిర్వహించాలి. నామినేషన్ వేసిన తేదీనుంచి ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వీటిని కొనసాగించాలి. ఎన్నికలు ముగిశాక ఇసికి సమర్పించాలి. స్వతంత్ర భారత తొలి సార్వత్ర ఎన్నికలు 1951-52లో జరిగాయి. ఆ మొదటి ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థికి ఖర్చు పరిమితి ఇరవైఐదువేలుగా ఈశాన్య రాష్ట్రాల్లో పదివేలుగా నిర్ణయించారు.1971లో ముప్పైఐదువేలకు పెరిగి 1980లో లక్షకు చేరుకున్నది. ఆ తర్వాత 1984లో పెద్ద రాష్ట్రాల్లో

## ఒక్క మాట

ఒకటిన్నర లక్ష, చిన్న రాష్ట్రాల్లో ఒక లక్షముప్పైవేలుగా నిర్ధారించారు. కేంద్రపాలిత ప్రాంతాల్లో మాత్రం యాభైవేలకే పరిమితం చేశారు. 1996 లో దీన్ని పెద్ద రాష్ట్రాల్లో నాలుగున్నర లక్షలు, 1998లో ఏకంగా పదిహేను లక్షలకు పెంచారు. 2004లో ఇరవైఐదు లక్షలకు చేరింది. ఆ తర్వాత దశాబ్దకాలం పాటు పెరగకపోయినా 2014లో డెబ్బైలక్షలకు పెరిగింది. మళ్లీ 2022లో ఈ పరిమితి తొంభైఐదు లక్షలుగా నిర్ధారించారు. అరుణాచల్ ప్రదేశ్, గోవా, సిక్కిం రాష్ట్రాల్లో డెబ్బైఐదు లక్షలకు పెంచారు. అలాగే పెద్ద రాష్ట్రాల్లో అసెంబ్లీ అభ్యర్థి నలభైలక్షలు, చిన్న రాష్ట్రాల్లో ఇరవైఎనిమిది లక్షలు ఖర్చుపెట్టవచ్చు. అయితే వాస్తవంగా పెడుతున్న ఖర్చు ఎంతో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. కొన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో రెండు, మూడు వందలకోట్ల ఖర్చు పెరిగిపోతున్నది. పంపిణీ చేస్తున్న మద్యం విలువ కూడా దేశవ్యాప్తంగా వేల కోట్లల్లోనే ఉంటుంది. ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికల్లో ఈ అక్రమాలు జరపకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటు వేసే వాతావరణం కల్పించలేరా? డబ్బు, మద్యం పంపిణీ చేయకుండా చట్టాలు లేవా? అధికారులు లేరా? అయినా ఇంత బాహాటంగా ఎందుకు జరుగుతున్నాయి? తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది. చట్టాలున్నాయి. అధికారులు ఉన్నారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని, చట్టాలకు మరింత పదును పెట్టాలని డిమాండ్ చాలా కాలంగానే ఉంది. అయితే ఉన్న చట్టాలను ఏమేరకు త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారు? ఎన్నికల కమిషన్ రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నది. అయితే వాస్తవంగా ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ కమిషన్ నిర్వహణలో జరుగుతున్నాయి. ఆదిలో ఏకసభ్య కమిషన్‌గా ఏర్పడి ఆ తర్వాత త్రిసభ్య కమిషన్‌గా రూపాంతరం చెందింది. ఎన్నికల్లో ఎలా ప్రచారం చేయాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు?ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాలు స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. అయితే ఈ నియమావళిని దాదాపు చాలా కాలంపాటు అటు ఫైళ్లల్లోనే నిద్రపుచ్చారని చెప్పొచ్చు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌కు టి.ఎన్ శేషన్ నియామకం జరిగిన తర్వాత ఎక్కడలేని గుర్తింపు,ప్రాముఖ్యత వచ్చింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ ఒకటుందని, దానికి నియమావళి ఉందనే విషయం సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నీతి నిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చూపెట్టారు. 1990 డిసెంబరు నుంచి 96 డిసెంబరు వరకు సిఇసి పదవిలో ఉన్న టి.ఎన్.శేషన్ ఎన్నికల నిర్వహణలో పెనుమార్పులు తీసుకువచ్చారు. ఇసిస్వయం ప్రతిపత్తి, సమగ్రతను నిలబెట్టారు. కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలుపట్టించారు. చివరకు కరెంటు స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా, వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితి తెప్పించారు. ఏ తప్పు చేస్తే ఏమూల నుంచి కనిపెట్టి వారు చర్యలకు ఒడిగడతారోననే భయం అభ్యర్థుల్లోనూ, వారిని బలపరుస్తున్న అనుచరుల్లో నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు.నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం ఎవరు వ్యవహరించినా చర్యలు తీసుకో వడానికి ఇదే అధికారులు ఆనాడు ఏమాత్రం వెనుకంజ వేయలేదు.ఆ మధ్య ఎన్నికల కమిషన్ ఎంపికకు కొలీజియం అనే వ్యవస్థను నెలకొల్పాలంటూ దాఖలైన ప్రజాహిత వాజ్యాన్ని విచారిస్తూ శేషన్ నిర్భయత్వాన్ని, నిష్పాక్షికతను ప్రశంసిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎం.జోసఫ్ ప్రస్తావించారు. అటువంటి ప్రధాన ఎన్నికల కమిషన్ మళ్లీ రావాలని వ్యాఖ్యానించారు.ఎన్నికలు వచ్చినప్పుడల్లా శేషన్ ప్రస్తావన వస్తూనే ఉన్నది. ఆయన ఆనాడు తీసుకున్న చర్యలపై చర్చ జరుగుతూనే ఉన్నది. ఏదిఏమైనా శేషన్ ముందుగాని, ఆ తర్వాత వచ్చిన ఎన్నికల కమిషనర్లు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారనే చెప్పొచ్చు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పాక్షికతలపై నీలినీడలు కమ్ముకోవడం అత్యంత ప్రమాదకరం.ఎన్నికల నిర్వాహణలో యధేచ్ఛగా జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్టవేసే ప్రయత్నాలకు ఎక్కడో ఒక దగ్గర శ్రీకారం చుట్టాలి. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్ లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుందేమో. ●

# ఏక పక్షంగాలేని ఎపి రాజకీయం

శిరందాసు నాగార్జున

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు ఈసారి ఎవరి అంచనాలకు అందని విధంగా ఉన్నాయి. వివిధ సంస్థల సర్వేల ఫలితాలు నమ్మే విధంగా లేవు. కొన్ని ఏకపక్షంగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఆయా పార్టీల తరపున ఆ సర్వేలు ప్రకటిస్తున్నట్లుంది. టిడిపి, బిజెపి, జనసేనతో జతకట్టి పోటీ చేస్తుండగా, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పొత్తుతో పోటీ చేస్తోంది. వైసీపీ మాత్రం గతంలో మాదిరే ఒంటిరిగానే పోటీ చేస్తోంది. ఎన్నికలంటే విమర్శలు, ప్రతివిమర్శలు, వ్యక్తిగత విమర్శలు తారాస్థాయిలో వస్తుంటాయి. ఈ మధ్యకాలంలో ఎపిలో రాజకీయ విమర్శల్లో భరించలేని బండబూతులు కూడా వచ్చేశాయి. ఈ ఎన్నికలు ధనవంతులకు, పేదలకు మధ్య యుద్ధం. తాము సిద్ధం' అని వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం వైసీపీని ఓడించాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. ఏదిఏమైనా ఈసారి ఎన్నికల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి, రాజధాని అమరావతి, మూడు రాజధానుల అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని మనకు స్పష్టంగా తెలుస్తోంది. వివిధ పార్టీల ఆలోచనలు క్లుప్తంగా పరిశీలించినట్లయితే సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన పేదలతోపాటు క్రైస్తవులు, ముస్లింలు,బిసిలు, ఎస్టీలు, ఎస్సీలు, కాపులు, సిఎం సామాజిక వర్గంవారు, వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది మాకు ఓట్లు వేస్తారు. బిసి, ఎస్టీ, ఎస్సీలలోని అన్నికులాల వారిని గుర్తించి, ప్రభుత్వంలో వారికి సముచిత స్థానం కల్పించాం. ఉప ముఖ్యమంత్రి దగ్గర నుంచి రాజ్యసభ,శాసనమండలి సభ్యుల పోస్టులు, నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో సామాజిక న్యాయం పాటించాం. అభివృద్ధి వికేంద్రీకరణ, మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నాం. లోక్‌సభ, శాసనసభ సీట్ల విషయంలో కూడా బిసిలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమేగాక, ఎస్సీ,ఎస్టీ, ముస్లింలు, మహిళల విషయంలో కూడా సామాజిక న్యాయం పాటించాం. వారికి 50శాతం సీట్లు కేటాయించాం. ఇవే మమ్మల్ని రెండవసారి విజయతీరాలకు చేరుస్తాయి అని వైసీపీ భావిస్తోంది. ఉద్యోగులు, పోలీసులు, ఉపాధ్యాయులు, బిసిలు, ఎస్టీలు, ఎస్సీలు కాపులు చంద్రబాబు సామాజిక వర్గం వారు, మధ్య, ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారు మాకు ఓట్లు వేస్తారు. మూడు రాజధానుల పేరుతో ఏపికి రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితి. అమరావతితోపాటు రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. వైసీపీ పాలనలో అవినీతి రాజ్యమేలుతోంది. ఇసుక, మద్యం, మైనింగ్, గంజాయి ద్వారా వైసీపీ నేతలు కోట్ల రూపాయలు గడించారు. అన్నివర్గాల ప్రజలకు వేధింపులు ఎక్కువైపోయాయి. పోలీసుల రాజ్యం కొనసాగుతోంది. విజన్ ఉన్న నేత చంద్రబాబు నాయుడు అభివృద్ధి, ఉపాధి టిడిపితోనే సాధ్యం. ఈఅంశాలే మమ్మల్ని గెలిపిస్తాయి అని టిడిపి నమ్మకంతో ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీని ఎపిలో పెద్దగా లెక్కలోకి తీసుకోవలసిన అవసరం లేదు. పార్లమెంట్ తలుపులు మూసి, చర్చ లేకుండా అన్యాయంగా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీవిభజించిందన్న అభిప్రాయంతో ఎపిప్రజలున్నారు. అలాగే కమ్యూనిస్టుల పరిస్థితిరాష్ట్రంలో బాగాదిగజారిపోయింది. వారు ఒక్కస్థానంలో కూడా గెలిచే పరిస్థితిలేదు. రాజకీయ, సామాజిక, ట్రేడ్‌యూనియన్, విద్యార్థి యూనియన్, అన్ని వర్గాలలో ఉద్యమాల తీవ్రత తగ్గడం, అత్యధిక మంది నేతల ప్రవర్తన తదితర కారణాల వల్ల సిపిఐ, సిపిఎం బాగా క్షీణించాయి. టిడిపి,బిజెపి, జనసేన పొత్తుల విషయానికి వస్తే అనేక విమర్శలు తలెత్తుతున్నాయి. బిజెపితో పొత్తు పెట్టుకోవడం టిడిపిలో, రాష్ట్ర ప్రజలలో ఎక్కువమందికి ఇష్టంలేదు. ఈ పొత్తు వల్ల ముస్లింలు అత్యధికమంది టిడిపికి దూరమయ్యే అవకాశం ఉంది. ప్రత్యేకహోదా ఇవ్వకపోవడం,విశాఖస్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ, వంటి అంశాల విషయంలో రాష్ట్ర ప్రజలు బిజెపి అంటే మండిపడుతున్నారు. అంతేకాకుండా వైసీపీతో బిజెపికి లోపాయికారీ ఒప్పందం ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఎవరి బలాబాలాలు వారికి ఉన్నాయి. ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయారు. అభివృద్ధి సంక్షేమం కంటే కులాల ప్రభావంకూడా ఎప్పటి మాదిరిగానే ఈసారిఉంటుంది. ఈ ఎన్నికలు చాలా పోటాపోటీగా జరుగుతాయి. ●

# ప్రజావాక్కు



## తిరుమలకు పోటెత్తుతున్న భక్తజనం

నిత్యం వేలాదిమంది అశేష జనభక్తకోటి సందర్శించే తిరుమల తిరుపతి దేవస్థానం వైభవాన్ని,అత్యంత మహిమానితమైన ఆ ఏడుకొండలవాడు, తెల్లనామాల వాడు, వడ్డీ కాసులవాడు, ఎల్లరు ఏలేటి వాడు, శంఖు చక్రాలవాడు ఇక్కడ అవతరించిన అత్యంత అపూరమైన గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రం.నిత్యం లక్ష మంది భక్తుల దాకా సందర్శించే ఈ తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అశేష జనభక్త సమూహానికి ఉచిత కాటేజీ, ఉచిత దర్శనం, ఉచిత భోజనం, ఉచిత ప్రసాద వితరణ, తాగునీరు ఇలా ఎలాంటి ఇబ్బందులు, లోటులేకుండా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఎంతోఅంకితభావంతో, దృఢదీక్షతో తమ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈమధ్యకాలంలో కరోనా తగ్గుముఖం పట్టడంతో తిరిగి మళ్లీహిందూ భక్త ప్రభంజనం ఈ ఏడుకొండలవాని, నారాయణుని వద్దకు పోటెత్తడం ప్రారంభమైంది.

-బుగ్గన మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలో జూన్ నుండి వ్యవసాయ పనులు ప్రారంభం కానున్నాయి. ఈలోపు రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ బిసి మహిళ రైతులకు వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించాలి. ఒకఎకరం భూమి కలిగిన ఎస్సీ,ఎస్టీ మహిళా రైతులకుప్రాధాన్యత కల్పించాలి.వ్యవసాయరంగంలో నూతన సంస్కరణలో భాగంగా అధిక దిగుబడులు సాధించడానికి గాను సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందించాలి.

-రాపాక రవీందర్, జనగామ

## ఆలోచించి ఓటు వేయాలి

ఎన్నికలు జరిగే ప్రతిసారి రాజకీయపార్టీలు మతిపోయే హామీలు ఇస్తుంటారు. ఈ హామీలు చాలా వరకు నీటి మూటలేనని మనలో చాలా మందికి తెలుసు. నిజంగా వీటిని అమలు చేయాలంటే కావాల్సిన కోట్లాది రూపాయలు కావాలి. ఏ ఒక్కపార్టీ కాని, ఏ ఒక్క నాయకుడికి, వ్యక్తిగత లేదా పార్టీ సంపదలోంచి ఖర్చు చేయరని అందరికీ తెలుసు. ఎప్పటికైనా ఈ ఖర్చు అంతా ప్రత్యక్షంగా, పరోక్షంగా పన్నుల రూపంలో ప్రజలే చెల్లించాలి. అందుకే పోటీ చేస్తున్న అభ్యర్థులలో మంచి వాళ్లకి ఓటు వేస్తే మన ఓటు సార్థకం అవుతుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## మద్యానికి బానిసవుతున్న యువత

ఈ మధ్యకాలంలో యువత విపరీతంగా మద్యానికి బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటూ ఉన్నారు. ఒకప్పుడు నలుగురు మిత్రులు కలిస్తే టీ,కాఫీ పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ ఆనందించేవారు. ఇప్పుడు ట్రెండ్ మారింది. నలుగురు మిత్రులు కలిస్తే డజన్ బీర్లు, లేదా ఫుల్ బాటిల్ గుంజుడే అయింది. ఆల్కహాలు తాగేవారు వారు ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ వంటి ప్రాణాంతకర వ్యాధుల బారిన పడు తుండటం జరుగుతుందని డాక్టర్స్ హెచ్చరిస్తూ ఉన్నారు. ముఖ్యంగా మద్యపానం మితిమీరి సేవించే వారికి వారి కాలేయం అత్యంత త్వరితగతిన దెబ్బతినడం ఖాయం. దీనినే లివర్ సిర్రోసిస్ అని అంటారు. దీని బారిన పడిన వారిని కాపాడటం కష్టం అని, కొన్నిసార్లు కాలేయ మార్పిడి సైతం చేయాల్సి వస్తుందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ నిపుణులు చెబుతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## జనాభా నియంత్రణే మార్గం

ఇటీవల యుఎంఎఫ్‌పిఏ వారు భారత జనాభా 144 కోట్లకు చేరిందని త్వరలో ప్రథమస్థానానికి కూడా భవిష్యత్తులో చేరవచ్చని తెలియచేశారు.అందులో వయస్సులవారీగా శాతం ఇచ్చారు. కరోనా, ఇతర ప్రాణాంతక వ్యాధులతో జనం మరణాలు జరిగినా, సహజ ఆయుర్దాయం తగ్గినా ఈ పరిస్థితి ఉంది. అయితే ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు దేశంలో నిరుద్యోగ పరిస్థితిపై అవగాహనలోపం, అంధ విశ్వాసాలు, కుటుంబ పరిమితులు, నిరక్షరాస్యత, బాల్యవివాహాలు, మగ సంతానంపై మోజు, అనారోగ్య కారణాల వల్ల వృత్తిలో ప్రతికూలత ప్రధాన వాస్తవ కారణాలుగా ఉంటోంది. కుటుంబ నియంత్రణ పాటించే ఉద్యోగులకు ఇస్తున్న పారితోషికం పెంచడం మంచిదే. ప్రతి పౌరుడు కర్తవ్యం అని గుర్తెరగడం ఎంతో జనాభా నియంత్రణకు సహకరిస్తుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## ప్రతి ఇంటికి ఇంకుడు గుంత

ఈ వేసవికాలం నీటి కొరతతో ప్రజానీకం ఇబ్బంది పడుతుంది. ప్రస్తుతం ఎండలు తీవ్రతరం కావడంతో బోరు బావులు ఎండిపోతున్నాయి. దీంతో గ్రామీణ,పట్టణప్రాంతాలలో నీటి సమస్య ఏర్పడింది. భూగర్భజలాలు రోజురోజుకి అడుగంటిపోతున్నాయి. ఇలాంటి సమస్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలి.అంటేప్రతిఇంటికి ఇంకుడుగుంత తప్పనిసరి చేయాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అప్రమత్తతే ఆపదకు అడ్డుకట్ట

ఎక్కలూరి నాగార్జున్ రెడ్డి

నాగరికత నేర్చుకునే క్రమంలో మనిషి కనుగొన్న వాటిల్లో ఒకటి నిప్పు. మనుషుల జీవిత ప్రయాణంలో అనేక విధాలుగా ఉపయోగపడుతున్న ఈ నిప్పు ఏమరుపాటుగా ఉంటే ప్రాణాలను సైతం తీస్తుంది. యేటా లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటోంది. ముఖ్యంగా పరిశ్రమల్లో జరుగుతున్న అగ్ని ప్రమాదాలు అత్యంత ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. పరిశ్రమలు మాత్రమే కాదు గృహ,వ్యాపార సముదాయాల్లో తరచూ జరుగుతున్న అగ్ని ప్రమాదాలు మేలుకోవాల్సిన అవసరాన్ని చాటి చెబుతున్నాయి. ప్రజల కోసం అగ్నిమాపక సిబ్బంది చేసిన త్యాగాలను గుర్తించి, వారిని గౌరవించడం కోసం ప్రతియేడాది మే 4న 'అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం' జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాధారణంగా వేసవిలోనే అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. వాటిని నివారించడం మన చేతుల్లోనే ఉంది. విద్యుత్ వినియోగంతోపాటు దీపాలు వెలిగించడంలోనూ జాగ్రత్తగా ఉండాలి. అలాగే వంట చేసే సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపకూడదు. ఒక్కోసారి ఒకరింట్లో జరిగిన ప్రమాదంతో చుట్టుపక్కల ఇళ్లు అగ్నికి ఆహుతవుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో అయితే గడ్డివాములు, పూరిళ్లు ఉన్నప్పుడు ఈ కాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. సిగరెట్టో, చుట్టో, బీడీనో, తాగి ఆ పీకలు నిర్లక్ష్యంగా విసిరేస్తుంటారు. ఇలాంటివి సైతం భారీ అగ్ని ప్రమాదాలకు దారితీస్తాయి. ఇది ప్రపంచం, దేశం, రాష్ట్రం, జిల్లా గ్రామం, చివరకు మన నివాస ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరగడం చూస్తుంటాం. అందుకే అప్రమత్తంగా ఉంటేనే అగ్ని ప్రమాదాల్ని అరికట్టవచ్చు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాథమిక దశలోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు. ఎండల ప్రభావం కారణంగా ఇళ్లు, గడ్డివాములు, అడవులు, దుకాణ సముదాయాలు, మిల్లుల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయి. దీంతో ఆస్తినష్టమేకాక ప్రాణనష్టం జరిగే ప్రమాదముంది. యేటా ఎక్కడో ఒకచోట ఇలాంటి ప్రమాదాలు జరుగుతుండగా సర్వస్వం కోల్పోయిన కుటుంబాలు వీధినపడుతాయి. అయితే ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవడమేకాక అగ్నిమాపక శాఖకు సమాచారం ఇస్తే ప్రమాద తీవ్రతను తగ్గించే అవకాశముంటుంది. వారోత్సవాల్లో భాగంగా భారీ అగ్నిప్రమాదాల తీవ్ర



తను తగ్గించి ఆస్తులు, ప్రాణాలను కాపాడేందుకు మాక్డ్రిల్తో అగ్నిమాపక శాఖ అప్రమత్తం చేస్తుంది. ఇదే సమయాన అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేస్తారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు అధైర్యపడకుండా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి. అందుకోసం పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కృషి చేస్తున్నాయి. వీటి పరిధిలోని ఆయా విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖలకు చెందిన సిబ్బంది ఎనలేనికృషి చేస్తున్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసాధారణమైన ధైర్యసాహసాలను ప్రదర్శిస్తుంటారు. ఎంత ప్రమాదకరమైన స్థితిలో అయినా ఆపదలో ఉన్న వారిని రక్షించే ప్రయత్నం చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సాహసాలకు, త్యాగాలకు నివాళులర్పించేందుకు 1944లో జాతీయ స్థాయిలోనూ, 1999లో ఆస్ట్రేలియాలోని విక్టోరియల్ లింటన్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో ఐదుగురు సిబ్బంది మరణించారు. వారిని స్మరించుకుంటూ ప్రతి యేటా మే 4వ తేదీన అంతర్జాతీయంగా అగ్నిమాపక దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదాల్లో తమ ప్రాణాలను కోల్పోయిన వారిని స్మరిస్తూ యేటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరంతరం మన చుట్టూ ఉండే పరిసరాలు, ప్రాంతాల్లో మానవ తప్పిదాలతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయి. అలాగే నీరు, వాయువు కాలుష్యంతోనూ పరిశ్రమల్లో సరైన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల వివిధ కారణాలతో అగ్నిప్రమాదాలు సంభవిస్తుంటాయి. ఏ కారణాలతో జరిగినా అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లు, వ్యాపార కూడళ్లు, ఫ్యాక్టరీల్లో అగ్నిప్రమాదాలు జరిగే సందర్భాల్లో ప్రాణనష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయాల్లో అగ్నిమాపక శాఖకు వెంటనే తెలియచేయడం ద్వారా చాలావరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కాపాడుకోవచ్చు. అయితే ప్రతి ఒక్కరికి ప్రమాదాలకు సంబంధించిన కనీస పరిజ్ఞానం అవసరం. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రమాదాలకు అవకాశం ఎక్కువ ఉంటున్నా కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి.ప్రజలు ఇళ్లల్లో ఉపయోగించే గ్యాస్ సిలిండర్‌ల నుంచి విద్యుత్ వినియోగం వరకు ప్రతీ విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలి. లేనిపక్షంలో అగ్ని ప్రమాదం జరిగితే వడగాలులకు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించి భారీ నష్టం జరిగే అవకాశముంది. ఊరేగింపులు, వివిధ కార్యక్రమాల సందర్భంగా కాల్చే టపాసులు గడ్డివాములు, ఇళ్లపై పడి అగ్నిప్రమాదాలు, ప్రాణహాని జరుగుతుంటాయి. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అప్పుడే అగ్నిప్రమాదాలను సాధ్యమైనంతవరకు నివారించే అవకాశముంటుంది. ●

# రాహుల్ ముందే ఓటమి ఒప్పుకున్నారు: స్మృతి ఇరానీ



**అమేథీ,మే3:** అమేథీ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోర్‌లాల్ శర్మ పేరును ఆ పార్టీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో గాంధీ కుటుంబంపై కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ వ్యంగ్య బాణాలు సంధించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆమె మాట్లాడుతూ.. రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానం నుంచి రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో దిగడం అమేథీ ప్రజల విజయమని ఆమె అభివర్ణించారు. రాయ్‌బరేలీ నుంచి రాహుల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగడంతో.. ఎన్నికలు జరగకముందే ఆమేథి నియోజకవర్గంలో ఆయనకు ఓటమి తప్పదనే విషయాన్ని.. కాంగ్రెస్ పార్టీ ఒప్పుకున్నట్లు అయిందన్నారు. అందుకే గాంధీ కుటుంబంలో ఏ ఒక్కరు అమేథినుంచిబరిలో దిగలేదని స్మృతీ ఇరానీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీకి.. ఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యం సరిపోలేదన్నారు. అందుకే ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లారని చెప్పారు. ఇదే విషయాన్ని తాను పార్లమెంట్‌లో ప్రస్తావించిన విషయాన్ని స్మృతి ఇరానీ గుర్తు చేశారు. ఇక ఇప్పటికే వాయనాడ్‌లో పోలింగ్ పూర్తయిందని.. అయితే ఆస్థానం నుంచి బరిలో దిగి కాంగ్రెస్ పార్టీలోని కీలకనేత రాహుల్ గాంధీకి ఓటమి తప్పదనే విషయం ఆయనకు బాగా అర్థమైందన్నారు. అందుకే మరో నియోజక వర్గం నుంచి ఆయన బరిలో దిగాలని నిర్ణయించుకున్నారని.. ఆ క్రమంలో అమేథీ వదిలి రాయ్‌బరేలీని ఎంచుకున్నారని స్మృతీ ఇరానీ వివరించారు. మరోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పాటవుతుందని స్మృతీ ఇరానీ ధీమా వ్యక్తం చేశారు. త ద్వారా మోడీ ప్రభుత్వం అమేథి ప్రజల అభివృద్ధి కోసం పాటు పడతామని స్పష్టం చేశారు. కేంద్రంలో మళ్లీ మోడీ ప్రభుత్వం వస్తుందని తెలిసే.. రాహుల్ గాంధీ అమేథి నుంచి రాయ్‌బరేలీకి పరుగెత్తారని ఆమె వ్యంగ్యంగా అన్నారు. అయితే ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల్లో అమేథి లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో దిగారు. గత ఎన్నికల్లో అంటే 2019లో అమేథి నుంచి స్మృతీ ఇరానీ పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఆమె చేతిలో రాహుల్ గాంధీ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఇక రాయ్ బరేలీలో రాహుల్ గాంధీకి ప్రత్యర్థిగా బీజేపీ నాయకుడు దినేష్ ప్రతాప్ సింగ్ బరిలో నిలిచారు.

# హెచ్‌డి రేవణ్ణ, ప్రజ్వల్‌పై కిడ్నాప్, అత్యాచారం కేసులు



**బెంగళూరు, మే 3:** కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తున్న లైంగిక వేధింపుల అంశంపై కేసులు నమోదయ్యాయి. జెడిఎస్ అధినేత హెచ్‌డి దేవెగౌడ కుమారుడు రేవణ్ణ, మనవడు ప్రజ్వల్‌పై సిట్ బృందం అపహరణ, అత్యారారం కేసులు నమోదు చేసింది. పలుమార్లు అత్యాచారానికి పాల్పడటం, బెదిరింపులు, కోరిక తీర్చమని బలవంతపెట్టడం, మహిళలపై దాడికి పాల్పడటం, అశ్లీల చిత్రాలను అప్‌లోడ్ చేయడం వంటి నేరాలకు సంబంధించిన సెక్షన్లు పెట్టారు. రేవణ్ణ కుటుంబానికి చెందిన ఇల్లు, ఫామ్‌హౌస్‌లో రాజు అనే వ్యక్తి, అతడి తల్లి ఆరేళ్లు పని చేశారు. మూడేళ్లక్రితం పని మానేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు రేవణ్ణ అనుచరుడు సతీష్ రాజు తల్లిని ఏవో కారణాలు చెప్పి తీసుకెళ్లాడు. ఎన్నికల తర్వాత ఆమెను ఇంటికి పంపించాడు. ఒకవేళ పోలీసులు అక్కడికి వస్తే వారిని ఇల్లు వదిలి వెళ్లిపోవాలని సూచించాడు. అవసరమైతే వేరే ప్రదేశానికి తీసుకెళతానని పేర్కొన్నాడు. ఏప్రిల్ 29న మళ్లీ సతీష్ ఆ ఇంటికి వెళ్లి రాజు తల్లిని బలవంతంగా తీసుకెళ్లాడు. అంతేకాదు రాజుపైనే కేసు పెడతానని బెదిరించాడు. ఆ తర్వాత అతడి తల్లి వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ అంశం విషయంలో హెచ్‌డి రేవణ్ణ, ప్రజ్వల్‌పై తాజాగా కిడ్నాప్, అత్యాచారం కేసులు నమోదయ్యాయి. లైంగిక దౌర్జన్యాలకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న రేవణ్ణ, ఎంపి ప్రజ్వల్‌కు సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసిందని నిన్న రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ వెల్లడించారు.

వారు హాజరు కాకపోతే దర్యాప్తు అధికారులు అరెస్టు చేసి విచారించే అవకాశం ఉందన్నారు. విచారణకు గురువారం ఈ తండ్రి కుమారులు హాజరుకాలేదు.

# బరిలో ఇద్దరుమాజీ సీఎంలు, కేంద్రమంత్రి

## ఉద్దండుల కోటలో బాహాబాహీ



**గ్వాలియర్, మే 3:** మధ్యద్రేశ్‌లో జరిగే ఎన్నికలు ఈసారి అత్యంత కీలకంగా పరిగణిస్తున్నారు. ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు, ప్రస్తుతకేంద్ర మంత్రి ఒకేసారి ఈనెల 7వ తేదీ జరిగే ఎన్నికల్లో పోటీకి దిగారు. గ్వాలియర్ చంబల్ ప్రాంతంపై బిజెపి పట్టుకోసం ఈసారి మరింతగా వ్యూహాలను అమలుచేస్తోంది. ఈప్రాంతంలోని తొమ్మిది స్థానాలకు మధ్యప్రదేశ్ ఓటర్లు తమతమ అభ్యర్థులను ఎన్నుకోనున్నారు. మూడోదశ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ సాంప్రదాయంగా తాను ఉండే విదిశా నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్నారు. 20 ఏళ్ల తర్వాతమళ్లీ ఇపుడు పోటీకి వచ్చారు. మరొక మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ వృద్ధనేత దిగ్విజయ్‌సింగ్ తన సొంత నియోజకవర్గం రాజ్‌ఘర్‌నుంచి 30 ఏళ్ల తర్వాత పోటీకి దిగారు. అలాగేప్రస్తుత కేంద్రమంత్రిజ్యోతిరాదిత్య సింధియా 2019లో తన కుటుంబం ప్రాతినిధ్యం వహించిన గుణ స్థానంలో ఓటమి చవిచూసిన తర్వాత మళ్లీ ఇపుడు అదే స్థానంనుంచి పోటీచేసి తన పట్టునునిరూపించుకోవాలని తపనపడుతున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తే ఈసారి ఆయన బిజెపి టికెట్‌పై పోటీకి దిగారు. ఈసారి మూడో విడత జరిగే ఎన్నికలు మహారాజ, మామా, డిగ్గిరాజాలకు ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయి. గుణ స్థానంనుంచి రాజ్‌మాతా విజయారజేనుంచి మాధవరావ్, జ్యోతిరాదిత్య ఇలా నాలుగుసార్లుగెలిచారు. గత ఎన్నికల్లో ఏకంగా 1.25 లక్షల ఓట్ల నష్టంతో ఓటమి చవిచూసారు. అందువల్లనే సింధియా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరి హీరో అయ్యారు. గుణాలో నిర్వహించిన ర్యాలీల్లో సింధియాను మహరాజ్‌గా పేర్కొంటూ నినాదాలుచేసారు. బిజెపి కెపి యాదవ్ భవిష్యత్తును చూసుకుంటుందని అపోహలు వద్దంటూ ఓటర్లకు భరోసా ఇచ్చారు. మీకు ఇపుడు ఇద్దరు నాయకులని, జ్యోతిరాదిత్య, కెపియాదవ్ అని అన్నారు. అమిత్‌షా ప్రచారం నిర్వహించినా గుణా సింధియాకు అంత తేలికేమీ కాదు. యాదవ్ ఓటుబ్యాంకు ఆయన్ను గతంలో సవాల్‌చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి రావ్ యాదేవంద్రసింగ్‌యాదవ్ మాజీ బిజెపి కార్యకర్త జనసంఘ్‌నుంచి ఉన్న వ్యక్తి. ఆయన తండ్రి దేశ్‌రాజ్‌సింగ్ యాదవ్ చంబల్ ప్రాంతంలో కాషాయం పార్టీకి ప్రాధాన్యతను పెంచారు. 2002లో సింధియాను కూడా సవాల్‌చేసారు. హెలికాప్టర్‌ప్రమాదంలో మాధవరావు సింధియా మృతిచెందిన తర్వాత ఉప ఎన్నికల్లో ఆయన గెలిచారు. సానుభూతి పవనాల్లో జ్యోతిరాదిత్య దేశ్‌రాజ్‌ను నాలుగు లక్షల ఓట్లతో ఓడించారు. 1999లో మాధవరావుపైనా దేశ్‌రాజ్ పోటీచేసారు. ఆయన కుమారుడు ఇపుడు కాంగ్రెస్ వైపు వెళ్లారు. ఇక దిగ్విజయ్‌సింగ్ సొంత నియోజకవర్గం రాజ్‌ఘర్‌కు 30 ఏళ్లతర్వాత వచ్చారు. 1984, 1991ల్లో ఆయన పోటీచేసి గెలిచారు. 1989లో జనసంఘ్ నాయకుడు ప్యారేలాల్ ఖండేల్ వాల్‌చేతిలో ఓటమి పాలయ్యారు. 1991లోమళ్లీ డిగ్గిరాజా ఖండేల్‌వాల్‌ను ఓడించి గెలిచారు. 1993 లో సిఎం అయిన తర్వాత దిగ్విజయ్ రాజ్‌ఘర్ స్థానం ఖాళీచేసి ఆయన సోదరుడు లక్ష్మణ్‌సింగ్ ఉప ఎన్నికలో గెలిచారు. అయితే 2004నుంచి బిజెపి అభ్యర్థి గెలుస్తూ వస్తున్నారు. తిరిగి తనసోదరుడు లక్ష్మణ్‌పై అమ్లావేపోటీచేసి గెలిపించుకున్నారు. రాఘవ్‌ఘర్ రాయల్ కుటుంబం ఈ స్థానంనుంచి ప్రాతినిధ్యం వహించింది. మోడీ వేవ్‌లో రాజ్‌ఘర్ 2014నుంచి 2019వరకూ బిజెపినుంచి స్థానిక వ్యాపారి రాడ్మల్ నాగర్ గెలుస్తూ వచ్చారు. 2019లో భోపాల్ ఓటమి తర్వాత మళ్లీ ఇపుడు సొంత నియోజకవర్గానికితిరిగి వచ్చారు. రాజ్‌ఘర్‌లోని ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరు బిజెపి ఎమ్మెల్యేల అధీనంలోనే ఉన్నాయి. కేవలం రెండే కాంగ్రెస్‌పరిధిలోఉన్నాయి. రాఘోఘర్‌నుంచి ఆయన కుమారుడు జైవర్ధన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. సుస్నేర్ స్థానంలో ఎమ్మెల్యేగా భైరవ సింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మాజీ సీఎం శివరాజ్‌సింగ్‌చౌహాన్ తన సొంత నియోజకవర్గం ఉన్న విదిశానుంచే పోటీకి దిగారు. 1984 ఈస్థానంనుంచి గెలిచింది. 1991నుంచి 2006 వరకూకూడా ఆయన విదిశా స్థానంనుంచే పోటీ చేసి గెలిచారు. 1991లో ఈస్థానాన్ని అటల్ బిహారి వాజ్‌పేయి వదిలివెళ్లారు. తిరిగి చౌహాన్ తన లోక్‌సభ స్థానానికి 18 ఏళ్లతర్వాత వచ్చి పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్‌భాను శర్మ పోటీలో ఉన్నారు. విదిశా స్థానంలో ఆయన 1980,1984ల్లో కూడా గెలిచారు. ఇదే స్థానం నుంచి దివంగత కేంద్రమంత్రి సుష్మస్వరాజ్ నాలుగులక్షల ఓట్ల మెజార్టీతో 2009, 2014లో కూడా గెలిచారు. 2019లో రమాకాంత్‌భార్గవ ఐదు లక్షల ఓట్ల తేడాతో గెలిచారు. 16 ఏళ్లపాటు సీఎంగా కొన సాగిన మామా శివరాజ్ పాపులారిటీ లాడ్లీ బెహ నాయోజనాతో భారీగా పెరిగింది. ఇపుడు ఎనిమిదిలక్షల ఓట్లమెజార్టీపై దృష్టిపెట్టారు. బేతుల్‌లోజరిగిన బహిరంగసభలో తాను శివరాజ్‌ను పార్లమెంటు తీసుకెళుతున్నానని స్పష్టం చేసారు. మోడీ చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే మధ్యప్రదేశ్‌లో ఇక చౌహాన్ శకం ముగిసిందని, చౌహాన్ ఇక కేంద్ర రాజకీయాల్లో కీలకం అవుతున్నట్లు తెలుస్తోంది.

# బెంగాల్ గవర్నర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు

## స్పందించిన రాజ్‌భవన్

**కోల్‌కతా, మే 3:** పశ్చిమబెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. రాజ్‌భవన్ ఉద్యోగినే ఈ ఆరోపణలు చేశారు. అయితే వీటిని రాజ్‌భవన్ తీవ్రంగా ఖండిస్తూ వరుస ట్వీట్లు చేసింది. 'ఇద్దరు అసంతృప్త ఉద్యోగులు కొన్ని రాజకీయ పార్టీలకు ఏజెంట్లుగా మారి అసత్య కథనాలు ప్రచారం చేశారు. నిజం గెలుస్తుంది. సృష్టించిన కథనాలకు నేను భయపడను. ఎవరైనా నన్ను కించపరిచి ఎన్నికల ప్రయోజనాలు పొందాలనుకుంటే వారిని దేవుడే చూసుకుంటాడు. కానీ బెంగాల్‌లో అవినీతి,



హింసకు వ్యతిరేకంగా నా పోరాటాన్ని వారు నిలువరించలేరు' అని రాజ్‌భవన్ కార్యాలయం ఎక్స్ వేదికగా స్పందించింది. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రదానిమోడీ బెంగాల్ పర్యటనకు ముందు ఈ ఆరోపణలు రావడం గమనార్హం. షెడ్యూల్ ప్రకారం గురు, శుక్రవారాలు మోడీ పర్యటన సాగనుంది. రాజ్‌భవన్‌లో తాత్కాలిక విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా ఉద్యోగిని గురువారం మధ్యాహ్నం గవర్నర్ హౌస్ ప్రాంగణంలోని పోలీస్‌పోస్టులో ఈ వేధింపు గురించి చెప్పినట్లు పోలీసులు తెలిపారు. దాంతో ఆమెను స్థానికంగా ఉన్న స్టేషన్‌కు తరలించగా అక్కడ ఆమె ఫిర్యాదు చేశారు. ఉద్యోగం విషయంలో ప్రయోజనాలు చేకూర్చుతానన్న నెపంతో గవర్నర్ తనను పలుమార్లు వేధించారని అందులో ఆరోపించారు. ఈ ఘటనపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. 'ఆ వార్తలు విని మేం షాక్‌కు గురయ్యాం. సందేశ్‌ఖాలీలో మహిళా హకునకల గురించి మాట్లాడిన వ్యక్తే ఇప్పుడు ఇలాంటి అవమానకరమైన చర్యలో భాగమయ్యారు. గవర్నర్ పదవికి అప్రతిష్ట తెచ్చారు అంటూ విమర్శలు గుప్పించారు. ఇటీవల బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ గ్రామం వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన షాజహాన్ షేక్, అతడి అనుచరులు, మహిళలపై అకృత్యాలకు పాల్పడటమే గాక, వారి భూములను బలవంతంగా లాక్కొన్నట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంలో మమతా బెనర్జీ ప్రభుత్వంపై గవర్నర్ తీవ్ర విమర్శలు చేశారు. షాజహాన్ షేక్ అకృత్యాలకు ఎదురొడ్డి నిలిచిన రేఖా పత్రాకు బిజెపి టికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## శివసేన నేతను తీసుకెళ్లాల్సిన హెలికాప్టర్‌కు ప్రమాదం

**ముంబయి, మే 3:** శివసేన నేత సుష్మా అంధారేకు ప్రమాదం తప్పింది. ఆమెను తీసుకెళ్లేందుకు బయలుదేరిన ఓ ప్రైవేట్ హెలికాప్టర్ కుప్పకూలింది. ల్యాండింగ్ చేస్తున్న సమయం



లో ఈ ప్రమాదం చోటుచేసుకుందని అధికారులు వెల్లడించారు. రాయ్‌గఢ్‌లోని మహద్ పట్టణంలోని ఓ ప్రదేశంలో ల్యాండ్ అవడానికి ప్రయత్నిస్తుండగా అకస్మాత్తుగా పెద్ద శబ్దంతో కుప్పకూలింది. ప్రమాదాన్ని ముందే పసిగట్టిన పైలట్ బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనాస్థలానికి చేరుకున్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనతో సుష్మా అంధారే తన కారులో ఎన్నికల ప్రచారానికి బయల్దేరారు.

# 'పోల్' పదనిసలు



శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ లోక్‌సభకు నామినేషన్ వేస్తున్న రాహుల్ గాంధీ

## రాయబరేలీ నుంచి రాహుల్ గాంధీ నామినేషన్

**రాయబరేలీ, మే 3:** కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి శుక్రవారం నామినేషన్ వేశారు. ఆయన వెంట సోనియా గాంధీ, సోదరి ప్రియాంక వాద్రా, బావమరిది రాబర్ట్ వాద్రా హాజరయ్యారు. కాంగ్రెస్ అధిష్టానం సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం రాయబరేలీ నుంచి రాహుల్, అమేథి నుంచి గాంధీ కుటుంబ సన్నిహితులైన కిషోరీ లాల్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. రాయబరేలి నియోజక వర్గానికి సోనియా గాంధీ రెండుదశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహించగా, అంతకు ముందు ఇందిరాగాంధీ, ఫిరోజ్‌గాంధీ ప్రాతినిధ్యం వహించారు. అమేథీ, రాయబరేలి నియోజక వర్గాలకు మే 20న జరిగే ఐదో విడత ఎన్నికల్లో భాగంగా పోలింగ్ జరగనుంది. కాగా రాహుల్ గాంధీ ఇప్పటికే కేరళలోని వయనాడ్ నుంచి పోటీ చేస్తున్నారు.

## అమేథీలో నామినేషన్ వేసిన కిషోరీలాల్ శర్మ



**లక్నో, మే 3:** అమేథీ లోక్‌సభస్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోరీలాల్ శర్మ నామినేషన్ వేశారు. శుక్రవారం అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అయితే అమేథీ, రాయ్‌బరేలీ నుంచి రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అయితే అమేథీ,రాయ్‌బరేలినుంచి రాహుల్, ప్రియాంక బరిలోకి దిగారంటూ మొన్నటివరకు ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఇంకా చెప్పాలంటే గాంధీ కుటుంబానికి ఈరెండు లోక్‌సభస్థానాలు కంచుకోటలన్న సంగతి అందరికీ తెలిసిందే ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల నుంచి వీరిద్దరి బరిలో దిగుతున్నారంటూమీడిలో ఓ ప్రచారం వైరల్ అయింది. ఆ క్రమంలో అమేథీ, రాయబరేలీ 'అభ్యర్థుల 'ఎంపిక పై పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కసరత్తు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రకటించారు. దీంతో గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన కిషోరీ లాల్ శర్మను అమేథీ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. మరోవైపు రాయబరేలీ నుంచి రాహుల్‌గాంధీ పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. ఇక కేరళలోని వాయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ పోటీకి దిగారు. ఆలోక్‌సభ స్థానానికి ఇప్పటికే ఎన్నికలు జరిగాయి. అయితే అమేథీఎంపీ అభ్యర్థిగా గాంధీ కు టుంబంలోని వ్యక్తినికాకుండా బయటవ్యక్తిని బరిలో దింపడంతో కాంగ్రెస్‌పార్టీ బీజేపీ అగ్రనే తలు వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అమేథీనుంచి బరిలో దిగితే ఓటమి తప్పదనే విషం గాం ధీ కుటుంబానికి అర్థమైందని అంటున్నారు. అందుకే వారు మరోస్థానాన్ని ఎంచుకున్నారని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. ఎన్నికలముందే ఓటమి తథ్యమని గాంధీ కుటుంబానికి అర్థమైందని బీజేపీ నేతలంటున్నారు. ఇక అమేథీనుంచి బీజేపీ అభ్యర్థి స్మృతీ ఇరానీ బరిలో దిగారు. గత ఎన్ని కల్లో అంటే 2019లో రాహుల్ బరిలోకి దిగి స్మృతీ ఇరానీ చేతిలో ఓటమి పాలయిన సంగతి తెలిసిందే.

## ఇక్కడ కాంగ్రెస్ ప్రచారం నోటాకే



**ఇండోర్(మధ్యప్రదేశ్),మే 3:** లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా తమ పార్టీ అభ్యర్థులకు, కూటమి అభ్యర్థులకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ మాత్రం నోటాకే ఓటేయాని ఓటర్లను కోరుతూ ప్రచారం నిర్వహిస్తోంది. ఇక్కడ తాము నిలబెట్టిన అభ్యర్థి చివరి నిమిషంలో పోటీ నుంచి బీజేపీలో చేరడమే ఇందుకు కారణం. ఇండోర్ బీజేపీసిట్టింగ్‌ఎంపీ శంకర్ లాల్వానీకి పోటీగా అక్షయ్ కాంతి బామ్‌ను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టింది. అయితే ఆయన నామినేషన్ ఉపసంహరణకు చివరి రోజున కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు. నామినేషన్ విత్‌డ్రాచేసుకుని కాషాయ పార్టీలోకి చేరారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నియోజకవర్గానికి నాలుగోదశలో మే 13న పోలింగ్ జరుగనుంది. గత మున్సిపల్, అసెంబ్లీ ఎన్నికల్లో ఇండోర్ ఓటర్లు బీజేపీకి భారీవిజయాన్ని అందించారు. అయినప్పటికీ, కాషాయ పార్టీ తమ అభ్యర్థిబామ్‌ను అన్యాయంగా ప్రలోభపెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఓటర్లు నోటాకు ఓటేసి బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలి' అని కాంగ్రెస్ సీనియర్ నేత శోభా ఓజా పిటీఐతో అన్నారు. తమ పార్టీ అభ్యర్థికి మద్దతివ్వదని, బీజేపీని శిక్షించేందుకు ఓటర్లకు నోటీ అవకాశం ఉందని ఎంపీ కాంగ్రెస్ చీఫ్ జితు పట్టారీ అన్నారు. అయితే నోటాకు ఓటేయాలని ప్రచారం చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రజా స్వామ్యంలో 'ప్రతికూల వ్యూహాలను' అవలంభిస్తుందని బీజేపీ అభ్యర్థి లాల్వానీ అన్నారు.

## నారీ శక్తి నినాదాలు రాజకీయాల్లో వర్తించవా?

### ఎన్నికల బరిలో అతి తక్కువగా మహిళా అభ్యర్థులు



**న్యూఢిల్లీ, మే 3:** నారీ శక్తి నినాదాలతో ఊదరగొట్టే నేతలు రాజకీయాల్లో మాత్రం వారి ప్రమేయం లేకుండా ఉండాలని చూస్తున్నాయా అంటే అవుననే సంకేతాలు ఇస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు ఈ విషయంలో అన్ని పార్టీలు ధోరణి అవలంబించడం మహిళా లోకానికి నచ్చట్లేదు. దేశవ్యాప్తంగా 2024 లోక్‌సభ ఎన్నికలు ఏడుదశల్లో జరుగుతున్నాయి. 543లోక్‌సభ నియోజక వర్గాలకు గాను బీజేపీ 434 స్థానాలు ప్రకటించగా కాంగ్రెస్ 317 స్థానాల్లో అభ్యర్థులను పోటీలో దింపింది. అయితే రెండు ప్రధాన పార్టీలు అతి తక్కువ సంఖ్యలో మహిళా అభ్యర్థులను బరిలో దింపాయి. ఇప్పటి వరకు ప్రకటించిన మొత్తం అభ్యర్థుల్లో కాషాయ పార్టీలో మహిళ అభ్యర్థుల వాటా 16శాతం కాగా, కాంగ్రెస్ 14శాతం మహిళా అభ్యర్థులను నిలిపింది. అంటే బీజేపీ లో ప్రతి ఒక్కరు, కాంగ్రెస్ 6మందిలో ఒక్క మహిళా అభ్యర్థి. 2004, 2009మధ్యకాలంలో 1,934 మంది పురుష ఎంపీలు, 248మంది మహిళా ఎంపీలు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. దేశంలోని మొత్తం 543సీట్లలో 349స్థానాలోల గడిచిన 20ఎళ్లలో ఎన్నడూ మహిళా అభ్య ర్థులు ఎన్నిక కాలేదు. గత నాలుగు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 99మంది మహిళా ఎంపీలను పార్లమెంట్‌కు పంపగా, కాంగ్రెస్ 46, టీఎంసీ 25, బీజేడీ 8, సీపీఎ 7, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ 6, శివసేన 6, డీఎంకే 6, బీఎస్పీ 6, ఏఐఏడెంకే 4, జేడీయూ 3, స్వతంత్రులు 3, బీఆర్‌ఎస్ 3, ఎల్‌జేపీ 2, పీడీపీ 2, ఆర్ ఎల్‌డీపార్టీనుంచి ఇద్దరు చొప్పున మహిళా ప్రజాప్రతినిధులు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు.


## రాహుల్‌గాంధీ పేరుందని పోటీ వద్దంటే ఎలా?

### పిటిషనర్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, మే 3:** ఎన్నికల్లో ఒకే పేరుతో ఉన్న వ్యక్తులు ఒకే స్థానం నుంచి పోటీ చేయకుండా నిషేధం విధించాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాజకీయ నేతల పేర్లతో ఉన్న వ్యక్తులు స్వతంత్రంగా పోటీ చేయకుండా తాము ఆపలేమని స్పష్టం చేసింది. ఒక నియోజక వర్గంలో ఒకే పేరుతో ఉన్న వ్యక్తులు, డూప్లికేట్ అభ్యర్థులను అనుమతించకుండా ఎన్నికల సంఘానికి ఆదేశాలివ్వాలని కోరుతూ సాబు స్టీఫెన్ అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, కీలక స్థానాల్లో ఓటర్లను తప్పుదోవ పట్టించేందుకు చాలా కాలంగా ఈ ట్రిక్కులు పాటిస్తున్నారని పిటిషనర్ ఆరోపించారు. ప్రత్యర్థుల అవకాశాలను దెబ్బకొట్టేందుకు అదే పేరుతో ఉన్న స్వతంత్రులను బరిలోకి దించుతున్నారని అన్నారు. అభ్యర్థి భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటు కీలకమేనని, అందుకే ఈ సమస్యను పరిష్కరించేలా సమర్థవంతమైన పరిశీలన, తగిన మెకానిజం తీసుకురావాలని అభ్యర్థించారు. ఈ పిటిషనను పరిశీలించిన సర్వోన్నత న్యాయస్థానం దీన్ని విచారించేందుకు తిరస్కరించింది. ఈ కేసు ఎలాంటిదో మీకు తెలుసా? తల్లిదండ్రులే ఆ పేర్లను పెట్టినప్పుడు ఎన్నికల్లో పోటీకి అదెలా అడ్డంకి అవుతుంది? ఒకవేళ ఎవరైనా రాహుల్‌గాంధీ, లాలూప్రసాద్ యాదవ్ వంటి పేర్లను పెట్టుకుంటే వారు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎలా ఆపగలం? అది వాళ్ల హక్కులను ఉల్లంఘించినట్లు కాదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు తెలిపింది. అనంతరం కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.

# రాయ్‌బరేలితో పెనవేసుకున్న గాంధీ కుటుంబం



**రాయ్‌బరేలి, మే 3:** ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి నియోజకవర్గంతోగాంధీ కుటుంబం పెనవేసుకుని పోయింది. వివిఐపి నియోజకవర్గంగా చెపుతున్న ఈ నియోజకవర్గంనుంచి మొట్టమొదటిసారిగా రాహుల్‌గాంధీ తాతగారయిన ఫిరోజ్ గాంధీపోటీ చేసారు. స్వాతంత్ర్యం తర్వాత వచ్చిన రెండు ఎన్నికల్లోను ఆయనే గెలిచారు. రెండుసార్లు గెలిచి నియోజకవర్గంలో గట్టిపునాదులు ఏర్పాటుచేసిన ఫిరోజ్ తర్వాత ఆయన భార్య మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ పోటీచేసారు. 1967,1971,1980 ఎన్నికల్లో ఆమె ఈ నియోజకవర్గంనుంచి గెలిచారు. 1980లో రాయ్‌బరేలి, తెలంగాణలోని మెదక్‌ల నుంచి కూడా పోటీచేసారు. 1980లో జరిగిన ఉప ఎన్నికలో అరుణ్‌నెహ్రూ ఇక్కడినుంచి గెలిచారు. ఆ తర్వాత 1984లో కూడా ఆయనే గెలిచారు. అరుణ్‌నెహ్రూ దివంగతప్రధాని రాజీవ్‌గాంధీ కుడిభుజంగా మెలిగారు. ఆ తర్వాత గాంధీ కుటుంబానికి విధేయురాలయిన షీలాకౌల్‌కూడా ఇక్కడినుంచే లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1960 నాటి ఉప ఎన్నికలో ఆర్పీ సింగ్ ఎన్నికయ్యారు. ఫిరోజ్‌గాంధీ మరణానంతరం ఆయన ప్రాతినిధ్యం వహించారు. ఆయన తర్వాత 1962లో బైజ్‌నాథ్ కురీల్ ప్రాతినిధ్యం వహించారు. ఇందిరాగాంధీ అత్తగారయిన షీలాకౌల్ 1989, 1991లో రాయ్‌బరేలి ఎంపిగా గెలిచారు. 1999లో గాంధీ మిత్రుడు సతీష్‌శర్మ రాయ్‌బరేలినుంచి పోటీచేసారు. 1977లో అత్యవసరపరిస్థితి వంటి కారణాలతో ఆ ఒక్కసారి మాత్రమే జనతాపార్టీకి చెందిన రాజ్‌నారాయన్ ఇందిరాగాంధీపై పోటీచేసి గెలిచారు. ఆ తర్వాత బిజెపి చెందిన అశోక్‌సింగ్ 1996, 1998లో గెలిచారు. క్రియాశీల రాజకీయాల్లోకి సోనియా వచ్చినతర్వాత ఆమె ముందు అమేథినుంచి పోటీచేసారు. ఆతర్వాత ఆమె రాహుల్‌కోసం ఆసీటును వదులుకుని 2004నుంచే రాయ్‌బరేలికి వచ్చారు. 2004 నుంచి 2019వరకూ అక్కడినుంచే ఎన్నికవుతూ వచ్చారు. అయితేక్రమేపీ ఆమె ఆధిక్యత తగ్గుతూ వస్తుండటం, వయోభారంతోనూ ఆమె ఈసారి లోక్‌సభ కు కాకుండా రాజ్యసభకు నామినేట్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఈసారి అమేథి కంటే రాయ్‌బరే లియే బెటర్ అని భావించి కాంగ్రెస్ పార్టీ రాహుల్‌ను అక్కడినుంచి పోటీకి దించిందని పార్టీ వర్గాల భోగట్టా. 2019 ఎన్నికల్లో నేటి కేంద్రమంత్రి స్మృతి ఇరాని రాహుల్‌గాంధీపై సుమారు 50 వేల ఓట్ల తేడాతో గెలుపొందారు. అమేథిని వీడి రాయ్ బరేలికి వెళ్లిపోయారని, ఓటమి భయంతోనే వెళ్లారన్న బిజెపి విమర్శలపై పార్టీ స్పందించింది. రాయ్‌బరేలి చరిత్రాత్మకమైన నియోజకవర్గం అని ఎన్నికల రాజకీయాల్లో గాంధీ కుటుంబానికి అత్యంత ప్రాధాన్యం ఉన్న సీటు అని అమేథికంటే రాయ్‌బరేలికే ఎ క్కువ ప్రాముఖ్యత ఉందని అందువల్లనే గాంధీ కుటుంబప్రతినిధిగా రాహుల్ రాయ్‌బరేలికి వచ్చారని అన్నారు. వయోభారం, ఆరోగ్య కారణాలరీత్యా తాను రాయ్‌బరేలి నియోజకవర్గంనుంచి పోటీచేయలేకపోతున్నానని గత ఫిబ్రవరి 15వతేదీ సోనియా నియోజకవర్గ ప్రజలకు స్పష్టంచేసారు. 2004నుంచి తననే ఎన్నుకున్న ప్రజలతో తన అనుబంధం ఎంతో ఉందని, అయితే ఎప్పటికీ ఈ నియోజకవర్గం గాంధీ కుటుంబీకులదే అవుతుందని ఆమె చెప్పారు. ఆనాటి వ్యాఖ్యలకు అనుగుణంగానే ఇపుడు రాహుల్‌ను పోటీకి దించారు. దీనికితోడు మొట్టమొదటిసారిగా సోనియాగాంధీ రాజ్యసభలో ప్రవేశించారు. గతంలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ కూడా ఎగువసభకు ప్రాతినిధ్యం వహించారు.

1964నుంచి 1967 వరకూ ఆమె రాజ్యసభ ఎంపిగా కొనసాగారు. నియోజకవర్గ ఓటర్లకు లేఖరాసిన సోనియా రాయ్‌బరేలితో తనకు గాఢమైన బంధం ఉందని, మొట్టమొదటిసారిగా తన మామగారు ఫిరోజ్ గాంధీని లోక్‌సభకు పంపించారని, తనఅత్త ఇంది రాగాంధీ, ఆ తర్వాత తనభర్తను ఆదరించి నట్లేతనను కూడా సుదీర్ఘకాలంపాటు ఆదరిం చారని, నియోజకవర్గ ప్రజలు చూపించిన ఆదరణ తనజీవితంలో మరువలేనని, అందు వల్లనే ఇపుడు తన తనయుడికి ఆబాధ్యతలు అప్పగించానని అన్నారు.

4-5pg6exHMNWJQE.qxd:4-5pg6exHMNWJQE.qxd 1/1/02 6:32 AM Page 1



# పవన్ కళ్యాణ్‌ను ఓడించడానికి వైఎస్సార్సీ కుట్రలు పన్నుతున్నది! : ముద్రగడ కుమార్తె క్రాంతి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 3, ప్రభాతవార్త : పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను ఓడించడానికి వైసిపి వాళ్లు ఎన్ని చేయాలో అన్ని చేస్తున్నారని, ముద్రగడ పద్మనాభం కుమార్తె క్రాంతి మండిపడ్డారు. రికార్డింగ్ చేసిన వీడియోను ఆమె రిలీజ్ చేశారు. తన తండ్రి చేసిన ఛాలెంజ్ ఆశ్చర్యం కల్గించిందన్నారు, ఇది తమ కుటుంబానికి కాదని ముద్రగడ అభిమానులకు సైతం నచ్చలేదని ఆమె అన్నారు. ముఖ్యంగా మా నాన్న చాలా బాధాకరమైన ఛాలెంజ్ చేశారన్నారు. పవన్ కళ్యాణ్‌ను ఓడించి పిఠాపురం నుంచి తన్ని తరమేయకపోతే ఆయన పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని చెప్పడం బాధ కల్గించిందన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేయవచ్చని.. ఒకరి విజయం కోసం పని చేయవచ్చన్న క్రాంతి వేరే వ్యక్తులను వారి అనుచరులను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. ఇప్పుడు ముద్రగడ పద్మనాభం చేస్తున్నది అదేనంటూ ధ్వజమెత్తారు. వంగా గీతాను గెలిపించడానికి కష్టపడొచ్చని, కానీ పవన్ కళ్యాణ్‌ను ఆయన అభిమానులను కించపరిచేలా మాట్లాడి ఉండకూడదన్నారు. ఈ ఎన్నికల తర్వాత ఖచ్చితంగా ముద్రగడను వైసిపి వాళ్లు వదిలేస్తారని అన్నారు. ఆయన్ని ఎటూ కాకుండా పోయేలా చేస్తారని అన్నారు. కేవలం పవన్‌ను తిట్టడానికే ముద్రగడను పరిమితం చేస్తున్నారని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వివరించారు. మా నాన్నని కేవలం పవన్ కళ్యాణ్‌ను తిట్టడం కోసమే జగన్ మోహన్‌రెడ్డి వాడుతున్నారన్నారు. ఈ ఎన్నికల తర్వాత ఆయన్ని ఎటూ కాకుండా వదిలేయడం పక్కా అన్నారు. ఈ విషయంలో మా నాన్నని పూర్తిగా వ్యతిరేకిస్తున్నానన్నారు. పవన్ కళ్యాణ్ విజయం కోసం నా వంతు కృషి చేస్తానని ముద్రగడ పద్మనాభం కుమార్తె క్రాంతి పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల ఓటుహక్కు వినియోగానికి చర్యలు తీసుకోండి

### ఎన్నికల కమీషనర్‌కు గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు లేఖ

విజయవాడ, మే 3, ప్రభాత'వార్త' : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరూ ఫారం 12 అప్లై చేసినా, చాలామందికి ఓటు హక్కు వినియోగించుకోడానికి, కింద స్థాయిలో చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అందువలన ఫారం 12 అప్లై చేసిన చేయకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులందరికీ నియోజకవర్గస్థాయిలో ఏర్పాటు చేస్తున్న స్పెసిలిటేషన్ సెంటర్లో ఓటు హక్కు వినియోగించుకునేలాగా, ఆ నియోజకవర్గంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు అందరికి ఓటు హక్కుకు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌కు రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు గత వారం రోజుల క్రితం ఈ విషయమై మెయిల్ ద్వారా వినతి పంపారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల చాలామంది ఉద్యోగులు ఓటుహక్కు వినియోగించుకోలేకపోతున్నారు. మీరు ఫారం 12 మే ఒకటో తారీకు లోపు అప్లై చేసుకోడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కానీ తరువాత చాలామంది అంగన్వాడీ టీచర్లకు, కాంట్రాక్టు ఎంప్లాయిస్‌కు, మరల ఎలక్షన్ విధులు వేయడం జరిగింది. వారందరూ కూడా ఫారం 12 అప్లై చేసుకోకపోవడం వల్ల వారందరికి ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం లేదు. అందువలన ఫారం 12తో సంబంధం లేకుండా ఫెసిలిటేషన్ సెంటర్లో పిఓ, ఓపిఓలతో నియోజకవర్గ స్థాయిలో మిగిలిన ఉద్యోగులందరికి కూడా ఆరోజు నేరుగా వెళ్లి ఓటుహక్కు వేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరుచున్నాము. అలా చేయని యెడల చాలా మంది నిరుద్యోగులు వారి యొక్క ఓటుహక్కు వినియోగించుకోలేరు. కావున ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకుని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రదాన ఎన్నికల కమీషనర్ వారిని కోరుతున్నాము.

# తెలుగు రాష్ట్రాల నుంచి మరికొన్ని వేసవి రైళ్లు

గుంతకల్లు రైల్వే, మే 03 ప్రభాతవార్త తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ మరికొన్ని వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07489 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11న శనివారం సికింద్రాబాద్‌నుంచి బయల్దేరి కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తిరోడ్, గద్వాల, రాయచూరు, మంత్రాలయరోడ్, ఆధోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో మీదుగా తిరుపతి చేరుకుంటుంది. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే న ఎంబర్ 07490 ఎక్స్‌ప్రెస్ ఈనెల 13న సోమవారం తిరుపతి నుంచి బయల్దేరి, మార్గమధ్యంలో ఈ రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాల గూడ, నల్గొండ, మౌలాలి స్టేషన్‌లలో నిలుస్తోంది. మచిలీపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07009 ఎక్స్‌ప్రెస్ ఈనెల 10న శుక్రవారం మచిలీపట్నం నుంచి బయల్దేరే ఈరైలు మార్గ మ ధ్యంలో పేదన, గుడివాడ, రాయనపాడు, మదిర, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్లు, ఖాజీపేట స్టేషన్‌లలో నిలుస్తోంది. సికింద్రాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే నెంబర్ 07250 ఎక్స్‌ప్రెస్ నెల 11న శనివారం సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుంది. ఈ రైలు మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి అనపర్తి, సామర్లకోట స్టేషన్‌లలో నిలుస్తోంది. కాకినాడ టౌన్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07057 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13న సోమవారం కాకినాడ టౌన్ నుంచిబయల్దేరు తుంది. మార్గ మద్యంలో ఈ రైలు సామర్లకోట, రాజమండ్రి, తణుకు,

భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ పేపర్‌లలో నిలుస్తోంది. యశ్వంత్‌పూర్ నుంచి బీదర్ వెళ్ళే నెంబర్06227 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 06న సోమవారం యశ్వంతపూర్ నుంచి బయల్దేరుతుంది. బీదర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్06228 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 07న, మంగళవారం బీదర్ నుంచి బయల్దేరుతుంది. ఈ రైళ్లు మార్గ మద్యంలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆధోని మంత్రాలయం రోడ్; రాయచూరు, యాద్గీర్, వాడి, షాహాబాద్, గుల్బర్గా, కమలాపూర్, హొమ్నాబాద్, ఖానాపూర్ స్టేషన్‌లలో నిలుస్తాయి. భువనేశ్వర్ నుంచి ముంబై కుర్లా వెళ్లే నెంబర్ 08420 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 08 నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారాల్లో రాత్రి 11:00 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి, ముంబై కుర్లాకు శుక్రవారం ఉదయం 10:30 గంటలకు చేరుకుంటుంది.

తిరుపతి ప్రయాణంలో ముంబై కుర్లా నుంచి భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్ 08419 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10 నుంచి జూన్ 28 వరకు ప్రతి శుక్రవారాల్లో మధ్యాహ్నం 1:20 గంటలకు ముంబై కుర్లా న ఉంచి బయల్దేరి, ఆదివారం తెల్లవారురూమున 1:45 గంటలకు బువనేశ్వర్‌కు చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఖుర్దారోడ్, బలుగాన్, ఛత్రాపర్, బరంపురం, ఇచ్చాపురం, సోంపేట, పలస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి, దువ్వాడ, అనకాపల్లి, తుని, పిఠాపురం సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు పగిడిపల్లి, సికింద్రాబాద్, బేగంపేట్, లింగంపల్లి, తాండూరు, సేరం, వాడీ, గుల్బర్గా, షోలాపూర్, ఖుర్దువాడి, డోన్డు, పూణే, లోనవాలా, కళ్యాణ్, థానే రైల్వే స్టేషన్లలో నిలుస్థాయి.

# దుర్గమ్మసేవలో ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్ఎస్ రావత్



బంగారు తాపడానికి విరాళమందించిన దాతలు

ఇంద్రకీలాద్రి, మే 3, ప్రభాత'వార్త' : బెజవాడ దుర్గమ్మ నేతృత్వంలో నిర్వహిస్తున్న పోరంకిలోని వేదపాఠశాలను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్‌రామారావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వేదపాఠశాలలోని విద్యార్థులకందుతున్న సౌకర్యాలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోర్సు పూర్తి చేసుకోబోతున్న వేదవిద్యార్థులకు ఆలయపురాణ పండిట్ సిహెచ్ వేంకటేశ్వర శాస్త్రి క్రియా తరగతులపై శిక్షణ అందించారు. అనంతరం ఈఓ వేదవిద్యార్థులతో ముచ్చటించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వేదపాఠవాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయానికి బంగారు తాపడం పనులు చేయడానికి రు.1,01,116ల విరాళాన్ని శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన హనుమాన్ యునైటెడ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కు చెందిన కట్ట శ్రీనివాస్‌రెడ్డి, కుటుంబసభ్యులు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. దుర్గమ్మను శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణలు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఇఒ కెఎస్ రామారావు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచ నాలం దించారు. శ్రీ ఉమామహేశ్వర కళాక్షేత్రంకు చెందిన నాట్యాచార్య కందికట్టు వాసుదేవరావు నేతృత్వంలో ఆయన శిష్యబృందం హర్షిణి, తేజస్విని, హరిప్రియ, పర్ణిక, బిందుశ్రీ, ఆకాంక్షశ్రీభ, మోక్షిత, చంద్రిక, నిత్యశ్రీ, యామిని, హాసిని, చైత్ర, పళని, తులసీ, గాయత్రి, సాహితి, హర్షిణి, ప్రవల్లిక, అక్షయ, ఆశ్రిత, వీణ తదితర కళాకారిణులు వినాయకోత్తం, నవదుర్గ స్వరూపిణి, బ్రహ్మాంజలి, శివాష్టకం, ఆనందతాండవం, భోశంభో, అదివో అల్లదివో అంటూ సాగుతున్న కీర్తనలకు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శిస్తూ దుర్గమ్మకు నృత్యాంజలి సమర్పించారు. దుర్గమ్మ ఆలయంలో వైశాఖమాసం సందర్భంగా ఈనెల 12న జగద్గురు ఆదిశంకరాచార్యస్వామి వార్ల జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ అమ్మవారి మూలవర్ల ఆలయ ప్రాంగణంలోని రావిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, అనంతరం నగరోత్సవం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే ఈ నగరోత్సవం మహామండపం నుండి కనకదుర్గానగర్, రథం సెంటర్, కెనాల్‌రోడ్డు, వినాయకుని గుడి, రథం సెంటర్, దుర్గాఘాట్‌రోడ్డు మీదుగా ఇంద్రకీలాద్రికి చేరుకుంటుందన్నారు. అలాగే ఈనెల 10 న అక్షయ తృతీయ వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తామన్నారు. ఈ యాగంలో పాల్గొనగోరే భక్తులు రు.1,000ల రుసుముతో ఆర్జితసేవలో పాల్గొనవచ్చన్నారు. ఆర్జితసేవలో పాల్గొన్నారు.



శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదుచేస్తున్న వర్ల రామయ్య తదితరులు

# వైఎస్సార్సీ కార్యకర్తల్లా పనిచేస్తున్న నెల్లూరు రూరల్, రాజమండ్రి సిటీ డిఎస్పీలను విధుల నుంచితొలగించాలి

### - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి నేత వర్ల రామయ్య ఫిర్యాదు

అమరావతి, మే3, ప్రభాతవార్త ప్రతినిధి: అధికార వైకాపా కార్యకర్తల్లా పనిచేస్తున్నారంటూ నెల్లూరు రూరల్ , రాజమండ్రి సిటీ డిఎస్పీలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనాకు టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి వర్ల రామయ్య ఫిర్యాదుచేశారు. వీటితోపాటు ఓటరు స్లిప్ పంపిణీ వ్యవహారంపై రిటర్నింగ్ అధికారులకు సరైన గైడ్‌లైన్స్ ఇవ్వాలని కోరారు.. పోస్టల్ బాలెట్ ప్రక్రియ సరైన రీతిలో జరిగేలా ఎన్నికల కమిషన్ స్ట్రీమ్‌లైన్ చేయాలని అభ్యర్థించారు.. మహారాష్ట్రలో ఎన్నికల విధుల్లో ఉన్న మన రాష్ట్ర ప్రత్యేక దళాలకు చెందిన 900 మంది ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య కోరారు.. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరాంజనేయరెడ్డి వైకాపాకార్యకర్తలా పనిచేస్తున్నారని అన్నారు. సిఎంఓలో ఓఎస్డీగా పనిచేస్తున్న నీలకంఠరెడ్డికి బంధువు కావటంతో నెల్లూరు రూరల్ విధులను మరిచి పైఅధికారులను కూడా లెక్క చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అంటే అతనికి ఏహ్యాభావం అని అన్నారు. వైకాపా అభ్యర్థులకు లబ్దిచేకూర్చాలని టిడిపి కార్యక్రమాలను అడుగడుగునా అడ్డుకుంటున్నారని అన్నారు. నెల్లూరు రూరల్‌లో ఆయన డిఎస్పీగా ఉంటే ఎన్నికలు సజావుగా జరగవని, ఎన్నికల విధుల్లో ఆయన్ని ఉంచకుండా దూరం పెట్టేయాలని ఈసికి ఫిర్యాదు చేశామని అన్నారు. ఎన్నికల్లో వైకాపాకు లబ్దిచేకూర్చుతాడని రాజమండ్రి సిటీ డిఎస్పీగా విజయ్‌పాల్‌ను వైకాపా ప్రభుత్వం తీసుకెళ్లిందని, అందుకు కృతజ్ఞతగా వైకాపాకు మాత్రమే విజయపాల్ పనిచేస్తూ టిడిపి కార్యకర్తలను ఇబ్బందులు పెడతున్నారని దుయ్యబట్టారు. ఓటరు స్లిప్ పంపిణీ వ్యవహారంపై ఆర్వోలకు సరైన డైరెక్షన్ ఇవ్వాలని కోరామని తెలిపారు. పోస్టల్ బాలెట్ ప్రక్రియనుఎన్నికల కమిషన్ స్ట్రీమ్‌లైన్ చేయాలన్నారు.

# గతనెలలో 33 మంది, నేడు 6గురు మృతి

### - ఒక్కరోజులోనే పెన్షన్లు పంపిణీ చేసే వ్యవస్థ ఉన్నా ..అధికార పార్టీకి లబ్ధిచేకూర్చేలా వ్యవహారించటం దుర్మార్గం -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి చంద్రబాబు లేఖ

అమరావతి, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ముందు సామాజిక పెన్షన్ల లబ్దిదారుల్ని వేధించి అధికార పార్టీకి లబ్దిచేకూర్చేలా వ్యవహరించటం బాధాకరమని పేర్కొంటూ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి శు క్రవారం లేఖ రాశారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, అనారోగ్యంతో మంచాన ఉన్నవారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల కోసం పనిచేయాల్సి న బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారి ప్రజలకు మేలు చేసే అవకాశాలను కనీసం కూడా ఆలోచించకుండా ఒక రాజకీయపార్టీకి కొమ్ము కాసేలా, ప్రజల్ని ఇబ్బందులకు గురిచేసేలా నిర్ణయాలు తీసుకోవటం అభ్యంతరకరమని, అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఇతర పెన్షన్ దారులు ఇబ్బందులు పడకుండా పెన్షన్ పంపిణీ సకాలంలో జరగాలని ఎన్నికల కమిషన్ ఏప్రిల్ 4న ఇచ్చిన మెమోలో పేర్కొందని తెలిపారు.. అయినా ఆ ఉత్తర్వుల్ని తుంగలో తొక్కుతూ, గత నెలలో సచివాలయాల వద్ద బారులు తీరేలా చేసి 33 మంది ప్రాణాలు కోల్పోవటానికి కారణమయ్యారని తెలిపారు. లక్షలాది మందిని వేధించారని పేర్కొన్నారు. ఈనెల కూడా అదేవిధగా పెన్షన్‌దారులను రోడ్లపై మండుటెండల్లో బ్యాంకుల చుట్టూ తిరిగేలా చేసి, నరకయాతనకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.. ఒక్క రోజులో పెన్షన్లు పంపిణీ పూర్తి చేసేంత వ్యవస్థ గ్రామస్థాయిలో ఉన్నప్పటికీ , ఇళ్ల వద్ద కాకుండా బ్యాంకు ఖాతాల్లో జమచేశాం వెళ్లి తీసుకోండి..అంటూ సచివాలయ ఉద్యోగులను ఇళ్లకు పంపించి చెప్పిస్తున్నారని పేర్కొన్నారు. అలా చెప్పే సమయంలో పెన్షన్ పంపిణీ పూర్తి చేసే అవకాశం ఉన్నా అలా చేయకుండా రాజకీయ కుట్రలకు ప్రాధాన్యమివ్వటం దుర్మార్గం అని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. రాజకీయంగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న కుట్రలో భాగమై, పెన్షన్ నగదును బ్యాంకుల్లో జమ చేయటం వలన పెన్షన్ సొమ్ము తీసుకోవటానికి వృద్ధులు ముప్పుతిప్పలు పడుతున్నారని చంద్రబాబు తెలిపారు. చాలా కాలగా బ్యాంకు ఖాతాల నిర్వహణ లేకపోవటంతో లక్షలాది ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయని వెల్లడించారు. మరోవైపు బ్యాంకులకు వెళ్లిన వారికి కేవైసి పేరుతో బ్యాంకు సిబ్బంది ఆధార్‌కార్డు, పాన్‌కార్డు తీసుకురమ్మని చెబుతున్నారని పేర్కొన్నారు. వాటి కోసం మండుటెండలో లబ్దిదారులు రోడ్లపై తిరగాల్సి వస్తోందన్నారు. మరోవైపు జాయింట్ ఖాతాలు, వ్యక్తిగత ఖాతాలు రెండూ ఉన్నవారికి ఏ ఖాతాలో నగదు జమ అయ్యిందో తెలియక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. గత నెల మండుటెండలో సచివాలయాల చుట్టూ తిప్పారని, ఇపుడు భారీగా మండిపోతున్న ఎండల్లో బ్యాంకుల చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారని తెలిపారు.

# బాబుకు ఓటువేస్తే సంక్షేమం కాదు సంక్షోభమే

### కూటమి మోసాలకు, అబద్ధాలకు గురికావద్దు

### నరసాపురం సభలో జగన్‌మోహాన్ రెడ్డి



ప్రభాతవార్త: నరసాపురం నలభై రెండు డిగ్రీలు దాటిన ఎండ. తీవ్రమైన వడగాల్పు ఎక్కడెక్కడ నుండో మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు, యువతి యువకులు, వృద్ధులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహాన్ రెడ్డి నరసాపురం సభ కళ్ళు వళ్ళు మండుతున్న వడగాల్పులో జరిగింది. ఆయన మాట్లాడేసరికి సరిగా మిట్టమధ్యాహ్నం 12 గంటలు అయ్యింది అయిన తమ అభిమాన నాయకుడు ఏమి మాట్లాడతారో వినాలని మండే ఎండలోను ఆ షాపులు క్రింది ఈ షాపులు క్రింద జనం చెక్కుచెదరలేదు. ముఖ్యమంత్రి శుక్రవారం మధ్యాహ్నం నరసాపురం సెంటర్‌లో కనకదుర్గమ్మ ఆర్చ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఉదయం 9గంటల నుండి జనం పోటెత్తారు. జగన్ మాట్లాడుతూ 59 నెలల మీ బిడ్డ పాలనలో మీ ఇంటికి మీ బిడ్డకు మీ కష్టానికి జగన్ తోడుగా వున్నాడు అనుకుంటే మీకేదైనా మంచి జరిగింది అని భావిస్తే ఫ్యాన్ గుర్తుకు రెండు బటన్‌లు నొక్కాలని కోరారు. 130 సార్లు బటన్ నొక్కి 2లక్షల 70వేల కోట్ల రూపాయలను అక్కాచెల్లెమ్మలకు, చదువుకునే పిల్లాపాపలకు, ఆరుగాలం శ్రమించే రైతన్నలకు వేయడం జరిగిందన్నారు. చంద్రబాబుకు ఓటు వేయడం అంటే నడుస్తున్నా సంక్షేమానికి కాటు వేసుకోవడమే అన్నారు. అబద్దాలు, మోసం, కుట్రలు, కుతంత్రాలే కూటమని దానిని విశ్వశించవద్దాన్నారు. ఇదే కూటమి 2014 ఎన్నికల్లో పంచిన కరపత్రం తాలూకు హామీలను చదివి వినిపించారు. నిరుద్యోగ భృతిగా లక్షా ఇరవై వేల రూపాయలు ఇస్తామన్నా చంద్రబాబు ఒక్కరూపాయైన ఇచ్చాడా అని ప్రశ్నించారు. 14 ఏళ్ళల్లో మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్క మంచి పని వుందా? ఇది చంద్రబాబు చేసాడు అని గుర్తుకువచ్చే ఒక్క మంచైన కళ్ళ ముందు కనబడుతున్నదా? అని నిలదీసారు. చంద్రబాబుకు ఓటు వేయడం అంటే చంద్రముఖి లకలకమంటూ బయట వచ్చినట్లు తలుపు తట్టటమేనని చమత్కరించారు. అమ్మఒడి, నాడు నేడు, సచివాలయ వ్యవస్థ తదితర నవరత్న పథకాలను ఆయన పునరుద్ఘాటించారు. అమలుచేయలేని, అమలు కాని పథకాలను ఎన్నిచెప్పిన అది ప్రజలను మభ్యపెట్టడమే అన్నారు. బాబు చెప్పుకునే ఆరు అభివృద్ధి సూత్రాలు అవే అన్నారు.



శుక్రవారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆనం వెంకటరమణారెడ్డి

# ట్విట్టర్‌లో ఆడబిడ్డలపై అసభ్యకర పోస్టులు

### - వైఎస్సార్సీ సోషల్ మీడియాపై ఎన్నికల కమిషన్‌కు 'ఆనం' ఫిర్యాదు

అమరావతి, మే3, ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి ఆడబిడ్డలపై ట్విట్టర్‌లో వైకాపా మూకలు అసభ్యకరంగా చిత్రాలు పెడుతున్నారని, ఫిర్యాదుచేసి నాలుగు రోజులవుతున్నా నేటికీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేయలేదని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనాకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ఫిర్యాదుచేశారు.. శుక్రవారం అమరావతి సచివాలయంలో సిఇఓను కలిసి తక్షణమే ఎన్నికల కమిషన్ ఈ విషయంపై జోక్యం చేసుకుని మార్ఫింగ్ ఫోటోలను సోషల్ మీడియాలో డిలీట్ చేయించాలని ఆనం కోరారు.. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆడబిడ్డలపై అసభ్యకర పోస్టింగ్‌లు పెడుతున్న సంస్కారహీనులు వైకాపా మూకలు అని అన్నారు. వైకాపా దిగజారి ప్రవర్తిస్తోందనా్రు. టిడిపికి చెందిన నలుగురు నాయకులపై ఘోరంగా అర్ధనగ్నమార్ఫింగ్‌చిత్రాలను వైకాపా సోషల్‌మీడియా ట్విట్టర్‌లో సరు క్యులేట్ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల యంత్రాంగం ఉందో లేదో అర్థం కావటం లేదన్నారు.. ఆడబిడ్డలపై అర్ధనగ్న మార్ఫింగ్ చిత్రాలు చేసి నాలుగు రోజులుగా సర్క్యులేట్ చేస్తుటే పోలీసుల ఏం చేస్తున్నారు? అని నిలదీశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కూడా మార్ఫింగ్ చిత్రాలపై చర్యలు తీసుకుని అటువంటి పనులు చేస్తున్నవారిని గుర్తించి అరెస్టు చేయాలని , మార్ఫింగ్ చిత్రాలను డిలీట్ చేయాలని ఏలూరు పోలీసు కమిషనర్‌కు ఆదేశించారని, కానీ ఈ రోజుకుకూడా ఎఫ్ఐఆర్ నమోదు కాదు కదా.. మార్ఫింగ్ చిత్రాలను చేస్తున్న అగంతకులను పట్టుకుని ప్రశ్నించే ధైర్యం కూడా ఏలూరు2 టౌన్ పోలీసులు చేయటం లేదన్నారు. పోలీసు వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థమవుతుందన్నారు. సిఎం సతీమణికి నా మనవి: రాష్ట్రంలో ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించగల ఒకే ఒక వ్యక్తి సిఎం సతీమణి భారతీరెడ్డి మాత్రమే అన్నారు. మీ పలుకుబడిని ఉపయోగించి ఆడబిడ్డలపై మార్ఫింగ్ చిత్రాలను సోషల్‌మీడియలో నుంచి తొలగించాలని పోలీసులకు చెప్పండి అని పేర్కొనానరు. మీకు అడబిడ్డలున్నారు .నాకు ఆడబిడ్డలున్నారు.. కానీ ఆడబిడ్డలపై మార్ఫింగ్ చిత్రాలు సర్క్యులేట్ చేసే నీచ సంస్కృతిని ఉపయోగించి రాజకీయాలు చేయకూడదన్నారు.

# వైఎస్సార్సీకి డిపాజిట్లు రావు 160పైచిలుకు సీట్లు మావే

### టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు



నెల్లూరు మే 3, ప్రభాతవార్త-వైద్యం త్వరలో జరగునున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కవని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తెలిపారు. శుక్రవారం రాత్రి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌తో కలిసి నెల్లూరు నగరంలో భారీ రోడ్డుషో నిర్వహించారు. నర్తకి సెంటర్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ఓట్లు చీలకూడదు అనే ఉద్దేశ్యంతో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా పోటీ చేస్తున్నామన్నారు. 13న జరిగే ఎన్నికల్లో తమ కూటమికి 160పై చిలుకు అసెంబ్లీ స్థానాలు, 24 లేదా 25 ఎంపీ స్థానాలు రావడం తథ్యమన్నారు. అందుకు ఇక్కడకి తరలివచ్చిన జనసందోహమే సాక్ష్యమన్నారు. పోస్టల్ బ్యాలెట్ల సైతం 95శాతానికి పైబడి ఉద్యోగులు వేస్తారని తెలిపారు. జగన్ బందిపోటుగా మారి ఇసుక మాఫియా, భూమాపియా, జే బ్రాండ్లతో వేలాదికోట్లను అక్రమంగా సంపాధించాడన్నారు. ఆ డబ్బుతో ఓట్లు కొనాలని చూస్తున్నాడన్నారు. జగన్ రాష్ట్రాభివృద్ధిని మరచి విధ్వంసానికి పాల్పడడన్నారు. ఆస్తి మీదైతే దానిపై జగన్ ఫోటో ఏమిటని నిలదీశారు. జగన్ తీసుకొస్తున్న ల్యాండ్ టైటిల్ చట్టంతో ప్రజల ఆస్థి కబ్జా కానున్నాయన్నారు. అడంగల్ పాసు పుస్తకం లాంటివి రద్దు అవుతాయన్నారు. ఆస్తిని అమ్మాలన్నా, కొనుగోలు చేయాలన్నా జగన్ అనుమతి తప్పనిసరన్నాడు. తాము మైనార్టీ హాక్కుల కోసం ఎన్నో చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో ఎన్డీయేలో ఉన్నప్పుడు కూడా ముస్లింలకి 4శాతం రిజర్వేషన్లు కాపాడామన్నారు. తాము అధికారంలోకి వస్తే దుల్హన్, రంజాన్‌తోఫా, మసీదులకు నెలనెల ఆర్థికసాయం, మౌజమ్‌లకు వేతనాలు తిరిగి అందిస్తా మన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలతో ప్రభంజనం సృష్టించబోతున్నా మన్నారు. యువతకి 20లక్షల ఉద్యోగాలు, తల్లికి వందనం పేరుతో చదువుకునే ప్రతి బిడ్డకి రూ.15వేలు, దీపం కింద మూడు ఉచిత సిలిండర్లు, ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు.

# వైఎస్సార్సీ పాలనంతా అరాచకమే

### - వెలుగొండ ఖాళీ సొరంగాలను ప్రారంభించారు గిద్దలూరు ప్రచార సభలో పవన్‌కళ్యాణ్



గిద్దలూరు టౌన్, ప్రభాతవార్త రాష్ట్రంలో వైకాపా పాల నంతా ఆరాచక మయ మేనని... వైకాపాను గెలిపిస్తే రాష్ట్ర భవిష్యత్తు అంధకారం అవుతుందని జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గిద్దలూరులో చేపట్టిన విజయభేరి సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో ఇసుక మీద, సారాయి మీద వేల కోట్లు దోచేశారు. కల్తీమందు సరఫరా చేసి పేదల పేగులు కాల్చాన్నారు. భూమి నుండి ఖనిజాన్ని దోచేయడమే జగన్‌కు తెలుసన్నారు. భూమిపై సేద్యం చేయడం తెలియదన్నారు. జగన్ చెబుతున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముఖ్య ఉద్దేశ్యం ల్యాండ్ గ్రాంబియింగ్ యాక్ట్ అని అన్నారు. ప్రజల ఆస్తిపై జగన్ పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. ఎన్డీఏ ఎన్నికల సభలకు వస్తున్న జనాన్ని చూస్తే వైకాపా నాయకులకు వెన్నులో చలిపుట్టిసోందనా న్నరు. ప్రజలు, జనసైనికుల వెనుక ఉన్నారనే దమ్ము, ధైర్యమే తనను కాపాడిందని, దాంతోనే ఇప్పటి వరకు పార్టీని నడిపానని చెప్పారు. గిద్దలూరు ఎమ్మెల్యే అనా న్న రాంబాబు..జనసైనికుడు వెంగయ్య నాయుడును వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. అలాంటి వారిని ఓడించాలన్నారు. గిద్దలూరులో జనసేన సొంతంగా నిలిచే సామర్థ్యం ఉన్నప్పటికీ జనసేన తగ్గి తెలుగుదేశం అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని పెట్టడం జరిగిందన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబాటుతనం గురించి అందరూ మాట్లాడతారని, కాని ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వెనుకబాటుతనం గురించి మాట్లాడరని అన్నారు. చిన న్నప్పుడు తన కుటుంబం.. ఒంగోలు, కనిగిరి ప్రాంతాల్లో ఉనా న్నమని స్థానికంగా ఉన్న ఫ్లోరిన్ సమస్య, వెనుకబాటుతనం తెలుసని అన్నారు. ప్రతి చేతికి పని, ప్రతి చేనుకు నీరు కూటమి లక్ష్యంమన్నారు. రాష్ట్రంలో రైతులకు సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాది, లా అండ్ ఆర్డర్ ముఖ్ యమన్నారు. దశాబ్దాల కళ ప్రాజెక్టుల అనుసంధానమే కూటమి లక్ష్యమన్నారు. కూటమి అధికారంలోకి వస్తే తెలుగుగంగ, గుండ్లమోటును అనుసంధానం చేసా మన్నారు. వెలుగొండ ప్రాజెక్టు ఖాళీ సొరంగాలను సిఎం జగన్ ప్రారంభించారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే వెలుగొండను పూర్తి స్థాయిలో పూర్తి చేసి సాగు నీరు అందిస్తామన్నారు. మెగా డీఎస్సీ, ఐదేళ్ళల్లో 20 లక్షల ఉద్యోగాలు, యువతలో ప్రతిభా గణాంకాలు తీసుకొని వారికి ఉన్న సమర్థతను గుర్తించి వారిని ప్రోత్సహిస్తామని, ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇప్పిస్తామని, ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు, వృద్దులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, రూ.10 వేలు పెన్షన్లు అందజేసా మన్నారు. స్థానిక ఎన్నికల్లో బి.సి ప్రాతినిద్యం తగ్గిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారిపట్టాయన్నారు. సిపిఎస్‌పై చర్చ జరిపి దాన్ని తీసుకొని రావడానికి కృషి చేస్తామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. 6 వేల ఎకరాల సాగు విస్తీర్ణం ఉన్న కంభం చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. మాగుంట శ్రీనివాసరెడ్డి వైకాపా దాష్టికాన్ని తట్టుకోలేక టిడిపిలోకి వచ్చారన్నారు. ఉమ్మడి ఒంగోలు జిల్లాకు మాగుంట అండగా నిలిచి ఉపాధి కల్పించాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్, గిద్దలూరు ప్రాంతం నుండి వలసలు వెళ్ళి పోతున్న నేలపై పరి శ్రమలు తేవాలని, టూరిజం హబ్‌గా అభివృద్ధిగా చేయాలని మాగుంట, ముత్తుములను కోరారు.

## నర్సీపట్నంలో వైసిపికి భారీ షాక్

టిడిపిలో 50 కుటుంబాలు చేరిక.. చింతకాయల విజయ్, పద్మావతి సమక్షంలో



12లో

## మసీదులను సందర్శించిన ఆడారి



11లో

## కూటమి అధికారంలోకి రావడం ఖాయం

వస్తున్నా మీ కోసం కార్యక్రమంలో నర్సీపట్నం అభ్యర్థి అయ్యన్నపాత్రుడు



9లో

# జెండాలు మూడైనా.. అజెండా ఒక్కటే



-జగన్ డైరెక్షన్‌లో దుష్టచతుష్టయం
- ఎన్నికల ప్రచారంలో ప్రముఖ సినీ నటుడు బాలకృష్ణ

11లో

## ఉజ్వల భవితకు జగనన్నే సీఎం కావాలి

విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ.. నగరంలో వైసిపి ర్యాలీ



11లో

## బండారుకు మళ్లీ సన్‌స్ట్రోక్



- కలసిరాని తెలుగు తమ్ముళ్లు ...
- అనురాధకు పెరుగుతున్న విజయావకాశాలు
-తల పట్టుకుంటున్న సీనియర్ నేత

12లో

## దక్షిణంలో వైసిపి దాదాపు ఖాళీ

పవన్, వంశీ ఆధ్వరంలో మాజీ కార్పొరేటర్లు, తదితరులు చేరిక





11లో

## యాదవుల సమస్యలు పరిష్కరిస్తా

ఆత్మీయ సమావేశంలో అనకాపల్లి కూటమి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్



12లో

## కూటమి పథకాలు ఆర్థిక సంక్షోభాన్ని కలిగించేవే

పశ్చిమ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్



11లో

## అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

14వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఉత్తర వైసిపి అభ్యర్థి కెకెరాజు



11లో

## ముండుటెండలోనూ అవంతి ప్రచార జోరు



9లో

## గంటా సమక్షంలో 200 కుటుంబాలు టిడిపిలోకి...



9లో

## బిజెపిలోకి డిసిసి అధ్యక్షుడు సింహాచలం

పిసిసి చీఫ్ షర్మిలకు రాజీనామా పత్రం అందజేత



12లో

## కూటమికి లాయర్ల మద్దతు

పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శ్రీభరత్, పల్లా శ్రీనివాస్



12లో

## ప్రచారంలో దూసుకుపోతున్న సుందరపు

పెద్ద సంఖ్యలో హాజరవుతున్న అభిమానులు, కార్యకర్తలు



12లో

## కాలుష్యానికి చెక్ చెబుదాం

-విశాఖ ఎంపి అభ్యర్థి ఎం.శ్రీభరత్ సతీమణి తేజస్విని



విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

పాతనగరం విశాఖకు కీలకమని ఇక్కడి సమస్యలను ప్రజలను గాలికి వదిలేసిన వారికి ఓటుతోనే బుద్ధిచెప్పాలని కూటమి విశాఖ ఎంపి అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి ఎం .శ్రీభరత్‌కి టిడిపి సైకిల్ గుర్తుపైనా, ఎమ్మెల్యే అభ్యర్థిగా వంశీకృష్ణ శ్రీనివాస్‌కు జనసేన గాజుగ్లాస్ గుర్తుపైనా ఓట్లు వేసి ఇద్దరినీ గెలిపించి అభివృద్ధిని అందిపుచ్చుకోండని ఆమె పిలుపునిచ్చారు. జివిఎంసి 39వ వార్డు పరిధిలోని కోటవీధి, ఫెర్రిరోడ్డు , తదితర వీధుల్లో ఇంటింటా పాదయాత్ర చేసిన తేజస్విని మిగతా 11లో

## వైసిపిలో చేరిన కాంగ్రెస్ నేతలు

పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన అసెంబ్లీ అభ్యర్థి కెకె రాజు



11లో

## సంపద సృష్టించే వ్యక్తి చంద్రబాబు

కోటవురట్ల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత



9లో

## ఈవీఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

అభ్యర్థుల సమక్షంలో ప్రక్రియను నిర్వహించన కలెక్టర్ మల్లిఖార్జున్



11లో

# చందనోత్సవం సామాన్య భక్తులకు పెద్దపీట

## చందనోత్సవం పక్క ఏర్పాట్లు,2590మంది పోలీసు బందోబస్తు

సింహాచలం మే3 ప్రభాతవార్త



శ్రీవరాహాలక్ష్మినృసింహాస్వామివారి మే10 జరగబోవు చందనోత్సవం దృష్టి లో పెట్టుకోని 2023 ఏర్పాట్లు టికెట్లు పంపిణి విధానము పరిగణ లోకి తీసుకోని అటువంటి చర్యలు పునరావృతం కాకుం డా 2024 జిల్లా కలెక్టరు మల్లి కార్జున ఆధ్వర్యంలో సింహాగిరి పై విలేఖ రులు సమావేశం ఏర్పాటు చేశారు. చందనో త్సవంలో సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుంగా ముందు ప్రాధా న్యత ఇవ్వడం జరుగుతుందని భక్తులకు మంచినీరు మజ్జిగ ఏర్పాటు చేస్తాము అని అన్నారు. కోండపైన సుమారు 6.5 కిలోమీటర్లు క్యూలెన్లు ఏర్పటు చేస్తునట్లు తెలిపారు. క్యూ లైన్లు లో 29.500 మంది ఉండటానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా 2590 మంది పోలీసులు బందోబస్తుగా వస్తారు అని అన్నారు. 300, రూపాయలు 1000 రూపాయలు 1500రూపాయలు టికెట్లు వాటర్ మార్క్ బార్కోడ్తో రూపోందిం స్తాము అని క్యూలైన్లు ప్రతి టికెట్ స్కాన్ చేయించబడేతుంది అని తెలిపారు.క్యూలైన్లు మార్గంలో 300 మరియు రూ 1000లు టికెట్లు స్కానింగ్ చేయుటకు గాను4 స్కానర్లు ఏర్పాటు చేయబడును రూ..1500 లు టికెట్లు వారికి రెండు స్కానర్లు ఏర్పాటు చేయబడును. టిక్కెట్లు ఉన్న ప్రతి భక్తుడు విధిగా టిక్కెట్లు స్కానింగ్ చేయించుకోనవలెను.ఎన్నికలు నియామవళి అమలులో ఉన్నం దున ఎటువంటి ప్రోటోకాల్ దర్శనములు అనుమతించబడవు.టిక్కెట్లు కోనుగోలు విషయమై దేవస్థానం కార్యాలయం నందు ఎటువంటి దరఖాస్తులు తీసుకోనబడవు. బ్యాంకులు నందు లేదా అన్లైన్ ద్వారా మాత్రమే కోనుగోలు చేసుకోనవలెను.భక్తులు కోండపైకి చేరుటకు గాను ఉచిత దర్శనం రూ.300 లు టిక్కెట్లు వారికి 45 ఆర్.టి.సి. బస్సులు ఏర్పాటు చేయబడును.రూ1500లు ,రూ1000లు టిక్కెట్లు తీసుకున్నవారికి 40 మిని బస్సులు ఏర్పాటు చేయబుడును. తేది 10-5- 2024 సా,,6.00గం,, తదుపరి భక్తులు కోండపైకి అనుమతించబడరు.రాత్రి 7.00గం,,లకు క్యూలై న్లు ప్రవేశము నిలుపుదల చేసి అంతవరకు క్యూలైన్లు ఉన్న భక్తులకు మాత్రమే అవకాశము కల్పించ బడును.జి.వి.ఎం.సి వారి సహకారముతో కోండపైన మరియు కోండదిగువన భక్తులకు తాగునీటి సదుపాయము మరియు పారిశుద్ధ్యం శుభ్రపరచుటకు చర్యలు తీసుకోనబడును.భక్తులు సౌక ర్యార్థము కోండపైన 145 తాత్కలిక మరుగుదోడ్లు, కోండదిగువ 100 తాత్కలిక మరుగుదోడ్ల ఏర్పాటు చేయ బడును. భక్తులకు మంచినీటి సౌకర్యార్థము కోండపైన 230 ట్యాప్ కనెక్షన్లు కోండదిగువ 56 ప్రదేశ ములు నందున ఏర్పాటు చేయబడును. ఉత్సవము అంతము సి.సి.కెమెరా పర్యవేక్షణలో ఉండుటకు గాను అన్ని ప్రదేశములు వద్ద 206సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయబడును. ప్రతి క్యూలైన్లు ప్రవేశ మార్గము వద్ద టికెట్లు స్కానింగ్ చేయు ప్రదేశము వద్ద సి.సి. కెమెరాలలో నిఘా ఏర్పటు చేయబడును అని అన్నారు. అదే విధంగా టిక్కెట్లు కోనుగోలు చేసిన భక్తులందరు టిక్కెట్లు వెనుక భాగమున చూచించిన సూచనలను పాటించిచు నిజరూప దర్శనమునకు నిర్దేశించిన మార్గము ద్వారా వెళ్ళవలెను అని కోరారు. భక్తులు సౌకర్యార్థము హనుమంతువాక శోంత్యం మార్గం నుండి వచ్చినవారు ఉచిత దర్శనము వారు అడవివరం జంక్షను వద్ద గల గ్రౌండ్ నందు, 300 రూ,తీసుకున్నవారు కోత్త టోల్గేట్ నందు ,గురు కుల పాఠశాల వద్ద 1000రూ,1500రూ, టిక్కెట్లు తీసుకున్నవారు కృష్ణపురం గోశాల వద్ద ,గోపాల పట్నం,వేపగుంట నుండి వచ్చాన భక్తులు ఉచిత దర్శనము వారు,పాత గోశాల జంక్షన్ వద్ద ,300 రూ.తీసుకున్నవారు పాతగోశాల వద్ద,1000రూ,1500 రూ,,టిక్కెట్లు తీసుకున్నవారు శ్రీనివాసానగర్ కోత్తకల్యాణమండపము వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుదల చేసుకోని టిక్కెట్లు పై ముద్రించిన సమయంనకు 2గంటలు ముందుగా మాత్రమే దేవస్థానం ఏర్పాటు చేసిన బస్సులు ద్వారా కోండపైకి అనుమతించబడును అని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, జి.వి.ఎం.సి కమిషనర్ డాక్టర్ సాయికాంత్వర్మ,పోలీస్ జాయింట్ కమిషనర్ డాక్టర్ ఫకిరప్,ఈవో శ్రీనివాసమూర్తి,దేవస్థాన అధికారలు పాల్గోన్నారు.

# అడవివరంలో గంటాకు మద్ధతుగా భారి ర్యాలీ

## వేలాది మందిగా తరలివచ్చిన కార్యకర్తలు

సింహాచలం మే3 ప్రభాతవార్త



98వార్డులో పి.వి.నరసింహం ఆద్వర్యంలో భీమిలి నియామవళి ఎమ్.ఎల్.ఎ గంటా శ్రీనువాస రావుకి మద్దతుగా భారి ర్యాలి చేపట్టారు. ముందుగా అడవివరం ప్రారంభమైన ర్యాలి,కాపుదిబ్బ, తోలిపావంచా మీదు గాఆకుల వీధి,గోశాల చాకిరాయి కోండ మీదుగా ర్యాలి నిర్వహించారు. అనం తరం గంటా శ్రీనువాసరావు మాట్లా డుతూ టిడిపి, జనసేన బిజెపి లోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. జగన్రెడ్డి రాష్ట్రం సర్వనాశనం చేశారు అని టిడిపి అధికారంలోకి రాగానే పంచగ్రామాలు,భూసమస్య ప్రాధన్యత కల్పించి సి.ఎమ్ గారి దృష్టికి తీసుకుని వేళ్ళతాను అని,పంచగ్రామాలు ప్రజలకు హామి ఇచ్చారు. గతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ర్యాలిగా వేలాది మంది కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమ ంలో వార్డు అధ్యక్షుడు పంచదార్ల. శ్రీనువాసరావు, గుసిడి అవినాష్,లండ.శ్రీను, పి.కె.వి.రమణ, సతివాడ శంకరరావు, రాజనాల సత్యారావు తదితరలు పాల్గోన్నారు.

# వాళ్లంతా ఎన్నికల్లో మాత్రమే కనిపిస్తారు

## కూటమి నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించిన వైఎస్ఆర్సిపి 'అల్లూరి' జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

పాడేరు,మే3,ప్రభాతవార్త



బిజెపి, జనసేన, టిడిపి నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే మాత్రమే కనిపిస్తారని కోవిడ్ లాంటి కష్ట కాలంలో కూడా ప్రజలకు దూరంగా ఉన్నవారిని ఓటుతో బుద్ధి చెప్పాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల, చింతపల్లి మండలాల్లో పలు గ్రామాలలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి ఉండేవాళ్ళు కేవలం వైసిపి నాయకులు మాత్రమేనని కూటమి నేతలంతా కేవలం ఎన్నికల సమయంలోనే మాత్రమే కనిపిస్తారని ఎద్దేవ చేశారు. ప్రజల కష్టాలను పట్టించుకోని వ్యక్తులకు ఓట్లు అడిగే హక్కు వారికి ఎక్కడుందని నిలదీశారు. ప్రజలంతా ముక్తకంఠంతో మీమీ ఇళ్లకు వచ్చినప్పుడు ఖచ్చితంగా ఆయా కూటమి నాయకులను నిలదీయాలని సూచించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో పేదలకు అందించిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. గిరిజన ప్రాంతంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ ఐదేళ్లు జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలిచామని ఈ ఎన్నికల సమయంలో ఆయనకు మనమంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మీమీ గ్రామాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసే విధంగా ప్రతి ఒక్కరూ చైతన్యం తీసుకురావాలని చెప్పారు.

### బిజెపి నుంచి 40 కుటుంబాలు వైఎస్ఆర్సిపిలో చేరిక

కొజ్జంగి పంచాయతీ పరిధిలోని గ్రామానికి చెందిన 40 బీజేపీ కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఎంపీపీ కోరాబు అనూష దేవి, సర్పంచ్ పరమేశ్వరి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. బిజెపి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన 40 కుటుంబాల వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గెలుపు కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్,ఎంపీపీ కోరాబు అనూష దేవి, మండల అధ్యక్షులు మోరి రవి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద లీటర్లు నాటు సారాయి స్వాధీనం

## 1000 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం.. ఇద్దరు అరెస్ట్

పాడేరు,మే3,ప్రభాతవార్త



పాడేరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసరావు సూచనలు మేరకు నాటు సారాయి రవాణాపై ముందు గా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పాడేరుతో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ ఎస్.శేఖర్ బాబు సిబ్బందితో కలిసి పాడేరు పెట్రోల్ బంక్ జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా 60 లీటర్లు నాటు సారాయి కలిగిన ఒక ద్విచక్ర వాహనంను పట్టుకోవడం జరిగిందన్నారు.ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తితో పాటు ఈ కేసుకు సంబంధం ఉన్న ఇంకో ఇద్దర్ని అరెస్ట్ చేసి జైలుకు రిమాండ్ తరలించామన్నారు. అదేవిధంగా మద్దిగరువు గ్రామమునకు చెందిన బోయ ప్రసాద్ అనే వ్యక్తి ఒడిశా మద్యం అమ్ముతుండగా పట్టుకొని 20 ఒడిశా మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అలాగే హుకుంపేట మండలంలోని ఎగువరుదుపల్లి గ్రామంలో హుకుంపేట పోలీసులతో కలిసి కాసో ఆపరేషన్ నిర్వహించి 40 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకొని 1000లీటర్ల పులిసిన బెల్లపుఊటలను పారబోయడం జరిగిందన్నారు. ఈ బెల్లపు ఊటలను పెట్టిన వారికోసం నిఘా పెట్టటం జరిగిందని వారిని కొద్దిరోజుల్లో పట్టుకుని అరెస్ట్ చేస్తామన్నారు. ఎస్ ఐ ఎం. శేఖరం, ఎస్ఐ దస్తగిరి, పీసీ భీమా, పిసి గోగి సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించండి

## ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు సహకరించాలని వైసీపీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకెరాజు ముస్లింలను కోరారు. ఈమేరకు మర్రిపాలెం మస్జిద్ ఈ అల్ ఫత వద్ద శుక్ర వారం ముస్లిం సోదరులను కె కె రాజు కలిసారు. ఈమేరకు వారికి ఆ లింగనం చేస్తూ ఓట్లను అభ్యర్ధించారు. సంక్షేమానికి వైసీపీ పార్టీ కట్టుబడి ఉందని రానున్న రోజుల్లో ముస్లింలకు సంక్షేమానికి మరింత కృషి చేస్తామని అన్నారు అంతకుముందు మర్రిపాలెం రైల్వే క్వాటర్స్ వద్ద నున్న హాజరత్ ఖాజా గరీబ్ నవాజ్ నిషాని షరీఫ్ వద్ద ప్రార్ధనలు నిర్వహించి బావుటా సమర్పించారు. ఈకార్యక్ర మంలో 53వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీఈ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ హెచ్ఫరూకి, వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, వక్ఫ్బోర్డు చైర్మన్ కె వి బాబా షేక్ బాబ్జి, బాకీ శ్యామ్ కుమార్రెడ్డి ముస్లిం పెద్దలు పార్టీ శ్రేణులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గం పలు ప్రాంతాలలో ప్రచార కార్యక్రమాలు

## ప్రచారంలో పాల్గొన్న ఆడారి మాలతి, పేడాడ

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త



విశాఖ ఎంపీ అభ్యర్ధి డా బోత్స ఝాన్సీ కిపశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్కు మార్కి మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు డా.బి ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారిలు 56వ వార్డు ఇంచార్జి ఆడారి శ్రీను క్లస్టర్ అధ్యక్షులు సర్వసిద్ధి సాయిలత, క్లస్టర్ ఇంచార్జి పల్లా ఎర్నికుమార్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి ఆడారి ఆనంద్కు మార్ సతీమణి ఆడారి మాలతి పేడాడ రమణికుమారి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. 56వ వార్డు ప్రాంతం చాకలగడ్డలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈమేరకు ప్రజలుతో కొంతసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్లమెంట్ సిటీనాయకులు సీనియర్ నాయకులు వార్డు అధ్యక్షులు బిసి కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ నియోజకవర్గంలో వంశీకృష్ణ సతీమణి విస్తృత ప్రచారం

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి వంశీకృష్ణ సతీమణి పద్మజా 30వ వార్డులో విస్తృత ప్రచారం చేశారు.సూపర్బజార్, పూర్ణ మార్కెట్ ఏరియాలో గల జైన్, మార్వాడి, అపార్ట్మెంట్ను సందర్శించి ఎన్నికల ప్రచారం చేశారు. పద్మజకి విశేష స్పందన లభించింది. జైన్ మార్వాడీ అందరు ఉమ్మడి అభ్యర్ధి కా తమ ఓటు అని హామీ ఇచ్చారు. ఈప్రచారంలో 30వ వార్డు టీడీపీ నాయకులు గోకాడ శ్రీనివాసరావు అరవింద్ జైన్ వికాస్ రెడ్డి టిడిపి జనసేన బిజెపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కె కె రాజుకు మద్దతు తెలియజేసిన ఎస్సీ ఎస్టీ బీసీల మైనార్టీ సంఘ నాయకులు

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కిఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల తరపున మద్దతు తెలియజేస్తున్నామని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరిక వరప్రసాద్ రావు అన్నారు. ఈసందర్భంగా కె కె రాజుకి కలిసి గెలుపుకు మా వంతు సహకారంగా ప్రచారం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎజ్జల బాలరాజు ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సీపీ జోనల్ ఇంచార్జి ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జేమ్స్ వైసీపీ నాయకులు క్రిస్టియన్ లీడర్లు సుధాకర్ పాల్, హేమంత్ కుమార్, హనీ జాన్సన్ వైజార్జిబాబు క్రిస్టియన్ లీడర్ బైపా సుధాకర్ బాబ్జి పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ, ఐటీ వింగ్ సేవలు ప్రశంసనీయం

## సీఎం జగన్కి ఆశయాలు లక్ష్యాలను ప్రజలకు వివరించండి-ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం-ప్రచార బస్సుప్రారంభోత్సవంలో బొత్స ఝాన్సీ

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి గత ఐదేళ్ల కాలంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించిన మేలు గురించి యువతకు వివరిం చడంలో ప్రవాస భారతీయుల విభాగ ం ఐటీ వింగ్ చేస్తున్న కృషి అభినందనీయమని బొత్స ఝాన్సీ అన్నారు ఎన్నికల సందర్భంగా ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార వాహనాన్ని ప్రారంబించిన సందర్భంగా శుక్రవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవాలనే సకల్పంతో ప్రత్యేకంగా ఆమెరికా నుంచి వచ్చి ప్రభుత్వం పథకాలు కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ప్రయతి ్నంచడం ఎంతో అభినందనీయమన్నారు. విద్య వైద్యం, మౌలిక సదుపాయాలు లక్ష కోట్లతో ప్రతిపాదించిన విజన్ విశాఖ. పరిపాలన రాజధానిగా విశాఖ ఉత్తర సమగ్రాభివృద్ధికి దోహదపడే ప్రణాళికలు తదితర అంశాలపై సీఎం ఆలోచనలు ఆశయాలను లక్ష్యాలను ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. గడచిన ఐదేళ్ల కాలంలో జగనన్న ఇచ్చిన హామీలను నెరవేర్చిన తరును అంతకుమందు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన వైనాన్ని ప్రజలకు అర్ధమయ్యేటట్లు వివరించారు. చైతన్యవంతులను చేయాలని ఆమె పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సీపీ ఎన్నారై విభాగం ప్రతినిధి రత్నాకర్ ఆద్వర్యంలో సుమారు 25మంది ఎన్నారైలు ఐటీ రంగ నిపుణులు ఈనెల 11వ తేదీ వరకు బస్సు యాత్ర ద్వారా ఈ బస్సు యాత్ర ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు.

# నేపాల్లో యుపిఐ ఆధారిత సర్వీసులను ప్రదర్శించిన ఫోన్పే

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త




నేపాల్ రాజధాని ఖాట్మాండులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఫోన్పే తన యుపిఐ ఆధారిత సర్వీసులను ప్రదర్శించింది. ఈకార్యక్రమంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ ప్లాట్ఫామ్ సహాయంతో పనిచేసే సర్వీసుల గురించి వివరించింది. ఈకార్యక్రమానికి బ్యాంకింగ్ రంగాలకు చెందిని సీనియర్ ప్రతినిధులు పేమెంట్ పొందే మర్చంట్లు వ్యాపార సంఘాల ప్రతినిధులతలో సమా నేపాల్ ఆర్థిక రంగానికి చెందిన అతిపెద్ద పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్ పేమెంట్ సర్వీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగింది. నెట్వర్క్ సిఈఓ దివాస్ సప్కోతా మాట్లాడుతూ నేపాల్ డిజిటల్ ఎకానమీలో యుపిఐకి ఉన్న అవకాశాలను ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆర్థిక వ్యవస్థ ఆర్థిక రంగంపై సరిహద్దు దేశాల మధ్య జరిగే పేమెంట్ల ప్రభావం గురించి చర్చించారు. అంతర్జాతీయ లావాదేవీలను సులభతరం చేయడంలో నియంత్రణ సంస్థలకు ఉన్న అడ్డంకులు భాగస్వాముల డిమాండ్లకు సంబంధించిన అనేక సమస్యలను ప్రస్తావించారు ప్యానెల్ సభ్యులు నేపాల్ పర్యాటక రంగంపై యుపిఐ వల్ల కలిగే సానుకూల ప్రభావాన్ని ప్రత్యేకంగా చర్చించారు. నగదు రహిత పేమెంట్లతో పర్యాటకుల అనుభవాన్ని మెరుగుపరచవచ్చని వివరించారు.

## కూటమి అభ్యర్థి వంశీకృష్ణకు మద్దతు తెలిపిన

# సిటీ వైడ్ కృష్ణ మహేష్బాబు ఫాన్స్ అసోసియేషన్

## జనసేన అధినేత పవన్కళ్యాణ్తో భేటీ

విశాఖపట్నం, మే 3 ప్రభాతవార్త



విశాఖ విచ్చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ని మార్యాదపూర్వకంగా శ్రీ కృష్ణ మహేష్ బాబు ఫాన్స్ అసోసియేషన్ వారు తమ మద్దతును తెలియజేశారు. గురువారం నగరానికి పవన్కళ్యాణ్ వచ్చిన నేపథ్యంలో శ్రీకృష్ణ మహేష్బాబు ఫాన్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిసి ఒక వినతి పత్రం అందజేయడం జరిగింది. ప్రెసిడెంట్ మద్ది రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్ కలిసి తమ సంపూర్ణ మద్దతు అని వచ్చే ఎన్నికల్లో తమ ఫ్యాన్స్ అసోసియేషన్ అందరూ కూడా కలికట్టుగా కూటమి అభ్యర్థికి ఓట్లు వేసి గెలపించుకుంటామని అంతేకాకుండా స్వర్గీయ సూపర్ స్టార్ క్రిష్ణ విగ్రహం ఏర్పాటు కోసం కూడా మాట్లాడటం జరిగింది. ఇందుకు పవన్ కళ్యాణ్ సూనుకూలంగా స్పందించారు.

# 'హైప్'లతో ప్రచారంలో దూసుకెళ్తున్న 'వైసిపి'

## రావణాపల్లి,బాలారం,ఆడాకుల,కొమ్మిక,ఆర్.కొత్తూరుల్లో విశ్వేశ్వర్రాజుకు బ్రహ్మరధం

కొయ్యూరు, మే3, ప్రభాతవార్త



భారీబైక్ర్యాలీలు, అనూహ్యాజన సమీకరణ వంటి కొత్తకొత్త హైప్లు సృష్టిస్తూ మండలంలో వైసిపి ప్రచారంలో ముందంజలో ఉంది. ఈ గురువారం మండలకేంద్రంలో భారీసంఖ్యలో బైక్ర్యాలీచేసి అందరినీ అబ్బురపరిచిన వైసిపినేతలు, శుక్రవారం మండలంలోని రావణాపల్లి, బాలారం, ఆడాకుల, కొమ్మిక, ఆర్.కొత్తూరు పంచాయితీలపరిధిలోని పలుగ్రామాల్లో పాడేరుఅసెంబ్లీ వైసిపిఅభ్యర్ధి మత్యరాస విశ్వేశ్వ ్రాజుతో కలిసి మండలవైసిపినేతలు ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, మండలవైసిపిఅధ్యక్షుడు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరా జులమ్మ, జెసిఎస్కన్వీనర్ బండిసుధాకర్, సీనియర్నేత గాడిసత్యనారాయణ, తదితర సర్పంచులు, ఎంపిటిసిలు ముమ్మరప్రచారం నిర్వహించారు. జగనన్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ మరలా వైసిపిప్రభుత్వం అధికారంలోనికి వచ్చేలా ప్రతీఒక్కరూ ఫ్యాన్గుర్తుపై ఓటువేయాలని అభ్యర్ధించారు. ఈ ప్రచారంలోభాగంగా ఈ గ్రామాల్లో అభ్యర్ధి విశ్వేశ్వర్రాజుకు ప్రజలు బ్రహ్మరధం పట్టారు. ప్రత్యేక హారతు లుఇచ్చి స్వాగతం పలికారు. జగన్, విశ్వేశ్వర్రాజుల నాయకత్వం వర్ధిల్లాలంటూ అభిమానులు పెద్దఎ త్తున నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఇంకా అప్పన్నగజ్జయ్యదొర, ముసిలినాయుడు, పొట్టిక శ్రీను, నత్తూరుసోమన్నదొర, గాడిఅచ్చిరాజు, వనంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపులతో ప్రచారంలో వెనకబడిన 'టిడిపి'

## కొద్దిమందినేతల ఉత్సాహం,మరికొందరునేతల మౌనం

కొయ్యూరు, మే3, ప్రభాతవార్త



ఒకవైపు కొత్తకొత్త హైప్లతో వైసిపి నేతలు ప్రచారంలో దూసుకెళ్తుండగా, గ్రూపులతో టిడిపినేతలు ప్రచారంలో వెనకబడినట్టు కనబడుతోంది. మండలంలో టిడిపినేతలు అధికంగానే ఉన్నప్పటికీ అందులో తోటదొరబాబు, వై.వరహాలబాబు, పుష్పలత, సత్య, శివరామరాజు, గొలిసింగిసత్య నారాయణ తదితర కొద్దిమందినేతలు మాత్రమే కూటమి అభ్యర్ధులను గెలిపించాలంటూ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే మరికొంతమందినేతలు ఇంకా ప్రచారంలోనే పాల్గొనలేనట్టు కనబడుతోంది. అలాగే ముఖ్యంగా ప్రచారంలో కూడా టిడిపి, జనసేన, బిజెపినేతలమధ్య ఇంకా సరైన సఖ్యత కుదిరినట్టులేదు. టిడిపినేత లు తమను కలుపుకుపోవడంలేదంటూ జనసేన,బిజెపినేతలు గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే బిజెపినేతలు, కార్యకర్తలమైన తమమీద పెత్తనం కూడా కృష్టారావు వంటి బిజెపినేతలకే ఇవ్వాలితప్పా, టిడిపినేతకు అప్పగించడంపై మండలబిజెపినేతలు మురుకుర్తిఅప్పలరాజు, అరిమెలరాజు తదితరులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఇదిలా ఉండగా కూటమిపార్టీలకు చెందిన కొందరునేతలు పార్లమెం టు,అసెంబ్లీస్థానాలకు సంభంధించి క్రాస్ ఓటింగ్ చేయించే ప్రయత్నంలో ఉన్నట్టు గుసగుసలు వినబడుతున్నాయి. కాగా కూటమినేతలు మొక్కుబడిగా కార్లుమీద గ్రామాల్లో తిరగడంతప్పా, ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలవద్దకు తీసుకెళ్తున్న దాఖలాలు పెద్దగా కనబడలేదు. కూటమి పార్టీల నియోజక వర్గస్థాయినేతలు కలుగజేసుకుని మండలకూటమినేతలను ఏకతాటిపైకి తీసుకురాకపోతే కూటమి భారీమూల్యం చెల్లించుకోకతప్పదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా శుక్రవారం కాంగ్రెస్ పాడేరు అసెంబ్లీ, సిపిఎం అరకుపార్లమెంటు అభ్యర్ధులు కూడా మండలంలోని పలుగ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కాగా పాడేరుఅసెంబ్లీబరిలో ఇండిపెండెంట్లు, ఇతరపార్టీల అభ్యర్ధులు ఉన్నప్పటికీ వారు ఇంకా మండలంలో నామమాత్రపు ప్రచారం కూడా నిర్వహించలేదు.

# 29,31,34 వార్డుల్లో మసీదుల ఆవరణలో ఎన్నికల ప్రచారంలో వంశీకృష్ణశ్రీనివాస్

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త



జివిఎంసి పరిధిలోని 29,31,34 వార్డుల్లో గల మసీదుల ప్రాంగనంలో దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి వంశీకృష్ణశ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లిం సోదరులను ఆత్మీయంగా పలక రిస్తూ, గాజుగ్లాస్ గుర్తుపై ఎమ్మెల్యే ఓటు, సైకిల్ గుర్తుపై ఓటు వేసి శ్రీభరత్ను గెలిపించాలని కోరారు. రాబోవు రోజుల్లో ముస్లింసోదరులకు ప్రభుత్వం చేయయాల్సి న అభివృద్ధి పథకాలతోపాటు, తాను కూడా ప్రత్యేకంగా దృష్టిసారించి ముస్లిం సోదరుల అభివృద్ధిలో మీ అందరిలో ఒక్కడిరా ఉంటానని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అప్యాయంగా సన్మానం చేసి తమ ఆశీర్వచనాలు వంబుకి అందచేసారు. ఈకార్యక్రమంలో మసీదు పెద్దలు, మసీదుల కమిటీలు, నాయకులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన 200 మంది మత్స్యకార యువత

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త



జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి సీతం రాజు సుధాకర్ సమక్షంలో దక్షిణ నియోజకవర్గానికి చెందిన సుమారు 200 మంది మత్స్యకార యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి సుధా కర్ తెలు గుదేశంపార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మన ముందున్న లక్ష్యం చంద్రబాబు నాయు డిని ముఖ్యమంత్రిని చేయడమే అన్నారు. నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్ గెలవడంకాదు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే వైసిపి ఖాళీ అయిపోయిందన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తికి రెండుసార్లు అవకాశం ఇచ్చినా ఎక్కడాకూడా అభివృద్ధిచేయలేక పోయాడని అన్నారు. మన ప్రాంతం అభివృద్ధిచెందాలంటే వంశీకృష్ణ శ్రీనివాస్ గెలవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార పెద్దలు ఓడమొ దుల పెంటయ్యమాస్టర్, తెలుగు యువత అధ్యక్షులు ఒలిశెట్టి తాతాజీ, చింతపల్లి అయ్యప్ప, ఒలిశెట్టి కొర్లయ్య, గుండ్లు గణేస్ తదితరులు పాల్గొన్నారు.



గాజువాకలో రవాణా మోటారు రంగం,అనుబంధ సంస్థల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న శ్రీభరత్, పల్లా శ్రీను. విశాఖపట్నం, ప్రభాతవార్త

# నిరాశ, నిస్పృహల్లో యువత

## రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని జగన్‌పై గంటా రవితేజ ధ్వజం



పీఎం పాలెం/భీమునిపట్నం, మే 3, ప్రభాతవార్త

వైసీపీ అయిదేళ్ల పాలనలో కనీస ఉద్యోగావకాశాలు లేక యువత తీవ్ర నిరాశ నిస్పృహల్లో మునిగిపోయారని టీడీపీ యువ నాయకుడు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల్లో నెలకొన్న నిరాశ తొలగాలంటే పాలనా సామర్థ్యమున్న, అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఆనందపురం మండలం పెద్దిపాలెం, గండిగుండం ప్రాంతాల్లో భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తరపున శుక్రవారం ఎన్నికల ప్రచారం చేసిన ఆయన రాష్ట్రాన్ని అధోగతి పాల్చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో తిరగడానికి సాహసించడం లేదని విమర్శించారు. అన్ని అర్హతలున్న మెజారిటీ ప్రజలకు అవకాశాల్లేక సమ న్యాయం జరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల జీవన్ మిషన్ పథకం కింద ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా రక్షిత మంచినీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు భీమిలిలో రూ.3,800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు గంటా శ్రీనివాసరావు, శ్రీభరత్‌లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### కూటమికి ఓటేసి రాష్ట్రాన్ని కాపాడదాం: గంటా రవితేజ

కూటమికి ఓటేసి రాష్ట్రాన్ని కాపాడాలని టిడిపి యువ నాయకుడు గంటా రవితేజ ఓటర్లను కోరారు. శుక్రవారం ఆయన యల్లపువానిపాలెం, చంద్రనగర్‌లలో ప్రచారం చేపట్టారు. అంతకుముందు రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఓటర్లను కలుస్తూ వారికి, టీడీపీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. గంటా శ్రీనివాసరావుకు అసెంబ్లీ ఓటు, శ్రీభరత్‌కు పార్లమెంటు ఓటు వేయాలని కోరారు. కార్పొరేటర్ దాడి రమేష్, స్థానికంగా ఉన్న సమస్యలను వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే వాటన్నింటినీ పరిష్కరిస్తామని రవితేజ హామీ ఇచ్చారు. టీడీపీ సీనియర్ నాయకులు ప్రదీప్, సతీష్, ఆనందబాబు గొల్లంగి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అధికారంలోకి రావడం ఖాయం

## మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మే 3, ప్రభాతవార్త



ఈ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మాజీ మంత్రి, నర్సీపట్నం ఎన్డీఏ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. వస్తున్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి జంక్షన్ నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అంధకారంలోని పెట్టబడిందన్నారు. వర్సీనట్నం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎన్నికల ముందు. మద్యపానం విషేదం అని చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారన్నారు. రూ.25 విలువ చేసే మద్యాన్ని 240 రూపాయలకు అమ్మకాలు చేస్తూ పేదల జీవితాలతో ఆడుకుంటున్నార న్నారు. రాష్ట్రంలో కనీసం గుంతలు పూడ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. మళ్లీ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, టీడీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కృష్ణా కోలనీ బొడ్డోడు గెడ్డ వీధి నుంచి వైకాపాలో చేరిక

భీమునిపట్నం, మే 3,ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ, బి.ఎస్.పి పార్టీ నుంచి పలువురు నక్కా గురుమూర్తి, రామలప్పడు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే జనసేన నుండి కదిరి యల్లాజి ఆధ్వర్యంలో బోయి వీధి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అవంతి వెంటే మేము అంటూ ఆయన విజయానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో భీమిలి 3 వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంటా సమక్షంలో టీడీపీలో చేరిన 200 కుటుంబాలు

భీమునిపట్నం,మే3 ప్రభాతవార్త



భీమిలి తెలుగుదేశం, బీజేపీ, జనసేన అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షంలో టిడిపిలోకి పద్మనాభ మండలంకు చెందిన 200 మంది విశ్వబ్రాహ్మణ కుటుంబాల సభ్యులు చేరి పసుపు కండువాలు కప్పుకొని తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా గంట మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సేవా సంఘానికి సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పడుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పద్మనాభం మండలం మాజీ ఎంపీపీ డి.గోపి బాబు, అనంతరం మాజీ ఉప సర్పంచ్ గేదెల సత్యనారాయణ పద్మనాభ మండల తెలుగు యువత అధ్యక్షులు సత్యనారాయణ పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండు టెండలో సైతం అవంతి ప్రచార జోరు

భీమునిపట్నం, మే3, ప్రభాతవార్త





భీమిలి నియోజకవర్గం 2వ వార్డు కుమ్మరిపాలెం, బ్యాంకు కోలని, రాయ ప్పాలెం చిల్లపేట, జీరుపేట నమ్మ వానిపేట శుక్రవారం గడప గడపను తట్టి ప్రతీ ఒక్కరిని కలిసి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించా లని అవంతి శ్రీనివాసరావు ప్రచారం సాగించారు. ఎండను సైతం లెక్క చేయ కుండా ప్రజలు ఆయనకు నీరాజనాలు పలికారు. మన గుర్తు ప్యాన్ – మన ఓటు అవంతికే అంటూ వార్డు మొత్తం తిరుగుతూ ప్రచారంతో హోరెత్తించారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా భీమిలి నియోజక వర్గం శాసనసభ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి, జై జగన్, జై అవంతి అంటూ నినాదాలతో వైసిపి శ్రేణులు కార్యకర్తలు ప్రజలు సాదర స్వాగతం పలికారు. అనంతరం అవంతి మాట్లాడుతూ ఈ అయిదు సంవత్సరాలాలో ముఖ్యమంత్రి జగన్ చొరవతో సంక్షేమంతో పాటు, భీమిలీ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు ప్రజలకు వివరించారు. భీమిలీలో ప్రజలు నన్ను రెండు మార్లు అషామాషీ గా గెలిపించలేదని నిరంతరం ప్రజలు మధ్య ఉండి వారికి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకిత భావంతో పని చేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేశారని, టీ.డి.పి ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతోందని ఈ మైండ్ గేమ్‌లో పడటానికి ప్రజలు సిద్ధంగా లేరని జగన్ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు. అలాగే తాను అనకాపల్లి ఎం.పిగా పోటీ చేయడానికి వెళ్తున్నట్లు దుష్ప్రచారం సాగుతోందని దానిని ప్రజలు ఎవరూ నమ్మొద్దు అని, ప్రజలకు మంచి సేవలు అందించడం తన లక్ష్యమని, రెండు సార్లు ఇదే భీమిలిలో నన్ను గెలిపించారని, రాబోయే ఎన్నికల్లో ప్యాన్ గుర్తుపై ఓటేసి మూడోసారి ముచ్చటగా నన్ను – యంపి అభ్యర్థి బొత్సా ఝూన్సీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవియంసి 2వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నబజార్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, మే3 ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్–3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు శనివారం 4న ఉదయం 9 నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు చిన్నబజార్, కీతింపేట, బ్యాంక్ కాలనీ, ఏళ్ళంపేట, మహాలక్ష్మిపురం, ఢీక్కటిపలెం, రజలింగంపేట, రేఖవనిపలెం, రాయపాలెం, మరడపాలెం, మామిడిపాలెం, సైలెండర్ రెడ్డి అపార్ట్మెంట్, ములకుద్దు, ప్రాంతాలలో 11 కేవీ భీమిలి టౌన్ ఫీడర్, 11 కేవీ భీమిలి రూరల్ ఫీడర్, లైన్‌లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట, ఇతర

# సంపద సృష్టించే వ్యక్తి చంద్రబాబు

## అటువంటి వ్యక్తిని ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది

## -కోటవురట్ల ఎన్నికల ప్రచారాల్లో అభ్యర్థి వంగలపూడి అనిత

నక్కపల్లి, మే 3, ప్రభాతవార్త



రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందడుగు వేయించాలంటే అది ఒక చంద్రబాబు వల్ల సాధ్యమని సంపద సృష్టించగలరే తప్ప అప్పులు చేసే అభివృద్ధి చేసే వ్యక్తి కాదని జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో పిలుపునిచ్చారు. శుక్రవారం సుంకపూరు జల్లూరు, బికేపల్లి, రామచంద్రపాలెం, సన్యాసి రాజుపాలెం, నీలిగుంట, పాములవాక, బోడపాలెం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి అనితమ్మ వస్తుందని తెలియడంతో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మాజీ సర్పంచ్ పద్మ, మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను, జనార్ధన్, సుంకుపూరు ఎంపీటీసీ భాస్కర రావుతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అడుగున అనిత అమ్మకు పువ్వుల వర్షం కురిపిస్తూ మా ఆడపడుచు వచ్చిందంటూ గుమ్మంలోకి ఆహ్వానించి నీకు మా దీవెనలు ఉంటాయి. నువ్వు ఎమ్మెల్యేగా ఉంటూ చేపట్టిన అభివృద్ధి ఈరోజుకి మర్చిపోలేమంటూ ఆమెకి హారతులు పడుతూ స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆమె మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కల్పించే వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఈ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలు సంక్షేమం సక్రమంగా జరగాలన్న ప్రతి ఒక్కరు సంతోషంతో ముందడుగు వేయాలన్న ఎన్డీఏ కూటమి అధికారులకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ రాష్ట్రం అప్పులు ఊబిలో ఉందని దానికి కారణం అమాయకులను ప్రజలను మోసం చేస్తూ అభివృద్ధి చేస్తున్నానని చెప్పి ఈ రాష్ట్రాన్ని నాశనం చేశారని, అటువంటి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బాబును మళ్ళీ రప్పించుకోవాలని, అలా అయితేనే సాధ్యమని అనిత అన్నారు. సైకిల్ గుర్తుపై తనకు ఓటు వేయాలని ఆ విధంగా అనకాపల్లి పార్లమెంటుకు బీజేపీ అభ్యర్థిగా సీఎం రమేష్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అనితమ్మ పిలుపునిచ్చారు. జల్లూరులో అనితమ్మకు గజమాలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు మహిళలు పువ్వుల వర్షం కురిపిస్తూ హారతులు పడుతూ ఆమెతో నడిచారు. ఓటు వేసి గెలిపించండి అసెంబ్లీకి పంపించండి కోటవురట్ల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని రైతులకు అండగా ఉంటానని అనిత హామీ ఇచ్చారు. మండలంలోని జల్లూరులో జరిగిన ఈ ప్రచారంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనగా వారి ఉద్దేశించి టిడిపి మేనిఫెస్టో వివరాలను అని తమ వివరించారు మహిళలు పెద్ద ఎత్తున వారి అభిప్రాయాలు సంతోషంతో చెప్పడంతో అనితమ్మ ఆనందం వ్యక్తం చేశారు. టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు జనసేన నాయకులు శ్రీను, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అనిత అమ్మ గెలుపుకు పాయకరావుపేటలో విస్తృత ప్రచారం

నక్కపల్లి/ పాయకరావుపేట, మే3, ప్రభాతవార్త



బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి టీడీపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె విజయాన్ని కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ, మండల అధ్యక్షులు పేదిరెడ్డి చిట్టి బాబు, పట్టణ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో బ్యాలెట్ నమూనాతో, మంగవరం రోడ్డులో, ఇంటింట ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ తోట నగేష్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుటూరి శ్రీను, జనసేన పట్టణ అధ్యక్షులు ఆచంట దొర, బీజేపీ మండల అధ్యక్షుడు రమణ, పట్టణ అధ్యక్షులు కువ్వాలా కుమారు, లెక్కల గోవింద నాయుడు, గుల్ల నాగరాజు, వేములపూడి అప్పారావు, రాజన్న ఆది, బంగారి లక్ష్మణరావు, మహేష్, బోడపాటి శ్రీను, పిన్నింటి సూరి బాబు, పల్లా శ్రీను, పల్ల ప్రసాద్, మంజులూరి దుర్గ ప్రసాద్, చిరుకూరి పేరాజు, బి.ఎస్.ఎన్.నారాయణ, చలికే రమణ, తణుకు శివాజీ, పెంకే శ్రీను, ఇంజూరపు సూరిబాబు, జగతా శ్రీధర్, భీమిరెడ్డి బాబ్జి, చల్లపల్లి రమేష్, జల్లు విజయకుమార్,జొన్నకూటి సన్నకుమార్, వాసం శ్రీను, కర్రీ శ్రీను, బిజెపి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గాజువాకలో బీజేపీ బలమైన శక్తిగా ఎదిగింది

గాజువాక, మే 3,ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పుట్టినరోజు వేడుకలు పంతులు మేడ వద్ద గల పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు. పూల మాలలు, బొకేలతో ఆయన్ని సత్కరించారు. ఈ సందర్భంగా కేఎన్నార్ మాట్లాడుతూ గాజువాకలో పార్టీ బలమైన శక్తిగా ఎదగడానికి నాయకులు కార్యకర్తల కృషే ప్రధాన కారణమని అన్నారు. పార్టీని బలోపేతం చేయడంలో తనతో పాటు నాయకులు కార్యకర్తలు కూడా అలుపెరగని కృషి చేస్తున్నారని చెప్పారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామని తెలిపారు. మోదీ పాలన తీరుతో దేశం ప్రగతి బాటన పయనిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో కో–కన్వీనర్ సోంబాబు, నాయకులు గూటూరు శంకరరావు, బాటా శ్రీనివాస్, నాగేశ్వరరావు, బొండా ఎల్లాజీ, దీనంకొండ పావని, శశిదరన్ పిల్లై, తాతారావు, శ్రీదేవి, తేజశ్వని, ఈశ్వరరావు, ముసలయ్య, పైడిరాజు, అప్పారావు, వెంకట్రావు, సత్తిబాబు, సోమశేఖర్, మారిశెట్టి వెంకటరమణ, సత్యనారాయణ, గీతా సింగ్, శ్రీరామమూర్తి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్దులను భారీ మెజారిటితో గెలిపించండి

చింతూరు ఎప్రిల్ 3ప్రభాతవార్త



కూటమి అభ్యర్దులను భారీ మెజారిటితో గెలిపించాలని కోరుతూ బిజేపి, టిడిపి, జనసేన నాయకులు మన్యం గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం గూడూరు, కొత్తపల్లి పంచాయితీల పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కూటమి నాయకులు పాయం వెంకయ్య మాట్లాడుతూ గిరిజనుల కుల ధృవీకరణ,భూమి పట్టాల్లో జగన్ ఫోటో తోలగించా లని కోరారు.రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్దులను భారీ మెజారిటితో గెలిపించటానికి తమ పవిత్రమైన ఓటును యంపిగా కొత్తపల్లి గీత కమలం గుర్తుపై,యంయల్ఎగా మిరియాల శిరీష సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు.ఉమ్మడి మెనిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరించారు.ఈ ప్రచారంలో బిజెపి నాయకులు చిట్టిబాబు,టిడిపి నాయకులు చిన్నారెడ్డి, సురేష్,నర్సింహారావు, రామా రావు,వెంకటేశ్వరరావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని భాధిత కుటుంబాల ఇంటి నిర్మాణానికి

## సామాగ్రి అందజేసిన జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్

## మానవత్వంతో ముందడుగు-నేనున్నా నంటూ అపన్నహస్తం

చింతూరు ఎప్రిల్ 3ప్రభాతవార్త



అగ్ని ప్రమాదంలో సర్వకో ల్పోయిన రెండు కుటుంబాలకు రేకుల షెడ్లు నిర్మాణానికి కావ ల సిన పైపులు,రేకులను చింతూ రుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ ఆయన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శుక్రవారం అందజేసి మానవ త్వాన్ని చాటుకున్నారు. ఎటపాక మండ లంలోని చోడవరం గ్రామానికి చెందిన ముదిగొండ వెంకటేశ్వర్లు ఇల్లు గత నెల 27 అగ్నికి ఆహుతి అయ్యింది.ఈ ప్రమాదంలో కుటుంబం కట్టుబట్టలతో మిగిలింది. నల్లకుంట గ్రామానికి చెందిన వెట్టి ముత్తయ్య ఇల్లు గత నెల 21 అగ్నికి ఆహుతి అయ్యిం ది.దాంతోసర్వం కోల్పోయిన కుటుంబం జోవనో పాధిని అందించే కుట్టుమిషన్ సామాగ్రి కాలిబూడిద అయ్యింది.దాంతో విషయం తెలుసుకున్న డా॥జమాల్‌ఖాన్ ఆ కుటుంబాలను పరమర్శించి నేనున్నా అన్న దైర్యం నోరిపోయటంతో పాటు వాళ్ళ ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రిని అందజేసి మానవత్వం చాటుకున్నారు.

# కొత్తపల్లి గీత దమ్ము ధైర్యం ఉన్న ఆడపడుచు

## పాలకొండ ఎన్డీయే బహిరంగ సభలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ - అరకు ఎంపి అభ్యర్థి

## కొత్తపల్లి గీతను అఖండ మెజార్టీతో గెలిపించండి - ప్రజలకు పవన్ కళ్యాణ్ పిలుపు

విశాఖపట్నం,మే3,ప్రభాతవార్త:



ఎన్డీఏ కూటిమి అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత అరకు ఎంపిగా చేసారని అయితే జగన్ దాష్టికానికి బలైన మొదటి గిరిజన మహిళ కొత్తపల్లి గీత అని జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న పాలకొండలో ఎన్డీఏకూటమి అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత ఆధ్వర్యంలో పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్నికల భారీ బహిరంగసభ నిర్వహిం చారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధి హాజరైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.అరకు ఎంపిగా పనిచేసిన గీతను జగన్ అన్యాయం చేసారని చంపేస్తానని బెదిరించారని అయినా భయపడకుండా చంపేస్తే ఒకే సారి ప్రాణం పోతుందు కధా జగన్ లాంటి గుండాలకు భయపడేది లేదంటూ దమ్ముగా ధైర్యంగా వచ్చిన ఆడపడుచు అరకు ఎన్డీఏ ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత అంటూ మేమున్నామంటూ పవన్ కళ్యాణ్ ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీతకు భరోసా కల్పిచారు.పాలకొండ బహిరంగ సభలో ఎన్డీఏ అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీతను అన్ని వర్గాల ప్రజలు అత్యధిక మెజార్టీతో అఖండ విజయం చేకూర్చాలని పవన్ పిలుపు నిచ్చారు.ఈ బహిరంగ సభలో జనసేన,తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# 30వ వార్డులో కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్ ఎన్నికల ప్రచారం

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త



30వ వార్డు అఫీసియల్ కాలనీలో దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని గాజు గ్లాస్ గుర్తుపైనా, ఎంపి అభ్యర్థి శ్రీభరత్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగింది.

# పాడేరు పట్టణంలో కేంద్ర,సిఆర్‌పిఎఫ్ బలగాలతో పోలీసులు కవాతు

పాడేరు,మే3,ప్రభాతవార్త:



ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకో వాలని ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రశాంతంగా ఎన్నిలకు జరిగేలా ప్రజలంతా సహకరించాలని పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్‌కుమార్ పిలుపునిచ్చారు.ఎన్నికల్లో ఓటర్లకు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మీకు అండగా పోలీస్ శాఖ ఉంటుందనే ధైర్యం కల్పించడానికి కేంద్ర బలగాలు,సిఆర్‌పిఎఫ్ బలగాలు,స్థానిక పోలీలతో పాడేరు పట్టణంలో భారీ కవాతు నిర్వహించారు.పాడేరు ఇన్‌స్పెక్టర్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ బలగాల కవాతు అంబేద్కర్ జంక్షన్,మెయిన్ రోడ్డు మీదుగా సుంద్రుపుట్టు వరకూ అక్కడ నుంచి డిగ్రీ కళాశాల మీదుగా సినిమా హాలు సెందర్ కాంప్లెక్సు మీదుగా తలారిసింగి వరకూ కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్‌కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా స్వేచ్ఛగా ఎటువంటి ప్రలోబాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురికికుండా ఓటు వేయాలని ఓటర్లు పోలీస్ శాఖ అండగా ఉంటుందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భరోసా ఇచ్చారు.మేమున్నామంటూ ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.అలాగే ఎన్నికల్లో గ్రామాల్లో ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సజావుగా జరిగేలా అన్ని వర్గాల ప్రజల సహకరించాలని పోలీస్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్ కుమార్ సూచించారు.బలగాల కవాతులో పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు,సిఆర్‌పిఎఫ్, స్థానిక పోలీసులు,కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పదజకం కార్మికులతో మలపాల భరత్ కుమార్

## ఎమ్‌జిఎన్‌ఆర్‌ఈజిఎస్ వర్కర్స్‌ను కలిసిన మలసాల భరత్ కుమార్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పదజకం ఎమ్‌జిఎన్‌ఆర్‌ఈజిఎస్‌లో పనిచేస్తున్న వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

కశింకోట మే 3 ప్రభాతవార్త



అనకాపల్లి నియోజకవర్గ అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ కశింకోట, మండలం,ఉగ్గిన పాలెం,పరవాడపాలెం గ్రామాల్లో గురువారం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పదజకంలో పనిచేస్తున్న వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల చేస్తున్న పని విధానాన్ని అయన మెచ్చుకున్నారు.ఎన్నో ఏళ్లుగా చెట్లు, కాలువను శుభ్రపరుస్తున్న కూలీల సేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించి ఎమ్‌జిఎన్ ఆర్‌ఈజిఎస్ వర్కర్స్ యోగక్షమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ ఎన్నికల్లో ఒక్క అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలందరికి అందుబాటులో ఉంటానని అనకాపల్లిని అభివృద్ధి చేస్తానని ఈ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు,అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్య క్రమంలో కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు,అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొంతిన శివ,నక్క రాజు గోవింద,గాలి శ్రీనివాసరావు,కాగా ప్రశాద్,సేనాపతి పైడయ్య,పల్లా చిరంజీవి,పరవాడ కామేష్,పందిరి కొండబాబు,సారీపల్లి అప్పారా వు,పరవాడ కామేష్.పందిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ (Indian Bank)

మధురవాడ శాఖ

డి.నెం.13-36, హెచ్ఐజి-9, శారద గ్రాండ్, పోతినమల్లయ్యపాలెం, మధురవాడ, విశాఖపట్నం - 530041. ఫోన్: 0891-2785555

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, మధురవాడ శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.12-06-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, మధురవాడ శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.11-01-2024 నాటికి రూ.51,34,229/- (అక్షరాల యాభై ఒక్క లక్షల ముప్పై నాలుగు వేల రెండు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు తేది.12.01.2024 నుండి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత : శ్రీ పైలా దేముడు బాబు, తండ్రి : పైలా రాము నాయుడు, ఫ్లాట్ నెం.101, డి.నెం.39-9-17/7/5, వేణు మాధవ హిల్ వ్యూ, తెన్నేటి నగర్, మురళీ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530007. సహ-ఋణగ్రహీత: శ్రీమతి దొగ్గా ఆదిత్య దీప్తి, భర్త : పైలా దేముడు బాబు, ఫ్లాట్ నెం.101, డి.నెం.39-9-17/7/5, వేణు మాధవ హిల్ వ్యూ, తెన్నేటి నగర్, మురళీ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530007.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పోతిన మల్లయ్యపాలెం గ్రామం, సర్వే నెం.23/1 లోని 4356 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో, 2615.70 చ॥గ॥ల మొత్తంలో 68.50 చ॥గ॥లు లేదా 57.27 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలోని "శ్రీత మందార నిలయం" నాల్గవ అంతస్తు నందు 1625 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో, స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల ఫ్లాట్ నెం.509 యావత్తు ఆస్తి. అపార్ట్‌మెంట్ స్థలం మొత్తం హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : రత్న రెసిడెన్సీ, పడమర : ఇతరుల భూమి, ఉత్తరం : జాతర (వెనుక వైపు). నాల్గవ అంతస్తునందు గల ఫ్లాట్ నెం.509 హద్దులు: తూర్పు: డక్ట్ & కామన్ కారిడార్ కొంతభాగం, దక్షిణం : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, పడమర: డక్ట్ & కామన్ కారిడార్ కొంతభాగం, ఉత్తరం : కామన్ కారిడార్. ఆస్తి ఐడి నెం.: IDIB3097394422 | రూ. 65,11,000/- (అక్షరాల అరవై ఐదు లక్షల పదకొండు వేల రూపాయలు మాత్రమే) | రూ. 6,51,100/- (అక్షరాల ఆరు లక్షల యాభై ఒక్క వేల ఒక వంద రూపాయలు మాత్రమే) | 12-06-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.11.06.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి మరియు సంబంధిత డాక్యుమెంట్‌ల తనిఖీ మరియు తాజా ఇసి కొనుగోలుదారులు / బిడ్ దారులు అతని/ఆమె ఖర్చుతో తేది.01.06.2024 నుండి 07.06.2024 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల మధ్య చేసుకోవచ్చును.

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయుటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 25-04-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

## అంతర్జాతీయపోటీలలో విశాఖ అథ్లెట్స్ సత్తా చాటండి!

### వాకర్స్ ఇంటర్నేషనల్ పిఆర్ఓ కమల్ బైడ్



మాధవధార, మే 3, ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో అసామాన్య ప్రతిభ కనబరచి అయోధ్యలో త్వరలో జరగనున్న అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించిన విశాఖ అథ్లెట్స్ తమ సత్తా చాటి విజేతలుగా తిరిగి రావాలని వాకర్స్ ఇంటర్నేషనల్ పి.ఆర్.ఓ కమల్ బైడ్ పిలుపు నిచ్చారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ (మహారాష్ట్ర) గత నెలాఖరున ముంబైలో నిర్వహించిన 43వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2024లో ఆంధ్రప్రదేశ్ తరపున విశాఖ నుండి వెళ్లి స్వర్ణ, రజిత, కాంశ్య పతకాలను సాధించిన అథ్లెట్స్ ముంబై నుండి నగరానికి తిరిగివచ్చారు. ఈ సందర్భంగా మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్‌లో విశాఖ అథ్లెట్స్ అసోయేషన్ కార్యదర్శి ఎల్వీ సుధాకర్, యూనివర్సల్ యూత్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు వంశీ. చింతలపాటి, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సిహెచ్. శ్రీనివాస రాజు ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో కమల్ బైడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇండియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ సెక్రెటరీ జనరల్ ఎం.వరప్రసాద్, విశాఖ వెటరన్ అథ్లెట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్వీ. సుధాకర్, కోశాధికారి ఎం.రామారావులను, అలాగే స్వర్ణ, రజిత, కాంశ్య పథకాలను సాధించిన అథ్లెట్స్ దువ్వూరి సరోజినీ, బి.విజయలక్ష్మి, డి.రమణమ్మ, టి.సుధాకర్, ఎన్.దుర్గ, ఎ.లక్ష్మణరావు పాటిల్, ఎం.తాతారావు, ఎం.రామారావులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను కమల్ బైడ్ అందజేశారు.

## సంక్షేమం అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

### ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం



డుంబ్రిగుడ రూరల్/అరకు, మే 3, ప్రభాతవార్త

జనమంతా జగన్ వైపే ఉన్నారని ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్య లింగం అన్నారు. మండ లంలోని మారుమూల ఆంధ్ర ఒడిస్సా సరి హద్దు ప్రాంతాలైన గుంటసీమ, రంగేలి సింగి, పరమ పంచాయతీ పరిధిలో ఉన్న గుంటసీమ, రంగేలి సింగి, గుంటగన్నెల, జాముగుడ, గొంది గూడ, బొడ్డ పుట్టు, కునపుట్టు, డొమంగి, జాకర వలస, లక్క, దొరగుడ, గేదెలిబంధ, లైగండ అర్మ గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయనంత జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు గ్రామాల్లో ఇంటింటి కందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఓటు అడిగే హక్కు ఒక్క వైసీపీ పార్టీకే ఉందన్నారు. టిడిపి పార్టీ మాయమాటలు చెప్పుకొని ఫోటో అడిగే ప్రయత్నం చేస్తుందని ఇటువంటి మోసాలను చేసేందుకు ప్రచారంలో వస్తున్నారని అటువంటి మోసాలు చేసిన వారికి మీ ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు. సంక్షేమ పథకాలు మన ఇంటి ముంగట రావాలంటే జగన్ని రెండోసారి ముఖ్యమంత్రి చేయాలని వారు ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం, జెడ్పీటిసి జానకమ్మ, ఎంపీపీ బాక ఈశ్వరి, ఎంపీటీసీలు కూడా పాపారావు, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, శారద, నాయకులు శ్రీరాములు, సింహాచలం, కృష్ణారావు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతలో ప్రచార జోరు



డుంబ్రిగుడ, మే 3, ప్రభాతవార్త

మండలంలోని శుక్రవారం వరకు సంతలో కాంగ్రెస్, వైసీపీ, సీపీఎం, బీజేపీ, జనసేన, టీడీపీ వివిధ స్వతంత్ర అభ్యర్థులు శుక్రవారం వారపు సంతలో ప్రచారంతో ఓరెత్తింది. దీంతో వారపు సంతలు పెద్ద సంఖ్యలో ప్రచారాలు కొనసాగించారు. వారపు సంతలు ఈ దుకాణా నికి వెళ్లి మా అభ్యర్థులను గెలిపించాలని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ఆయ పార్టీల అభ్యర్థులు వారి వారి ప్రచారాలను కొనసాగించుకున్నారు. వారి బలాబలాలను నిరూపించుకునేందుకు పెద్ద సంఖ్యలో అరకులోయ నుంచి జైపూర్ జంక్షన్ వరకు బైకులతో ర్యాలీలు నిర్వహించి, వారపు సంత మైదానం అంతా గుర్తులతో జెండాలతో కలికదల ర్యాలీలు నిర్వహించారు. దీంతో వారపు సంత మైదానం ప్రచార జోరుకు పోటెత్తిపోయింది.

## నృత్య ప్రదర్శనలో ప్రథమ స్థానంలో నిలిచిన నాట్య మయూరి విల్లూరి లాస్యశ్రీ



అనకాపల్లి, మే 3, ప్రభాతవార్త

ఇటీవల అనకాపల్లిలో జరిగిన ప్రపంచ తెలుగు బాలల పండుగ-2023 బాలోత్సవ్ సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలో అనకాపల్లికి చెందిన విల్లూరి లాస్యశ్రీ ఉత్తమ ప్రతిభ కనపరచి ప్రథమ స్థానంలో నిలిచింది. 2000 మంది పైగా చిన్నారులు పాల్గొన్న ఈ పోటీలలో అనకాపల్లి సిరి స్పందన నృత్యలయానికి చెందిన లాస్యశ్రీ మొదటి స్థానం కైవసం చేసుకుంది. ఐదు సంవత్సరాల చిరుప్రాయం నుండి ఈ చిన్నారి నృత్య ప్రదర్శన ప్రారంభించి ఇప్పటికీ వరకు వందకు పైగా ప్రదర్శనలు ఇచ్చింది. శ్రీశైలం, శిరిడి, తిరుమల, అన్నవరం, సింహాచలం వంటి పుణ్యక్షేత్రాలలో ప్రదర్శనలు ఇచ్చి బాలనృత్తికి, నాట్య మయూరి వంటి అవార్డులను తన సొంతం చేసుకుంది. తనలో ఉన్న ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు నిత్యం వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్నారు. లాస్యశ్రీకి ఈ అవార్డు రావడం పట్ల ఆమె తల్లిదండ్రులు లాస్యశ్రీ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. పుర ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు లాస్యశ్రీకి అభినందనలు తెలిపారు.

## జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



అనకాపల్లి, మే 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలతో పాటు అనకాపల్లి జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 5-18 సం.లు లోపు వయస్సు గల బాలల నుండి కేంద్ర ప్రభుత్వ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ్ బాల్ పురస్కారాలను ప్రదానం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపి ఎస్సిపిసి ఆర్) సభ్యులు గొందు సీతారాం తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత దేశానికి చెందిన ఆసక్తిగల బాలలు జూలై 31వ తేదీలోపు ఈ వెబ్సైట్, హెచ్‌టిటిపిఎస్://అవార్డ్స్.జివోవి.ఇన్ ద్వారా దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా పంపించాలని సూచించారు. కేంద్ర కమిటీ ద్వారా పరిశీలించి ఎంపిక కాబడ్డ బాలలకు న్యూ ఢిల్లీలో 2025 జనవరిలో దేశ రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను అందజేయనున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో ప్రతిభ గల ఆయా రంగాల బాలలను విశేష సంఖ్యలో వెన్ను తట్టి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వివిధ శాఖల ద్వారా వీటిపై ఉధృత ప్రచారాన్ని ముమ్మరం చేయాలని తాము ఆదేశాలిస్తున్నట్టు సీతారాం వెల్లడించారు.

## మృతుడు కొర్ర కుటుంబానికి ఆర్థిక సహాయం



ముంచంగిపుట్టు, మే 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచం గిపుట్టు మండలం, కుమడ గ్రామ పంచాయితీ, పూలబంధ గ్రామం, భీమవరం రొయల కంపినిలో పని చేస్తూ కరంట్ తీగా తగిలి మృతి చెందిన కొర్ర వెంకటరావు (21)కుటుం బాన్ని ప్రభుత్వం రూ.25 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం వైస్ ఎంపిపి సత్యనారాయణ, ఎంఎం శ్రీను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి సత్యనారాయణ మాట్లాడుతూ కొర్ర వెంకట్రావు తండ్రి కామేశ్వరరావు నీరు పేద కుటుం బంలో పుట్టి చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం చదువుతునాడు, వేసవి సెలవులకి ఇంటికి వచ్చి కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగులేక తన చదువుకి కుటుంబం మీద భారం పడకుండా భీమవరం రాయల కంపినిలో పని నిమిత్తం వెళ్లారు. పని చేస్తున్న సమయంలో కరంట్ తీగా తగిలి తేది:01/05/2024న మృతి చెందారు. దానితో కుటుంబం అనాథగా రోడ్డులో పడింది, అందుకే ప్రభుత్వం వెంకటరావు కుటుంబానికి రూ.25 లక్షలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గంటవానిపాలెంలో వైసీపీకి షాక్...

### రోజురోజుకు జనసేనలో భారీ చేరికలు -జనసేన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుందరపు విజయ్ కుమార్



మునగపాక, మే 3, ప్రభాతవార్త

మండలం గంటవానిపాలెం గ్రామానికి చెందిన 40 మంది హరిగా రమణ, లక్కవరపు శ్రీను కోన అప్పలరాజు ఆధ్వర్యంలో యలమంచిలి నియోజక వర్గం ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయకుమార్ సమక్షంలో అచ్యుతాపురం జనసేన పార్టీ కార్యాల యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, మండల ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, ఆళ్ల వెంకటేశ్వరరావు, కర్రి రామ నాగేశ్వరరావు, జన సైనికులు పాల్గొన్నారు.

## ఎన్నికలవేళ... గ్రామాల్లో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

### సామరస్యంగా ఓటు హక్కు వినియోగం..




గొలుగొండ, మే 3, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల వేళ గొలుగొండ పోలీస్ ఎస్ఐ కృష్ణారావు ఆధ్వర్యంలో గ్రామాల్లో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్వేచ్ఛగా స్వతం త్రంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని వివాదాలకు తావు లేకుండా గ్రామాలు ప్రశాంతంగా ఉండాలని ఎస్సై కృష్ణారావు సూచించారు. కొత్త ఎల్లవరం, గుండు పాల, పాకలపాడు, చీడిగుమ్మల, ఎర్రవరం పంచాయితీల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు సూచనలు చేశారు. గ్రామాలను ప్రశాంతంగా ఉంచి ఎటువంటి కవ్వింపులకు తావు లేకుండా స్నేహభావాన్ని ప్రదర్శించి ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని అన్నారు. అలాగే తమ ఓటు హక్కును ఇటువంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా నిరభ్యంతరంగా వినియోగించుకోవాలని కోరారు. గ్రామాల్లో సారావిక్రయాలను అరికట్టాలని, అక్రమ మద్యం అమ్మకాలు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో ఎటువంటి హింసాత్మకమైన సంఘటనలు గాని, ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు కానీ దిగవద్దన్నారు. స్టేషన్ సిబ్బంది, ఆర్‌పిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### జ్వర బాధితులు కచ్చితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలి : దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.డీకే హిమబిందు



గూడెంకొత్తవీధి, మే 3, ప్రభాతవార్త

ఆదివాసీలు సీజనల్ వ్యాధులపై అప్రమ త్తం ఉండాలని, జ్వర బాధితులు కచ్చి తంగా రక్త పరీక్షలు చేయించుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తూరు కోట గ్రామంలో వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఆదివాసీలు జ్వరాలతో బాధపడుతున్నారనే విషయాన్ని ఆశ కార్యకర్త విజయ కుమారి వైద్యాధికారికి సమాచారం ఇవ్వడంతో వెనువెంటనే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మాదిగ మల్లు గ్రామం వరకు వైద్యాధికారి, వైద్య సిబ్బంది అంబులెన్స్‌లో వెళ్లి, అక్కడ నుంచి వాగులు, వంకలు దాటుకుంటూ కాలినడకన గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 40 మంది జ్వర బాధితులకు రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాధుల సీజన్ కావడంతో గ్రామాల్లో జ్వరాలు, అతిసార ప్రబలే అవకాశం ఉందన్నారు. వ్యాధి సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. జ్వర బాధితులకు మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలన్నారు. వ్యాధులు ప్రబలిన గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సకాలంలో మెరుగైన చికిత్సలు అందిస్తున్నామన్నారు. ఆదివాసులు నాటువైద్యం పసర మందులు జోలికి వెళ్లరాదు అన్నారు. పసర మందులు వాడడం వల్ల వ్యాధి తీవ్రత పెరుగుతుందని, ప్రాణాలకు నష్టం కలిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. గర్భిణులు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని, కాన్పు సమయానికి ఐదు రోజులు ముందు ఆసుపత్రిలో చేరాలని ఆమె తెలిపారు.

### ఈనెల 8న కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స..

దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 8వ తేదీన ప్రత్యేక కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని వైద్యాధికారి డీకే హిమబిందు తెలిపారు. అధిక సంతానం వల్ల మహిళలతోపాటు, చిన్నారుల్లోనూ అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని ఆమె తెలిపారు. అధిక సంతానం కలిగిన పురుషులు శిబిరానికి వచ్చి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకోవాలని ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ అసిస్టెంట్ అప్పారావు, ఏఎన్ఎంలు మత్స్య కొండ, సీతమ్మ పాల్గొన్నారు.

## వైసీపీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం సమక్షంలో భారీ చేరికలు



అరకులోయ, మే 3, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం పరిధిలో వైసీపీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం సమక్షంలో ఇతర పార్టీలకు చెందిన నాయ కులు భారీగా చేరుతున్నారు. శుక్రవారం అరకులోయ మండలం బస్కీ గ్రామ పంచా యితీకి చెందిన పెద్దలు పాంగి బోడన్న, వంతల రామస్వామి, కొర్ర అప్పారావు, పాంగి నాగేశ్వరరావు, పాంగి అప్పన్న తదితరులు అరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చెయ్య డానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నెల గ్రామ పంచాయితీ సర్పంచ్ బొజ్జ మాస్టర్, మండల ముఖ్య నాయకులు పెట్టెలి శుక్ర, గురు, సన్యాసి రావు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌పై అవగాహన



అరకులోయ, మే 3, ప్రభాతవార్త

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటుపై అవగాహన పెంచుకోవాలని అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కంఠబౌన్సుగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ స్టేషన్ అధికారులకు, ప్రిసైడింగ్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెసిలిటేషన్ సెంటర్ ఏ విధంగా ఏర్పాటు చేయాలి, పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ పై అవగాహన కల్పించారు. ఈనెల నాలుగో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఫెసిలిటేషన్ సెంటర్‌కు ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం వెంకటేశ్వరరావు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారని చెప్పారు. ఫెసిలిటేషన్ సెంటర్లో అటే స్టేషన్ అధికారి, ప్రిసైడింగ్ అధికారి 2, ప్రిసైడింగ్ అధికారి-3తో పాటు మరొకరు అందుబాటులో ఉంటారని చెప్పారు. అదేవిధంగా హెూం ఓటింగ్ పై సెక్షన్ అందించాలి. హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. రెండు మండలాలకు ఒక గదిని చొప్పున నియోజకవర్గంలోని ఆరు మండలాలకు మూడు గదులలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఫారం 13 ఎ డిక్లరేషన్, ఫారం 13 బి-కవర్ ఏ, ఫారం 13 సి-కవర్ బి, ఫారం 13 డి-సూచనలు, బ్యాలెట్ పేపర్‌పై సంపూర్ణ అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఎస్‌డిసి వివిఎస్ శర్మ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఓటర్ క్యాంపెయిన్‌పై అవగాహన



అరకులోయ, మే 3, ప్రభాతవార్త

అరకులోయ మండలం పద్మాపురం పంచా యతీ పరిధిలో గల నేచర్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఓటర్ పై అవగా హన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి ఇలంగో ద్వారా కరపత్రాలు, ప్లకార్డులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ గిరిజన ప్రాంతంలో 18సం.లు నిండి కూడా ఓటు హక్కు పొందని యువత చాలామంది ఉంటారని, వారికి తక్షణమే సచివాలయం, మండల తహశీల్దార్ కార్యాలయంలో ఓటును చేయించుకోవడం ద్వారా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోగలుగు తామని, తద్వారా ప్రభుత్వ పథకాలు హక్కుదారులైన ప్రతి కుటుంబం కూడా పొందుతారని తెలిపారు. నేచర్ డైరెక్టర్ ఎస్ వికాస్ బాలరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ మూడు మండలాల్లో 20పంచాయతీలలో నిర్వహించుటకు పూనుకున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజల భాగస్వామ్యంతో కళాజాత కార్యక్రమాల ద్వారా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. స్టేట్ ట్రైనర్ ఫిలిప్స్ ,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్ అనిస్ సిబ్బంది పాల్గొన్నారు.



హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కంచరపాలెంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న 51వ వార్డు టీడీపీ ప్రెసిడెంట్ సనపల కీర్తి, తదితరులు (మాధవధార, ప్రభాతవార్త)

## టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు



నర్సీపట్నం, మే 3, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం పాపయ్య పాలెం, కొత్తపాలెం గ్రామానికి చెందిన 100 కుటుంబాలు టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. ఈ సంద ర్భంగా నర్సీపట్నం వైసీపీ క్యాంపు కార్యాలయంలో నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో వైసీపీ హయాంలో అందించిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో 30వేల మెజార్టీతో గెలుపు ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తాళ్ళవలస కొట్లాటలో 10మందికి జైలు శిక్ష

భీమునిపట్నం, మే3, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం తాళ్ళవలస పంచాయితీ గొల్లల తాళ్ళవలసలో బుధవారం రాత్రి జరిగిన కొట్లాటలో ఇరువర్గాల పార్టీల వారిని భీమిలి పోలిస్‌స్టేషన్ వారు ఈ పదిమందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరిలో వైసిపిపార్టీ వారిని అనగా అక్కారమాని అప్పలనాయుడు, ఎ.రాంబాబు, ఎ.రమణ, ఎ.తోటయ్య, ఎ.శ్రీను వీరితోపాటు టిడిపి వారిని కోరాడ రమణ, కొయ్య కృష్ణ, కొయ్య ఈశ్వరరావు, గొలగాని రామసూరి, కోరాడ జగదీష్ వీరిని భీమిలి సీఐ రమేష్ రిమాండ్ జైలుకి తరలించారు. ఈ సంఘటన కారణంగా ఏసీపి నార్త్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వాళ్ళ గ్రామంలో 144 సెక్షన్ పెట్టి ఎప్పటికప్పుడు సిబ్బందితో పహారా కాస్తున్నారు. ప్రస్తుతం ఆ గ్రామం శాంతియుతంగా ఉంది.

## పారదర్శక నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్



అనకాపల్లి, మే3, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో పారదర్శకంగా నిష్పక్షపాతం గా జరిగేందుకు అవసరమైన అన్ని చర్య లు తీసుకోవాలని భారత ఎన్నికల కమి షన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిష నర్ నితేష్ వ్యాస్ ఎన్నికల అధికరుల ఆదేశించారు. 4 దశ ఎన్నికలు జరుగే రాష్ట్రాల ఎన్నికల అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా శుక్రవారం ఈ సందర్భంగా ఈసిఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మాట్లాడుతూ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా రీ పోల్‌కు తావు లేకుండా పారదర్శక నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కీలకమనికి ఈవిఎంలపై వారు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్‌లో చేయాల్సిన, చేయకూడని అంశాలపై క్షుణ్ణమైన అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడా హింసాత్మక సం ఘటనలు జరుగకుండా ఎన్నికల మార్గదర్శకాలు ననుసరించి సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో జరిపించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూంలో భద్ర పరచాలని, వీడియోగ్రఫీ ఉండాలన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణి ముందు రోజు డిస్ట్రిబ్యూషన్, పోల్ అయ్యాక రిసెప్షన్ సక్రమంగా ఉండాల న్నారు. కమాండ్ కంట్రోల్ రూం నుండి ప్రతిరోజు పరిశీలన, పర్యవేక్షణ ఉండాలన్నారు. పోలింగ్ 72గం.ల ముందు నుండి ప్రచారం చేయకూడదని, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు, ఆకర్షించేందుకు అభ్యర్థులు, పార్టీలు ప్రయత్నించకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంటు, త్రాగు నీరు తదితర మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు, నీడకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనకాపల్లి జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సాధారణ పరిశీలకులు దర్శిత్ సింగ్ మంగత్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా వున్నారని తెలిపారు. అవసరమైన అన్ని ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్లు చెప్పారు. పోలీస్ అబ్జర్వర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు అయ్యాయని స్వయంగా పరిశీలించామని తెలిపారు. పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు గోపాలస్వామి మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు, అంతర్ జిల్లాల చెక్ పోస్టులు ఏర్పాటు ఉన్నాయని ఎప్పటికప్పుడు సీజర్ అంశాలు, ఎన్నికల వ్యయ పరిశీలన జిల్లాలో పక్కాగా ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి వివరిస్తూ రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించి తుదిగా ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు బిఎల్ఓల ద్వారా సంబంధిత ఓటరుకు పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. శతశాతం వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ నియామకం అవసరం మేరకు వీడియోగ్రఫీ చేపడుతున్నామని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పాక్షిక పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని వివరించారు. కనీస మౌలిక సదుపాయాలు పోలింగ్ కేంద్రాలలో కల్పించడంతో పాటు షెడ్, వీల్ చైర్స్, ర్యాంపు, మెడికల్ టీమ్ ఫ్లూయిడ్స్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్పీ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ సెన్సిటివ్ కేంద్రాలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధంచేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో పరిశీలకులు ఎస్.సంజయ్ గాంధీ, అశిష్ కుమార్ పాండే, నియోజకవర్గాల ఆర్.ఓ.లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన హెూమ్ ఓటింగ్

### పటిష్టంగా ఏర్పాట్లు ఆర్వో పర్యవేక్షణ..



నక్కపల్లి, మే3, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారం భమైన హెూం ఓటింగ్ కార్యక్రమం శుక్రవారం ఆర్వోకె. గీతాంజలి ఆధ్వర్యంలో ప్రశాంతంగా శుక్ర వారం ప్రారంభమైంది. ముందుగా పాయ కరావుపేట నియోజకవర్గం సంబంధించి నాలుగు మండలాల్లో దరఖాస్తులు చేసుకున్న 217 మంది ఓటర్లకు సంబంధించి ఏ గ్రామాల్లో ఏ పోలింగ్ బూత్‌లో అనేది పిఓ, ఏపిఓలకు క్షుణ్ణంగా వివరించడంతోపాటు ఆయా రాజకీయ పార్టీలు ప్రతినిధులు సమక్షంలో ఈ హెూం హెూటింగ్ ఎన్నికకు సంబంధించిన మెటీరియల్ వారి సమక్షంలో వెళ్లే సిబ్బందికి అందజేశారు. రాజకీయ పార్టీల నుంచి హాజరైన వైబోయిన వెంకటరమణ (టిడిపి) ఏసు (ఇండిపెండెంట్) మేడేటి శంకర్ (కాంగ్రెస్)తో పాటు వైసిపి మిగతా పోటీలో ఉన్న అభ్యర్థుల బాధ్యులు సమక్షంలో పూర్తిస్థాయి బ్యాలెట్ నమోనాలకు సంబంధించి వివరాలను తెలియజేస్తూ ఏడు రూట్లుగా ఏర్పాటు చేశామని ఆర్.ఓ కే.గీతాంజలి చెప్పారు. కోటవురట్ల మండలం(36) మంది, నక్కపల్లి మండలం(95) మంది, పాయకరావుపేట మండలం(54), మంది ఎస్.రాయవరం మండలం(32) మంది ఉపయోగించుకుంటారని వారికి వివరించారు. ఏడు రూట్లో రూట్ ఆఫీసర్లకు మిగతా పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అందజేశారు. మధ్యాహ్నం 12గం.కు ఆయా గ్రామాలకు పోలింగ్ బూతులు వారీగా సిబ్బంది వెళ్లారు. పటిష్టమైన భద్రత నడుమ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 85 ఏళ్ల పైబడిన వారు, దివ్యాంగుల వద్దకు ఓటు హక్కు వినియోగించు కునే విధంగా వెళ్లే ఏర్పాటు చేశారు. 217 మంది ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉం డగా మొదటి రోజు రూట్ అధికారి సూర్యనారాయణ, జానకి ఆధ్వర్యంలో ప్రారంభం అవగా 43 మంది మొదటి రోజు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నెల నాలుగు, ఐదు తేదీల్లో ఉపయోగించుకో వచ్చుని, ఆరో తేదీ మినహా ఏడు, ఎనిమిదో తేదీ వరకు ఓటు హక్కు వినియోగించు కోవడానికి వారికి అవకాశం ఉందని ఆర్.ఓ కే.గీతాంజలి తెలిపారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీకాంత్ డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ ఎలక్షన్ డిటి చైనులు, ఆర్ఐ కన్నబాబుతోపాటు అధికారులు ఉన్నారు.

## నక్కపల్లిలో హాకీ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం




నక్కపల్లి, మే 3, ప్రభాతవార్త

మండల కేంద్రంలో బిఎస్ హాకీ ఆధ్వర్యంలో హాకీ క్రీడా ప్రాంగణంలో వేసవిలో ప్రత్యేక హాకీ శిక్షణ శిబిరం ప్రారంభం అయింది. ఈ శిబిరాన్ని ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, జాతీయ సీనియర్ క్రీడాకారుడు గాజుల రామచంద్రరావు, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కొల్నాటి నానాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ వేసవిలో క్రీడాకారులకు హాకీలో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడమే కాకుండా వారికి దాతలు సాయంతో డైట్ కూడా ఇవ్వడం జరుగుతుందని క్రీడాకారులు అవసరమగు క్రీడా సామాగ్రి అధ్యక్షులు చిన్న అప్పారావు వారి మిత్రులు అందజేయడం అభినందనీయం అని అన్నారు. ఈ వేసవి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నెల రోజులు పాటు జరుగుతుంది అని అన్నారు. ఈ ప్రత్యేక శిక్షణ వల్ల రాబోయే అన్ని విభాగాల సెలక్షన్స్‌లో క్రీడాకారులు ఇంకా అనేక మెలుకువలు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అని క్రీడాకారులు తల్లిదండ్రులు ప్రోత్సాహం మరింతగా క్రీడాకారులు అభివృద్ధి అవ్వడానికి ఉపయోగంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రాంబాబు, రంజిత్, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూటమి పథకాలు ఆర్థిక సంక్షోభాన్ని కలిగించేవే





విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

నిన్న మొన్నటి వరకు ఆంధ్రప్రదేశ్ ఒక వియత్నాం .. ఒక శ్రీలంకలా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తుందని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్రానికి పెను భారం మోపే మేనిఫెస్టో విడుదల చేయడం విడ్డూరంగా ఉందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అడారి ఆనంద్‌కుమార్ ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో వల్ల అర్థికభారం అవుతుందని చెప్పిన చంద్రబాబు వైసీపీ మేనిఫోస్టోగా కంటే అదిక భారం అయ్య పథకాల హామీలు ఇవ్వడం ప్రజలను మోసం చేయడం కాదా అనిప్రశ్నించారు 89న వార్డ ఖారవలు నగర్ లో కొలబ్జర్ పేడాడ రమణికుమారి వార్డు అద్యక్షులు ఐతంశెట్టి రేణుక గోపాలకృష్ణ, వార్డు ఇంచార్జి దొడి కిరణ్, ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచార కరపత్రాలను ఓటర్లకు అందించారు. ఈసందర్భంగా ఆడారి మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రజలు వైసీపీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు కూటమి బూటకపు మేనిఫెస్టో ప్రజలు తిరస్కరించారని జనరంజకమైన పాలన వైసీపీ మేనిఫెస్టోకు ప్రజాధరణ ఉందని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎలా నిలబెట్టుకుని అమలు చేసామో, ఈసారి మేనిఫెస్టో అంశాలు విషయంలో కూడా తూ.చా తప్పకుండా అమలువుతాయని పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందుతున్నాయని అన్నారు. గోపాలపట్నం ప్రాంతంలో ఉన్న రైల్వే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయా వార్డుల్లో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు. పశ్చిమలో వైసీపీ విజయం ఖాయమని స్పష్టం చేశారు. ప్రచార కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కాలుష్యానికి చెక్ చెబుదాం

7వ పేజీ తరువాయి..

స్థానిక సమస్యల పట్ల స్పందించారు. ఇక్కడి ముస్లింలు, మత్స్యకారులు తదితరులు సమస్యలను భవిస్తున్నారు తప్పా, పరిష్కారం పొందలేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ ఎన్నికల్లో మనల్ని, మన కష్టాల్ని పంట్టించుకోని ఎమ్మెల్యకి, ఎంపిలకు గట్టిగా ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు నాయుడు రూపొందించిన సూపర్ ఆరు పథకాలు ప్రతి ఒక్కరి జీవితాలకు మేలు చేస్తాయన్నారు. పోర్ట్ వెదజల్లే కాలుష్యం, జివిఎంసి డంపింగ్‌యార్డు దుర్గంధంలతోపాటు విశాఖను పూర్తిగా నష్టపరిచి పిల్లలక భవిష్యత్ లేకుండా చేసిన అధికార పార్టీ ఎంపి, ఎమ్మెల్యేలకు బుద్ధిచెప్పి మనల్ని మనం కాపాడుకుందాం అన్నారు. వార్డు అధ్యక్షుడు వాసుపల్లిదానేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఇతర ముఖ్యనాయులు అబ్దుల్ కపూర్ (లడ్డూబాయ్), సలీం,ఖలీల్,బడాబాబు, మదీనా, నూకరాజు, చైతనన్య, ఇల్లశ్రీను తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఇక్కడి స్కీం ఇళ్ళలో పర్యటించిన తేజస్విని వార్డులోని సుమారు 16 వేల మందికి నిత్యం అందుబాటులో ఉండి చేదోడువాదోడుగా ఉంటామని తేజస్విని హామీ ఇచ్చారు.

# ఈవీఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గం స్థానం పరిధిలో వినియోగించనున్న ఈవీఎంల సప్లిమెంట్రీ ర్యాండమైజేషన్ పూర్తియినప్పటికీ పార్లమెంటు బరిలో 33మంది అభ్యర్థులు పోటీ పడుతున్న నేపథ్యంలో అందనంగా బ్యాలెట్ యూనిట్ వినియోగిస్తున్న క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ, రాజకీయ పార్టీల అభ్యర్థుల సమక్షంలో స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పార్లమెంటు నియోజకవర్గం పరిదిలో ఉనన 1,800 పైచిలుకు పోలింగ్ కేంద్రాల్లో వినియోగించేందుకు అనువుగా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈవీఎంలను కేటాయించారు. ఈవీఎంలను నోడల్ అధికారి టి ప్రవీణ్, ఎన్నికల సెల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మసీదులను సందర్శించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పరిధిలో 57, 58 వార్డుల్లో గల మసీదులను ముఖ్యనాయకులతో కలిసి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సందర్శించారు. ఆయా మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు చేసినాయన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న తనను గెలిపించాలని ముస్లిం పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం లకు వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వైసీపీకి మద్దతు తెలపాలని కోరారు. ఆయా వార్డుల్లో ఇప్పటి వరకుచేసినఅభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజకవర్గం లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తానని భరక్షసా ఇచ్చారు. కేవలం నామిటేటెడ్ పదవిలో ఉన్నప్పుడే ఎంతో అబివృద్ధి చేసిన తాను ఎమ్మెల్యే అయితే మరింత అభివృద్ధఇ చేస్తానని హామీ ఇచ్చారు ఎని కలమేనిఫెస్టోలో పథకాలు ప్రజలకు మేలు కలిగిస్తున్నాయని అన్నారు. 2019 మేనిఫెస్టో నవరత్నాలు ప్రజలందరికి మేలు కలిగించాయని పేర్కొన్నారు. ఆడారి వెంట 57, 58 వార్డుల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జనసేనలోకి వలసల పరంపర

-30వ వార్డు తాడివీధి వైసీపీ నుంచి వంద కుటుంబాలు చేరిక



విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

తాడి వీధిలో దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఆద్వర్యంలో 100 కుటుంబాలు జనసేన తీర్థం పుచ్చుకు న్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తమ వీధిలో అందరి మద్దతు వంశీకృష్ణకి ఉంటుందని స్థానిక మహిళలుయువకులు తెలిపారు. పార్టీలో నిర్మలకుమారి జూను, సౌజన్య లక్ష్మి ప్రియాంక షేక్ వహీదా, భార్గవి, కోడూరు ప్రియా అవినాష్ లక్ష్మి షేక్ అజీమ్ సుభాషిని చిన్నారి ప్రమీల రాజేశ్వరితో పాటు 100 కుటుంబాలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సాదిక్ మాజీ కార్పొరేటర్‌లు టీడీపీ జనసేన అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. టౌన్ హాల్ టైటాన్స్ క్రికెట్ టీమ్ జనసేన పార్టీలో చేరారు. వంశీకృష్ణ చేతుల మీదుగా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్‌డిఏ కూటమితోనే అభివృద్ధి సాధ్యమని ఈసందర్భంగా తెలిపారు. క్రీడాభివృద్ధి సాద్యమని తెలిపారు. క్రీడాభివృద్ధి విశాఖలో మరింత మెరుగుపడాలంటే కూటమి ప్రభుత్వం వల్లే సాద్యమవు తుందని గంటాపదంగా క్రీడాకారులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశీకృషణ శ్రీనివాస మాట్లాడుతూ క్రీడాకారులు తమ వంతు సహకార సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అనానరు. 44మంది సభ్యులకు వంశీకృష్ణ కందువా వేసి స్వాగతం పలికారు. జాలరిపేట ఫుట్ బాల్ క్లబ్ సభ్యులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ జనసేన కందువా వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. వంశీ విజయం కోసం కృషి చేస్తామన్నారు. 36వ వార్డుగుడారి గోతుల నుంచి మహమ్మద్ షాహిద్ అబ్దుల్ జావిద్ మహమ్మద్ ఇబ్రహీం, సౌఖత్ మస్తాన్ అంజమ్‌ఖాన్ తోపాటు 30కుటుంబాలు చేరాయి. 36వ వార్డు రంగరిరీజు నుంచి 50 కుటుంబాలు వంశీకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. శ్రీను, మనికంఠ, నవీన్, మురళీ, గోవిందు, అజయ్ జ్యోతిరాజ్ సాయి చరణ్, సాయి తేజ, బద్రి రోహిత్ గణేష్ ఉదయకుమార్, పవన్, జస్వంత్‌తో పాటు 50 కుటుంబాలు పార్టీలో చేరారు.

# దక్షిణంలో వైసీపీకి భారీ షాక్

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీకి భారీ షాక్ తగిలింది. విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి ముగ్గురు మాజీ కార్పొరేటర్లు , వైసీపీ జిల్లా మహిళా విభాగం ప్రధానకార్యదర్శి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో శుక్రవారం జనసేనలో చేరారు. మాజీ కార్పొరేటర్ ప్రస్తుత 30 వార్డు సుందరనేని శేషలత, మాజీ కార్పొరేటర్ ప్రస్తుత 27వవార్డు కల్లపల్లి వెంకటసీతారామరాజు, మాజీ కార్పొరేటర్ నారా అమ్మాజీ వైసీపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి 37వ వార్డు మహిలా నేత చింతపల్లి సత్యవతి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కందువా వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. దక్షిణ నియోజకవర్గంలో వైసీపీ లో వైసీపీ విధానాలు నాయకుల పనితీరు నచ్చక ముఖ్యంగా వాసుపల్లి గణేష్‌కుమార్‌గెలిచిన తర్వాత ఎవరికి కూడా సరైన ప్రాద్యానత కల్పించకపోవడంతో పార్టీని వీడామని ఈసందర్భంగా తెలిపారు. వంశీకృష్ణ గెలుపే ధ్యేయంగా గణేష్‌కుమార్ ఓటమి లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# విశాఖ ఉజ్వల భవిష్యత్తుకు జగనన్నే సీఎం కావాలి

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త



యువతరం ఉజ్వల భవిష్యత్తు కోసం విశాఖ మహానగరంగా రూపొందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం చాలా ఉందని విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. ప్రతి ఇంటి తలుపు తట్టి మరీ సంక్షేమ పథకాలనుఅందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి హాయాంలోనే అన్ని వర్గాలకు ఉన్నతి సాధిస్తాయని ఆయనకు అండగా యువశక్తి అంతా కదలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. సీనినటులు కృష్ణ మహేష్ బాబు అభిమానసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జగదాంబసెంటర్ నుంచి పూర్ణమార్కెంట్ వరకు వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ , ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ పాల్గొన్నారు. ఈసందర్భంగా పూర్ణమార్కెట్ దరి జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి వస్తే విశాఖ రూపురేఖలు మారిపోతాయని పరిపాలనా రాజధానిగా లక్ష కోట్ల రూపాయలతో విశాఖ విజన్ ప్రణాళికతో నగరంలో అత్యాధునిక సదుపాయాలు ,రోడ్లు, ఫ్లైఓవర్లు ఇతరత్రా వాటితో గ్రోత్‌హబ్ ఏర్పడి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలటు పుష్కలంగా అందుబాటులోకి వస్తాయన్నారు. ఇది ఉత్తరాంధ్ర పురోభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు జగన్ మోహన్‌రెడ్డి కి మద్దతుగా పెద్ద సంఖ్యలో యువతీ యువకులు ముందుకురావడం చాలా సంతోషదాయకంగా ఉందని , ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరాఉ. విశాఖ ఆడపడుచునైన తనకు మద్దతు పలికి పార్లమెంట్ లో విశాఖ ప్రజల గొంతుకను వినిపించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కృష్ణ మహేష్‌బాబు అభిమానులు భారీ ర్యాలీ ఉత్సాహంతో ఉరకలెత్తిన యువత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ జగదాంబ సెంటర్, డస్‌పల్లా , విశాఖ సెంటర్‌జైన్ భవన్ హనునమాన్ మందిరం మీదుగా పూర్ణమార్కెట్ వరకు కృష్ణ మహేష్‌బాబు అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పొడువునా మహేష్ బాబు పాటలకు నృత్యాలు వేస్తూ ఉత్సాహాన్ని నింపారు. మహేష్ బాబు పాటలకు అనుగుణంగా స్థానికులు కూడా చప్పట్లు కేరింతలతో ప్రచార పర్వంలో ఉత్తేజాన్ని పెంచారు. సుమారు ఆరకిలోమీటరు మేర బారులు తీరిన అభిమానులు జగదాంబ నుంచి పూర్ణామార్కెట్ రహదారి నిండిపోయింది. వేలాది మంది యువతీ యువకులు మహిళలు ఈ ప్రచారంలో పాల్గొని వాసుపల్లికి బొత్స ఝాన్సీకి మద్దతు పలకాలంటూ విజ్ఞప్తి చేశారు. అత్యంత ఉత్సాహంతో ఉరకలు వేస్తున్న యువతరం ప్రచారాన్ని చూస్తు నిత్యం బిజీగా ఈప్రాంతాల్లోని వాణిజ్య సంస్థల నుంచి బయటకు వచ్చి మరీ బొత్స ఝాన్సీ గణేష్‌కుమార్ లకు మద్దతు పలికారు దారిపొడవునా షాపింగ్ కాంప్లెక్స్ ల ముందుబారులు తీరిని ప్రజలు బొటనవేలు చూపుతూ చూపుడువేలు తిప్పుతూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామనీ చేతలు ఊపుతూ, మరికొందరు గౌరవ సూచకంగా నమస్కారం పెడుతూ వైసీపీ అభ్యర్థులకు సంఘీభావం తెలిపారు. బొత్స ఝాన్సీ వాసుపల్లి గణేష్‌లు వీరందరీని ప్రచార రథం మీద నుంచి పలకరిస్తూ తమకు ఓట్లు వేయాలంటూ అభ్యర్థించారు. కార్యక్రమంలో కృష్ణ మహేష్‌బాబు అభిమానులు సంఘం ప్రతినిధులు గాజుల వెంకటరావు, రమణ, సిహెచ్ అప్పారావు, సుబ్రహ్మణ్యం , రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపిలో చేరిన కాంగ్రెస్ నేతలు

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి వైసిపిలో చేరిన గొంపా గోవిందరాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల పలువురు కాంగ్రెస్ నేతలు ఆయన సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కెకెరాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయించి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ గెలుపునకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో కమలాకర్‌రావు, గొంపా శ్రీధర్, కాంగ్రెస్‌పార్టీ మైనార్టీసెల్ ప్రెసిడెంట్ ఎండి హర్షద్, 43వ వార్డు కాంగ్రెస్ ప్రెసిడెంట్ జి.ఫాతిమా, 49వ వార్డు కాంగ్రెస్ ప్రెసిడెంట్ వి .ఆనంద్‌కుమార్, 48వ వార్డు కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎ.రాజేష్, వైస్సార్సీపి యువజన విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జీ తెలుగులో జానకి రామయ్యగారి మనవరాలు

ఆరిలోవ, మే 3, ప్రభాతవార్త :

ప్రేమ, బాధ్యతలు నడుమ సాగే ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జానకి రామయ్యగారి మనవ రాలు, అనురాగం, ఆప్యాయతల నడుమ పెరిగి తన అభిరుచికి తగిన అమ్మాయి కోసం వెతికే అబ్బాయి, కుటుంబ బాధ్యతల్లో తలమునకలైన అమ్మాయి మధ్య సాగే అందమైన ప్రేమకథగా మే 6న ప్రారంభం మవుతుందని మీడియా ప్రతినిధి తెలిపారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రసారం మవుతుందన్నారు. ఈ సీరియల్లో రాజీవ్, సంగీత ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ఫాతిమాబాబు,రాజశేఖర్,అర్చన, జాకీ,కళ్యాణ్ ప్రసాద్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారన్నారు.

# వేసవిలో పునరుత్తేజానికి అల్టిమేట్ హిమాలయ రీహైడ్రేట్ ఎలక్ట్రోలైట్

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

రీహైడ్రేషన్, అలసటను ఎదుర్కొనేందుకు యాపిల్ ఆరెంజ్ రుచులలో తాజా ఉత్పత్తి హిమాలయ రీహైడ్రేట్ ను ప్రముఖ వెల్‌నెస్ బ్రాండ్‌లలో ఒకటైన హిమాలయ వెల్‌నెస్ కంపెనీ విడుదల చేసింది. ఆరోగ్యం పట్ల ఎక్కువ జాగ్రుతి కలిగిన వ్యక్తుల కోసం తక్కువ చక్కెర, 50శాతం కన్నా ఎక్కువ విటమిన్ సి తో తయారు చేశారు. జింక్‌తో పాటు సోడియం క్లోరైడ్, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి ఐదు ఎలక్ట్రోలైట్‌ల మిశ్రమాన్ని కలిగి ఉండటం హిమాలయా రీహైడ్రేట్ శరీరానికి ముఖ్యమైన పోషకాలు వేగంగా అందుతాయి. నూతన ఉత్పత్తి గురించి హిమాలయ వెల్‌నెస్ కంపెనీకి చెందిన బిజినెస్ హెడ్ ఓటీసీ వికాస్ బన్నీ మాట్లాడుతూ హిమాలయ రీహైడ్రేట్ ద్వారా ప్రకృతిలోని మంచితనాన్ని సైన్సు అందించే హామీతో మిళితం చేసేపునరుజ్జీవన పరిష్కారాన్ని వినియోగదారులకు అందించడమే మా ప్రయత్నం కొత్తగా విడుదల చేసిన ఈ ఉత్పత్తిని దేశవ్యాప్తంగా 30వేలు మంది వైద్యులు, 75వేలు రిటైల్ స్టోర్‌లను యేరుకోవాలని హిమాలయ యోచిస్తోంది.పానీయాల మార్కెట్‌లో ఈ వర్గంలో వృద్ధి పథాన్ని అధిగమించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము అని వివరించారు.

# ఆలోజింపచేసిన రెండు నాటికలు



జగదాంబ, మే 3, ప్రభాతవార్త

కళాభారతి ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి నెల మొదటి శుక్రవారం నాటికల ప్రదర్శనలో భాగంగా శుక్రవారం రెండు నాటికలు ప్రదర్శించారు. ముందుగా సభాకార్యదర్శి డా.రాంబాబు ,కోశాధికారి పైడా కృష్ణప్రసాద్, ఎంఎస్. శ్రీనివాస్, చలసానికృష్ణప్రసాద్ తదితరులు జ్యోతి ప్రజ్వలనచేసి శుభారంభం చేసారు. మొదటిగా 'మంచం మీద పెళ్ళి' నాటికలో కళాకారులు చక్కగా జీవించి నటించారు. ప్రేక్షకులు కరతాల ధ్వనులతో హాలు మారుమోగి పోయింది.రెండో నాటిక 'ఆమని నీ పయనమెక్కడ' అందరిని ఆలోచింపచేసింది. చికలూరిపేట వారిని ప్రతి ఒక్కరు అభినందించారు.న చసిఎస్ఎన్ రాజు, సిబిఎస్ సూరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పైడిమాంబ అమ్మవారి జాతర

విశాఖపట్నం,మే 3 ప్రభాతవార్త:



సీతంపేటలో శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ పైడిమాంబ ఆమ్మవారి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా శుక్రవారం అమ్మవారి అలయంలో పండగ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జున్ నెల 11వ తేదీన ప్రధాన పండుగ ఉంటుందని 9వ తేదీన అమ్మవారి పండగ చాటింపు 10 వ తేదీన తోలేల్లు తదితర కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా పండగచాలా ఘనంగా చేస్తామని శ్రీకృష్ణయువజన సేవా సంఘం సెక్రటరీ సారిపిల్లి గంగరాజు తెలిపారు. ఈ పత్రిక ఆవిష్కరణ ముఖ్యఅతిధిగా శ్రీకృష్ణ యువజన సేవా సంఘం అధ్యక్షులు బోర ఈశ్వరరావు ,వైస్ ప్రసిడెంట్ నమ్మి వెంకట్, కోశాధికారి బోరా రమణ, వారాధి శ్రీను, సానుబోయిన సురేష్, మంచిపిల్ల ఆదిబాబున శ్రీకృష్ణ యువజనసేవా సంఘం పాలకుసభ్యులు ఇసరపు అప్పారావు, శ్రీ పైడిమాంబ అమ్మవారి పండగ ఉత్సవ కమిటీచైర్మన్ ఇసురపు రాజేష్‌బాబు, అమ్మవారి ఆలయ అర్చకులు శివగణేష్ శర్మ సీతంపేట గ్రామ యువకులందరూ కార్యక్రంలో పాల్గొన్నారు.

# అందుబాటులో ఉంటా ... ఆదరించండి

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాక ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు జీవీఎంసీ 14వ వార్డులో కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో నరసింహ నగర్ ప్రాంతంలో ఉదయం ప్రచారం నిర్వహించారు. ఈప్రచారంలో స్థానిక ప్రజలు ఆయనకు అడుగడుగునా హారతలు పట్టి స్వాగతించారు ఈసందర్భంగా గత ఐదు సంవత్సరంలలో ఈ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ముఖ్యంగా నరసింహ నగర్ ప్రాంతంలో గిరి ప్రదర్శనకు వెళ్లే రోడ్లు , ఇతరరోడ్లు డ్రైన్స్ పార్కులు, అభివృద్ధి చేయడం జరిగిందని అంతేకాకుండా ఈ ప్రాంతంలో 1500వందల కోట్లు పెట్టుబడితో ప్రసిద్ధ చెందిన రహేజా గ్రూపు వారి ఇనార్బిట్ మాల్ తీసుకురావడం జరిగిందని తద్వారా సుమారు 15వేల మందికి ఉపాధి దొరకనుందని ఆయన అన్నారు. కావున ఈఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ ఛైర్మన్ డైరెక్టర్లు పార్టీ శ్రేణులు 14వ వార్డు సీనియర్ నాయకులు సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జెండాలు వేరైనా ... అజెండా ఒక్కటే



విశాఖపట్నం,మే 3 ప్రభాతవార్త:

రానున్న సార్వత్రిక ఎన్నికలో్ల ప్రజాస్వామ్యం గెలవాలని, రాక్షసపాలన పోవాలని తెలుగుదేశం పార్టీనాయకులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శు క్రవారం నగరంలో స్వర్ణాంధ్ర సాకార యాత్రను బాలకృష్ణ చేపట్టారు. ముందుగా ఆయన విశాఖతూర్పు పరిధిలో జాలారిపేట నుండి రోడ్ షో మొదలు పెట్టారు. డైరీ ఫార్మ్ కూడలి ,చిన్నగదులు మీదుగా కంచరపాలెం చేరుకున్నారు. అక్కడ బహిరంగ సభను నిర్వహించారు. అనంతరం ఆయన గోపాలపట్నం రోడ్ షో నిర్వహిస్తూ కొత్తవలస లో గల శృంగవరపు కోట లో బహిరంగ సభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు అంటే శుభమని అటువంటి పసుపు ఒక ప్రభజనమని ఆపసుపుని చూస్తే సైకోలకు బయం పుడుతుందని ఆయన తెలిపారు. టీడీపీ ఆవిర్భావం నుండి ఎన్‌టీఆర్ అంటే ఒక ప్రభజనం అని ఎన్‌టీఆర్ యువతరంకు ఒక ఆదర్శమని నేను తెలుగువాడినని ఒక దమ్ముదైర్యంతో ప్రతీ ఒక్కరూ దైర్యంగా చెప్పుకొనేలా చేసిన వ్యక్తి ఎన్‌టీఆర్ అని తెలియజేశారు. అందువలనే అందరూ ఎన్‌టీఆర్‌ను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని ఆయనకు మరణంలేదని తెలిపారు. ఆనాడు టిడీపీ ని స్థాపించడం ద్వారా పేదలకు ఎన్‌టీఆర్ ప్రవేశపెట్టి న పథకాలు ఎంతోగానో ఉపయోగపడ్డాయని చెప్పారు. ఆడపడుచులందరికీ ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చారని ఆనాడు నదులును అనుసంధానం చేసి ఒక భగీరధునిగా నిలిచిన వ్యక్తి అని గుర్తుచేసుకున్నారు. తరువాత వచ్చిన నారా చంద్రబాబు నాయుడు పార్టీని తన భుజాన వేసుకొని రాష్ట్రంలో టీడీపీని గౌరవాన్ని కాపాడారని మహిళా సాధికారత కోసం ఎంతో కష్టపడ్డారని చెప్పారు. తెలుగు దేశం పిలుస్తూంది రా..కదలిరా అని నినాదంతో ప్రజలముందుకు వెళ్ళిన ఎన్‌టీఆర్ ప్రతీ అడుగులో చంద్రబాబు ఉండి మంచి విజన్ ఉన్నా నాయకుడిగా ఎదిగారని చెప్పారు. మూడు పార్టీలు కలసి ఒక కూటమిగా ఏర్పడి సైకోపాలనను తరమి కొట్టేందుకు బయలుదేరాయని వాటికి ఓటర్లు అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు, మూడు పార్టీలు జండాలు వేరైనా అజెండా ఒక్కటే అని రాష్టని ముందుకు నడిపేవ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధి ప్రజలు మరచిపోలేరని ఏనాయకుడైనా ఆయన గురించి మాట్లాడుకుంటారని తెలిపారు. రాష్ట్రం విడిపోయన తరువాత కూర్చోడానికి కుర్చికూడా లేని సమయం ,లోటుబడ్జెట్ లో ఉన్నప్పుడు అంతా తానై రాష్ట్రాన్ని కాపాడిన వ్యక్తి చంద్రబాబు అని తెలిపారు. ఒక ఛాన్స్ అని కోడికత్తి, గొడ్డలిపోటు, గులకరాయి డ్రామాలు ప్రజలు గమనిస్తూన్నారని ఆయన తెలిపారు. సిద్ధం అని చెప్పుకుంటున్న జగన్ దేనికి సిద్ధమని తిరిగి ప్రజలను మోసంచేయటానికా, భూములు దోచుకోవటానికా , దాడులు చేయటానికా అని ప్రశ్నించారు. సారా దుఖానాలు ప్రభుత్వంలో తీసుకొనివచ్చి నాసిరకం మద్యం అమ్మి ప్రజల ఆరోగ్యంతో చెలగాటాలాడుతూ లక్షలకోట్లు దోచుకుంటున్నా వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. రుషికొండ ,సిబిసిఎన్ భూములతోపాటు అనేక భూములను వైసీపీ నాయకులు అడ్డగోలుగా దోచుకున్నారని , ఎంపీగా ఎంవీవీ సత్యనారాయణ దోచేసిన భూములలో బహులంతస్తూలు కట్టి వ్యాపారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఆస్తులను తాకట్టుపెట్టిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఆయన తెలిపారు. రైల్వేజోన్, ప్రత్యేక హోదా తీసుకొని వస్తానని చెప్పి ప్రజలనుమోసం చేశారని అప్పులు తీసుకొస్తేగాని ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వని పరిస్థి వచ్చిందని ఆయన తెలియజేశారు. ప్రతీ ఒక్కరిపై మూడు,నాలుగు లక్షలరూపాయలు అప్పు ఉందని ప్రజల భూముల పాస్ పుస్తకాలపై ఆయన బొమ్మ ఎమిటని అడిగారు. మీ ఆస్తులు పేపర్లు ప్రభుత్వం వద్ద పెట్టుకొని ఏమి చేస్తారని ఆకాయిగితాలతో తిరిగి అప్పులు తీసుకొని వస్తారా అని ప్రశ్నించారు.కొండలు నేలమట్టం చేశారని , రాష్ట్రాన్ని కూడా అమ్మేస్తారని అటువంటి జగన్‌కు బుద్ధి చెప్పా నామరూపాలు లేకుండా చేయ్యాలని తెలిపారు. అభివృద్ధి కావాలా అవకాశ రాజకీయాలు కావాలని , అభివృద్ధి కావాలా చీకటిరాజ్యం కావాల అని ఆయన ఓటర్లును ప్రశ్నించారు. ఈ కూటమిని ఎదుర్కొనే శక్తి ఎవరికీ లేదని ఈ కూటమి ఒక ఉప్పెన్నని మీకు ఎదురొచ్చినా మీకే నష్టమని , వీకు కూటమి ఎదురోచినా మీకే నష్టం అని ఆయన తెలిపారు. చరిత్ర సృష్టించడం తెలునని తరగ వ్రాయడం కూడా చేయగలమని డైలాక్ చెప్పారు. ఈ ప్రజాస్వామ్యంలో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని అటువంటి ఓటును అగౌరపరచవద్దని ఆయన కోరారు. ఓటును దుర్వినియోగం చేస్తే ప్రజాస్వామ్యంను హత్యచేసినట్లే అని ఇంత ఉత్సహం తో ఉన్న ప్రజలు ఓట్లు రూపంలో తమ ఉత్సహం చూపించాలని సూచించారు. విజన్‌ఉన్న మంచి నాయకుడు చంద్రబాబుఅని అటువంటి నాయకుడు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో అవసరమని చెప్పారు. విశాఖ లోక్‌సభ అభ్యర్థి శ్రీభరత్ మాట్లాడుతూ బాలయ్యమనస్సు, ఆయనకూడా బంగారమని అన్‌స్టాపబుల్ చూసాకా అయనఅంటే ప్రతీ ఒక్కరికీ అర్థమైందని తెలిపారు. హిందూపురంలో ఆయనను ఓడించడానికి ఎన్నో పన్నాగాలు పన్నేరని మూడోసారి కూడా జగన్‌కుట్రలు మనిషిని కూడామర్చారని ఆయన తెలిపారు. బాలకృష్ణ ఏమనుకుంటారో అదే చేస్తారని 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో ఎన్నో ఉద్యోగాలు రావడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగలు కూడా ఆనందంగా ఉండేవారని తెలిపారు. అటువంటి ప్రభుత్వం తిరిగి రావాలని అందుకు అందరూ కూటమి కి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఉత్తర నియోజవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ వైసీపీ ఆధ్వర్యంలో రాక్షస పాలన ,దుర్మార్గపు పాలన జరుగుతుందని ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే ఉత్తరాంధ్రను రౌలు వచ్చి నాశనం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హుద్ హుద్ వచ్చినప్పుడు సీఎంగా చంద్రబాబు హోదాలో ఉండి కూడా 10 రోజులు విశాఖలోనే ఉండి వారం రోజుల్లో ప్రజలు రోడ్డుపైకి వచ్చినట్లు చేసిన మహా వ్యక్తి చంద్రబాబని ఆయన గుర్తు చేసుకున్నారు. అటువంటి చంద్రబాబు విశాఖ వస్తే టమాటాలు, గుడ్లు తో విమానాశ్రయంలో దాడిచేసిన వ్యక్తి, పవన్‌కళ్యాణ్ నగరానికి వస్తే ఆయనను అడ్డుకున్న వ్యక్తి ఇప్పుడు ఉత్తరనియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీచేస్తున్నా కెకెరాజు అని అటువంటి వారికి ఓటు వేసి ఉత్తరాంధ్రప్రశాంతతను పాడుచెయ్యవద్దని ఆయన తెలిపారు. ఎంపీ శ్రీభరత్ పోటీలో ఉన్నారని ఉత్తరంలో తాను పోటీలో ఉన్నానని పశ్చిమంలో గణబాబు పోటీ చేస్తున్నారని అందరూ తమకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. పశ్చిమనియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి, తూర్పునియోజవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తోపాటు టీడీపీ ,బీజేపీ,జనసేన నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## వైసీపీలో చేరిన ప్రసాదుల సత్యనారాయణ

నక్కపల్లి, మే3, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మండలంలోని పెద్దదొడ్డిగల్లు శివారు సీతంపాలెం గ్రామానికి చెందిన ప్రసాదులు సత్యనారాయణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, మండల అధ్యక్షులు గొర్ల నాగ అప్పలరాజు, విజయలక్ష్మి సమక్షంలో అభ్యర్థి కంబాల జోకులు పార్టీ కండువేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, పార్టీ నాయకులు యలమంచిలి తాతబాబు, గొర్ల బాబురావు, ఎంపీటీసీ గొర్లదుర్గ, బాబ్జి శ్రీను తదితరులు ఉన్నారు.

## గెలుపు మనదే అంటూ మహిళలు వీసం నుదుట తిలకం..

నక్కపల్లి, మే 3, ప్రభాతవార్త



పేట అసెంబ్లీ నియోజకవర్గానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న కంబాల జోగులు విజయం ఖాయమని, మీ కష్టం ఫలిస్తుంది అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు మర్చిపోమని ప్రచారంలో జోగులతోపాటు ముందడుగులు వేస్తున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నుదుట మహిళలు తిలకం దిద్ది హారతి ఇస్తున్నారు. మహిళలు చూపిస్తున్న ఆదరణకు తప్పనిసరిగా రుణం తీర్చుకుంటామని రామకృష్ణ భరోసా కల్పించారు.

## పెన్షన్ దారులకు పలు ఏర్పాట్లు..

నక్కపల్లి, మే 3, ప్రభాతవార్త



వేసవిని దృష్టిలో ఉంచుకొని పింఛన్ తీసుకునే వారికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కాకుండా ఉండాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ సీఈఓల ఆదేశారు మేరకు ఎండిఓ వి.శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఈవోపీఆర్డి సత్యనారాయణల ఆధ్వర్యంలో ఆయా బ్యాంకుల వద్ద ముందస్తుగా ఈవో పివిపి రాజశేఖర్ పలు ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి వృద్ధులకు, దివ్యాంగులకు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. నక్కపల్లి పట్టణంలో ఐటిబి స్టేట్ బ్యాంక్‌ల వద్ద ఈ చర్యలు చేపట్టారు. సీనియర్ అసిస్టెంట్ కుమార్‌స్వామి వైద్య సిబ్బంది ఝాన్సీ తదితరులు ఉన్నారు.

## నర్సీపట్నంలో వైసిపికి పెద్ద షాక్ తగిలింది

### నర్సీపట్నంలో వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కని పరిస్థితి నెలకొంటుంది

నర్సీపట్నం, మే3, ప్రభాతవార్త

మాకు ఏదైనా న్యాయం జరుగుతుందంటే అది అయ్యన్న, చంద్రబాబుతోనే సాధ్యం అంటూ దాదాపు 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నర్సీపట్నంలోని పెద్ద బొడ్డేపల్లి జయంతి కాలనీ, మాదిగ పేటలో వైసీపీ పార్టీకి భారీ షాక్ తగిలింది. దాదాపు 50 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. వారిలో మాంజేటి చిన్నబ్బాయి, తాతపూడి రాజు, మోర్తా సత్యనారాయణమూర్తి, పెద్దపూడి ఎర్రినమ్మ, పెద్దపూడి నాగేశ్వరరావు, ఎత్తులు తాతాజీ, ఎత్తులు తాత బ్బాయి, మాంజేటి రమణ, మాంజేటి అప్పారావు, మాంజేటి సూర్య, గోరంట్ల కుమారి, కోడి నూకరాజు తో పాటుగా మరో 50 కుటుంబాలు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల పద్మావతి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, గత ఐదేళ్ల ఈ అరాచక ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి మాట నిలుపుకోకుండా తమను మోసం చేశారని తమకు ఇచ్చిన హామీలైన కమ్యూనిటీ హాల్ రోడ్లు కూడా వెయ్యలేనటువంటి పరిస్థితి నెలకొందని తెలియజేయగా, వారందరికీ హామీ ఇస్తూ చింతకాయల విజయ్ పార్టీ అధికారంలోకి వచ్చిన 200 రోజులలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తామని, దీనితో పాటుగా వారి పిల్లలు చదువుకుంటే వారి చదువుకు కూడా తగినటువంటి ప్రోత్సాహం చేస్తామని, ఆ గ్రామానికి కావలసిన రోడ్లు, కొళాయిలు మరియు ఆగిపోయినటువంటి ఎస్సీ కార్పొరేషన్ లోన్లు అన్నింటిని పునః ప్రారంభం చేసి వారందరికీ తోడుగా నిలుస్తానని విజయ్ తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన డీసీసీ అధ్యక్షుడు సింహాచలం

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

మన్యం పార్వతి పురం జిల్లా డీసీసీ అధ్యక్షుడు నిమ్మక సింహాచలం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు పంపారు. బీజేపీలో ప్రధాన మంత్రి మోడి సంక్షేమ విధానాలు నచ్చి బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. మన్యం జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి గడ్కరీ, బీజేపీ అరకు కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత సమక్షంలో సింహాచలం బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గడ్కరీ సింహాచలం మెడలో బీజేపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అరకు పార్లమెంట్ బీజేపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత గెలుపు కృషి చేస్తానని సింహాచలం చెప్పారు.

## నేడు యలమంచిలి పట్టణంలో బాలకృష్ణ పర్యటన

యలమంచిలి, మే3, ప్రభాతవార్త

ఎలమంచిలి అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ జనసేన భాజపా ఉమ్మడి కూటమి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌కు మద్దతుగా ప్రచారం కోసం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటిస్తున్నారు. యలమంచిలి పట్టణంలో స్వర్ణాంధ్ర సహకార యాత్ర పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు యలమంచిలి పట్టణంలో గల కూరగాయల మార్కెట్ సెంటర్ వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం కుటుంబ సభ్యులు జనసేన పార్టీ బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు ప్రజలు పాల్గొనాలని కోరారు.

## తంతడిలో కూటమి ఎన్నికల ప్రచారం

యలమంచిలి, మే3, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గ అచ్యుతాపురం మండలం తంతడి, రాజన్నపాలెం దోసురు, మదుతురు, గ్రామాలలో కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్, పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ సోదరుడు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ సుందరపు విజయకుమార్‌కు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఎన్నికల ప్రచారంలో సుందరపు విజయకుమార్ మీకు నేను అండగా ఉంటానని నాకు ఓటు వేసి గెలిపించండి మీ బాధ్యతలు నేను నిర్వహిస్తానని హామీ ఇస్తున్నారు. ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు ప్రజలకు ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని గాజు గ్లాస్ పై గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ పోటీ చేస్తున్నారని కమలం గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు తెలిపారు. మీ ఓటు మీ గ్రామానికి అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని ప్రతి ఒక్కరూ ఆలోచించి కచ్చితంగా తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్‌ను గెలిపిస్తే రానున్న రోజుల్లో కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ అభ్యర్థి, రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పెద్దదొడ్డిగల్లు మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు ముస్లిం పెద్దల సమక్షంలో నిర్వహించిన దృశ్యం. వారితోపాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, ఎలమంచిలి తాతబాబు తదితరులు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ప్రచారంలో దూసుకు పోతున్న సుందరపు విజయ్

యలమంచిలి, మే 3, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడటంతో ప్రధాన పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే జనసేన అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ తన ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రచారం చేస్తున్నారు. మధ్య సమయంలో పార్టీ ముఖ్య నాయకులతో కార్యకర్తలతో ఎన్నికల సమీక్ష చేసుకుంటున్నారు. రాబోయే కొద్ది రోజుల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికే జనసేన తరఫున జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ పర్యటనతో క్యాడర్కు నాయకులకు మరింత జోష్ పెరిగింది. పవన్ కళ్యాణ్ పర్యటన వల్ల యలమంచిలి నియోజకవర్గంలోని మార్పులు చేసుకుంటూ ఉన్నాయని సూచనలు కనిపిస్తున్నాయి రాబోయే రోజుల్లో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థన సుందరపు విజయకుమార్ ప్రచారంలోనే ముందంజలో ఉన్నారు. త్వరలోనే యలమంచిలి పట్టణంలోని నందమూరి బాలకృష్ణ రోడ్ షోను కూడా నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బీజేపీ నాయకులు కార్యకర్తలు ఒకే తాటిపైకి రావడంతో సుందరపు విజయకుమార్ విజయం దిశగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పూర్తిస్థాయిలో సుందరపు విజయకుమార్‌కు మద్దతు తెలపడంతో మరింత విజయవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గతంతో పోలిస్తే ఎన్నికల ప్రకటన తేదీ నుండి నేటి వరకు యలమంచిలి నియోజకవర్గంలో చాలా మార్పులు చేసుకున్నాయి సొంత పార్టీ నుండే వైసీపీ పార్టీని విడి జనసేన తెలుగుదేశం పార్టీలోకి నాయకులు వలసలు పెరుగుతున్నాయి. కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు గెలిపే ముఖ్యంగా కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజల్లో మమేకమవుతున్నారు సుందరపువిజయకుమార్ నిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు. సుందర విజయకుమార్‌కు గతం కంటే ఇప్పుడు ప్రజల్లో అభిమానం ఏర్పడింది ప్రతి ఒక్కరు ఒక్కసారి అవకాశం ఇస్తే బాగుంటుందనే ఆలోచనలో ఉన్నారు. మరి రానున్న రోజుల్లో ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్నది ప్రజల మీద ఆధారపడతాయని అదే ప్రజలు సుందర విజయకుమార్ పై అభిమానం చూడడంతో విజయానికి దగ్గరలోనే ఉన్నట్లు కార్యకర్తలు నాయకులు అనుకుంటున్నారు. పది రోజుల్లో రాజకీయ సమీకరణాలు సుందరపు వైపు మొగ్గు చూపేలా ప్రజల నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## యాదవుల సమస్యలు పరిష్కరిస్తా..

### అచ్యుతాపురంలో యాదవుల ఆత్మీయ సమావేశంలో అనకాపల్లి కూటమి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ హామీ

యలమంచిలి, మే3, ప్రభాతవార్త

యాదవుల సమస్యల పరిష్కారానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అనకాపల్లి పార్లమెంటు బిజెపి ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ హామీ ఇచ్చారు. శుక్రవారం అచ్యుతాపురంలో ఓ ఫంక్షన్ హాల్‌లో యాదవుల ఆత్మీయ సమావేశం, యలమంచిలి నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి సుందరపు విజయకుమార్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దూలి రంగ నాయకులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎం రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఒక చేత్తో ఇస్తూ.. మరో చేతితో లాగేసుకోవడం జగన్ ప్రభుత్వానికి అలవాటైపోయింది విమర్శించారు. పార్లమెంట్‌కు తనను,యలమంచిలి అసెంబ్లీకి సుందరపు విజయకుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సభాధ్యక్షులు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ సీఎం రమేష్ వంటి కేంద్రంలో పలుకుబడి కలిగిన వ్యక్తి విజయంతో బాటు, తమ విజయం కూడా సిద్ధిస్తే అనకాపల్లితో బాటు ఆ పరిధిలో ఉన్న అన్నిప్రాంతాలు కూడా అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రమేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బర్నికాన బాబురావు, శ్రీనివాస్ యాదవ్, సింహాచలం, కొయ్య శ్రీనివాసరావు, మ్నెల్లి వెంకునాయుడు, చొప్పారమణ తదితరులు పాల్గొన్నారు.

## బండారుకు మళ్లీ సన్ స్ట్రోక్

### ఇకపై మాడుగులలో దందాలు -కలిసిరాని తమ్ముళ్లు -అనురాధకు పెరుగుతున్న విజయావకాశాలు

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గంలో మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తికి ఎదురుగాలి వీస్తుంది. ఈ నియోజకవర్గంలో ముగ్గురు అగ్ర నాయకులు ఉండగా పెందుర్తి నుంచి దిగుమతి చేసుకున్న బండారు పై పార్టీ శ్రేణులతో పాటు స్థానికులు కూడా విముఖత చూపుతున్నారు. పార్టీ అధిష్టానం ముందు పైలా ప్రసాదరావు కు టిక్కెట్ ఇచ్చింది. ప్రచారాలు కూడా మొదలైపోయాయి. గవిరెడ్డి రామానాయుడు గట్టిగా వ్యతిరేకించడంతో అధిష్టానం బండారును బరిలోకి దించింది. దీంతో పైలా ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగేందుకు నామినేషన్ దాఖలు చేశారు. చివరకు అధిష్టానం జోక్యంతో వ్యవహారం తాత్కాలికంగా సద్దుమణిగింది. అయితే అధిష్టానం నిర్ణయాన్ని కేడర్ తప్పు పడుతుంది. పైలా ప్రసాదరావును గవిరెడ్డి రామానాయుడులను అధిష్టానం రప్పించుకుని మాట్లాడి ఇద్దరిలో ఒకరికి కేటాయిస్తే బాగుండునని కేడర్ అభిప్రాయపడుతుంది. కేడర్ ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా బండారు ను తీసుకువచ్చి బలవంతంగా మా నెత్తిన రుద్దారని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెందుర్తి ఎమ్మెల్యేగా బండారును గెలిపిస్తే సూపర్ ఎమ్మెల్యేగా తనయుడు అప్పలనాయుడు చెలామణి కావడం, దందాలు సాగించడంపై అప్పట్లో విమర్శలు చెలరేగాయి. అలాగే రేవ్ పార్టీలో తనయుడు దొరికిపోవడం ఇవన్నీ బండారు ప్రతిష్ట ను మసకబారేలా చేసాయి. మాడుగులలో బండారును గెలిపిస్తే మళ్లీ అవే సీన్లు ఇక్కడ కూడా రిపీట్ అవుతాయని వైసీపీ నాయకులు ఎద్దేవా చేస్తున్నారు. బూడి ఇంటిపోరు గురించి బండారు మాట్లాడుతుండడం గురివింద గింజ సామెత గుర్తుకు వస్తుందని అంటున్నారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి తనయ అనురాధ ఎన్నికల్లో దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెడుతున్నారు. మరివైపు తెలుగు దేశం పార్టీలో ఒక వర్గం లోపాయికారీగా అనురాధకు మద్దతు ఇస్తుండడంతో విజయం దిశగా ఆమె సాగిపోతున్నారు.

## కూటమికి లాయర్ల మద్దతు

### లాయర్ల సమస్యలను పరిష్కరిస్తాం -ఫ్యామిలీ కోర్టు తరలింపుకు కృషి -బార్ అసోసియేషన్ సభ్యులకు హామీ -ఆత్మీయ సమావేశంలో కూటమి అభ్యర్థులు పల్లా, శ్రీ భరత్

గాజువాక, మే 3, ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న వేళ జనసేన,బీజేపీ,తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌తో కలిసి ప్రచారం హోరెత్తిస్తున్నారు. రోజువారీ ప్రచార కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గాజువాక బార్ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. గాజువాక కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాగంగా న్యాయవాదులు కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు ఎర్కొంటున్న సమస్యలు, కోర్టు ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పన, గాజువాకకు ఫ్యామిలీ కోర్టు తరలింపు ఆవశ్యకత, గాజువాక బార్ అసోసియేషన్ సొంత భవనం నిర్మాణం వంటి సమస్యలను నేతల దృష్టికి తీసుకొనివచ్చారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గాజువాకకు ఫ్యామిలీ కోర్టు తరలించే దిశగా చర్యలు చేపడతామని, అలాగే బార్ అసోసియేషన్ సొంతభవనం నిర్మించేందుకు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు వీలుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావును, ఎంపీ అభ్యర్థిగా తనను సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి వెన్నెల ఈశ్వరరావు, బిజెపి లీగల్ సెల్ సభ్యులు ఎంపీ రామారావు, జనసేన లీగల్ సభ్యులు కళావతి, టిడిపి లీగల్ సెల్ ఉపాధ్యక్షులు రొయ్య విశ్వనాథ్, భార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బి.మురళీకృష్ణరాజు, సీనియర్ న్యాయవాదులు జి.చిరంజీవి, ఒ.రత్నరాజు, ఎవి లెనిన్, పోతిన రాంబాబు, పి.రామారంజన్, డివి రామారావు, వేదమని తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల సంక్షేమానికి కృషి

### పల్లాను కలిసిన కబడ్డీ క్రీడాకారులు -తమను పట్టించుకునేవారు లేరని ఆవేదన -అండగా ఉంటామని పల్లా హామీ

గాజువాక, మే 3, ప్రభాతవార్త



తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు రోజు రోజుకు అన్నివర్గాల నుంచీ మద్దతు పెరుగుతోంది. ఇప్పటికే మేధావులు, విద్యావంతులు పల్లాకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించగా పలువురు క్రీడాకారులు సైతం తమ మద్దతును తెలియజేస్తున్నారు. అందులో బాగంగా శుక్రవారం సుమారు విశాఖజిల్లా కబడ్డీ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 18 క్లబ్ లకు చెందిన కబడ్డీ క్రీడాకారులు కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతును తెలియజేసారు. గాజువాకలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మొల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తమ సమస్యలను పల్లాకు వివరిస్తూ జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి, రాష్ట్రానికి పేరుప్రఖ్యాతులు తెచ్చిన క్రీడాకారులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నా తమను పట్టించుకునే నాధుడు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ సర్వనాశనం అయ్యాయని, రానున్న కూటమి ప్రభుత్వంలో క్రీడాకారుల అభ్యున్నతికోసం అన్నివిధాలుగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. క్రీడాకారులంతా కూటమి అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని గాజువాక ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా శ్రీ భరత్‌ను సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో 64వ వార్డు సమన్వయకర్త చోడిపిల్లి ముసలయ్య సీనియర్ క్రీడాకారులు బడి చిన్నారావు, బడి లక్ష్మయ్య, నూకరాజు, నమ్మి అప్పారావు, నంబారు పైడయ్య, నమ్మి సంతోష్ కుమార్, నమ్మి సింహాద్రి, రవి, తేజ, బాపూజీ, రాజశేఖర్, నరేష్, శంకర్, చందు, శ్రీను, మొల్లిపెంటారావు, మొల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారిపై గుండ్రబిల్లి గ్రామానికి చెందిన రైతు దాడి

యలమంచిలి, మే3, ప్రభాతవార్త

యలమంచిలి ఏఈగా విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అధికారి కనకరాజుపై శుక్రవారం గుండ్రుబిల్లి గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు వివరాల్లో వెళ్తే గుండ్రుబిల్లి గ్రామంలో వ్యవసాయ విద్యుత్ మీటర్ కోసం అక్కడ వ్యక్తి దరఖాస్తు చేసుకోగా శుక్రవారం ఉదయం విద్యుత్ శాఖ ఏఈ తన సిబ్బందితో గోండ్రుబిల్లి గ్రామంలో విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తుండగా పొలంలో గల రైతు వారి కుటుంబ సభ్యులు ఏఈ కళ్ళల్లో కారం చల్లడంతో తీవ్రంగా గాయపడగా వెంటనే సహచరు ఉద్యోగులు యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ సంఘటనపై విద్యుత్‌శాఖ ఏఈ కనకరాజు యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల తన విధులకు ఆటంకం కలిగించారని ముగ్గురుపై ఫిర్యాదు చేసినట్లు రూరల్ ఎస్సై సింహాచలం తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై గుండ్రబిల్లి గ్రామానికి చెందిన రైతులు సంప్రదించగా తాను కొన్ని సంవత్సరాలు క్రితం లక్షల ఖర్చు పెట్టి పొలంలో ట్రాన్స్‌ఫారం వేయించుకున్నానని దీని ద్వారా నా పొలం మీదుగా వేరే వాళ్ళకి ఎలా కనెక్షన్ ఇస్తారని ప్రశ్నించానని దీనిపైన వారు నాపై దాడి చేశారని తెలిపారు. తాను రైతన్నని తనకు న్యాయం చేయాలని కోరారు.

## ప్రధాని సభకు సమాయత్తం కావాలి : కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, మే 3,ప్రభాతవార్త



ఈనెల 7న అనకాపల్లిలో ప్రధాని నరేంద్ర మోదీ, తెదేపా, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు పాల్గొనే ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈమేరకు పాత గాజువాక పంతులు మేడ పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించనున్నారని తెలిపారు. రాష్ట్రంలో కూడా కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీ తో గెలుస్తారని అన్నారు. అనకాపల్లి సభకు గాజువాక ప్రాంతం నుంచి సుమారు పది వేల మంది వెళ్లనున్నారని,ఇందుకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో తెదేపా, జనసేన పార్టీలను ఎన్డీయేలోకి ఆహ్వానించారని తెలిపారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులు విజయం సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కో కన్వీనర్ సోంబాబు, గూటూరు శంకరరావు,బాటా శ్రీనివాస్, శశిధరన్ పిళ్లై, నాగేశ్వరరావు, అప్పారావు, బొండా ఎల్లాజీ, పావని, శ్రీదేవి, ఈశ్వరరావు, మాదవి, గీతాసింగ్, కిలాని ముసలయ్య, తాతారావు, అప్పలరాజు, గరికిన పైడిరాజు, దిలీప్, శర్మ, సత్తిబాబు, నాయుడు, సురేష్, అనిత, సోమశేఖర్, సిరసపల్లి సత్యనారాయణ, కరణం వెంకటరావు పాల్గొన్నారు.

## 66వ వార్డ్ కైలాష్ నగర్‌లో పల్లా సతీమణి లావణ్య ఇంటింట ప్రచారం

గాజువాక, మే 3,ప్రభాతవార్త



జనసేన, బీజేపీ, తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు సతీమణి లావణ్య శుక్రవారం ఇంటింట ప్రచారం చేపట్టారు. జీవీఎంసీ 66వార్డ్ బూత్ నెం 195 కైలాష్ నగర్‌లో ఆమె గడప గడపకు వెళ్లి ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి తెదేపా సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం అని అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును, విశాఖ పార్లమెంట్ కూటమి అభ్యర్థి శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. ఆమె వెంట వార్డ్ సీనియర్ నాయకులు, కాలనీ పెద్దలు తదితరులు ఉన్నారు.

అనుభవం ఉంది.. అభివృద్ధి చేస్తాను..

## నాకు అవకాశం కల్పించండి -వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంబాల జోగులు -ముస్లిం గ్రామాల్లో కంబాల జోగులకు విశేష ఆదరణ..

నక్కపల్లి, మే 3, ప్రభాతవార్త



మూడుసార్లు ఎమ్మెల్యేగా చేసిన అనుభవం పేద బడుగు బలహీన వర్గాలు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని ఆదరించండి మరింతగా పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని పాయకరావుపేట అసెంబ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంబాల జోగులు పలు గ్రామాల్లో చేపట్టిన ప్రచారాల్లో ప్రజలకు పిలుపునిస్తున్నారు. శుక్రవారం మండలంలోని ఉపమాక, ముస్లిం గ్రామమైన పెద్ద దొడ్డిగల్లు గ్రామ శివారు సీతంపాలెం గ్రామాల్లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ కొలనాటి బుజ్జి, పార్వతి, సిద్ధ బత్తుల నూక తాత, మాజీ సర్పంచ్ మనబాల తాతారావు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, ఎంపిటిసి దుర్గ, సర్పంచి గొర్ల నాగ అప్పలరాజు, విజయలక్ష్మి ముస్లిం పెద్దలు, సుభానులతోపాటు పలువురు పెద్దఎత్తున గ్రామాల్లో స్వాగతం పలికారు. మహిళలు ఎదుర్పడి కంబాల జోగులకు పువ్వుల వర్షం కురిపిస్తూ హారతులు పడుతూ ఇంటింటికి తీసుకువెళ్లారు. ప్రతి ఇంటికి వెళ్లిన కంబాల జోగులు ముఖ్యమంత్రి చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు తెలియజేస్తూ మాట ఇస్తే తప్పని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అందుకే జగన్మోహన్ రెడ్డిని, ప్రతి ఒక్కరు నమ్ముతున్నారని, ఎన్ని మేనిఫెస్టోలో పెట్టిన చంద్రబాబుని ఉమ్మడి భాగస్వామి పక్షాలను ప్రజలు నమ్మరని చెబుతూ ప్రచారం కొనసాగించారు. ఇంటింటికి వెళ్ళేటప్పుడు ప్రజలను చూస్తున్న ఆదరణ చూసి కంబాల జోగులు సంతోష్ వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పలుచోట్ల మాట్లాడుతూ ముస్లిముల కు పెద్దపేట వేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తప్ప మరి ఎవరికి సాధ్యం కాలేదని అందుకే ముస్లింలు జగన్ పక్షాన ఉన్నారని అన్నారు. ఇది ఇలా ఉండగా గురువారం నెల్లిపూడి, గునుపూడి, డిఎల్ పురం గ్రామాల్లో కంబాల జోగులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లోడగల చంద్రరావు, అయినంపూడి సురేష్ రాజు, కొలుకులూరి సురేష్ వర్మ, కురందాసు నానాజీల నాయకత్వంలో ఇంటింటికి జోగులను తీసుకెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిపించాలని ఆయనతోపాటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బూడి ముత్యాల నాయుడును ఫ్యాన్ గుర్తుపై రెండు చోట్ల ఓటు వేసి గెలిపించాలని వారికి తెలిపారు. కంబాల జోగులు వృద్ధ మహిళలను ఘనంగా సత్కరించారు. జడ్పిటిసి గోసలకాసులమ్మ, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పొడగట్ల పాపారావు, గంటా తిరుపతిరావు, గొర్ల బాబురావు తదితరులు ఉన్నారు.

## ఎన్డీయే అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత కూటమి అభ్యర్థులు గెలుపు ఖాయం

### పెదవలస వారపు సంతలో విస్తృత ప్రచారం : బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక

పాడేరు(చింతపల్లి) మే3,ప్రభాతవార్త



ఎన్డీఏ కూటమి అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత, కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయం అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆరకు పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రవికుమార్ పెనుమాక అన్నారు. శుక్రవారం జీకే వీధి మండలం పెదవలస వారపు సంతలో బీజేపీ జనసేన టీడీపి కూటమి అభ్యర్థులుకు మద్దతుగా సంతలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, లకే స్వాతితో కలసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, విద్యుత్ చార్జీల పెంపు, చెత్త పన్ను బస్ చార్జీలు పెంపు వంటివి రాష్ట్రంలో ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు వైసీపీ ప్రభుత్వం పై అని ఎన్డీయే కూటమి తప్పక విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని కూటమి ప్రభుత్వం వస్తే ఎన్డీఏ మేనిఫెస్టోలో స్పెషల్ డిఎస్పీ మొదటి సంతకం చేస్తారని, నిరుద్యోగులకు రూ.3వేల నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం, దివ్యఅంగులకు రూ.6వేల పింఛన్, వృద్ధులకి రూ.4వేల పింఛన్, ప్రతీ గృహిణికి నెలకు రూ.1500, అదేవిధంగా ప్రతీ చదువుకునే విద్యార్థులకు ఏడాదికి రూ.15 వేలు, ఎంతమంది ఉన్నా ఇస్తారని రైతులకు రూ.20 ఇవ్వనుందని 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నారుని ప్రతీ గ్రామ వాలింటర్‌కు రూ.10వేలు ఇస్తారని, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు ఇస్తామని తెలిపారు ఇది ఉమ్మడి మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను అమలు చేస్తారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి చెయ్యాలి అనుకుంటే ఎన్డీయే కూటమి అభ్యర్థులను కమలం గుర్తుకు, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దుక్కిరి ప్రభాకర్, జిల్లా బీజేపీ గిరిజన మోర్చా జోనల్ ఇన్‌చార్జి లకే భాస్కర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్ల చిరంజీవి దులపల్లి సుజీవ్ కుమార్, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రమణ తదితరులు వారపు సంతలో ప్రచారం నిర్వహించారు.



86వ వార్డు రాసాలమ్మ కాలనీలో ప్రచారంలో భాగంగా పాల్గొన్న విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు. విశాఖపట్నం ప్రభాతవార్త

emtpy file:Layout 1 1/1/02 6:23 AM Page 1






# తెలంగాణపై దృష్టిపెట్టిన బిజెపి అగ్రనాయకత్వం

హైదరాబాద్, మే 3 ప్రభాతవార్త: తెలంగాణలో ఎక్కువ పార్లమెంటుస్థానాలను గెలిచేందుకు బిజెపి అగ్రనాయకత్వం దృష్టిసారించింది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు క్షేత్ర స్థాయిలో కసరత్తు ముమ్మరం చేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు కేంద్రహోంమంత్రి అమిత్ షాలు పర్యటనలు కొనసాగిస్తున్నారు. ఇద్దరు అగ్రనేతలు వారం ఒక్కసారైనా రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని లోకసభ సెగ్మెంట్‌లలో విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రం నుంచి 10 స్థానాలను గెలవడమే లక్ష్యంగా ప్రణాళిక చేస్తున్నారు. రాష్ట్ర నేతలతో పాటు కేంద్రమంత్రులు, ఇతర రాష్ట్రా ల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు పాల్గొంటున్నారు. దీనికి తోడు ప్రధానమంత్రి కూడా ప్రత్యేకంగా రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో పర్యటన కంటే కూడా ఎక్కువగా ప్రధాని పర్యటనలు చేస్తున్నారు. ప్రధాని తన పర్యటనలో ప్రజలను ఉత్సాహపరచడంతో పాటు నేతల్లో జోష్ నింపుతున్నారు. ఇప్పటికే పలుసార్లు రాష్ట్రంలో పర్యటనలు చేస్తూ బహిరంగ సభలు, రోడ్ షోల లో పాల్గొంటున్నారు. రాష్ట్రంలో అన్ని పార్లమెంటు సెగ్మెంట్‌ల లో బిజెపి జాతీయ నాయకత్వం పూర్తిస్థాయిలో దృష్టిసారించింది. అందులో భాగంగానే ప్రతి ఒక్క ఓటు కీలకం అని, అన్ని ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి, ఓటర్లనుతమవైపు తిప్పుకునేందుకు కృషి చేయాలంటూ నేతలకు సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్ర నేతలకు దిశానిర్దేషనం చేస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల పెరిగిన ఓటు బ్యాంకు ఆధారంగా చేసుకుని, దానిప్రకారం పక్కా ప్రణాళికతో ముందుకువెళ్తున్నారు. ఓటుబ్యాంకు తక్కువగా ఉన్న పలు ప్రాంతాలలో దృష్టిసారించడంతో పాటు ఆ ప్రాంతాలలో ఇంచార్జ్‌లను నియమించారు. క్షేత్రస్థాయి నుంచి ప్రచారాలను ముమ్మరం చేయాలంటూ జాతీయ నాయకత్వం ఎప్పటికప్పుడు సూచనలు చేస్తుంది. తెలంగాణ నుంచి 10స్థానాలను గెలుపే లక్ష్యంగా బిజెపి ముందుకు వెళ్తుంది. రాష్ట్రంలో ఉన్న 17 స్థానాలలో కనీసం 10 స్థానాలను టార్గెట్ పెట్టుకున్నారు. సర్వేలు, అంతర్గత సర్వేల ప్రకారం ఆరు లోకసభ సెగ్మెంట్‌లు సులువుగా గెలు స్తామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. కొంతమేర శ్రమిస్తే మరోరెండు, మరింత కష్టపడితే మరో రెండుస్థానాలు గెలిచే అవకాశాలు ఉన్నాయంటూ సర్వే నివేదికలు వస్తున్నాయి. ఈ క్రమంలో నేతలు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలంటూ అగ్ర నాయకత్వం ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తూనేఉన్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలలో ఉన్న బిజెపి నేతలు, ఆర్‌ఎస్‌ఎస్ నేతలను ఈ ప్రాంతాలలో పర్యటలను చేయిస్తున్నారు. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు క్షేత్రస్థాయిలోశ్రమిస్తున్నారు. అంతేకాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటన కంటే ముందు, పర్యటన తరువాత పరిస్థితులు మారుతున్నాయి. ఎక్కువశాతం ఓటర్లను ఆకట్టుకుంటూ మోడీ పర్యటన సాగుతుంది. కేంద్రంలో బిజెపిప్రభుత్వం వస్తే ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వివరిస్తున్నారు. ఏప్రిల్ 30న రాష్ట్రంలో జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని అల్లాదుర్గ్‌లో నిర్వహించిన మోడీ సభ విజయవంతం అయింది. ఈ బహిరంగ సభ విజయవంతం కావడంతో, మరో రెండుసభలు నిర్వహించేందుకు బిజెపి నేతలు ప్రణాళికసిద్ధం చేశారు. అందులో భాగంగానే మే 8, 10తేదీలలో రెండురోజుల పాటు బహిరంగసభలు నిర్వహించనున్నారు. మే 8వ తేదీన వేములవాడలో, మే 10వ తేదీన హైదరాబాద్ ఎల్‌బిస్టేడియంలో బహిరంగ సభలలో పాల్గొనున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. జహీరాబాద్ ఎంపి అభ్యర్థిగా బిబి పాటిల్‌ను, మెదక్ ఎంపిఅభ్యర్థిగా రఘునందన్‌రావును గెలిపించాలని మోడీ కోరడంతో పాటు ఈ ప్రాంతానికి సంబంధించి కేంద్రంలోని తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించ డంపై ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. ఈ బహిరంగ సభ ఊహించిన దాని కంటే కూడాసక్సెస్ కావడంతో పాటునేతలు, కార్యకర్తల్లో జోష్‌నింపింది. దీంతో మరోరెండు నియోజకవర్గాలలో ఈ సభలను నిర్వహించేందుకు ప్లాన్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ మరోసారి 8, 10తేదీలలో రాష్ట్రానికి వస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో మరోసారి పర్యటించనున్నారు. బుధవారం హైదరాబాద్ రోడ్‌షోలో పాల్గొన్న అమిత్ షా మరోసారి ఈనెల 5వతేదీన పర్యటించనున్నారు. మూడు నియోజకవర్గాలలో పర్యటనలు ఖరారుఅయ్యాయి. ఆదిలాబాద్, నిజామాబాద్,మల్కాజిరిగి పార్లమెంటు నియోజకవర్గాలపరిధిలో పర్యటించనున్నారు. ఉదయం11.30 గంటలకు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సిర్పూర్ కాగజ్‌నగర్‌లో బహిరంగ సభ, మధ్యాహం1.30గంటలకు నిజామాబాదులో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం సాయంత్రం 4గంటలకు మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో జరగనున్న బహిరంగ సభలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోఅమిత్‌షా పాల్గొని ప్రసంగించనున్నారు. అదేవిధంగా ఈనెల 6వ తేదీన జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్‌నడ్డా ఉదయం 11గంటలకు పెద్దపల్లిలో, మధ్యాహ్నం 1గంటలకు భువనగిరిలో 3.30గంటలకు నల్గొండలో జరగనున్న బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరై ప్రచారంలో పాల్గొంటారు.







# విలక్షణ రాజకీయ నేపథ్యం గిద్దలూరు

(ప్రభాతవార్త / గిద్దలూరు టౌన్)

గిద్దలూరు నియోజకవర్గ చారిత్రక, పురావస్తు నేపధ్యాల్లో ఎంతో విశిష్టతను సంతరించుకుంది. ఈనియోజకవర్గం పచ్చదనం పరువళ్ళ నడుమ నల్లమల అడవికి సమీపంలో ఆహ్లాద రకమైన వాతావరణంలో ఉంది. రాజుల చరిత్రకు ప్రత్యక్ష్య సాక్ష్యాలుగా పురావస్తు ఆలయాలు, అరుదైన శిల్పాలుఉన్నాయి. అంతేకాక మధ్యయుగం నాటి చరిత్రకు సాక్ష్యాధారాలు లభ్యం అయ్యాయి. స్వాతంత్రోధ్యమంలో సిపాయిల తిరుగుబాటుకు ముందే గిద్దలూరు ప్రాంతంలోని అడవిలో తెల్లదొరలను ఎదిరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి ధీరోదాత్తులు పోరాడిన పురిటిగడ్డ ఉద్యమాలకు స్ఫూర్తిని ఇస్తోంది. సిని, సంగీత, నిర్మాణ రంగ ప్రముఖులకు ఆలవాలంగా నిలిచింది. సినినటుడు రామకృష్ణ గిద్దలూరు ప్రాంతంవాడే. త్యాగరాజు స్వస్థలం అర్ధవీడు మండలం కాకర్ల గ్రామం. ఇంజనీరింగ్ ప్రముఖుడు మోక్షగుండం విశ్వేరయ్య పూర్వికులది బేస్తవారిపేట మండలం మోక్షగుండం. గిద్దలూరు పట్టణం నుండి పడమటివైపు కేవలం 10కి.మి దూరం వెళ్ళి నల్లమల అడవి అందచందాలను కనులారా వీక్షించవచ్చు.

**తొలుత తెల్ల దొరలను ఎదిరించింది ఇక్కడే:** భారతదేశాన్ని పరిపాలిస్తున్న ఆంగ్లేయులపై సిపాయిలు 1857లో తిరుగుబాటు చేయడానికి ముందే ఈ ప్రాంతంలో సాయుధ విప్లవ ఉద్యమాన్ని పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేపట్టాడు. కర్నూలు జిల్లా రూపనగుడి గ్రామంలో జన్మించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రప్రథమంగా ఆంగ్లేయులపై తిరుగుబాబు చేశాడు. ప్రధమ స్వాతంత్ర్య సంగ్రామానికి 10సంవత్సరాల ముందే ఆంగ్లేయులపై ఈ దాడి జరిగింది. దీనికి గిద్దలూరు ప్రాంతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నిర్మించిన శిధిలమైన కోటలు, బురుజులు, ఫిరంగులు నాటి చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. నేటికి గిద్దలూరు మండలంలోని కొత్తకోట గ్రామంలోని బురుజుపై నాటి ఫిరంగి దర్శనం ఇస్తోంది. గిద్దలూరులో తన సైన్యంతో ఉన్న కెప్టెన్ వాట్సన్‌పై 1846 జులై 23న పాలెగాడు నరసింహారెడ్డి దాడి చేశాడు. ప్రస్తుతం ఆ వీధిని నేడు కోటగడ్డ వీధిగా పిలుస్తున్నారు. అనంతరం నల్లమలకొండల్లో బ్రిటీష్‌సైన్యం గాలించి ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని పట్టుకొని 1847 ఫిబ్రవరి 22న కోట గుమ్మానికి ఉరితీసింది. బ్రిటీష్‌వారిని ఎదురొడ్డి పోరాడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తెగువపై నేటికి పల్లెల్లో జనపదాలు వినిపిస్తుంటాయి. 'అడుగడుగో నరసింహారెడ్డి వచ్చెరా... తెల్లవారి గుండెలను చీల్చెరా...' అంటూ ప్రజలు కీర్తించుకుంటారు. నాటి ఆ నాయకుని ఉద్యమ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

**గిద్దలూరు పూర్వనామం సిద్దలూరు :** గిద్దలూరును పూర్వం సిద్దలూరుగా వ్యవహరించేవారు. దాన్నే మనం ఇప్పుడు గిద్దలూరుగా పిలుస్తున్నాము. సగిలేరునది (స్వర్ణబాహు)కు వెంట వెలసిన శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి దేవాలయం ఎంతో ప్రాచీనమైంది. కాలజ్ఞానాన్ని వ్రాసిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేశయాటన చేస్తూ శ్రీ పాతాళ నాగేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. 1930లో కామ్మియడ్, బర్కెట్ అనే పురావస్తు శాస్త్రవేత్తలు గిద్దలూరు పరసర ప్రాంతాల్లో పాతరాతియుగం నాటి మానవులు నివసించినట్లు ఆధారాలు ఉన్నాయని గుర్తించారు. నాటి మానవులు రాతిపనిముట్లు వినియోగించినట్లు ఆధారాలను సేకరించారు. ప్రకాశం జిల్లా కేంద్రానికి 140 కి.మీ. దూరంలో నల్లమల అటవి ప్రాంతానికి చేరువలో ఉన్న గిద్దలూరు పట్టణం రాయలసీమ సంస్కృతీ సంప్రదాయలకు నెలవుగా విరాజిల్లుతోంది. చారిత్రకంగా, రాజకీయంగా జిల్లా లో గిద్దలూరు ప్రత్యేకతను సంతరించుకున్నది. 1950వ దశకం తరువాత గిద్దలూరు రాజకీయాల్లో తలపండిన రాజకీయవేత్తగా స్వర్గీయ పిడతల రంగారెడ్డి క్రియాశీలక భూమికను పోషించారు. పిసిసి అధ్యక్షునిగా, శాసనమండలి చైర్మన్‌గా, మంత్రిగా, స్పీకర్‌గా ఎన్నో పదవులను అలకంరించి వాటికి వన్నె తెచ్చారు. 20వ శతాబ్దం లోనే గిద్దలూరు నియోజవర్గంలో అన్నిగ్రామాలకు మౌలిక వసతులను కల్పించడంలో ఆయనకు ఆయనే సాటిగా నిలిచారు. రాజకీయాలను పార్టీలను కాసేపు పక్కన పెడితే పాల కునిగా రాజనీతిదక్షునిగా ఆయనను నేటి రాజకీయతరం ఆదర్శంగా తీసుకోవల్సిందే. గిద్దలూరు నియోజకవర్గం కమూనిస్టు రాజకీయాలకు కూడా ఆలవాలంగా నిలిచింది. స్వర్గీయ పూలసుబ్బయ్య నాయకత్వంలో ఈప్రాంతంలో కమ్యూనిస్టు భావజాలంకలిగిన ఎందరో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాల్లో పాలుపంచుకున్నారు. అలాంటి వారిలో తుపాకుల బసవయ్య, బెల్లంకొండ వెంకటరంగయ్య వంటినాయకులు ఉన్నారు. 2014లో నియోజకవర్గ చరిత్రలో మొదటి సారిగా కొమరోలు మండలానికి చెందిన ముత్తుముల అశోక్‌రెడ్డి అతి పిన్న వయస్సులోనే వైఎస్సార్ సీపీ నుండి ఎమ్మెల్యేఅయ్యారు. వైకాపా వీడి టిడిపిలోచేరి అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. 2019 ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం రాష్ట్రస్థాయి గుర్తింపుతెచ్చుకుంది. 82 వేల రికార్డుస్థాయి మెజార్టీతో అన్నా రాంబాబు రాష్ట్రంలో రెండోస్థానంలో నిలిచారు. రికార్డుమెజార్టీ వచ్చినప్పటికీ వైకాపాఅధిష్టానం రాంబాబును మార్కాపురంనుండి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి గిద్దలూరు నుండి బరిలో నిలిపింది. ఎన్డీఏ కూటమితరపున టిడిపిఅభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి బరిలోఉన్నారు. ప్రధానంగా స్థానికుడినైన తనను తన హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోమారు ఆదరించాలని కోరుతూ ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసు కొని వెళ్తున్నారు. మరోమారు ఆదరిస్తేమరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అంటున్నారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుండి వైకాపా అభ్యర్థిగా బరిలో ఉన్న కేపి కొండారెడ్డి కుమారుడు కుందురు నాగార్జున రెడ్డితనకు ఓమారు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.





# వైఎస్ కంచుకోటకు 'బీటెక్' బీటలు వేసేనా..

(ప్రభాతవార్త / పులివెందుల)

వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల నియోజకవర్గం 1955 నుండి కాంగ్రెస్ పార్టీకి, వైఎస్ కుటుంబ సభ్యులకు కంచుకోట గా ఉంది. ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బరిలో ఉండడం, ప్రత్యర్థిగా వైఎస్ కుటుంబ సభ్యులపై ఎన్నికల్లో గెలిచి చరిత్ర సృష్టించిన మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) తెదేపా తరపున బరిలో ఉన్నారు. ఈ దఫా ఎన్నికల్లో వైఎస్ఆర్ కంచుకోటకు బీటెక్ రవి బీటలు వేసేనా? గెలవకపోయినా కనీసం మెజార్టీ తగ్గించినా నైతిక విజయం సాధించినట్లేనని భావిస్తున్నారు. రాజకీయ మేథావులు. కాంగ్రెస్ పార్టీ తరపున ధ్రువకుమార్ రెడ్డి కూడా బరిలో ఉన్నారు. ప్రధానంగా వైఎస్ఆర్‌సీపీ, టీడీపీల మధ్యనే ప్రధాన పోటీ ఉంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిలు వైఎస్ విజయమ్మ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు ఈ నియోజక వర్గంలో అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహిస్తూ ఓటమి లేకుండా అన్ని సార్వత్రిక, ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తూ వచ్చారు. నియోజకవర్గంలో వైఎస్ కుటుంబ సభ్యులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ విజయమ్మ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇలా ముగ్గురు అభ్యర్థులకు ప్రత్యర్థిగా తెదేపా తరపున ఎస్‌వి సతీష్‌కుమార్‌రెడ్డి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే వైఎస్ఆర్ మొదలుకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరకు ఎస్‌విసతీష్‌రెడ్డి ప్రత్యర్థిగా ఎటువంటి ప్రభావం చూపలేదు. వైఎస్ కుటుంబం ఈ ప్రాంతంలో పోటీదారులను లేకుండా చేసుకుంది. వైఎస్ఆర్ మరణానంతరం కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అదే ఆధిపత్యాన్ని చాటుతూ 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎస్‌వి సతీష్‌రెడ్డిపై రికార్డు స్థాయిలో 90,110 ఓట్లతో గెలిచి చరిత్ర సృష్టించారు.

**ఎదురులేని జగన్:** పులివెందుల అంటే వైఎస్ కుటుంబం.. వైఎస్ కుటుంబం అంటే పులివెందుల అన్న విధంగా నియోజకవర్గం మాత్రమే కాకుండా జిల్లా అంతా కూడా వైఎస్ కుటుంబ ప్రాబల్యం ఉంది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఎదురు అనేదే లేదు. సీఎం జగన్ తరపున ఆయన సతీమణి వైఎస్ భారతిరెడ్డి, బావమరిది దినేష్‌రెడ్డి, బాబాయ్‌లు వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, దుష్యంత్‌రెడ్డిలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని తక్షణమే వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఎక్కడ చూసినా ప్రజలు జై జగన్ అంటూ బ్రహ్మరథం పడుతున్నారు. అయితే తన తండ్రి కాలం నుండి వైఎస్ కుటుంబానికి అండగా ఉన్న కొంత మంది సీనియర్లను పట్టించుకోకపోవడంతో ప్రతికూలంగా మారుతోంది. సొంత నియోజకవర్గ ప్రజలు ఎవరూ కూడా జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వారి సమస్యలు చెప్పుకునే అవకాశం లేకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి ఉంది. ముఖ్యంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని కాదని ఏ పని కూడా జరగకపోవడం, ఎంపీ కేవలం భజనపరులను దగ్గరకు తీసుకుని ప్రాధాన్యత ఇవ్వడం కొంతమేరకు అసంతృప్తి నెలకొని ఉంది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విషయంలో పెద్దఎత్తున ప్రభావం చూపుతోంది. ఇదే ప్రభావం జగన్‌మోహన్‌రెడ్డిపై కూడా పడితేమెజార్టీతగ్గే అవకాశాలున్నాయి.

**వైనాట్ పులివెందుల నినాదంతో బీటెక్:** 2019 ఎన్నికల అనంతరం సతీష్‌రెడ్డి తెదేపాను వీడటంతో ఎమ్మెల్సీగా ఉన్న బీటెక్ రవికి తెదేపా అధిష్టానం పులివెందుల నియోజకవర్గ బాధ్యతలు అప్పచెప్పింది. అప్పటి నుండి సీఎంను ఒకవైపుఎదురిస్తూ మరోవైపు పార్టీని బలోపేతం చేసుకుంటూవచ్చారు. నియోజకవర్గంకేంద్రంలో పార్టీ అధ్యక్షుడిని ఒప్పించి కార్పొరేట్ స్థాయిలో తెదేపా నూతనకార్యాలయాన్ని నిర్మించినూతనోత్సాహం నింపారు. నియోజకవర్గవ్యాప్తంగా అన్ని మండలాల్లో పార్టీని బలోపేతం చేసుకోవడంపైన దృష్టిపెట్టిఅసంతృప్తులను బుజ్జగించి పార్టీలోకి చేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. సీఎంబాబాయ్ వైఎస్ వివేకాహత్యతో వచ్చిన కుటుంబ వ్యతిరేకతను కూడా తనకు కొంచెం అయినా అనుకూలంగా మార్చుకోవడానికి బీటెక్ రవి పావులు కదుపుతున్నారు. ప్రతి బూత్‌లో బలమైన ఏజంట్‌ను నిలబెట్టి అధికారపార్టీ సైక్లింగ్‌చేసుకోకుండానిరోధించి ఓటర్లు ప్రతిఒక్కరు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేలా చేస్తే చాలు నైతిక విజయం సాధించినట్లేనని భావిస్తున్నారు. ప్రభుత్వంపైన ఉన్నవ్యతిరేకత, వైఎస్ వివేకా హత్య వలన నియోజకవర్గంలో వివేకాఅభిమానుల వ్యతిరేకఓట్లు తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ఉన్న ఏ చిన్న అవకాశాన్ని వదలకుండా బీటెక్‌రవి ప్రయత్నాలు చేస్తున్నారు.







# అభ్యర్థులను కలవరపెడుతున్న ఫేక్ వీడియోలు

(ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్)

ఎన్నికల్లో నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్న అభ్యర్థులకు ఫేక్ వీడియోలు తలనొప్పిగా మారాయి. తాము చెప్పని మాటలను మార్ఫింగ్ చేసి నకిలీ వీడియోలను పెద్దసంఖ్యలో వైరల్ చేయడం సమస్యగా మారింది. తాము అలా చెప్పలేదని వివరణ ఇచ్చేలోగా ఈ నకిలీ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక పక్క ప్రచారం నిర్వహించడం, ఓటర్లను నేరుగా కలవడం, ఎన్నికల్లో విజయానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం వంటి పనులలో అభ్యర్థులు తలమునకలు అవుతుండగా ఇలాంటి ఫేక్ వీడియోలు వారికి సమస్యగా మారుతున్నాయి. ఇలాంటి వీడియోలను నిజం అని నమ్మి ఒక వర్గం కాని, ఒక ప్రాంతం ఓటర్లు కాని దూరం అయ్యే ప్రమాదం ఉండటంతో అభ్యర్థులు, పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. కేంద్రం హోంమంత్రి, బిజెపీ కీలక నేత అమిత్‌షాపై ఒక నకిలీ వీడియో విస్తృతంగా ప్రచారం అయ్యింది. తమ పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తామని అమిత్‌షా మాట్లాడినట్లు వీడియోలో ఉంది. ఈ విషయం అమిత్‌షా దృష్టికి వెళ్లేసరికే దేశవ్యాప్తంగా ఈ వీడియో చక్కర్లు కొట్టింది. ప్రతిపక్షాలు సైతం దీనిపై వ్యాఖ్యలు చేశారు. బిజెపిని గెలిపిస్తే రిజర్వేషన్లు ఉండవని ప్రకటనలు గుప్పించారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం ఈ వీడియోను ఎక్స్‌లో షేర్ చేసినట్లు ఢిల్లీ పోలీసులు అభియోగాలు మోపుతూ నోటీసులు జారీ చేశారు. మరోపక్క ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ రిజర్వేషన్లను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్న వీడియోలు వైరల్‌అయ్యాయి. అదేసమయంలో హైదరాబాద్‌కు వచ్చిన మోహన్ భగవత్ దీనిపై వివరణ ఇచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడూ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని అన్నారు. కొందరు ఉద్దేశ్యపూర్వకంగా ఆర్‌ఎస్‌ఎస్‌ను అపప్రతిష్టకు గురిచేయాలని ఇలాంటి ఫేక్ వీడియోలు రిలీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫ్యాన్, సైకిల్ గుర్తులపై మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ నకిలీ వీడియోను విడుదల చేశారు. వాస్తవానికి ఆయన ఫ్యాన్‌ను ఇంట్లో ఉంచుకోవాలని, సైకిల్‌ను గుమ్మం బయట ఉంచాలని మాత్రమే వ్యాఖ్యానించారు. అప్పటికే సైకిల్ గుర్తుపై ఆయన చేయని ఆరోపణలు వీడియో వైరల్ అయ్యింది. ఇక తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌ను హత్య చేస్తే ఏమీ చేయలేరని చెప్పినట్లు ప్రచారం జరిగింది. చంద్రబాబు మాటలను వక్రీకరించి మార్ఫింగ్ చేసిన వీడియో వైరల్ అయ్యింది. వాస్తవానికి జగన్ బాబాయి వివేకానందరెడ్డిని హత్య చేశారని, సామాన్యులను కూడా హత్య చేస్తే ఎవరు దిక్కని ఆయన వ్యాఖ్యానించారు. అయితే కృత్రిమ మేథను ఉపయోగించి మాటలను వక్రీకరించి వీడియో విడుదల చేశారు. ఇదే కాకుండా కొన్ని పత్రికల్లో, టీవీ ఛానల్స్‌లో రాని వార్తలను నకిలీవి తయారుచేసి వైరల్ చేస్తున్నారు. దీనితో ఈ వార్తను దినపత్రికలో ప్రచురించారనో, టీవీలో ప్రసారం చేసారనో ఓటర్లు భావిస్తున్నారు. దీనివల్ల తప్పుడు వార్తను వాస్తవమని భావించి ఆయా అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో వ్యతిరేకతకు అవకాశం కలుగుతోంది. అమిత్‌షాకు సంబంధించిన వీడియోను పశ్చిమ బెంగాల్‌లో తయారు చేసినట్లు గుర్తించారు. ఆ రాష్ట్రంలో ఈ కేసుకు సంబంధించి ఒక వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. తప్పుడు వార్తలు వీడియోలుగాను. పత్రికల్లో వచ్చినట్లుగానే సందేశం అందిన వెంటనే ముందుగా అది వాస్తవామా కాదా అన్నది నిర్ధారించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంటుంది. వచ్చిన సందేశాన్ని గాని, వీడియోను గాని నిర్ధారించుకోకుండా ఇతర గ్రూపుల్లోనో, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌లలో పోస్ట్ చేయకూడదు. ఇలా చేస్తే నకిలీ వీడియోలను, వార్తలను తయారుచేసిన వారితో పాటు దానిని పోస్ట్ చేసినందుకు ఆయా వ్యక్తులపై కూడా కేసులు నమోదు అవుతాయి. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి జరగడంతో పోలీసులు తక్కువ సమయంలో నేరస్థులను పట్టుకుంటున్నారు. నకిలీ వీడియోలు వైరల్ అయినప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏయే ఫోన్‌ల నుంచి ఈ వీడియో వైరల్ అయ్యిందని గుర్తించగలుగుతున్నారు. సైబర్ క్రైం విభాగం పోలీసులు ఇలాంటి ఫేక్ విడియోలు వార్తలపై ప్రత్యేక దృష్టి కేటాయిస్తున్నారు.




# గూడూరులో త్రిముఖ పోరు!

(ప్రభాతవార్త - గూడూరు)

సహజ వనరులైన ఇసుక, గ్రావెల్, సిలికా తదితర ఖనిజ సంపదకు నిలయమైన గూడూరు నియోజకవర్గంలో గెలుపు ఎవరిదన్న అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రిజర్వుడు నియోజకవర్గమైన గూడూరులో పదవులు దళితులవే అయినాపెత్తనం అంతా అగ్రవర్ణాల చేతుల్లోనే వుంటుందన్నది జగమెరిగిన సత్యం. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాలను శాసించిన ఉద్దండులు ఈనియోజకవర్గంలోవున్నా అభివృద్ధి మాత్రం అంతంతమాత్రమే అన్నది నిర్వివాదాంశం. వర్గ రాజకీయాలకు నెలవైన గూడురులో అదేకారణాలతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఆగిపోయింది, గూడూరు అంటే పూర్వకాలంలో తిరుపతి వెళ్లేందుకు ఎడ్లబండ్లు, గుర్రపుబండ్లపై యాత్రికులు ఇక్కడకు చేరుకునే వారు. అలా వచ్చి గూడూరులో గుడారాలు వేసుకొని కొన్ని రోజులు పాటు ఉండి సేదతీరే వారు అందుకనే కాలక్రమంలో గుడారాల ఊరు కాస్త గూడూరుగా మారిందని పూర్వీకులు చెబుతారు. గూడూరులో అటు ఖనిజసంపదతో పాటు నిమ్మకాయల పంటకు కూడా ప్రసిద్ధి. గూడూరు రైల్వే జంక్షన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటే రాష్ట్రంలోనే ప్రధానమైన రైల్వే జంక్షన్‌లో ఇది ఒకటి చెన్నై వెళ్లే దారిలో ప్రధాన రైల్వే జంక్షన్ కావడంతో ఇక్కడనుంచి నిమ్మ, ప్రకృతి సంపదైన సిలికా, మైకాతదితర ఉత్పత్తులు ఎగుమతికి జరుగుతున్నాయి. 1952లో ఏర్పడ్డ గూడూరు నియోజకవర్గంలో తొలి ఎన్నికల్లో పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయంసాధించారు. 1955 లోనూ ఆయనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1962లో ఈ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించారు. అప్పట్లో మేర్లపాక మునస్వామి కాంగ్రెస్‌అభ్యర్థిగా విజయం సాధించారు. 1967లో ఈ స్థానం మళ్లీ జనరల్ కావడంతో వేమారెడ్డి రామచంద్రారెడ్డి ఇండిపెండెంట్‌గా గెలుపొందారు. 1972లో నల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. 1978లో మళ్లీ ఈ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించారు. అప్పట్లో పత్ర ప్రకాష్‌రావు కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 1983లో బల్లి దుర్గాప్రసాద రావు టిడిపి అభ్యర్థిగా విజయం సాధించారు. 1989లో పత్ర ప్రకాష్‌రావు కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. 1994, 1999 ఎన్నికలలో బల్లి దుర్గాప్రసాదరావు టిడిపి అభ్యర్థిగా విజయం సాధించారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి పత్రప్రకాష్ రావు తిరిగి విజయం సాధించారు. 2009లో బల్లి దుర్గాప్రసాదరావు టిడిపి అభ్యర్థిగా విజయం సాధించారు. 2014లో వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా పాశం సునీల్‌కుమార్ గెలుపొందారు. 2019లో వెలగ పల్లి వరప్రసాదరావు వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా గెలుపొందారు. తాజాగా 2024లో మూడు ప్రధాన పార్టీలైన టిడిపి వైసిపితో పాటు బీఎస్పీ, పలువురు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 1952లోగూడూరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి దాకా 15 ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్6, తెలుగుదేశం4, వైసిపి2, స్వతంత్రులు 3 సార్లు గెలుపొందారు. టిడిపి నాలుగు సార్లు ఎన్నికల్లో గెలిచింది. అన్ని సార్లు కూడా బల్లి దుర్గాప్రసాదరావు విజయంసాధించడం విశేషం. 1994లో చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో విద్యాశాఖమంత్రిగా బల్లి దుర్గాప్రసాదరావు పనిచేసారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో వైసిపిలో చేరి తిరుపతి నుండి ఎంపిగా ఎన్నికయ్యారు. నియోజకవర్గం పరిధిలో గూడూరు,కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, నియోజకవర్గంలో మొత్తం 244277 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 118751 మంది కాగా మహిళా ఓటర్లు 125492 మంది, ట్రాన్స్ జజెండర్స్ 34 మంది ఓటర్లుగా కొనసాగుతున్నారు. గూడూరునియోజకవర్గంలో 297 పోలింగ్ స్టేషన్‌లో ఉన్నాయి. మండలాల వారీగా గూడూరు మున్సిపాలిటీ పరిధిలో 81 పోలింగ్ కేంద్రంలో గూడూరు రూరల్ 30 పోలింగ్, చిల్లకూరు51,కోట53, వాకాడు 36, చిట్టమూరు 46 పోలింగ్ కేంద్రాలున్నాయి. 2024లో వైసిపి నుంచి మేరిగ మురళి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.అతని ప్రత్యర్థిగాటిడిపినుంచి పాశంసునీల్ కుమార్ బరిలో నిలిచారు.ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా రామకృష్ణారావు బరిలో వున్నారు. 2019లో సునీల్ కుమార్ ఓడిపోయినప్పటికి ముఖం చాటేయకుండా ప్రజల మధ్యలోనే గడిపారు. వైసిపి ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ప్రజలు తమ వద్దకు వచ్చేలా సునీల్‌కుమార్ అందరికీ చేరువయ్యారు. లోకల్ అభ్యర్థికావడం తనకు కలిసివచ్చే అంశంగా ధీమాగా ఉన్నాడు. గూడూరు నుండి గెలుపొందిన రాజకీయ నేతలో పలు కీలక పదవుల్లో పనిచేసిఉన్నారు.టిడిపిహయాంలో ఇక్కడ రైతులు డ్రిప్పు ఇరిగేషన్ పద్ధతి ద్వారా స్ప్రింకర్లతో ఏర్పాటు చేసుకుని వేరుశెనగ పంటలను సాగు చేసి జీవనాధారం పొందేవారు గూడూరు నిమ్మకాయల వ్యాపారం అంతంతమాత్రంగానే ఉంది. రాష్ట్రంలోనే అతి పెద్ద నిమ్మ మార్కెట్‌గా గూడూరు ప్రసిద్ధి చెందింది. గూడూరు పట్టణ సమీపంలో చుట్టుపక్కల గ్రామాల రైతులు ఎక్కువగా నిమ్మ సాగు చేస్తారు. దేశవ్యాప్తంగా ఇతర దేశాలకు కూడా ఇక్కడ పండించే నిమ్మకాయలను ఎగుమతి చేస్తారు. నియోజకవర్గంలో ఆక్వా సాగు కూడా విరివిగా జరుగుతుంది. చిల్లకూరు,కోట,వాకాడు, చిట్టమూరు మండలాల్లో వేలాది ఎకరాల్లో రొయ్యల చెరువులున్నాయి.



4-5P7exHMNWJQE.qxd:4-5P7exHMNWJQE.qxd 1/1/02 7:24 AM Page 1



# 6వ తేదీ నుంచి 'దోస్త్' దరఖాస్తులు

25 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్
15నుంచి వెబ్ ఆప్షన్లు ప్రారంభం
జూన్ 3న సీట్ల కేటాయింపు
జూలై 8 నుంచి క్లాసులు ప్రారంభం
విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం



శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నోటిఫికేషన్‌ను విడుదల చేస్తున్న ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, బుర్రా వెంకటేశం తదితరులు

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో.. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 దరఖాస్తు లను ఈ నెల 6 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. 15 నుంచి వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 3న మొదటి విడత సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, కళాశాల విద్య కమిషనర్ బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, ఉన్నత విద్యా మండలి ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది దోస్త్ ద్వారా మొదటి విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను సోమవారం(మే 6) నుంచి ప్రారంభిస్తున్నట్టు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ నెల 6 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 03న చేపట్టి.. జూన్ 4 నుంచి 10 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 8 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రూ. 200తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రంలోని 1,066 డిగ్రీ కాలేజీల్లో 4,49,449 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ యేడాది బీఎస్సీలో బయో మెడికల్ సైన్స్‌తోపాటు బీఏలో హిస్టరీ-ఎకనామిక్స్- పొలిటికల్ సైన్స్, బీఏ- పబ్లిక్ పాలసీ ఎండ్ గవర్నెన్స్, బీకామ్ ఫైనాన్స్ కోర్సును ప్రారంభించినట్టు తెలిపారు. విద్యార్థి ఫోన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయి ఉంటే నేరుగా దోస్త్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఆధార్‌తో ఫోన్ నంబర్ లింకు కాకుంటే తల్లి లేదా తండ్రి ఫోన్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి టీ యాప్ పోలియో మొబైల్ యాప్ ద్వారా ఫోటో అథెంటీకేషన్‌ను చేసుకోవ డానికి వీలవుతుంది. ఈసారి దోస్త్ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించినట్టు తెలిపారు. ప్రత్యేకంగా వాట్సాప్ నంబర్‌ను దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. 7901002200 నంబర్‌కు హాయ్ అని పంపిస్తే దోస్త్ మెను రావడమే కాకుండా ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతుంది. ఫేస్‌బుక్ అకౌంట్‌తోపాటు, ట్విట్టర్ అకౌంట్‌కూడా ఓపెన్ చేశారు. అలాగే దోస్త్ యూ ట్యూబ్ ఛానల్‌లో హెల్పింగ్ వీడియోలను కూడా చూడవచ్చు.

**రిజిస్ట్రేషన్ వివరాలు..**

మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 6 నుంచి 25 వరకు. వెబ్ ఆప్షన్లు మే 15 నుంచి 27 వరకు. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 3న. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 4 నుంచి 10 వరకు. రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 4 నుంచి 13 వరకు. వెబ్ ఆప్షన్లు జూన్ 4 నుంచి 14 వరకు. సీట్ల కేటాయింపు జూన్ 18. సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 19 నుంచి జూన్ 25 వరకు. మూడో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 19 నుంచి జూన్ 25 వరకు.వెబ్ ఆప్షనున జూన్ 19 నుంచి జూన్ 26 వరకు. సీట్ల కేటాయింపు జూన్ 29. సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 29 నుంచి జూలై 3 వరకు. మూడు విడతల్లో ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో అలాట్ అయిన కాలేజీల్లో జూన్ 19 నుంచి జులై 5 వరకు సమర్పించాల్సి ఉంటుంది. స్టూడెంట్స్ ఓరియంటేషన్ ఇన్ కాలేజెస్‌ను జులై 1 నుంచి 6 వరకు నిర్వహించి.. జులై 8 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభించ నున్నట్టు దోస్త్-2024 షెడ్యూల్‌ను ప్రకటించారు.

# రాహుల్ నామినేషన్ కోసం రాయ్‌బరేలికి మల్లికార్జునఖర్గేతోపాటు రేవంత్ పయనం


బేగంపేటకు చేరుకున్న మల్లికార్జునఖర్గేకు స్వాగతం పలుకుతున్న అనిల్‌కుమార్‌యాదవ్.

**హైదరాబాద్ (బేగంపేట), మే 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే శుక్రవారం బేగంపేట విమానాశ్రయానికి ఉదయం గం 9.15 లకు చేరుకున్నారు. బేగంపేట విమానాశ్రయంలో ఆయనకు ప్రభుత్వ సలహా దారు వేణుగోపాల్, ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం బేగంపేట నుంచి గం.9.50 నిలకు ప్రత్యేక విమానంలో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని వెంటబెట్టుకుని ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలికి బయలుదేరి వెళ్లారు. రాహుల్‌గాంధీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాయ్‌బరేలికి వెళ్లారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గం 5.15నిలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి జగిత్యాల ధర్మపురి జిల్లా రాజారాంపల్లికి హెలికాప్టర్‌లో బయలుదేరివెళ్లారు. ఈ సందర్భం గా బేగంపేట విమానాశ్రయంలో పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసారు.

# కాంగ్రెస్ ఘర్‌వాపసీల నిలిపివేత

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త :** ఘర్‌వాపసీ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ అదిష్ఠానం తాత్కాలికంగా ఆంక్షలు విధించింది. ఆదిలాబాద్ జిల్లా నాయకులు మాజీ డిసిసి అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ ఆదిలాబాద్ నియోజకవర్గ నాయకులు గండ్రత్‌సుజాత సంజీవ రెడ్డిలు కాంగ్రెస్‌పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కిసాన్‌కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి సమక్షంలో మంగళవారం చేరారు. ఆదిలాబాద్ సీనియర్ నేతలు గతంలో కంది శ్రీనివాసరెడ్డికి అసెంబ్లీ టికెట్ కేటాయించడంతో అలకవహించి పార్టీకి రాజీనామాచేశారు. వారి చేరిక సందర్భంగా టిపిసిసివర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ ఘర్‌వాపసీగా అభివర్ణించారు. ఈ నాయకుల వల్ల ఆదిలాబాద్ నుంచి మొదలుకొని అలంపూర్ వరకు కాంగ్రెస్‌పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ఇరువై ఏళ్ళ తరువాత ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిగా గెలుపొందే అవకాశం ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో అక్కడ జగ్గారెడ్డి వూహించిన దానికంటే భిన్నంగా లుకలుకలు ఏర్పడుతు న్నాయి. ఆదిలాబాద్ ఇంచార్జ్‌గా మంత్రి సీతక్క ఆరుగాలం కష్ఠించి నిర్మించిన సామ్రాజ్యం వీరి రాకతో సంస్థాగతంగా బలహీనపడుతుం డటంతో ఘర్‌వాపసీలను తాత్కాలికంగా చేరికను నిలిపివేశారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ చేరికల కమిటీ మెంబర్ జగ్గారెడ్డి ఇటీవల చేరిన ఆదిలాబాద్ జిల్లా మాజీ డిసిసి నాయకడు సాజిద్‌ఖాన్ సుజత, సంజీవరెడ్డిల అనివార్య కారణాల వల్ల ఎఐసిసి ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ సూచనల మేరకు తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రకటించారు.

# అప్పులు తీర్చడానికి స్థలం అమ్మాలంటూ భర్తపై ఒత్తిడి

## గొలుసులతో కట్టేసి గదిలో నిర్బంధం.. ఘట్‌కేసర్‌లో అమానవీయ ఘటన


గొలుసుతో భర్త నరసింహను నిర్బంధించిన భార్య భారతి, గొలుసును విప్పుతున్న పోలీసు

**ఘట్‌కేసర్, మే 3, ప్రభాతవార్త:** ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చడానికి ప్లాట్ అమ్మాలంటూ భర్తపై ఒత్తిడి చేసి గొలుసులతో గదిలో నిర్బంధించిన అమానవీయ ఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. భార్య, ఇద్దరు కుమారులు కలిసి తండ్రిని చిత్రవధ చేసి మూడు రోజులుగా నిర్భంధించడాన్ని స్థానికుడొకరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించడంతో విషయం బయటకు వచ్చింది. ఈఘటనలో బాధితుడి ఫిర్యాదు మేరకు భార్య, ఇద్దరు కుమారులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్ నగర్ బుడగజంగాలకాలనీకి చెందిన పత్తి నరసింహ (50)కు భార్య భారతీ, ఇద్దరు కుమారులు గణేశ్, రాజు, ఇద్దరు కుమార్తెలు ఉండగా వారి వివాహాలు జరిగాయి. బుడగజంగాల కాలనీలో భార్య, భర్తలకు ప్లాట్లు ఉండగా భార్య పేరు మీద ఉన్న స్థలంలో ఇల్లు నిర్మించుకోగా నరసింహ పేరు మీద 115 గజాల ఖాళీస్థలం ఉంది. నరసింహ్మా భవన నిర్మాణ సెంట్రింగ్ పని చేస్తుండగా కుటుంబంలో అప్పులు కావడంతో ప్లాట్ అమ్మాలని నరసింహను గత ఐదు నెలలుగా భార్య, కుమారులు ఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆస్తి విషయంలో భార్య, కొడుకులతో గొడవలు జరుగుతుండటంతో ఇంట్లో నుంచి వెళ్లి పోయి యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పడమటిసోమారంలో నరసింహ గత సంవత్సర కాలంగా తన తల్లి సంగమ్మతో కలిసి ఉంటున్నాడు. ఆచూకి తెలుసుకున్న 30న భార్య భారతీ, కుమారులు ఏప్రిల్ 30న నరసింహ ఉంటున్న ఇంటికి వెళ్లి పట్టుకొని ఘట్‌కేసర్‌లోని తమ ఇంటికి తీసుకువచ్చి బయటకు వెళ్లకుండా ఓ గదిలో చేతులతో మెడకు గొలుసులతో కట్టేసి నిర్భంధించారు. తన పేరు మీద ఉన్న స్థలం కూడా అమ్మితే తనను పట్టించుకోకుండా ఇంట్లో నుంచి వెళ్ల గొడుతారనే భయంతోనే నరసింహ వారికి దూరంగా ఉంటున్నాడని తెలిపారు. మూడు రోజులుగా గదిలో నిర్భంధించిన విషయాన్ని స్థానికుడు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి మాజీ ఎంపిటిసి గడ్డం మహేశ్‌కు తెలియజేయడంతో ఆయన పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో మహేశ్, పోలీసులు చేరుకొని భార్య భారతీని మందలించి నరసింహను గొలుసుల నుంచి విడిపించి విముక్తి కల్పించి ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాధితుడు నరసింహ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతని భార్య భారతి, కుమారులు గణేశ్, రాజుపై కేసు నమోదు చేసిన ఎస్ఐ శ్రీకాంత్ మరో కొంత మందిని విచారిస్తున్నారు. ఈమేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ సీఐ సైదులు పేర్కొన్నారు.

# 'తాత నీకు టాటా'

## బిజెపిపై సరికొత్త విడియో విడుదల చేసిన కాంగ్రెస్

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు తెలంగాణ రాష్టానికి చేసిన అన్యాయాలపై విన్నూత ప్రచార కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్ళుతున్న కాంగ్రెస్‌పార్టీ తాజాగా మరో వీడియోను విడుదల చేసింది. విభజన చట్టాల అమలులో వైఫల్యాలు వరంగల్, కరీంనగర్ స్మార్ట్‌సిటి పనులు నిర్లక్ష్యం,2020లో హైదరబాద్ వరదల సమయంలో కేంద్రం ఎలాంటి సాయం అందించకపోవడంతో ఐటిఐఆర్ లాంటి అనేక అంశాల్లో తెలంగాఖు బిజెపి అన్యాం చేసిందని వీడియోలో పేర్కొన్నారు, పదేళ్ళు తెలంగాణకు ద్రోహం చేసిందిచాలు తాతా నీకు టాటా అంటూ రూపొందించిన వీడియో వైరల్‌గా మారింది.

# ఐదు నెలల్లో 38,155 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా

## డిప్యూటీ సిఎం, విద్యుత్ మంత్రి విక్రమార్క

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది డిసెంబరు నుండి ఏప్రిల్ నెలాఖరు వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 38155 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేసినట్లు ఆ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క వెల్లడించారు. ఒకే రోజు గరిష్టంగా 15497 మెగావాట్ల పీక్ డిమాండ్‌ను అధిగమించిన చరిత్ర తమదేనన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో గత ప్రభుత్వ హయంలో 36207 మిలియన్ యూనిట్లు మాత్రమే వినియోగం జరిగిందని చెప్పారు. అయితే బిఆర్‌ఎస్ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎక్కడా విద్యుత్ కోతలు లేవని స్పష్టం చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చినప్పటి నుండి నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్నామన్నారు. ఎక్కడైనా సాంకేతిక కారణాలతో అంతరాయం ఏర్పడితే వెంటనే సిబ్బంది అక్కడ కరెంటును పునరుద్ధరిస్తున్నారని తెలిపారు. ఈ వేసిలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరడంతో సహజంగానే కరెంట్ డిమాండ్ పెరిగి లోడ్ పెరిగితే ట్రిప్పు కావడం సహజమన్నారు.

# మోడీ వసూలు చేస్తున్న పన్నులు సంపన్నుల కోసమే

## మళ్లీ అధికారంలోకొస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారు

## టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్



మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 3, ప్రభాతవార్త:** దేశంలో ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోడీ టాక్స్ నడుస్తున్నదని దేశప్రజల నుంచి వసూలు చేసిన పన్నులు 21 మంది పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేస్తున్నారని టి-పిసిసి క్యాంపెయిన్ కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. దేశంలో రిజర్వేషన్‌లు ఎత్తివేసేందుకు, రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలో భాగంగానే తమకు 400 సీట్లు ఇవ్వాలని మోడీ ప్రజలను కోరుతున్నారని ఆరోపించారు. సంపన్నులు, బడా కార్పొరేట్లకే తప్ప పేదప్రజలకు మోడీ ఏంచేశారో చెప్పలేనిస్థితిలో ఉన్నారని ఆయన విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. మోడీ హయంలో అదానీ, అంబానీల ఆస్తు లు ఏవిధంగా పెరిగాయో అందరికి తెలుసునని, దేశంలో అత్యంత ధనిక పార్టీగా బిజెపి ఎదిగిదంటే కార్పొరేట్ సంస్థలను బెదిరించడం లేక లబ్ధి చేకూర్చే ఎలక్టోలర్ బాండ్ల ద్వారా బిజెపి వసూలు చేసిందని ఆరోపించారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ పార్టీ ఆదేవిధంగా అక్రమ మార్గంలో నడిచిందని దేశంలో మూడో అతిపెద్ద సంపన్న పార్టీగా ఎదిగిందన్నారు. అభివృద్ధి గురించి చెప్పుకోలేని మోడీ ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచి ఎన్నికల్లో లబ్ధి పోందాలని చూస్తున్నారని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోపై మోడీ పచ్చి అబద్దాలు ఆడుతున్నారని ఒకే వర్గం వారికి తమ మ్యానిఫెస్టో మెయిల్ చేస్తుందని ప్రధాని దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన నిశితంగా విమర్శించారు. బిజెపి, బిఆర్‌ఎస్ తోడేళ్ల నక్కలనే కాదు రాబంధులను తినేవారని ఆయన ధ్వజమెత్తారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం రావడం ఖాయమని సేద వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామని ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ పోరాటం కొనసాగిస్తున్నారని ఆయన వివరించారు. కార్య క్రమానికి టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌ఆలీ అధ్యక్షత వహించగా, సీనియర్‌జర్నలిస్టు ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సియులో మళ్లీ రోహిత్ వేముల ఆత్మహత్య అంశం..

# పోలీసుల నివేదికపై విద్యార్థి సంఘాల ఆందోళన

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 3, ప్రభాతవార్త:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎనిమిదేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి రోహిత్ వేముల వివాదం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. సెంట్రల్ యూని వర్సిటీ కుల వివక్ష కారణంగానే రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడని, రోహిత్ వేముల ఆత్మహత్య యూనివర్సిటీ చేసిన హత్యగా విద్యార్థులు నాడు ఆందోళనకు దిగారు. విద్యార్థుల ఆందోళనకు దేశవ్యాప్తంగా మద్దతు లభించడం, ఆందోళన రాజకీయ కోణం తీసుకోవడంతో రోహిత్ ఆత్మహత్య దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తాజాగా హైకోర్టుకు పోలీసులు సమర్పించిన నివేదిక మరోసారి విద్యార్థుల ఆందోళనకు దారి తీసింది. రోహిత్ వేముల ఆత్మహత్యకు కుల వివక్ష కారణం అనేందుకు ఎటువంటి కారణాలు లభించలేదని, విసి అప్పారావుకు ఈ ఆత్మహత్యతో ఎటువంటి సంబంధం లేదని శుక్రవారం పోలీసులు హైకోర్టుకు తుది నివేదిక సమర్పించారు. కుల సర్టిఫికేట్ విషయంలో రోహిత్ ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు నివేదికలో తెలిపారు. పోలీసుల నివేదికతో హైకోర్టు విచారణను ముగించింది.


వర్సిటీ ప్రధానగేటు ముందు ఆందోళన చేపడుతున్న విద్యార్థులు

**హెచ్‌సియులో విద్యార్థుల ఆందోళన**

రోహిత్ వేముల ఆత్మహత్యపై గచ్చిబౌలి పోలీసుల నివేదిక, హైకోర్టు విచారణ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. వర్సిటీలోని వెలివాడ నుంచి ప్రధాన గేటు వరకు పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

# మోడీపై తప్పుడు ఆరోపణలు సరికాదు

## రేవంత్ భాష ఎంతవరకు సమంజసం

## బిజెపి సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివిధ ప్రచార సభలలో ప్రధానమంత్రి నరేంద్రమోడిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, సంస్కారం లేని భాషను ఉపయోగిస్తున్నారని బిజెపి సీనియర్ నేత, చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. శుక్ర వారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్టానికి గాడిద గుడ్డు ఇచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గత పది సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వం కోట్లాది రూపాయలను వివిధ సంక్షేమ పథకాల రూపంలో అందించిందన్నారు. ఉచిత బియ్యం, వ్యవసాయ ఉత్పత్తులను కనీస మద్దతు ధర, రైతులకు సబ్సిడీపై ఎరువులను అందించిన విషయాన్ని వివరించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి రుణామాఫీ పేరు రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు గాడిద గుడ్డుని ఇస్తున్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోడీపైన, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి తనపైన వ్యక్తిగత విమర్శలు మానుకోవాలన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో రిజర్వేషన్‌లు కొనసాగించనున్నట్లు తెలిపారు.సమావేశంలో బిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంద్రశేఖర్, చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ మల్లారెడ్డితో పాటు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సునీత, పోరెడ్డి కిషన్, మల్లేష్‌లు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వంలో అకాశాన్నంటిన పెట్రోల్, డీజిల్ ధరలు :మాజీమంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 3, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి పాలనలో పెట్రోల్,డిజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం అడ్డగుట్ట రోడ్‌షోలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోదీ పట్టించుకోలేదన్నారు. సికింద్రాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ అభివృద్ధికి ఒక్క రూపాయికూడా పట్టించుకోలేదన్నారు. ప్రత్యేక సెస్‌ల పేర్లతో 30 లక్షల కోట్లు మోదీ ప్రభుత్వం వసూల్ చేసిందన్నారు. అందులో రూ.1.50 లక్షల కోట్లు అంబానీ వంటి కార్పొరేట్ పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టారన్నారు. 4 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో జిహెచ్‌ఎంసీలో 16 సీట్లు బారీ మెజార్టీతో బిఆర్‌ఎస్ కైవసం చేసుకుందన్నారు. అదే విధంగా సికింద్రాబాద్ నుంచి 46 వేల మెజార్టీతో పద్మారావును గెలిపించుకున్నారన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీ బడే బాయ్ బడా మోసం చేస్తున్నాడని, రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి చోటా బాయ్ చోటా మోసం చేస్తున్నాడని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్, నీళ్ల కష్టాలు వచ్చాయన్నారు. ప్రజల దీవెనలతోనే కార్పొరేటర్‌స్థాయి నుంచి ఢిల్లీ పార్లమెంట్ పంపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్‌ఎస్ అభ్యర్థి టీ.పద్మారావు గౌడ్, అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్, బిఆర్‌ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుట్ట రోడ్‌షోలో ప్రసంగిస్తున్న బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, అభ్యర్థి పద్మారావుగౌడ్

# రిజర్వేషన్‌లకు కాంగ్రెస్ వ్యతిరేకం

## బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రిజర్వేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అని, నెహ్రూకి నచ్చలేదని, అందుకే ఆయన్ను ఓడించారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపుకోసం కాంగ్రెస్ అబద్దాలతో అడ్డదారులు తొక్కుతుందన్నారు. ఎలాగైనా గెలవాలని వర్గాల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నా రన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. అనుకూల వ్యతిరేక వర్గాలను ఏర్పాటు చేసి ఘర్షణ వాతావ రణం సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి మార్పు ఉండదని చెప్పినప్పటికీ కాంగ్రెస్ తప్పుదారి పట్టిస్తున్నా రన్నారు. ప్రధానమంత్రి మోడీనే స్వయంగా చెప్పినా కూడా రేవంత్‌రెడ్డి పదేపదే రిజర్వేషన్ల విషయం ముందు వేస్తున్నాడు. తొమ్మిది సంవత్సరాల అధికారం తరువాత కెసిఆర్‌కు గర్వం పెరిగితే, కేవలం 90 రోజుల అధికారంలోనే రేవంత్‌రెడ్డికి గర్వం పెరిగిందన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని నీ అవమానపరిచే విధంగా మాట్లాడటం సరికాదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# కార్మికుల హక్కుల సాధనలో ఐఎన్‌టియుసిది కీలక పాత్ర

## ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 3, ప్రభాతవార్త:** దేశంలో కార్మికుల హక్కులను పరి రక్షించడంలోనూ, డిమాండ్లు సాధించడంలో ఐఎన్‌టియుసియే నేటికి కీలక పాత్రను పోషిస్తున్నదని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి చెప్పారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం కేంద్రంలోని కాంగ్రెస్ పాలనలో కార్మిక చట్టాలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత, కార్మికుల భద్రత, పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాల చట్టం, కార్మికుల రక్షణకు సంబంధించిన చట్టాలను రూపొందించడంలో ఐఎన్‌టియుసి కీలక పాత్ర పోషించిందని ఆయన వివరించారు. ఐఎన్‌టియుసి 77వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ హాయంలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఐఎన్‌టియుసి అమలు చేయిస్తూ వస్తున్నదని, 2014లో వచ్చిన ప్రధాని నరేంద్రమోదీ నిరంకుశ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను, సంక్షేమాన్ని నాశనం చేసిందని ఆయన ఆరోపించారు. మోదీ ప్రభుత్వ పాలనలో శ్రామిక వర్గంపై తీవ్ర ప్రమాదకరమైన దాడులు జరుగుతున్నాయని, బిజెపి ప్రభుత్వ కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అందరిని ఐక్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగంను అదుపు చేయకుండా మోడీ మతవిద్వేషాలను రెచ్చగొడుతూ లోకసభ ఎన్నికల్లో అడ్డగోలుగా గెలిచేందుకు దేశయాత్ర చేస్తున్నారని ఆయన ధ్వజమె త్తారు. ఈ లోకసభ ఎన్నికల్లో బిజెపిని ఓడించి తగిన బుద్ది చెప్పా లని ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడానికి కార్మిక లోకం కృషి చేయాలని అంబటి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఈ సభకు ఐఎన్‌టియుసి రాష్ట్రఅధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, నాయకులు జి.ఐలయ్య, ఎ.వి.జేమ్స్, చాంద్ పాషా, నడిమిటి నాగరాజు, రమేష్‌యాదవ్, అనిల్‌రెడ్డి, భాస్కర్, గురు ప్రసాదరావు, ఎం.కృష్ణారెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న అంబటి కృష్ణమూర్తి

emtpy file:Layout 1 1/1/02 5:56 AM Page 1



# వైసిపికి అడుగు అడుగున జనం నీరాజనం

బొబ్బిలి, మే 3 ప్రభాతవార్త :



ఎమ్మెల్యే శంబంగికి ఎన్నికల ప్రచారంలో జనం నీరాజనం బొబ్బిలి పట్టణంలో మల్లంపేట గ్రామంలో 23,24,25 వార్డులలో జనం అడుగు అడుగున నీరాజనం పలికారు. శుక్రవారం బొబ్బిలి పట్టనం మల్లం పేటగ్రామంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు, తెంటు పార్వతి ఆద్వర్యంలో జనం ఎమ్మెల్యేకు కుంకాలు దిద్ది, హారతులు పలికారు. ఈనెల13న జరగబోవు ఎన్నికల్లో మీయొక్క అమూల్యమైన ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఓటర్లను అభ్యర్దించారు. మన గుర్తు ఫ్యాన్‌పై మీయొక్క ఓటు వేయాలని ఆయన కోరారు. ఎంపి అబ్యర్ది బెల్లాన చంద్రశేర్‌రావును గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో శంబంగి వేనుగోపాలనాయుడు, శంబంగి శ్రీకాంత్ , చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు ఉన్నారు.

# తనను గెలిపిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

## బద్దుకొండ తప్పుడు విమర్శలు మానుకోవాలి -కూటమి అభ్యర్థి లోకం నాగమాధవి - గ్రామాల్లో నాగమాధవికి బ్రహ్మరథం పడుతున్న జనం

నెల్లిమర్ల,మే 3 ప్రభాతవార్త



ఎంఎల్ఎగా తనను గెలిపిస్తే నెల్లిమర్ల నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి లోకం నాగమాధవి స్పష్టం చేశారు. డెంకాడ మండలం బొడ్డవలస, జొన్నాడ, అకులపేట, డి. తాళ్లవలన గ్రామాల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టారు. ఈ సంద ర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. వైసిపి పాలనలో నియోజక వర్గం అధోగతి పాలయందని ఆమె విమర్శించారు. తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని అన్నారు. తనపై బద్దుకొండ అప్పలనాయుడు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. తాను కరోనా సమయంలో అమెరికాలో ఉండిపోయానని పదే పదే బద్దుకొండ చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని ఆమె నొక్కి చెప్పారు. కరోనా సమయంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా తాను ఆ సమయంలో అమెరికాలో ఉండిపోవాల్సి వచ్చిందని, అంతేగాని కరోనాకు భయపడి కాదని అన్నారు. అయినప్పటికి తన అనుచర గణంతో భోగాపురం మండలంలోని 25 గ్రామాల్లో ప్రతి రోజు, కూరగాయలు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన విషయాన్ని బద్దుకొండ గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. కేవలం కరోనా రోగుల కోసం మిరాకిల్ ప్రాంగణంలో క్వారెంటైన్ సెంటర్లను కూడా నడిపామని ఆమె వివరించారు. హుద్‌హుద్ సమయంలో కేంద్ర ప్రభుత్వం పంపించిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంతో కలిసి పనిచేసిన సందర్భాలను కూడా బద్దుకొండ తెలుసుకోవాలని అన్నారు. వైసిపి పాలనలో అరాచకం పెచ్చిమీరిపోందని, భూదందాలు, గ్రానైట్ దోపిడీలు జరిగాయని అన్నారు. తాను గెలిస్తే నియోజక వర్గ రూపురేఖల్ని మారుస్తానని అన్నారు. తనకు డబ్బు అవసరం లేదని, కేవలం ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోనికి వచ్చానని అన్నారు. ఈ సారి తనకు అవకాశం కల్పించాలని ఆమె అభ్యర్థించారు. ఆమె పర్యటించిన నాలుగు గ్రామాల్లోనూ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అడుగుడుగునా పూలవాన కురిపించి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, జిల్లా కార్యదర్శి కలిదిండి పాణిరాజు, టిడిపి మండల కమిటి అద్యక్షుడు పల్లె భాస్కరరావు, జనసేన ఉత్తరాంధ్ర మహిళా కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్యం, బొడ్డవలస నాయకులు కోన రామకృష్ణ, కోనశివ, రావుల కిరణ్, కోరాడ అప్పారావు, పార్టీ నాయకులు దిండి రామారావు, అట్టాడ ప్రమీళ, పైలాశంకర్, సీనియర్ నాయకులు పిన్నింటి రాజారావు, తొత్తిడి సూర్యప్రకాష్, కంది కిరణ్, ఎర్నింటి రమేష్, పైల సురేష్, పైల శ్రీను, మహంతి శివకుమార్, బి.రామారావు , మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# లొద్దపుట్టి తోటలో ఒడిశా వాసి ఆత్మహత్య



ఇచ్ఛాపురం, మే 3 ప్రభాతవార్త

రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి లొద్దపుట్టి మామిడితోటలో ఒడిశాకు చెందిన ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ ఎస్సై నాగిరెడ్డి లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం పాత్రపురం బ్లాక్‌నకు చెందిన గంధం దేవరాజు (52) అనే వ్యక్తి గత మూడు రోజులుగా ఇంటి వద్ద కనిపించడం లేదని తాగుడుకు బానిసై తిరుగుతూ ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం జరిగిందని చెప్పారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్సై చెప్పారు.

# కేశుపురంలో వ్యక్తి అదృశ్యం



ఇచ్ఛాపురం, మే 3 ప్రభాతవార్త

మండలం కేశుపురం గ్రామంలో మేస్త్రీ పని చేస్తున్న నీలాపు సూర్యనారాయణ (68) అనే వ్యక్తి గత నెల 25 నుంచి కనిపించడం లేదని రూరల్‌ఎస్సై ఎస్.లక్ష్మణ్ చెప్పారు. గార మండలం పొగాగువానిపేటకు చెందిన వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు 6309990869 నెంబరుకు ఫోన్ చేయాలని చెప్పారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించాలి



ఇచ్ఛాపురం, మే 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో తెలుగుదేశం, బిజేపి, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని దక్కత ఢిల్లీరావు కోరారు. బొడ్డఖాళిలో ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడులను గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమం సాడి సహదేవరెడ్డి, దక్కత కామేశ్వరరావు, మేరుగు సూర్యనారాయణరెడ్డి, నరేంద్ర, పద్మనాభం, సారధి, కృష్ణ, మోహన్, సుశీల, వెంకటరావు, అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్...నిజంగా సూపర్...!.

## కూటమి అభ్యర్థిని అదితి గజపతి రాజు

విజయనగరం, మే 3 ప్రభాతవార్త ప్రతినిధి



కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్‌లోని పథకాలను అమలు చేస్తామని కూటమి అభ్యర్థిని పూసపాటి అదితి గజపతి రాజు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె విజయనగరంలోని కోట్లమాదప్ప వీధి, కస్పా హైస్కూల్ వీధి, అయ్యకోనేరు గట్టు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రచారంలో భాగంగా ఆమె సూపర్ సిక్స్‌లోని అంశాలను ఓటర్లకు కూలంకషంగా వివరించారు. ఆయా ప్రాంతాల్లోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం అటకెక్కాయని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు మళ్ళీ సీఎం అవడం చారిత్రక అవసరమన్నారు. చంద్రబాబు సీఎం అవ్వగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపై పెడతారని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం లాగా పైప్ లైన్లలో గాలిని కాకుండా నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

### టీడీపీలోకి చేరికలు...!.

కాగా నగరంలోని 37వ డివిజన్‌కి చెందిన పలువురు వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరాయి. సుమారు నలభై కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఆ యా కుటుంబాల వారికి అదితి గజపతి రాజు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూట్ మార్చిన దువ్వాడ... ఏకమైన వైసీపీ శ్రేణులు

## సంక్షేమ పథకాలు, వలంటీర్లే దువ్వాడ బలం -టెక్కలిలో దువ్వాడకు పెరుగుతున్న జనాదరణ -ఒక్క ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానంటున్న దువ్వాడ

సంతబొమ్మాళి, మే 3 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గంలో దువ్వాడ శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా వైసీపీ కేడర్ అంతా పని చేస్తున్నారు. మొదట్లో అంటి అంటనట్లు తిరిగే నాయకులు ఇప్పుడు దువ్వాడ వెంట నడుస్తుండడం చూస్తుంటే వైసీపీ కేడర్ అంతా ఒక గాడిన పడినట్లు కనిపిస్తోంది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల టెక్కలి వచ్చి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం నియోజకవర్గం పరిశీలకులు కాయల వెంకటరెడ్డి నేతృత్వంలో దువ్వాడ కూడా రూట్ మార్చి స్థానిక కేడర్‌ను ఒక తాటి మీదకు తెచ్చారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో గడపగడపకు ఎన్నికల ప్రచారంలో ఒక ఊపు తెచ్చారు. ఏ గ్రామం వెళ్లినా దువ్వాడకు హారతులు పట్టి జేజేలు పలుకుతున్నారు. పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో దువ్వాడకు పెరుగుతున్న జనాధరణ చూస్తుంటే ఆయన గెలుపు నల్లేరుపై నడకగా మారినట్లు కనిపిస్తుంది. దీనికి తోడు జగనన్న గత ఐదేళ్లుగా అందించిన సంక్షేమ పథకాలు దువ్వాడ గెలుపు కోసం కొండంత అండగా మారే పరిస్థితి కనిపిస్తోంది. ఇక దువ్వాడ మాట మీద నిలబడే వాలంటీర్లు చాపకింద నీరులా సైనికులు వలె పని చేస్తూ తమ అభిమాన నాయకులు గెలుపు కోసం రాత్రింబవళ్లు గ్రామాల్లో కలియ తిరుగుతూ కష్టపడి పని చేస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే టెక్కలిలో దువ్వాడ గెలుపు మరి ఎంత దూరం లేదనే విధంగా మారింది. గత ఎన్నికల్లో పలువురు పోటీ చేసి ఓడిపోయిన దువ్వాడకు ప్రజలలో సానుభూతి కూడా పెరిగింది. ఒక్క ఛాన్స్ ఇవ్వండని అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని దువ్వాడ ప్రజలను అభ్యర్థిస్తుంటే జనాలలో మార్పు కనిపిస్తోంది. టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్‌ను ప్రకటించిన మొదట్లో కేడర్‌లో ఉన్న పరిస్థితులు, ఇప్పుడు మారిన పరిస్థితులు దువ్వాడకు మరింత అనుకూలంగా మారాయి. అటు కేడర్, ఇటు సంక్షేమ పథకాలు, సైనికుల్లా పని చేస్తున్న వాలంటీర్లు ఇవన్నీ టెక్కలిలో దువ్వాడ వైసీపీ జెండా ఎగుర వేస్తారని తన సమీప ప్రత్యర్థి అభ్యర్థిపై విజయ ఢంకా మోగిస్తారని చెప్పక తప్పదు.



# జనం మెచ్చే నాయకుడు కూన

## -45 రోజులు కొనసాగిన రవికుమార్ ప్రచారం

ఆముదాలవలస, మే 3 ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర్గం నుంచి ఉమ్మడి కూటమి అభ్యర్థిగా గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న ఉమ్మడి కూటమి అభ్యర్థి కూన రవికుమార్‌కు నియోజకవర్గ ప్రజలు జేజేలు కొడుతున్నారు. నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేయడానికి కూన రవికుమార్ పాదాలకు అలసట ఉండడం లేదు. 40వ రోజు కూడా మండుటెండలో ప్రచారంలో కూన దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలో ప్రచారంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి కూన రవికుమార్ బూర్జ మండలంలోని అన్నంపేట, నామలక్ష్మీపురం గ్రామాల్లో రవికుమార్‌కు ప్రజలు నీరాజనం పడుతున్నారు. ఏ గ్రామంలోకి వెళ్లినా వైకాపా నుంచి టీడీపీలోకి వలసలు ఆపడం ఎవరి తరం కావడం లేదు. ఏ గ్రామంలోకి వెళ్లినా జై చంద్రబాబు నాయుడు జై కూన రావాలి అంటూ నినాదాలతో హోరెత్తిస్తూ మంగళ హారతులతో గ్రామస్తులు స్వాగతం పలుకుతున్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా కూన రవికుమార్ దారి పొడవునా ప్రజలకు అభివాదం చేసుకుంటూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి నాకు అవకాశం కల్పించాలని, అలాగే ఎంపీగా పోటీ చేస్తున్న కింజరాపురామ్మోహన్‌నాయుడు మూడోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలని కూన అభ్యర్థించారు. వైకాపా పాలనలో గత ఐదేళ్లలో రాష్ట్రానికి ఒక్క కొత్త పరిశ్రమను తీసుకు రాలేని ముఖ్యమంత్రి పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చిన కంపెనీలు సైతం తరిమేశారని ఆయన విమర్శించారు. అనేక పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని ధ్వజమెత్తారు. పరిశ్రమలంటే యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు. విద్యావంతులైన యువత ఉద్యోగాలు లేక రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోతున్నారని అన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ వేస్తానని చెప్పి నిరుద్యోగ యువతకు మోసం చేశారని వివరించారు. అధికారం అఖరికి వచ్చేసరికి మెగా డిఎస్సీ అంటూ మరల నిరుద్యోగులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మున్సిపాలిటీలో ముస్లీం సోదరులు వైకాపా పార్టీ నుంచి టీడీపీలోకి వచ్చారు. వాళ్లందరికీ రవికుమార్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే అన్నంపేట, నామ లక్ష్మీపురం గ్రామాల్లో ప్రజలు వైకాపా వీడి తెలుగుదేశంలో చేరారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న క్రమశిక్షణ కలిగిన పార్టీ అన్నారు. కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీలో ప్రాముఖ్యత ఉంటుందని చెప్పారు. వైసీపీ ప్రజా వ్యతిరేక పోకడల పట్ల ప్రజలు విసుగు చెందారన్నారు. ఈసారి రాష్ట్రంలో అధికార మార్పిడి తధ్యమని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో మళ్లీ అగ్రస్థానానికి చేరుతుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పి.విశ్వప్రసాద్, అనేపు రామకృష్ణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ బాలల పురస్కారాలకు ధరఖాస్తులాహ్వానం

ఆముదాలవలస, మే 3 ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన 5-19 సంవత్సరాల్లోపు వయస్సు గల బాలల నుంచి కేంద్ర ప్రభుత్వ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జాతీయ ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలల పురస్కారాలను ప్రధానం చేసేందుకు ధరఖాస్తులను ఆహ్వానిస్తుందని ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీ ఎస్సీపీసీఆర్) సభ్యులు గొండు సీతారాం తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు పర్యావరణం, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారతదేశానికి చెందిన ఆసక్తిగల బాలలు జూలై 31వ తేదీ లోపు ధరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా పంపించాలని సూచించారు. కేంద్ర కమిటీ ద్వారా పరిశీలించి ఎంపిక కాబడ్డ బాలలకు న్యూఢిల్లీలో పత్రాన్ని, జ్ఞాపికను అందజేయనున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో ప్రతిభ గల ఆయా రంగాల బాలలను విశేష సంఖ్యలో వెన్ను తట్టి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వివిధ శాఖల ద్వారా వీటిపై అవగాహ కార్యక్రమాలు, సమావేశాలు, సదస్సులు ఏర్పాటు చేసి ఉదృత ప్రచారంతో రాష్ట్ర బాలల ప్రతిభా పాటవాలు దేశంలో ఇనుమడింపజేసేలా చర్యలు చేపట్టేలా తాము ఆదేశాలిస్తున్నట్లు సీతారాం వెల్లడించారు.

# ప్రచారంలో దూకుడు పెంచిన ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులు

శ్రీకాకుళం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లాలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులు ప్రచారంలో దూకుడు పెంచారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటింటా ప్రచారం కొనసాగిస్తున్నారు. పలాస నియోజకవర్గ కూటమి అభ్యర్థి గౌతు శిరీష వజ్రపుకొత్తూరు మండలం పూడి జగన్నాధపురం, హుకుంపేట, వల్లివూరు మత్స్యకార గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. పెద్దఎత్తున మత్స్యకార గ్రామ ప్రజలు హారతులిస్తూ స్వాగతం పలికారు. సీదిరి అప్పలరాజు ఎమ్మెల్యేతో పాటు మంత్రి అయ్యాడు. మీ మత్స్యకార కుటుంబంకు చెందిన వ్యక్తే కాని ఈ ఐదు సంవత్సరాల్లో మత్స్యకారులను ఆపగలిగాడా ఏమి చేశాడు మీరే చెప్పాలన్న శిరీష. గతంలో టీడీపీ హయాంలో అమలైన ఏ ఒక్క పథకం ఈనాడు అమలు కావడం లేదు. ఆ విషయం మీ కందరికీ తెలుసు. మత్స్యశాఖ మంత్రిగా ఉన్న అప్పలరాజు మత్స్యకారులు అల్లుకున్న వలలకు నూలు దారాన్ని కూడా ఉచితంగా ఇవ్వలేని అసమర్ధ మంత్రి. చంద్రబాబునాయుడుని గెలిపిస్తే మత్స్యకారులు వేట నిషేదం సమయంలో ఇచ్చే 10వేల భృతి ఇరవై వేల రూపాయలు మత్స్యకారులకు భరోసా ఇస్తామన్నారు. చంద్రబాబు వస్తే అన్ని రంగాల్లో ఉన్న వారిని ఆదుకుంటాం. అందుకే పలాసలో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి నన్ను పలాసలో గెలిపించాలని కోరిన గౌతు శిరీష. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# జగన్ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు

## టీడీపీకి ఓటేస్తే జన్మభూమి కమిటీలదే అధికారం

కోటబొమ్మాళి, మే 3 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు అందుతాయని, ఇదే టీడీపీకి ఓటేసి గెలిపిస్తే మళ్లీ జన్మభూమి కమిటీలకు అధికారం వస్తుందని మీకు ఏ సంక్షేమ పథకం కావాలన్నా మీరు మళ్లీ వారి ఇంటి చుట్టూ తిరగాల్సి వస్తుందని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలో గల కన్నేవలస, చుట్టుగుండం, ఊడికలపాడు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థిగా పేరాడ తిలక్‌కు, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని వీరికి మీరంతా ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీ నాయకులు మీ ఇంటికి వచ్చి మాయమాటలు చెబితే మీరు నమ్మవద్దని ప్రజలకు వివరించారు. మాట ఇస్తే నిలబెట్టుకున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అయితే, ఇచ్చిన మాట తప్పడంలో ప్రథమస్థానంలో ఉనన నాయకుడు చంద్రబాబు అని వారు ప్రజలకు వివరించారు. వస్తున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అన్నెపు రామారావు, బొడ్డు అప్పన్న, సంపతిరావు హేమసుందరరాజు, గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీలు, పూజారి సత్యం, బగాది పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతి, కవిటి రామరాజు, కాళ్ల సంజీవరావు, మెట్ట సింహాచలం, గురువెల్లి కేశవరావు, పూజారి సత్యం, బగాది దివాకర్, సింగుపురం వినోద్, నేతింటి అప్పలస్వామి, హనుమంతు గోవింద్, నాయకులు, కాళ్ల గణపతి, సింగూరు నారాయణ, హనుమంతు దాలయ్య, నేతింటి సింహాచలం, బల్లి కామరాజు, మెట్ట శాంతారావు, కెల్లి లచ్చన్న, పేడాడ దామోదర్, మెట్ట ఢిల్లేశ్వరరావు, హనుమంతు దాలయ్య, నేతింటి సింహాచలం, బల్లి కామరాజు, మెట్ట శాంతారావు, కెల్లి లచ్చన్న, పేడాడ దామోదర్, మెట్ట ఢిల్లేశ్వరరావు, హనుమంతు తేజ, స్థానిక నాయకులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ హక్కు చట్టం పై టీడీపీ అండ్ కో దుష్ప్రచారం : డిప్యూటీ సీఎం రాజన్నదొర

సాలూరు, మే 3 ప్రభాతవార్త :



చంద్రబాబుతో పాటు తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా భూ హక్కు చట్టంపై తప్పుడు ప్రచారం చేస్తూ వైసీపీ ప్రభుత్వంపై బురద జల్లుతోందని, వారిపై ఎన్నికల కమిషన్ క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్టంలో 17 వేల రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని అందులో ఆరు వేల గ్రామాల్లో బ్రిటీష్ కాలంలో రీ సర్వే చేయడం జరిగిందని దీని వల్ల ఎవరి భూములు వారికి సరిహద్దులతో స్పష్టంగా ఏర్పాటు చేయడానికి వీలవుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని చంద్రబాబుకు తెలియదా అని ప్రశ్నించారు. అలాగే ఐవిఆర్ఎస్ వీడియో కాల్స్‌తో ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని అనుసరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. మీడియా ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన ఈ సందర్భంగా ఎన్నికల సంఘాన్ని కోరారు. ఇదే విషయాన్ని తెలియచేస్తూ తాను ఎన్నికల సంఘానికి లేఖ ద్వారా ఫిర్యాదు చేస్తానన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టాన్ని మోడీని ప్రశ్నించడం చేతకాక జగన్ ప్రభుత్వంపై అబద్దపు ప్రచారాలు ఎంత చేసినా టీడీపీ అండ్‌కోని, జనసేన పార్టీని ప్రజలు నమ్మరని తేల్చి చెప్పారు.

# టీడీపీ వద్దు- వైసీపీ ముద్దు...!.

## ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర పిలుపు

సాలూరు, మే 3 ప్రభాతవార్త :



సాలూరు మండలంలో నేరళ్లవలస పంచాయతీ బొర్ర పనుకువలస పరిధిలోని పలు గ్రామాల్లోని తెలుగుదేశం పార్టీకి చెందిన సుమారు 50 కుటుంబాలు వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఉదయం డిప్యూటీ సీఎం రాజన్నదొర క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజన్నదొర ఆ యా కుటుంబాల వారికి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం డిప్యూటీ సీఎం రాజన్నదొర మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ప్రజలకు మంచి జరుగుతుందని భావించి పలు పార్టీలకు చెందిన వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఉంటే రాష్ట్రం మరింత రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా రాజన్నదొర స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వైస్ ఎంపిపి రెడ్డి సురేష్‌ను ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వలంటీర్లు రాజీనామా


లక్కవరపుకోట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

మండలంలోని గోలజాం సచివాలయ పరిధిలో పని చేసే గ్రామ వార్డు వాలంటీర్లు 15 మంది శుక్రవారం తమ రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కి మూకుమ్మడిగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో వాలంటీర్లుగా చేరామని కొన్ని కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజీనామాలను ఎంపిడిఓకి అందజేస్తామని కార్యదర్శి చెప్పారు.

# చంద్రబాబువన్నీ దిక్కుమాలిన ఆలోచనలే...!.

## మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



చంద్రబాబుకొచ్చేవన్నీ దిక్కుమాలిన ఆలోచనలేనని మంత్రి బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు. ప్రస్తుతం జరుగుతున్న పింఛన్ల రాద్ధాంతమే ఇందుకు నిదర్శమని ఆయన వ్యాఖ్యానించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలో విప్లవాత్మక మార్పులతో, సంస్కరణలతో పాలన జరిగిందని స్పష్టం చేశారు. ఇవన్నీ యథాతథంగా కొనసాగాలంటే జగన్‌ని మళ్ళీ సీఎం చెయ్యాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పింఛన్లు సకాలంలో అందకుండా చేసిన వారికీ, చేయించిన వారికీ పింఛన్ల కోసం ఎండల్లో పడిగాపులు కాసి ప్రాణాలు కోల్పోయిన వారి ఉసురు తగులుతుందని బొత్స శాపం పెట్టారు.

### బాలకృష్ణకి ఏం తెలుసు...?.

సినిమాలు చేసుకునే వాళ్ళకి వాస్తవ పరిస్థితులు, పేదల కష్టాలు ఏం తెలుసని, ఎలా తెలుస్తాయని మంత్రి బొత్స వ్యాఖ్యానించారు. తండ్రి పేరు చెప్పి బతికిన వాడు, ఇంకా చెపు ్రకుని బతుకుతున్న వాడు బాలకృష్ణకి అసలు ఏం తెలుసని తమ మీద విమర్శలు, ఆరోపణలు చేస్తున్నాడని ప్రశ్నించారు. తమ మీద ఆరోపణలు చేసే ముందు తన పక్కనే ఉన్న అశోక్ గజపతి రాజు కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా ఏం వెలగబెట్టారో అడిగి తమ గురించి మాట్లాడి ఉంటే బావుండేదని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రా జిల్లాల్లో ఏదైనా అభివృద్ధి జరిగిందీ అంటే అది తమ హయాంలోనే అని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రా జిల్లా అభివృద్ధి, సంక్షేమంలో తమ ముద్ర అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ చిరస్థాయిగానే ఉంటుందని విస్పష్టంగా పేర్కొన్నారు.

### ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌లో తప్పేముంది...?.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌లో తప్పేమీ లేదని, ప్రతిపక్షాలు అనవసరగా దీనిపై రాద్ధాంతం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని బొత్స వా ్యఖ్యానించారు. ఎన్నికల సమయం కాబట్టి ప్రతిపక్షాలు కావాలనే విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారని అంటూ ఇది క్షమించరాని నేరమని, నిజానికి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కావాలంటే దీనిపై డిబేట్ పెట్టుకోవాలని ఆయన సవాల్ చేశారు.

4-5pg10f.qxd:4-5pg10f.qxd 1/1/02 6:27 AM Page 1



# టి- 20 విశ్వ కప్ ఫీవర్





## 'అవుట్ ఆఫ్ దిస్ వరల్డ్' గీతం విడుదల
## ఆధునిక టెక్నాలజీతో డ్రాప్ ఇన్ పిచ్‌లు
## ఇతర ప్రాంతాలకు పిచ్ తరలించేలా ఏర్పాటు
## ఉత్తర అమెరికాలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్

**ఢిల్లీ:** ఒక పక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజను 17 ఆద్యాంతం ఉత్కంఠ భరితంగా కొనసాగుతుండగా, మరోపక్క ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) పురుషుల టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీపై ప్రపంచ వ్యాప్తంగా ఫీవర్ మొదలైంది. టీ 20 వరల్ కప్ టోర్నీ ప్రారంభం కావడానికి కేవలం 27 రోజులే మిగిలి ఉండటంతో వీటి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. యూఎస్, వెస్టిండీస్‌లో జూన్ 1 నుండి అదే నెల 29వ తేదీ వరకూ ఈ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మెగా టోర్నీలో మొత్తం 20 దేశాల జట్లు తలపడుతున్నాయి. అలాగే ఇవన్నీ కలిపి 55 మ్యాచ్‌ల్లో పొల్గొంటాయి. దీనికి సంబంధించి భారత్‌తో సహా ఇప్పటికే ఇంగ్లాండ్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, నేపాల్ తదితర దేశాలు వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనేందుకు తమ టీమ్‌లను ప్రకటించాయి. ఇక ఐసిసి ప్రపంచ కప్ 2024 పాటను తాజాగా విడుదల చేసింది. ప్రతిష్టాత్మక గ్రామీ అవార్డు విజేత సీన్ పాల్, సోకా సూపర్ స్టార్ కేస్ టి 20 ప్రపంచ కప్ అధికారిక గీతం 'అవుట్ ఆఫ్ ది వరల్డ్'ను డిజైన్ చేశారు. ఈ పాట విడుదలతో వరల్డ్ కప్ వేడుకలు మొదలయ్యాయి. మైఖేల్ టానో మోంటానో రూపొందించిన గీతం మ్యూజిక్ వీడితో సహా రిలీజైంది.

టీ 20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను చూడటానికి అభిమానులు వెళ్లినప్పుడు కలిగే వినోదం, ఉత్సాహాన్ని ఈ వీడియో చూపిస్తోంది. ఈ వీడియోలో 8 సార్లు ఒలింపిక్ గోల్డ్ మెడల్ విజేత ఉసేన్ బోల్ట్, క్రికెట్‌న స్టార్లు క్రిస్ గేల్, అలీ ఖాన్, శివనారాయణ్, చంద్రపాల్, ఇతర కరేబియన్ ప్రముఖులు గెస్ట్ రోల్స్‌లో ఉన్నారు.

కాగా ఈ టోర్నీలో పిచ్‌ల విషయంలో ఐసిసి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. న్యూయార్క్‌లో జరిగే టీ 20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను మరింత ఎంటర్ టైనింగ్‌గా మార్చేందుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ చర్యలు తీసుకుంటోంది. ప్రధానంగా యుఎస్‌లో క్రికెట్‌ను పాపులర్ చేసే ఉద్దేశంతో టీ 20-2024 వరల్డ్ కప్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియా వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్‌ను వెస్టిండీస్‌లో కాకుండా ఉత్తర అమెరికాలో నిర్వహిస్తున్నారు. టీమిండియా పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచన్ ఇప్పటికే స్టేడియంలు ఉన్న ఫోరిడా లేదా డల్లాస్‌లో కాకుండా న్యూయార్క్‌లో జరుగుతుంది. ఫ్లోరిడా, మయామిలోని లాడర్‌హిల్‌లోని సెంట్రల్ బ్రోవార్డ్ రీజినల్ పార్క్ స్టేడియం సామర్థ్యం 20 వేలు, డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియం కెపాసిటీ 7,500 మాత్రమే. వీటికి బదులుగా మ్యాచ్‌ల కోసం న్యూయార్క్‌లో తాత్కాలిక స్టేడియంలు నిర్మించే పనిలో ఐసిసి ఉంది. ఇందువల్ల ఒక స్డేడియంలో అత్యధిక మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుంటుంది. మరింత మంది అభిమానులకు అనువుగా ఉండేలా మ్యాచ్‌ను న్యూయార్క్‌లో 34 వేల మంది ప్రేక్షకులు వీక్షించేలా సరికొత్త తాత్కాలిక స్టేడియంలో నిర్వహించనున్నారు. లాంగ్ ఐలాండ్, న్యూయార్క్, నాసాపు కౌంటీలోని ఐసెన్ హోవర్ పార్కులో ఈ ప్రత్యేక స్టేడియం ఏర్పాటు చేస్తున్నారు. ఇది క్రికెట్‌కు మొదటి మాడ్యులర్ స్టేడియం.

అంటే దీన్ని సులవుగా వేరు చేయడం, తిరిగి ఏర్పాటు చేసుకునే వెసులు బాటు ఉంటుంది. దీన్ని ఈ నెలాఖరుకు సిద్ధంచేసే పనుల్లో నిమగ్నమయ్యారు. అప్ స్టేడియంలో అనేక మ్యాచ్‌లు ప్లాన్ చేయడంతో అభిమానులు, నిర్వాహకుల్లో పిచ్‌ల నాణ్యత గురించి ఆందోళన ఉంటడం సర్వసాధారణం. ఈ సమస్యను అధిగమించేందుకు ట్రాప్ ఇన్ పిచ్‌లను ఉపయోగిస్తున్నారు. ఈ రకమైన పిచ్‌లను వేరే చోట సిద్ధం చేసి, మ్యాచ్ సమయానికి గ్రౌండ్‌లో వినియోగించవచ్చు. ఈ పిచ్‌ల తయారీ, డెలివరీకి ఐసిసి, అడిలైడ్ ఓవర్ టర్ఫ్ సొల్యూషన్స్‌ను నియమించింది. ఈ పిచ్‌లను షిప్పింగ్ కంటైనర్‌లో ఉంచి అవసరమైన చోటకు తరలించవచ్చు.





## ఇంటర్నేషనల్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో .. భారత్‌ను వెనక్కి నెట్టిన ఆస్ట్రేలియా

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి నిర్వహిస్తున్న టెస్ట్ సిరీస్‌కు సంబంధించిన ర్యాకింగ్స్‌లో ఆస్ట్రేలియా భారత్‌ను వెనక్కి నెట్టింది. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు టీమిండియా అధిగమించి అగ్ర స్థానంలో నిలిచింది. ఇప్పటి వరకూ టీమిండియా మూడుఫార్మాట్లలో టాప్ ర్యాంక్‌లో కొనసాగుతూ వచ్చింది. తాజాగా క్రికెట్ కౌన్సిల్ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో టాప్‌ర్యాంక్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకోగా, టీమిండియా వన్డే, టీ 20ల్లో నంబర్ వన్ ర్యాంక్‌లో కొనసాగుతుంది. ఈ మేరకు వీటికి సంబంధించి అంతర్జాతీయ టెస్టు ర్యాంకింగ్స్‌ను శుక్రవారం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ప్రకటించింది. జూన్ 2023లో ఇంగ్లాండ్‌లోని ఓవర్‌లో జరిగిన వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) ఫైనల్‌లో పాట్ కమిన్స్ కెప్టెన్సీ నేతృత్వంలోని ఆస్ట్రేలియా టీమిండియాను 209 పరుగుల భారీ తేడాతో ఓడించిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా ఖాతాలో 124 రేటింగ్ పాయింట్లు ఉంటే టీమిండియా ఖాతాలో 120 పాయింట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్ 105 పాయింట్లతో మూడవ స్థానంలో, దక్షిణాఫ్రికా 103 పాయింట్లతో నాల్గవ స్థానంలో, న్యూజిలాండ్ 96 పాయింట్లతో రేటింగ్‌లో 5వ స్థానంలో ఉంది. ఇక న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమన్స్ 859 రేటింగ్ పాయింట్లతో టెస్టుల్లో టాప్‌లో ఉన్నాడు. రూట్, బాబార్ అజామ్, మిచెల్, స్మిత్‌లు వరుసగా 2, 3, 4, 5 స్థానాల్లో ఉన్నారు. కాగా టీమిండియా బ్యాటర్లలో రోహిత్ శర్మ 6వ స్థానంలోను, జైస్వాల్ 7వ స్థానంలోను, విరాట్ కోహ్లీ టాప్ 9వ స్థానంలో కొనసాగుతున్నాడు.

## ఫిక్సింగ్‌తో వెస్టిండీస్ ప్లేయర్‌పై ఐదేళ్లు నిషేధం



**ఢిల్లీ:** వెస్టిండీస్ ప్లేయర్ దేవన్ థామస్‌కు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ షాకిచ్చింది. అవినీతి నిరోధక నిబంధనలు ఉల్లంఘించి నందుకుగాను అతడిపై 5 ఏళ్ల పాటు క్రికెట్ ఆడకుండా నిషేధం విధించింది. ఈ నిషేధం అన్ని ఫార్మాట్లకు వర్తిస్తుందని ఐసిసి స్పష్టం చేసింది. శ్రీలంక ప్రీమియర్ లీగ్, కరీబియన్ ప్రీమియర్ లీగ్, ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించినందుకు థామస్‌పై చర్యలు తీసుకున్నట్లు తేల్చిచెప్పింది. కాగా 2021 శ్రీలంక ప్రీమియర్ లీగ్‌లో థామస్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు అభియోగాలు ఉన్నాయి. దీంతో ఐసీసీ అప్పట్లోనే అతడిపై తాత్కాలికంగా సస్పెన్షన్ వేటు వేసింది. అయితే ఇప్పటి వరకూ దీనిపై సాగిని విచారణలో థామస్ కూడా తన తప్పిదాన్ని అంగీకరించాడు. దీంతో ఐసిసి అతడిపై నిషేధాన్ని ప్రకటించింది. ఇక 2009లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన థామస్ 1 టెస్టు, 21 వన్డే, 12 టీ 20 మ్యాచ్‌ల్లో వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అందులో టెస్టులో 31, వన్డేల్లో 238, టీ 20లో 51 పరుగులు చేశాడు. అటు బౌలింగ్‌లో 4 వికెట్లు పడగొట్టాడు. ఇక 2022లో చివరి సారిగా ఆస్ట్రేలియాతో ఇంటర్నేషనల్ మ్యాచ్ కూడా ఆడాడు.



## ఉమెన్ టీ 20 సిరీస్ భారత్‌దే

**ఢిల్లీ:** బంగ్లాదేశ్ పర్యటనలో ఉన్న టీమిండియా మహిళా క్రికెట్ జట్టు జైత్ర యాత్రను కొనసాగిస్తూ భారత్ పేరును నిలబెట్టింది. ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడేందుకు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లిన భారత్ మహిళల జట్టు సిల్హెట్‌లో జరుగుతున్న క్రికెట్ టోర్నీలో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3-0తో సిరీస్‌ను సొంతం చేసుకుంది. సిల్హెట్ వేదికగా ముగిసిన మూడో టీ 20లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 117 పరుగులే చేసింది. డిలారా అక్తర్ 39 పరుగులతో టాప్ స్కోరర్ కాగా, భారత్ బౌలర్లు సమిష్టిగా రాణించి ప్రత్యర్థిని నిలువరించారు. అనంతరం ఛేదనను భారత్ 18.3 ఓవర్లలోనే 3 వికెట్లు మాత్రమే కోల్పోయి పూర్తి చేసింది. షఫాలీ వర్మ 38 బంతుల్లో 51 పరుగులు, 8 ఫోర్లు చేయగా, స్మృతి మంధాన 42 బంతుల్లో 47 పరుగులు, 5 ఫోర్లు, 1 సిక్స్‌తో ధాటిగా ఆడారు. అలాగే దయలన్ హేమలత 11 బంతుల్లో 9 పరుగులు చేసే టప్పటికి బంగ్లా బౌలర్ రూబియా ఖాతున్ చేతిలో ఔటయింది.

ఇక హర్మన్‌ప్రీత్ కౌర్ 10 బంతుల్లో 6 పరుగులు, రిచా ఘోష్ 10 బంతుల్లో 8 పరులు, 1 ఫోర్‌తో నాటౌట్‌తో 3 వికెట్ల నష్టా నికి 18.3 ఓవర్లలో 121 పరుగులు చేసి బంగ్లా లక్ష్యాన్ని ఛేదించారు. కాగా ఐదు టీ 20 మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు బంగ్లాదేశ్ వెళ్లింది. బంగ్లాదేశ్ బోరునప్రకటించిన షెడ్యూల్ ప్రకారం భారత్ జట్టు గత నెల 23వ తేదీన బంగ్లాదేశకు చేరుకుంది.బంగ్లా దేశ్, భారత్ జట్లు ఏప్రిల్ 18, 30, మే 2, 6,9 తేదీల్లోఐదు టీ 20 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అయితే తొలి మూడుమ్యాచ్‌లు భారత్ కైవసం చేసుకోవడంతో ఇంకా రెండు మ్యాచ్‌లు ఉండగానే టీ 20 సిరీస్‌ను దక్కించుకోవడం విశేషం.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, మే 3:** దేశీయ స్టాక్‌మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. వారాంతంలో ఒక్కసారిగా భారీ కుదుపునకు లోనయ్యాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలకు అధికవెయిటేజీ కలిగిన స్టాక్స్ రూపంలో హెవీ స్ట్రోక్ తగిలింది. ఉదయం సెన్సెక్స్ 75,017.82 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సూచి చివరికి 732.96 పాయింట్లు క్షీణించి 73,878.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 191.55 పాయింట్ల నష్టంతోఓ 22,456.65 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.43గా ఉంది. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్‌కు చెందిన ఇ-కామ్, ఇన్‌స్టా ఇఎంఐ కార్డుపై గతంలో విధించిన నిషేధాన్ని ఆర్‌బిఐ ఎత్తివేయడంతో బజాజ్ ద్వయం రాణించేందుకు దోహదపడింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 83.58 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఉదయం లాభాల్లో ఉన్న మార్కెట్లు భారీ పతనానికి అధిక వెయిటేజీ కలిగిన రిలయన్స్, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, భారతీఎయిర్‌టెల్ కారణమయ్యాయి. ఆయా స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి.



మార్కెట్ ఒడుదుడుకులను కొలిచే ఇండియా వొలటాలిటీ ఇండెక్స్ గరిష్టస్థాయికి చేరడమూ మరో కారణం. సమీపభవిష్యత్‌లో మార్కెట్‌ను అంచనా వేయడానికి దీన్ని కొలమానంగా భావిస్తారు. చివరి త్రైమాసిక ఫలితాలు, ఎన్నికల సీజన్, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతను వాయిదా వేయడం వంటివి ఈ ఇండెక్స్ పెరగడంతో కీలక భూమిక పోషించాయి. దీంతో సూచి ఒకేసారి 12శాతం మేర పెరిగి 15కు చేరడం మార్కెట్ సెంటిమెంట్‌కు కారణమైంది. మరోవైపు అమెరికాలో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. అంచనాలను మించి నమోదవుతూనే ఉంది. దీంతో మరికొంత కాలం పాటు ఇదే వడ్డీరేట్లను ఫెడ్ కొనసాగించొచ్చన్న అంచనాలూ ఉన్నాయి. అలాగే దేశీయంగా ఎన్నికలవేళ మార్కెట్లలో ఈతరహా ఒడుదుడుకులు సహజమని, ఫలితాల సమయం దగ్గరపడేటప్పుడు ఇవిఇంకా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

## భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం..

**న్యూఢిల్లీ, మే 3:** దేశంలో వేడి తీవ్రత భారీగా పెరుగుతోంది. చాలా రాష్ట్రాల్లో వడగాలులు వీస్తున్నాయి. దీంతో దాదాపు అందరు ఇళ్ల వద్దే పరిమితమవుతున్నారు. ఆఫీసులున్న వారు ఉదయం 11 గంటల లోపే వెళ్లిపోతున్నారు. వేడి తీవ్రతతో ఇళ్లు, కార్యాలయాల్లో ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వాడకం భారీగా పెరిగింది. దీంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. కరెంట్ వినియోగం ఏప్రిల్ నెలలో గత సంవత్సరం కంటే 11శాతం పెరిగి 144.25 బిలియన్ యూనిట్లకు చేరింది. 2023 ఏప్రిల్‌లో విద్యుత్ వినియోగం 130.08 బిలియన్ యూనిట్లుగా ఉంది. 2023 ఏప్రిల్‌లో ఒక రోజుకు 215.88 గిగావాట్లుగా ఉండేది. ఇప్పుడు అది 224.18 గిగావాట్లకు పెరిగింది. ఒక గిగావాట్ 1000 మెగావాట్లకు సమానం. ఈ వేసవిలో గరిష్టంగా 260 గిగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంటుందని విద్యుత్‌మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. ప్రధానంగా ఉష్ణోగ్రతలు పెరగడం, ఉక్కు, విద్యుత్ వంటి రంగాల్లో పారిశ్రామిక కార్యకలాపాలు పుంజుకోవడం వల్ల డిమాండ్ పెరగడానికి కారణమని రంగ నిపుణులు తెలిపారు. 2023 వేసవిలో దేశంలో విద్యుత్ డిమాండ్ 229గిగావాట్లకు చేరుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. అయితే అకాల వర్షాల కారణంగా ఏప్రిల్-జులైలో అంచనా స్థాయికి చేరుకోలేదు. ఇప్పుడు అంచనా వేసిన స్థాయికి విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. 2023 ఆగస్టులో గరిష్ట డిమాండ్ 238.82 జిడబ్ల్యూ వద్ద ఉంది. సెప్టెంబర్‌లో ఇది 243.27 కు పెరిగింది. అక్టోబర్‌లో 222.16 గిగావాట్లకు తగ్గింది. నవంబర్‌లో 204.77 గిగావాట్లకు తగ్గింది. డిసెంబర్ 2023లో 213.79 గిగావాట్లకు పెరిగింది. జనవరి 2024లో 223.15 గిగావాట్ల విద్యుత్ డిమాండ్ పెరిగింది. ఫిబ్రవరి 2024లో విద్యుత్ డిమాండ్ 222.72 గిగావాట్లుగా ఉంది. ఇది మార్చి, ఏప్రిల్‌లో భారీగా పెరిగింది. విద్యుత్ వినియోగం పెరిగితే పవర్ సెక్టార్‌లో ఉన్న కంపెనీలకు పాజిటివ్‌గా ఉంటుందని చెబుతున్నారు.



## పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం..

**ముంబై, మే 3:** దేశంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతోన్నాయి. దీంతో వ్యవసాయంపై ప్రభావం పడుతోంది. వేడి తీవ్రతకారణంగా కూరగాయల దిగుబడి తగ్గుతోంది. దీంతో కూరగాయల ధరలు భారీగా పెరుగుతోన్నాయి. దీంతో ఆహార ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆహార ఉత్పాదకత తగ్గి ద్రవ్యోల్బణం 30 నుంచి 50 బేసిస్‌పాయింట్లు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే పలు కూరగాయల ధర పెరిగింది. బీహార్‌లోనూ కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. మార్కెట్‌లో టమాటా కిలో ధర రూ.60కి చేరింది. వంకాయ కిలో రూ.50 పలుకుతోంది. బెండకాయ, బీరకాయ, చిక్కుడుకాయ ధరలు కూడా పెరిగాయి. వడగాలుల వల్ల కూరగాయ పంటలు తీవ్ర దెబ్బతినే అవకాశం ఉంది. కూరగాయల ఉత్పత్తి తగ్గడంతోనే ధరలు పెరుగుతోన్నాయి. దీంతో ద్రవ్యోల్బణం పెరుగుతుందని డిజిఎస్ గ్రూప్ రీసెర్చ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీనియర్ ఎకనామిస్ట్ అయిన రాధికా రావు తెలిపారు. వేడి తీవ్రత కారణంగా గ్రామీణ వ్యవసాయ ఆదాయం, ఆహార ద్రవ్యోల్బణం, సాధారణ ఆరోగ్య పరిస్థితులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని అంచనా వేస్తున్నారు.



# వాణిజ్యం

## భారత్ కంపెనీపై ఢిల్లీ హైకోర్టుకు టెస్లా..

**న్యూఢిల్లీ, మే 3: ఎలాన్** మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ ట్రేడ్ మార్క్ వ్యవహారంలో భారత్‌కు చెందిన ఓ కంపెనీపై కోర్టును ఆశ్రయించింది. టెస్లా పవర్ ఇండియా అనే కంపెనీ తన ట్రేడ్ మార్క్‌ను వినియోగిస్తూ ఉల్లంఘనకు పాల్పడుతోందంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యవహారంలో టెస్లా పవర్ కంపెనీకి నోటీసులు జారీచేసిన ధర్మాసనం, తదుపరి విచారణను జులై 22కు వాయిదా వేసింది. గురుగావ్‌కు చెందిన టెస్లా పవర్‌ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ బ్యాటరీలను విక్రయిస్తోంది. ఈ కంపెనీ తమ ట్రేడ్‌మార్క్‌ను వినియోగించడం ద్వారా వినియోగదారుల్లో గందరగోళం నెలకొంటోందని టెస్లా తన పిటిషన్‌లో పేర్కొంది. తమ వ్యాపార ప్రయోజనాలను కూడా దెబ్బతీస్తోందని తెలిపింది. కేవలం పేరు మాత్రమేకాకుండా, ఎలక్ట్రిక్ వాహన కంపెనీగా పత్రికల్లో ప్రకటనలు కూడా ఇచ్చిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఇలాంటి ప్రకటనల వల్ల టెస్లావే అనుకుని టెస్లా పవర్ బ్యాటరీలను వినియోగదారులు కొనుగోలు చేసే అవకాశం ఉందని టెస్లా తన పిటిషన్‌లో పేర్కొంది. దీని వల్ల తమ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినడంతో పాటు, భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలకు విఘాతం కలిగే అవకాశం ఉందంటూ అత్యవసర విచారణను చేపట్టాలని టెస్లా న్యాయస్థానాన్ని కోరింది. టెస్లా విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. ట్రేడ్ మార్క్ వ్యవహారంలో 2020 నుంచి టెస్లా పవర్‌తో కమ్యూనికేట్ అవుతున్నందున ఇప్పటికిప్పుడు విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. టెస్లా పవర్ తన వాదనలు వినిపిస్తూ, టెస్లా పవర్ కంపెనీ ఈవీలను తయారు చేయడం లేదని తెలిపింది. పత్రికల్లో వచ్చిన ట్రేడ్ మార్క్ అనేది ఇ-అశ్వ అనే వేరే కంపెనీకి సంబంధించినదని, ఆకంపెనీతో తమకు వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందని పేర్కొంది. దీనిపై పూర్తి సమాధానం ఇవ్వాలంటూ టెస్లా పవర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాగే టెస్లాట్రేడ్‌మార్క్‌తో ప్రకటనలు ఇవ్వొద్దని సూచించింది.



## రేమండ్ చీఫ్‌గా మళ్లీ గౌతమ్ సింఘానియా..

**న్యూఢిల్లీ, మే 3:** ప్రపంచంలోనే అతిపెద్ద సూటింగ్ ఫ్యాబ్రిక్ ఉత్పత్తిదారుగా రేమండ్‌కు మంచి ఆదరణ ఉంది. సంస్థను ఆస్థాయిలో నిలపడానికి దాని మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్‌గా గౌతమ్ సింఘానియా ఎంతో కృషి చేశారు. అయితే ఇటీవలవిడాకుల వివాదం ఆయనను చుట్టుముట్టింది. ఈ వివాదంతో సతమతమవుతున్న గౌతమ్ సింఘానియాకు రేమండ్ తాజాగా గుడ్‌న్యూస్ చెప్పింది. జులై 1, 2024 నుంచి ఐదేళ్ల కాలానికి ఆయనను మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియమించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సంస్థ తన ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ నియామకం కంపెనీ సభ్యుల ఆమోదానికి లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. 'సింఘానియా నాయకత్వంలో గ్రూప్ అపారమైన పురోగతిని సాధించింది. రేమండ్ బ్రాండ్‌ను భారత్ నుంచి గ్లోబల్ మార్కెట్‌ల వరకు అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు. కొత్త బ్రాండ్‌లను సృష్టించడంలో, నూతన ఉత్పత్తులను ప్రారంభించడంలోనూ చురుకైన ఆసక్తిని కనబరిచారు. గ్రూపును సుస్థిర వృద్ధి దిశగా విజయవంతంగా నడిపిస్తారనే నమ్మకం ఉంది. రియల్ ఎస్టేట్‌లో వ్యాపారంలో గ్రూప్ విశేషమైన ముందడుగు వేయడానికి ఆయనే కారణం అని కంపెనీ పేర్కొంది. జెకె ఇన్వెస్టర్స్, రేమండ్ కన్స్యూమర్ కేర్‌తో పాటు స్మార్ట్ అడ్వైజరీ, ఫిన్‌సర్వ్ అనే 3 ప్రైవేట్ కంపెనీల బోర్డుల నుంచి గౌతమ్ భార్యత నవాజ్ మోడీ ఇటీవలే తొలగించబడ్డాయి. దీని తర్వాత జరిగిన తాజా నియామకం ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకుంది. నవంబరు 2023లో విడాకుల ప్రకటన తర్వాత మొదలైన వివాదం కొనసాగుతూనే ఉండగా రేమండ్ నుంచి ఇప్పుడు తాజా అప్‌డేట్ వచ్చింది.




## తగ్గిన సేవా రంగం ఎగుమతులు!

**ముంబై, మే 3:** భారత్‌కు అత్యధికంగా ఆదాయం వచ్చే రంగాల్లో ఒకటి సేవా రంగం. ఈ రంగం నుంచి భారీగానే ఆదాయం వస్తుంది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో సేవా రంగం నిరాశ జనకంగా ఉంది. ఇటీవలి ఆర్‌బిఐ డేటా ప్రకారం మార్చి నెలలో భారతదేశ సేవా రంగ ఎగుమతులు స్వల్పంగా తగ్గాయి. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంకు ఒక నివేదికను విడుదల చేసింది. భారతదేశ సేవా రంగ ఎగుమతులు మార్చి నెలలో 1.3శాతం స్వల్ప క్షీణతతో 30 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ కాలంలో దిగుమతులు సంఖ్య 2.1శాతం తగ్గి 16.61 బిలియన్‌డాలర్లకు చేరుకుంది. ఈ విధంగా చూస్తే సర్వీస్ సెక్టార్ విషయానికి వస్తే మార్చి నెలలో మిగులు పరిస్థితి ఉందని ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి. సమీక్షలో ఉన్న నెలలో సేవా రంగంలో భారతదేశ మిగులు 13.4 బిలియన్ డాలర్లుగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ సేవల రంగ ఎగుమతులు 339.62 బిలియన్ డాలర్లు, దిగుమతులు 177.56 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. అంతర్జాతీయ వాణిజ్యం పరంగా గత ఆర్థిక సంవత్సరం సవాళ్లు ఎదురయ్యాయి. ఐరోపాలో ఇప్పటికే యుద్ధం జరుగుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో పశ్చిమాసియాలో కూడా యుద్ధం ప్రారంభమైంది. దీని కారణంగా సూయజ్ కాలువ, నల్ల సముద్రం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యం నిరంతరం ప్రభావితమైంది. అయితే సవాళ్లు ఉన్నప్పటికీ, సరుకులు, సేవలతో సహా భారతదేశం యొక్క మొత్తం ఎగుమతులు 2023-24లో 776.68బిలియన్‌డాలర్లుగా ఉండవచ్చని అంచనా. ఒక సంవత్సరం క్రితం 2022-23లో భారత దేశం మొత్తం ఎగుమతులు 776.40 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.